‘ఆర్థిక అసమానతలు తొలగకపోతే రాజకీయ స్వాతంత్య్రానికి అర్థం లేదు’

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+ఈరోజు సంచికతో సాక్షి కేలండర్ | వెల: ₹ 8.00 | సంపుటి: 18 | సంచిక: 277

SUNDAY Special | ఆదివారం 28-12-2025

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

పర్సనల్ కేర్

వైద్యరంగంలో ఏడాదికేడాది సరికొత్త చికిత్సా ప్రక్రియలు చోటుచేసుకుంటున్నాయి. మనమంతా 2026లోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఈ ఏడాది హెల్త్‌కేర్ రంగంలో నమోదైన కొన్ని మార్పులు..

- వివరాలు 11లో

టెస్టుల్లో తడబాటు..

ఇంగ్లండ్‌లో యువ జట్టుతో ఓటమి లేకుండా తిరిగొచ్చామని సంబరం ఒకవైపు.. సొంతగడ్డపై సఫారీలకు సిరీస్ కోల్పోయిన పరాభవం మరోవైపు.. వన్డేల్లో పుష్కర కాలం తర్వాత ఐసీసీ ట్రోఫీ ఆనందం ఇంకోవైపు.. మొత్తంగా 2025లో భారత జట్టు మిశ్రమ ఫలితాలు.

- వివరాలు 12లో

ఈ ఏటి టాప్ 10 న్యూస్ మేకర్స్

2025లో కొందరు మెరుపులు మెరిపిస్తే.. ఇంకొందరు మరకలు అంటించుకున్నారు. అలా వార్తల్లో నిలిచిన ప్రముఖుల గురించి..

వివరాలు 6లో ▸

వారి సంస్థాగత బలం అద్భుతం

కాంగ్రెస్‌లో లుకలుకలు మళ్లీ బయటపడ్డాయి. బీజేపీ–ఆర్‌ఎస్‌ఎస్‌ల సంస్థాగత బలం అద్భుతమంటూ దిగ్విజయ్ కొనియాడారు.

వివరాలు 6లో ▸

5 నుంచి ‘బచావో అభియాన్’

మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన ‘వీబీ–జీ రామ్ జీ’కి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమించాలని సీడబ్ల్యూసీ నిర్ణయించింది.

వివరాలు 6లో ▸

యాపద్బాంధవులు

మహిళలకు ఏ క్షణంలో ఏ ముప్పు పొంచి ఉంటుందో తెలియదు. ఈ నేపథ్యంలో ఉమెన్ సేఫ్టీ యాప్స్‌కు ప్రాధాన్యం పెరిగింది.

వివరాలు 11లో ▸

నాడు పింఛన్ వచ్చింది.. నేడు ఏం పాపం చేశాను?

శ్రీకాకుళం జిల్లా జి.సిగడాం మండలం చెట్టుపొదిలాం గ్రామానికి చెందిన గడే తేజకు రెండు కాళ్లు కదలవు. మాటలు సరిగా రావు. వైద్యులు 98 శాతం వైకల్యం ఉందని ధ్రువపత్రం ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో దివ్యాంగుల పింఛన్ వచ్చేది. ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వం ఉన్న పింఛన్‌ను సైతం తొలగించింది. ఎందుకు తొలగించారో చెప్పే వారు లేరు. ఎన్నిమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేదు. నేను ఏం పాపం చేశాను? ఎందుకు నా పింఛన్ ఆపేశారని బాధితుడు కన్నీటి పర్యంతం అవుతున్నాడు.

• ‘దివ్యాంగ’ ప్రభుత్వం!

అభాగ్యులతో చెలగాటం

19 నెలలుగా కొత్తగా ఒక్క పింఛన్ ఇవ్వని చంద్రబాబు సర్కారు

కాళ్లు.. చేతులు.. కళ్లు లేని దివ్యాంగులపై కనికరం కరువు

ఒంటరి మహిళలపై నిర్దయ.. మంచానికే పరిమితమైన జీవచ్ఛవాల పట్లా నిర్లక్ష్యం

- అర్హత ఉన్నప్పటికీ ఎండమావిగా మారిన సదరం సర్టిఫికెట్
- కష్టపడి తెచ్చుకున్నా పింఛన్‌కు దరఖాస్తు చేసుకునే దారేలేని వైనం
- తహసీల్దార్, కలెక్టర్‌లకు ఎన్నిమార్లు విన్నవించినా స్పందన శూన్యం
- వెబ్ సైట్ ఓపెనయ్యేది ఎప్పుడు.. దరఖాస్తు చేసేదెప్పుడు.. పెన్షన్ వచ్చేదెప్పుడు?
- ఊరూరా అర్ధాకలితో కళ్లు కాయలు కాసేలా అభాగ్యుల ఎదురుచూపులు
- ఆదుకునే మనసు లేని పాలనలో సామాజిక బాధ్యతకు కొత్త అర్థం
- ప్రతి నెలా తగ్గుతున్న లబ్ధిదారుల సంఖ్యే నిదర్శనం
- వైఎస్ జగన్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు కొత్త పింఛన్లకు అవకాశం

2 లో

జగన్ సీఎం అయ్యే నాటికి పింఛన్లు	39 లక్షలు
వైఎస్ జగన్ ప్రభుత్వంలో ఇచ్చిన పింఛన్లు	66,34,372
ప్రస్తుతం ఇస్తున్న పింఛన్లు	61,24,605
బాబు ప్రభుత్వంలో కోత	5,09,767

రాష్ట్రంలో చంద్రబాబు సర్కారు సామాజిక బాధ్యతను గాలికొదిలేసింది. కొత్తగా ఒక్క పింఛన్ ఇవ్వకపోగా, ఉన్న పింఛన్లలో నెల నెలా కోత పెడుతోంది.. నోటీసులతో బెంబేలెత్తిస్తూ అర్హులైన లబ్ధిదారులను కుదిస్తోంది.. పేదరికంలో మగ్గిపోతూ.. నడవలేని దుస్థితిలో.. కుటుంబ సభ్యుల సహకారంతో ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌కు చేరుకుని ‘కనికరించండయ్యా.. మా దీనస్థితిని చూడండయ్యా.. పింఛన్ ఇప్పించండయ్యా..’ అంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు. జిల్లా సర్వోన్నతాధికారులైన కలెక్టర్లు అభాగ్యుల వినతి పత్రం తీసుకోవడం తప్ప ఏమీ చేయలేని అసహాయ స్థితిలో ఉండిపోతున్నారు.. ‘ఇది సర్కారు పెద్దల నిర్ణయం.. మా చేతిలో ఏమీ లేదు’ అని చెప్పలేక పోతున్నారు.. వెరసి అభాగ్యులు ప్రతి వారం కాళ్లరిగేలా తిరుగుతున్నారు.

మళ్లీ ఎవరిని చంపడానికి వచ్చారు?

మీ సానుభూతి మాకు అవసరం లేదు..

3లో

కేంద్రమంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యే శ్రావణ్‌కు రాజధాని రైతుల నుంచి నిరసన సెగ

మందడం గ్రామంలో రైతు రామారావు బంధువుల ఆగ్రహం

కేంద్ర మంత్రి పెమ్మసానిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతు రామారావు కుటుంబసభ్యులు

హక్కులు రావడమే వారికి శాపం

- ఫ్రీహోల్డ్ భూములపై ఏడాదిన్నరగా కక్ష.. 20 లక్షల మంది రైతులు లబోదిబో
- సక్రమంగా ఉన్నట్లు తేలినా 22ఏ జాబితాలోనే కొనసాగింపు
- పేదలకు మేలు చేసే సంస్కరణను వక్రీకరించి రాజకీయాలు
- వైఎస్ జగన్ హయాంలో యాజమాన్య హక్కులు
- 27.40 లక్షల ఎకరాలకు చెందిన అసైన్డ్ రైతులకు సంపూర్ణ హక్కులు

3 లో

దుర్గ గుడికి కరెంట్ కట్

10 లో

నేటి గుడ్డు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹96	ఫారం దగ్గర లైవ్ బర్డ్	142 కిలో	డ్రస్డ్ స్కిన్‌తో	245 కిలో
	రిటైల్ లైవ్ బర్డ్	169 కిలో	స్కిన్ లెస్	279 కిలో

Conditions Apply

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

ఇకంజెక్ట్

PPP అంటే పరువు పోగొట్టుకున్న ప్రభుత్వమని ఎవరన్నారయ్యా?



ఎరువు.. ధరల దరువు

- భారీగా పెరిగిన కాంప్లెక్స్ ఎరువుల ధరలు.. తాజాగా పెంచిన కంపెనీలు
- బస్తాకు రూ.100 నుంచి రూ.500 వరకు పెంపు
- మార్కెట్‌లో ఎమ్మార్పీకి మించి యూరియా, డీఏపీ విక్రయాలు
- అన్నదాతల గగ్గోలు

10 లో

మెడికల్ కాలేజీలు ప్రైవేట్‌పరమా?

- ప్రభుత్వాన్ని నడిపేవాడు అమ్ముడుపోయాడు.. పీపీపీ పేరిట కట్టబెట్టడం ఏపీ ప్రజలకు నష్టం
- కళ్లముందే విశాఖ స్టీల్‌ప్లాంట్ వ్యాపారం
- ప్రజలు ఎవరిని బలపరచాలో నేర్చుకోవాలి: సినీ నటుడు ప్రకాష్‌రాజ్ వ్యాఖ్యలు

14 లో

దేవుడా.. ఇదేం విడ్డూరం!

డిసెంబర్ 30, 31, జనవరి 1న శ్రీవారి దివ్య దర్శనం, సర్వ దర్శనం టోకెన్లు బంద్

- గోవింద మాల ధరించిన భక్తులకూ తప్పని తిప్పలు
- తిరుమల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా టీటీడీ నిర్ణయం
- ఆన్‌లైన్ లక్కీ డిప్ ద్వారా టికెట్లు పొందిన వారికి మాత్రమే వైకుంఠ ద్వార దర్శనం
- ఇతరులెవరూ ఆ రోజుల్లో తిరుమలకు రావొద్దని ప్రకటన

5 లో

టీటీడీ ఒంటెత్తు పోకడలపై మండిపడుతున్న శ్రీవారి భక్తులు

నెల్లూరు జిల్లాలోకి గూడూరు

- నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్ డివిజన్
- మార్కాపురం జిల్లాలోకి దొనకొండ, కురిచేడు మండలాలు
- కొత్తగా మడకశిర రెవెన్యూ డివిజన్
- జిల్లాల పునర్విభజనలో మార్పు చేర్పులు.. ఈ నెల 31న తుది నోటిఫికేషన్ జారీ
- ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షలో నిర్ణయాలు

10 లో

కొనసాగుతున్న కక్షసాధింపు

- ‘పుష్ప-2’ తొక్కిసలాట కేసులో ఏ-11గా అల్లు అర్జున్.. 23 మందిపై చార్జిషీట్ దాఖలు చేసిన పోలీసులు
- సంధ్య థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యంతోనే అని తేలినా వదలని వైనం
- బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం చేసిన అల్లు అర్జున్
- గాయపడిన శ్రీతేజ చికిత్సకు అవసరమైన ఖర్చు భరింపు.. అయినా కక్ష పూరితంగా వ్యవహరించడంపై సినీ వర్గాల విస్మయం
- ఇలాగైతే ఏపీలో బాబుపై ఎన్ని కేసులు పెట్టాలి?
- గోదావరి పుష్కరాలు, సభల్లో తొక్కిసలాటతో పదుల సంఖ్యలో జనం మృతి

14 లో

డా. రెడ్డీస్ మరియు నెస్లే హెల్త్ సైన్స్ లిమిటెడ్ నిర్వహిస్తున్న ప్రజా అవగాహన కార్యక్రమం.

1. ఈ సమాచారం వైద్యుని సలహాకు ప్రత్యామ్నాయం కాదు.
2. వైద్య సంబంధిత సలహాల కోసం మీ డాక్టర్‌ను సంప్రదించండి.

మంచానికే పరిమితమైనా అందని పింఛన్

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం గజ్జనపూడికి చెందిన ఇతని పేరు కాకర అబ్బులు. వయసు 58 సంవత్సరాలు. రెండేళ్ల క్రితం జామాయిల్ చెట్టు నరుకుతుండగా చెట్టు మీద పడటంతో మెడ విరిగిపోయింది. మెడకు శస్త్ర చికిత్స అనంతరం కోలుకుంటుండగా, నడుం నొప్పి ప్రారంభమైంది. నడుము దెబ్బతిందని వైద్యులు ధ్రువీకరించారు. ఇప్పటికీ మంచానికే పరిమితమయ్యాడు. 'నా కుమారుడు శాంతిప్రసాద్ 10వ తరగతితో చదువు ఆపేసి కూలి పనులకు వెళుతున్నాడు. నాకు సదరం సర్టిఫికెట్ మంజూరైనా పింఛన్ మంజూరు కాలేదు.' అని అబ్బులు ఆవేదన వ్యక్తం చేశారు.

● 'దివ్యాంగ' ప్రభుత్వం!

అభాగ్యులతో చెలగాటం

19 నెలలుగా కొత్తగా ఒక్క పింఛన్ ఇవ్వని చంద్రబాబు సర్కారు

కాళ్లు.. చేతులు.. కళ్లు లేని దివ్యాంగుల పట్లా కనికరం కరువు

రూపాయికి, అర్ధ రూపాయికి కార్పొరేట్లకు భూములు కట్టబెడుతున్న చంద్రబాబు సర్కారు పేదల పింఛన్ 'ఆశ'పై మాత్రం నీళ్లు చల్లుతూనే ఉంది. కనీసం దరఖాస్తు చేసుకునే అవకాశం కూడా ఇవ్వకుండా అత్యంత దారుణంగా వ్యవహరిస్తుండటం బహుశా దేశంలో ఒక్క మన రాష్ట్రంలో తప్ప మరెక్కడా ఉండి ఉండదు. పైకి మాత్రం వాట్సాప్ గవర్నెన్స్ అంటూ గొప్పలకు కొదవ లేదు.. ఇలా వాట్సాప్‌లో మెసేజ్ చేస్తే అలా సమస్య పరిష్కరించేస్తామంటూ ఊదరగొడుతోంది. కానీ, రాష్ట్ర వ్యాప్తంగా 'సాక్షి' పరిశీలనలో ఊరూరా కన్నీటి గాథలే కనిపించాయి.

అయ్యా.. నీ కాళ్లు మొక్కుతా.. పింఛను ఇప్పించండి

తిరుపతి కలెక్టరేట్‌లో గత సోమవారం పింఛను కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు దివ్యాంగులు, మానసిక రోగులు, వితంతువులు, వృద్ధులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. 'అయ్యా మీ కాళ్లు మొక్కుతాం.. మాకు పింఛను ఇప్పించండి సార్..' అంటూ అధికారులను, కలెక్టర్ వెంకటేశ్వర్, చివరకు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ని సైతం వేడుకున్నారు. పింఛన్లు పొందడానికి తమకు పూర్తి అర్హత ఉందని.. ప్రభుత్వం నుంచి అనుమతులు ఇప్పించాలంటూ వారు విజ్ఞప్తి చేశారు.

సాక్షి ప్రతినిధి, విజయనగరం/సాక్షి నెట్‌వర్క్: రోజులు గడుస్తున్నాయి.. వయసు పెరుగుతోంది.. 60.. 61.. 62.. కానీ ప్రభుత్వం నుంచి పింఛన్ రాలేదు. 60 ఏళ్లు నిండిన వారికి వృద్ధాప్య పింఛన్ అందిస్తాం అని ఎన్నికలప్పుడు చంద్రబాబు చెప్పిన మాటలు నీటి మూటలే అని తేటతెల్లమైంది.. పోనీ, దివ్యాంగులనైనా కనికరిస్తున్నారా.. అంటే అదీ లేదు.. ఒంటరి మహిళల ఊసే లేదు.. ఇదే చంద్రబాబు గత ప్రభుత్వంలో అయితే పింఛన్ తీసుకుంటున్న వారు ఎవరైనా చనిపోతేనే.. ఆ స్థానంలో తిరిగి మరొకరికి పింఛన్ ఇచ్చే వారు. ఇప్పుడు ఆ పరిస్థితి కూడా లేదు. దరఖాస్తు చేసుకునే అవకాశమే లేకుండా చేశారు. సచివాలయంలో అడిగితే వాళ్లకు ఏ సమాచారం లేదని చెబుతున్నారు. ఆన్‌లైన్లో ఎప్పుడు దరఖాస్తు చేయాలో తెలియడం లేదు. దానికి ఎప్పుడు అవకాశం కల్పిస్తారో అంతకంటే తెలియదు. ఊళ్లలో వృద్ధులు మాత్రమే కాదు కదల్లేని దివ్యాంగులు సైతం పెన్షన్ల కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. ఓట్ల కోసం మాటలు చెప్పినంత సులువుగా చంద్రబాబు పని చేయడంలేదని, పూట గడవక అల్లాడిపోతున్నా ఆదుకోవడం లేదంటూ వాపోతున్నారు. రాష్ట్రంలోని ప్రతి మండలంలో.. ప్రతి ఊళ్లోనూ పింఛన్ గాథలు చూస్తుంటే కంట నీరొస్తోంది.

ఇటు కొత్త పింఛన్ ఇవ్వకపోగా గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో పెన్షన్లు అందుకున్న లక్షల మందిని ప్రభుత్వం ఈ పథకానికి దూరం చేసింది. సూపర్ సిక్స్ పేరిట ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు.. తర్వాత తన నిజ స్వరూపం చూపుతున్నారు. రకరకాల కారణాలతో పెన్షన్ల సంఖ్యను కుదిస్తూ వస్తున్నారు. 2019లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చే నాటికి 39 లక్షలు మాత్రమే పింఛన్లు ఉన్నాయి. 2024 మార్చిలో ఎన్నికల సమయానికి వైఎస్ జగన్ ప్రభుత్వం 66,34,372 మందికి పింఛన్లు ఇచ్చేది. కానీ ప్రస్తుతం చంద్రబాబు సర్కారు వాటిని ఇప్పుడు 61,24,605 మాత్రమే పరిమితం చేసింది. అంటే ఏకంగా 5 లక్షలకు పైగా పెన్షన్లను నిర్దాక్షిణ్యంగా కత్తిరించింది. కొత్తగా ఒక్కరికి కూడా పింఛన్ ఇవ్వకపోగా, విధి వంచితులైన దివ్యాంగుల పట్ల కనీసం జాలి, దయ చూపకుండా అమానవీయంగా వారి పెన్షన్లను కూడా కట్ చేశారు..

పింఛన్లలో కోతలే కోతలు

చేస్తున్నారు. రీ–వెరిఫికేషన్ పేరిట వారికి నరక యాతన చూపిస్తున్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ పింఛన్ అందేది. అర్హులు ఎవరైనా మిగిలిపోయి ఉంటే ఎప్పటికప్పుడు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇచ్చి, మంజూరు చేసేది. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా సదరం క్యాంపులు ఏర్పాటు చేసి, సర్టిఫికెట్లు మంజూరు చేసింది. 2024 మార్చి నాటికి 8,13,316 మంది దివ్యాంగులకు పెన్షన్లు ఇచ్చింది. కానీ చంద్రబాబు ప్రభుత్వం రకరకాల వెరిఫికేషన్ల పేరిట వీరి సంఖ్యను నెల నెలా తగ్గిస్తోంది. రీ–వెరిఫికేషన్ అంటూ వారిని సదరం పేరిట మళ్లీ మళ్లీ ఆస్పత్రులకు తిప్పుతోంది. తొలగించిన వారితో పాటు రెండు మూడు లక్షల మంది కొత్తగా పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు. చంద్రబాబును నమ్మి మోసపోయామని ఊరూరా ప్రజలు ఇప్పుడు వాపోతున్నారు.

ఈమెకు అర్హత లేదా?

పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలం పాంచాలి గ్రామానికి చెందిన జయశ్రీ పుట్టుకతోనే మానసిక దివ్యాంగురాలు. పూర్తిగా మంచానికే పరిమితం. ఆమెతో పాటు.. ఒకరు కచ్చితంగా తోడు ఉండాల్సిందే. నెలవారీ మందులకే రూ.వేలల్లో ఖర్చు అవుతోంది. మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు సామాజిక పింఛను అందిస్తున్నామని చంద్రబాబు ప్రభుత్వం చెబుతోంది. జయశ్రీకి మాత్రం కేవలం రూ.6 వేలు అందిస్తోంది. తమ బిడ్డ పరిస్థితిని పరిశీలించి పింఛన్ మొత్తాన్ని పెంచాలని తల్లిదండ్రులు రమణమ్మ, వెంకటరావు అధికారులు, ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకుంటూనే ఉన్నారు. గత సోమవారం కూడా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.



ఎంత తిరిగినా పట్టించుకోవడంలేదు

'మేడం.. మా నాన్న మహబూబ్‌బాషాకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి కాళ్లు, చేతులు చచ్చుబడ్డాయి. పింఛన్ మంజూరు కోసం సదరం క్యాంప్ చుట్టూ తిరుగుతున్నా ఎవరూ స్పందించడం లేదు. మా అమ్మ హమీదాబీకి ఏడాది నుంచి టీబీ సోకడంతో రెండు కాళ్లు పని చేయక మంచం పట్టింది. గతంలో నాకు రోడ్డు ప్రమాదంలో కాలు విరగడంతో రాడ్లు వేశారు. అయినా అతి కష్టంగా ఇన్నాళ్లూ పాలిష్ కటింగ్ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొచ్చాను. ఇక నాకు ఓపిక సరిపోవడం లేదు మేడం.. మా అమ్మా నాన్నలకు పింఛన్ అయినా ఇప్పించండి.. లేదా నా కిడ్నీలు అమ్ముకుని మా అమ్మనాన్నలను పోషించుకోవడానికి అనుమతైనా ఇవ్వండి' అంటూ నంద్యాల జిల్లా దొర్నిపాడుకు చెందిన అన్వర్‌బాషా గత మంగళవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కన్నీటి పర్యంతమయ్యాడు. కనీసం ఇద్దరిలో ఎవరో ఒకరికి పింఛన్ మంజూరు చేయాలని వేడుకున్నాడు. ఎంపీడీఓ సావిత్రి అతని నుంచి అర్జీ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పింఛన్ మంజూరుకు కృషి చేస్తామన్నారు. కాగా, రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కొత్తగా ఒక్కరికి కూడా పింఛన్ మంజూరు చేయలేదని, కనీసం ఇలాంటి వారిపట్ల అయినా కనికరం చూపడం లేదనే విషయం అక్కడ చర్చకు వచ్చింది.

ఇది కడుపు కొట్టడమే..

ఇతని పేరు శ్రీనివాసులు. శ్రీ సత్యసాయి జిల్లా పేరూరుకు చెందిన ఇతనికి 2010లో జరిగిన ప్రమాదంలో వెన్నెముక చితికిపోయింది. అప్పటి నుంచి మంచం, వీల్ చైర్‌కే పరిమితం. ఎటూ కదల్లేడు. గత 15 సంవత్సరాల్లో వైద్య ఖర్చుల కోసం తన పది ఎకరాల భూమిని సైతం అమ్ముకున్నాడు. 90 శాతం వైకల్యం ఉందని వైద్యులు సర్టిఫికెట్ జారీ చేశారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఇతనికి రూ.6 వేల పింఛన్ మంజూరు చేసింది. కూటమి ప్రభుత్వం రీ–వెరిఫికేషన్ పేరుతో దివ్యాంగ శాతాన్ని 77కు తగ్గించేసింది. దీంతో పూర్తి వైకల్యం కలిగిన బాధితులకు వచ్చే రూ.15 వేల పింఛన్‌కు అర్హత లేకుండా పోయింది. ఈనెల 22న కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు తన గోడు విన్నవించుకున్నాడు.

19 నెలలుగా ఎదురుచూపులు

ఈమె పేరు అబ్బోల్ల లక్ష్మీదేవి. శ్రీ సత్య సాయి జిల్లా నల్లచెరువు మండలం చెరువు వాండ్లపల్లి గ్రామం. ఈమె రెండేళ్ల కిందట గ్రామంలో కూలి పనులకు వెళ్లి వేరుశనక్కాయలు ఆడిస్తుండగా ప్రమాదవశాత్తు ఆమె కుడి చేయి మిషన్‌లో ఇరుక్కొని కట్ అయ్యింది. ఆస్పత్రిలో చికిత్స పొంది కోలుకున్న తర్వాత సదరం సర్టిఫికెట్ తీసుకుంది. చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడి 19 నెలలైంది. అన్ని అర్హతలున్నా పెన్షన్ కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతోంది. ఆన్‌లైన్‌లో పెన్షన్‌కు సంబంధించిన సైట్ ఓపెన్ కాలేదని అధికారులు వెనక్కి పంపిస్తున్నారని వాపోతోంది.

నా గోడు పట్టించుకునే వారేరీ?

శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం బొగిడియా పుట్టుగకు చెందిన బొగిడియా లక్ష్మి కూలి పని చేస్తుండగా ఏడాదిన్నర క్రితం ప్రమాదవశాత్తు కుడి కాలు కోల్పోయింది. ఎన్నిమార్లు విన్నవించినా ఫలితం లేదని, తనకు పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని కన్నీటి పర్యంతమవుతోంది. కొబ్బరి తోటల్లోకి వెళ్లి ఇదివరకట్లా పనులు చేయలేక పోతోంది. పూరింట్లో ఉంటున్న ఈమె.. తన ఇద్దరు పిల్లలను పోషించుకోవడానికి అగచాట్లు పడుతోంది. తనకు 84 శాతం దివ్యాంగురాలిగా గుర్తింపు సర్టిఫికెట్ ఇచ్చినా.. ఈ ప్రభుత్వం తనకు ఎందుకు పింఛన్ ఇవ్వడం లేదో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తోంది. నా గోడు పట్టించుకునే నాథుడే కరువయ్యాడని విలపిస్తోంది.

అర్హత ఉన్నా పింఛన్ ఇవ్వడం లేదు

విజయనగరం జిల్లా రాజాం మండలం పెనుబాక గ్రామానికి చెందిన సత్యం, సీతమ్మ దంపతులది నిరుపేద కుటుంబం. సెంటు భూమి కూడా లేదు. దివ్యాంగుడైన లక్ష్మణ అనే కుమారుడు ఉన్నాడు. అంతు చిక్కని వ్యాధితో పక్షవాతానికి గురికావడంతో అతని రెండు కాళ్లు, చేతులు చచ్చుబడిపోయాయి. మంచానికే పరిమితం అయ్యాడు. ఆ వృద్ధులు బతకడమే కష్టం అనుకుంటే వారికి బరువుగా మారాడు. లక్ష్మణకు 2024లో సదరం ధ్రువీకరణ పత్రం ఇచ్చారు. ఆ తర్వాత పింఛన్‌కు దరఖాస్తు చేశారు. ఎదురు చూపులే తప్ప ఫలితం లేదు. తామెంత కాలం బతికి ఉంటామో తెలియదని, తమ తదనాంతరం తమ కొడుకు పరిస్థితి ఏమిటని వారు విలపిస్తున్నారు.

వెన్నుపూస దెబ్బతిన్నా..

డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం కామనగరువు పితానివారిపాలెనికి చెందిన నాగవరపు శ్రీనివాసరావుకు వెన్నుపూస దెబ్బతింది. కాళ్లు పని చేయడం లేదు. మంచానికే పరిమితమయ్యాడు. 81 శాతం దివ్యాంగత్వం ఉందని సదరం సర్టిఫికెట్ ఇచ్చారు. పింఛన్‌కు ఎన్నిసార్లు దరఖాస్తు చేసినా ఫలితం లేదు. శ్రీనివాసరావును తీసుకుని ఆయన భార్య సత్యవతి కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతోంది. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావును సైతం కలిశారు. అయినా ఫింఛన్ మంజూరు కాలేదు.

ఒక్క అడుగేయలేదన్నా కనికరం లేదు

తిరుపతి జిల్లా పాకల మండలం రమణయ్యగారిపల్లెకి చెందిన హేమలత, రమణయ్యకు ఇద్దరు పిల్లలు. పెద్ద బిడ్డ హన్విత (6) మానసిక వైకల్యంతో మంచానికే పరిమితం. అడుగు తీసి అడుగు వేయలేదు. అత్యంత పేద కుటుంబం. సెంటు భూమి లేదు. వ్యవసాయ కూలి పనులకు వెళుతుంటారు. పింఛన్ డబ్బులు వస్తే బిడ్డ వైద్య ఖర్చులకు సాయంగా ఉంటుందని ఏడాదిగా పింఛన్ కోసం తిరుగుతూనే ఉన్నారు. క్షేత్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు తాము మొరపెట్టుకున్నా.. పింఛన్ దరఖాస్తుకు అనుమతులు రాలేదని చెబుతున్నారు.

రెండేళ్ల నుంచి తిరుగుతున్నా...

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం అమలాపురానికి చెందిన రావి సత్యవతి భర్త రెండేళ్ల కిందట చనిపోయాడు. అప్పటి నుంచి వితంతు పింఛన్ మంజూరు చేయాలని సచివాలయం చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. 'జగన్ బాబు ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు గ్రామంలో మాలాంటోళ్లకు పింఛన్లు ఇచ్చేవోళ్లు, నాఖర్మేటో భర్త పోయి ఏ ఆసరా లేకుండా ఇబ్బంది పడుతున్నా. ఇప్పుడు పింఛన్ కోసం కాళ్లరిగేలా తిరుగుతున్నాను. పింఛన్ రావాలంటే నేను కూడా పోవాలేమో. చంద్రబాబు వచ్చేక కొత్తగా ఒక్కరికీ పింఛన్ ఇవ్వలేదంట' అని వాపోతోంది.

తోడ్పాటు కోసం ఎదురుచూపు

బాపట్ల జిల్లా కొల్లూరు మండలం అనంతవరం గ్రామానికి చెందిన పెరికల శకుంతల ఏడాదిన్నర క్రితం ఉన్న పళంగా పక్షవాతం బారిన పడింది. కాలకృత్యాలు సైతం మంచంలోనే తీర్చుకోవాల్సిన పరిస్థితి. పక్షవాతం రోగులకు ఇచ్చే పింఛన్ రూ.15 వేలకు నోచుకోలేదు. సదరం క్యాంపుల చుట్టూ తిరిగి తిరిగి ఎట్టకేలకు 90 శాతం వైకల్యం ఉన్నట్లు ధృవీకరణ పత్రం తెచ్చుకున్నా పింఛన్ అందడం లేదు. డైపర్లు, నెలవారి మందుల కోసం నెలకు రూ.8 వేలు ఖర్చు చేస్తున్న ఆ కుటుంబానికి ప్రభుత్వ తోడ్పాటు అందడం లేదు.

నా కాలు చూడండయ్యా..

ఇతని పేరు గంటస్వామి. పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు. మధుమేహంతో రెండేళ్ల క్రితం కాలు తీసేశారు. చేతి వేలు కూడా తీసేశారు. పని చేసుకోలేడు. రెక్కాడితే గాని డొక్కాడని బతుకు. చిన్న బడ్డీ కొట్టు పెట్టుకున్నా, దాని ఆదాయం ఏమాత్రం సరిపోవడం లేదు. దీంతో పూట గడవడానికి ఒక్కోసారి అడుక్కోవాల్సి వస్తోంది. 'ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి 2024లో సదరం ధ్రువపత్రం తెచ్చుకున్నాను. 75 శాతం వికలాంగత్వం ఉందని సర్టిఫికెట్ ఇచ్చారు. పింఛన్ కోసం వినతి పత్రం ఇస్తే ప్రభుత్వం నుండి అనుమతి రాలేదని చెప్తున్నారు. నాలాంటి వికలాంగుల కోసం అనుమతులు వచ్చే వరకు వేచి ఉంటే నా బతుకు ఏమైపోవాలి? నా కాలు వైపు ఓసారి చూడండయ్యా' అని వేడుకుంటున్నాడు.

ఎన్నిమార్లు వినతులివ్వాలి?

ఈమె పేరు కె.నళిని. చిత్తూరు జిల్లా నగరి మండలం ఎం.కొత్తూరు గ్రామం. భర్త, ముగ్గురు పిల్లలతో నిశ్చింతగా సాగుతున్న ఈమె జీవితంలోకి కష్టం ఒక్కసారిగా వచ్చిపడింది. గ్రానైట్ క్వారీలో పని చేస్తూ కుటుంబ పోషణ భారం చూసుకునే ఈమె భర్త అనారోగ్యంతో గత ఏడాది మృతి చెందాడు. దీంతో పిల్లల పోషణ భారం ఆమెపై పడింది. పెద్దగా ఆస్తులు లేవు. 10వ తరగతి వరకు మాత్రమే చదువుకోవడంతో తాపీ పనుల్లో కూలీగా చేరింది. వితంతు పింఛను కోసం ఎన్నిమార్లు వినతి పత్రాలు ఇస్తున్నా పింఛన్ మంజూరు కాలేదని కన్నీటిపర్యంతమవుతోంది.

కాళ్లరిగేలా తిరుగుతున్నా..

ఈమె పేరు వంతాల రాధిక. అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండలం పోతంగి పంచాయతీ పరిధిలోని పనసపుట్టు గ్రామం. భర్త జోగేశ్వరరావు 2025 మార్చి 22న అనారోగ్యంతో మృతి చెందాడు. ముగ్గురు ఆడ పిల్లలతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతోంది. తిండి గింజల కోసం వ్యవసాయమే ఆధారం. వితంతు పింఛన్ సౌకర్యం కల్పించాలని 10 నెలల నుంచి గ్రామ సచివాలయం, డుంబ్రిగుడ మండల పరిషత్ కార్యాలయాలకు కాళ్లరిగేలా తిరిగినా ఎవరూ పట్టించుకోలేదు. ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినా కనికరించలేదు.

దరఖాస్తే తీసుకోవడం లేదు

ఇతని పేరు గద్దల రామకృష్ణ. ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం కోకిలంపాడు. వ్యవసాయ కూలీ. భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఏడాదిన్నర క్రితం కూలి పనికి వెళ్లి మెట్లపై నుంచి కిందపడిపోయాడు. వెన్నెముక విరిగిపోయింది. రెండుసార్లు ఆపరేషన్ చేయాల్సి వచ్చింది. ఉన్నదంతా వైద్యానికే ఖర్చు అయింది. అయినా పూర్తిగా కోలుకోలేదు. వీల్ చైర్‌కు పరిమితమయ్యాడు. 87 శాతం వైకల్యం ఉన్నట్లు ధ్రువీకరణ పత్రం కూడా తీసుకున్నాడు. ఆర్డీఓ కార్యాలయానికి వెళితే గ్రామ సచివాలయానికి వెళ్లాలని చెప్పారు. దరఖాస్తు కూడా తీసుకోకుండానే వెనక్కు పంపారు. గ్రామ సచివాలయంలో అడిగితే ఆన్‌లైన్‌లో సైట్ ఓపెన్ కావడం లేదని చెబుతున్నారు. ఎన్నిసార్లు తిరిగినా అదే సమాధానం వస్తోందని బావురుమంటున్నాడు.

వైకల్యం కనిపించడం లేదేమో!

నంద్యాల జిల్లా రుద్రవరం మండలం ఎల్లావత్తులకు చెందిన ఇట్టే భూపాల్‌కు ప్రమాదవశాత్తు ఏడాదిన్నర క్రితం కుడికాలు పోయింది. ఒంటి కాలితో అవస్థలు పడుతున్నాడు. ఏదైనా అత్యవసర పని నిమిత్తం కొద్ది దూరం వెళ్లాల్సి వస్తే కర్రల సాయంతో నడుస్తున్నాడు. తనకు పింఛన్ మంజూరు చేయాలని ఏడాదిన్నరగా అధికారుల చుట్టూ తిరుగుతున్నాడు. అయినా ఫలితం లేదు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రనాథ్‌రెడ్డి ఆ గ్రామానికి వెళ్లగా ఆయన వద్దకు వెళ్లి వికలాంగత్వ ధ్రువపత్రం, పోగొట్టుకున్న కాలిని చూపించి తనకు పింఛన్‌కు అర్హత ఉన్నప్పటికీ కొత్త పింఛన్ మంజూరు చేయడం లేదని విలపించాడు.

క్లుప్తంగా...

జరీబా? మెట్టా?

- 202.205 ఎకరాల భూమి స్థితిని తేల్చడానికి కమిటీ
- 45 రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని ఉత్తర్వులు

సాక్షి, అమరావతి: తొలి విడత భూసమీకరణ కింద సీఆర్‌డీఏకు రైతులు ఇచ్చిన 202.205 ఎకరాలు జరీబా? మెట్ట భూమా? అన్నది తేల్చడానికి రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గుంటూరు జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ అధ్యక్షతన భూగర్భ జలశాఖ జాయింట్ డైరెక్టర్ ఎస్.శ్రీనివాస్, ఉద్యానవన శాఖ ఏడీ ఎం.వెంకటేశ్వర్లు, సీసీఎల్‌ఏ జేడీ(సర్వే) కెజీయా, వ్యవసాయ శాఖ ఏడీ శ్రీధర్ సభ్యులుగా రాష్ట్రస్థాయి కమిటీని నియమించారు. పులిచింతల ప్రాజెక్టు భూసేకరణ విభాగం స్పెషల్ కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా కమిటీ క్షేత్ర స్థాయిలో 202.205 ఎకరాల భూమిని పరిశీలించనుంది. ఉపగ్రహ ఛాయాచిత్రాల ఆధారంగా 2014, డిసెంబర్ 8 నాటికి ఏ భూమిలో బోరు బావులు ఉన్నాయో గుర్తించి గుంటూరు జాయింట్ కలెక్టర్‌కు నివేదిక ఇవ్వాలి. దాని ఆధారంగా రాష్ట్ర స్థాయి కమిటీ ఆ భూముల్లో ఏది జరీబు? ఏది మెట్ట? అన్నది తేల్చుతూ 45 రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని నిర్దేశించారు.

జరీబు భూములపై త్వరలో నిర్ణయం

కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

తాడికొండ: జరీబు భూములపై రాష్ట్ర స్థాయి కమిటీ రిపోర్టు వచ్చిన అనంతరం వాస్తవ హక్కుదారులు ఎవరనేది వెల్లడిస్తామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. రాజధాని ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై శనివారం సీఆర్డీఏ కార్యాలయంలో రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్‌తో కలిసి పెమ్మసాని సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సెంట్ల కంటే తక్కువ ప్లాట్లు ఉన్నవాళ్లు 415 మంది ఉన్నారని, వారి సమస్యలూ పరిష్కరిస్తున్నామన్నారు. 2013 కంటే ముందు భూములిచ్చిన రైతులు కూడా తమను ల్యాండ్ పూలింగ్ కింద పరిగణించాలని అడుగుతున్నారని, కానీ చట్టపరంగా సాధ్యం కావడం లేదని పేర్కొన్నారు. వీధి పోటు భూములపై రైతుల విజ్ఞాపనలను తర్వాత పరిగణిస్తామన్నారు. త్రీమెన్ కమిటీ నిర్ణయం ప్రకారం తిరిగి లంక భూముల విషయంలో 356కు గాను 79 మంది మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, మిగిలిన వారూ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. గన్నవరం ఎయిర్ పోర్టుకు సంబంధించి చర్చించామని, లార్జ్ రిటర్నబుల్ ప్లాట్ల విషయంలో ఉన్న ఇబ్బందులను పరిష్కరిస్తామని కేంద్రమంత్రి పేర్కొన్నారు. హెల్త్ కార్డులు, పెన్షన్లు తదితర అంశాలపైనా చర్చించామన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులను జనవరి 1వ తేదీ నుంచి ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు.

హక్కులు రావడమే వారికి శాపం

ఫ్రీహోల్డ్ భూములపై ఏడాదిన్నరగా కక్ష / 20 లక్షల మంది రైతులు లబోదిబో

సాక్షి, అమరావతి : దశాబ్దాల పాటు సాగిన ఆంక్షల చెర నుంచి గత ప్రభుత్వంలో విముక్తి పొందిన అసైన్డ్ పేద రైతుల భూములపై చంద్రబాబు సర్కారు దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. 13.59 లక్షల ఎకరాలపై చట్టబద్ధంగా హక్కులు కల్పించడాన్ని నేరంగా చిత్రీకరిస్తూ ఏడాదిన్నర నుంచి వాటిని నిషేధిత జాబితా 22ఏలో చేర్చి ఇబ్బంది పెడుతోంది. తన హయాంలో భూములకు సంబంధించి ఒక్క సంస్కరణ కూడా చేయకుండా వాటన్నిటినీ వివాదాల్లో ముంచిన చంద్రబాబు... వైఎస్ జగన్ హయాంలో జరిగిన సంస్కరణ కారణంగా లబ్ధి పొందిన 20 లక్షల మంది అసైన్డ్ భూముల రైతులను అష్టకష్టాలు పెడుతున్నారు. తమ హక్కులను అనుభవించనివ్వాలని రైతులు వేడుకుంటున్నా చంద్రబాబు కనికరించడం లేదు. వారిని కుట్రదారులుగా చిత్రీకరిస్తూ ఇబ్బందులు పెడుతున్నారు.

చరిత్రాత్మక రీతిలో వైఎస్ జగన్ ప్రభుత్వం అసైన్డ్ భూముల సమస్య పరిష్కారానికి నడుంబిగించి అసైన్డ్ భూముల చట్టానికి సవరణ చేసింది. దశాబ్దాల పాటు భూములపై ఏ హక్కులు లేకుండా కేవలం సాగుకే పరిమితమైన పేద రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. తమకు హక్కులు ఇవ్వాలని ఎస్సీ, బీసీ, ఎస్టీ ఇతర పేద రైతులు ఎన్నో ఏళ్లుగా కోరినా, ఏ ప్రభుత్వం పట్టించుకోలేదు. 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్ జగన్ ప్రభుత్వం వారికి మేలు చేయాలని నిర్ణయించింది. కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో అధ్యయనం చేసింది. అనంతరం రాష్ట్ర రైతుల పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని 20 ఏళ్లు దాటిన అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కులు (ఫ్రీహోల్డ్) ఇచ్చింది. దీంతో 27.40 లక్షల ఎకరాలకు చెందిన అసైన్డ్ రైతులకు సంపూర్ణ హక్కులు దక్కాయి. వారు ప్రైవేటు భూముల తరహాలో తమ భూములకు హక్కుదారులు అయ్యారు. 2024లో ఎన్నికలు జరిగే సమయానికి 13.59 లక్షల ఎకరాలకు పైగా అసైన్డ్ భూములను గత ప్రభుత్వం ఫ్రీహోల్డ్ చేసి దాదాపు 20 లక్షల మంది రైతులను యజమానులను చేసింది.

కొందరు అమ్ముకోవడం తప్పా?

హక్కులు వచ్చిన రైతుల్లో కొందరు భూములపై ఆంక్షలు లేకపోవడం, మంచి ధర రావడంతో అమ్ముకున్నారు. దీన్ని కూటమి ప్రభుత్వం వివాదంగా మార్చింది. వాస్తవానికి ఇలా క్రయవిక్రయాలు జరిగింది కేవలం 25 వేల ఎకరాలకు సంబంధించిన భూములు మాత్రమే. మిగిలినవన్నీ అసైనీల చేతుల్లోనే ఉన్నాయి. కానీ, రైతులకు మేలు చేసే ఈ సంస్కరణను చంద్రబాబు ప్రభుత్వం తప్పు పడుతూ ఈ భూములన్నీ అక్రమమని... వాటిని 22ఏ జాబితాలో పెట్టింది. దీంతో రిజిస్ట్రేషన్లు జరగడం లేదు. సంబంధిత రైతులు రుణాలు కూడా తీసుకోలేకపోతున్నారు.

10 లక్షల ఎకరాలు సక్రమమని తేలినా...

కూటమి ప్రభుత్వ విచారణలోనే 10 లక్షల ఎకరాలు సక్రమమని తేలింది. ఏడాదిన్నరగా ఫ్రీహోల్డ్ భూములపై విచారణ చేయిస్తూనే ఉంది. రెండుసార్లు వెరిఫికేషన్ చేసి, అధికారుల కమిటీలతో విచారణ జరిపించారు. ప్రత్యేకంగా మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు. మంత్రుల సంఘం అరడజనుసార్లు సమావేశమైనా ఏమీ తేల్చలేదు. ఫ్రీహోల్డ్ భూములపై నిర్ణయం తీసుకుంటామని ప్రకటించడమే తప్ప ఎలాంటి చర్యలు చేపట్టలేదు. వాస్తవానికి రెవెన్యూ శాఖ విచారణలో సుమారు 10 లక్షల ఎకరాలు సక్రమంగా ఫ్రీహోల్డ్ అయినట్లు తేలింది. మిగతా 4 లక్షల ఎకరాల్లో ఉల్లంఘనలు ఉన్నాయని చెప్పినా అవి ఏమిటనేది కచ్చితంగా తేల్చలేకపోయింది. కేవలం రాజకీయ కారణాలతోనే కొన్ని జిల్లాల్లో ఫ్రీహోల్డ్ భూములపై వివాదాలు సృష్టించారు. ఎక్కడైనా అధికారులు, భూమాఫియాకు చెందినవారి వల్ల పొరపాట్లు జరిగితే సరిదిద్దాల్సింది పోయి అన్నింటినీ వివాదాస్పదంగా చూపుతూ చంద్రబాబు సర్కారు రైతుల కడుపు కొడుతోంది. రాజధానిలో అసైన్డ్ రైతుల నుంచి భూములు కొల్లగొట్టి వారికి రావాల్సిన ప్లాట్లను దర్జాగా దోచేసిన టీడీపీ నేతలు ఇప్పుడు రాష్ట్రంలోని మిగతా అసైన్డ్ రైతుల భూములను కూడా కొట్టేసే ప్రయత్నాలు చేస్తుండడంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది.

అడ్డగోలుగా వక్రీకరించి 22ఏ జాబితాలో పెట్టారు

అసైన్డ్ భూముల చట్టానికి సవరణ ద్వారా జగన్ ప్రభుత్వం చేసిన మంచి పనిని వక్రీకరించి 22ఏ జాబితా నుంచి తొలగించిన భూములన్నీ అన్యాక్రాంతమైనట్లు టీడీపీ మంత్రులు, నేతలు అడ్డగోలుగా వాదించడంపై రైతులు ఆందోళన చెందుతున్నారు. ఫ్రీ హోల్డ్ అయిన 13 లక్షల ఎకరాల్లో రిజిస్ట్రేషన్లు జరిగింది కేవలం 25 వేల ఎకరాలకు మాత్రమేనని టీడీపీ ప్రభుత్వమే నిర్ధారించింది. ఇంకా ఎక్కడైనా ఉల్లంఘనలుంటే విచారణ జరిపి మిగిలిన భూములపై ఆంక్షలు ఎత్తివేయాలి. కానీ, ఆ పని చేయడంలేదు. వైఎస్ జగన్ హయాంలో యాజమాన్య హక్కులు రావడమే వారికి శాపంగా మారింది. ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇస్తే అది చేసింది వైఎస్ జగన్ కాబట్టి ఆయనకు మంచి పేరు వస్తుందనే ఉద్దేశంతో దానిపై నిత్యం బురద జల్లుతూనే ఉంది. దీంతో లక్షలాది మంది రైతులు లబోదిబోమంటున్నారు.

మళ్లీ ఎవరిని చంపడానికి వచ్చారు?

కేంద్రమంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యే శ్రావణ్‌కు రాజధాని రైతుల నుంచి తీవ్ర నిరసన సెగ

తాడికొండ: గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం మందడం గ్రామంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్‌కు రైతుల నుంచి పెద్ద ఎత్తున నిరసన ఎదురైంది. శుక్రవారం ఎన్-8 రోడ్డు నిర్మాణంలో భాగంగా నిర్వాసితులతో ఏర్పాటు చేసిన గ్రామసభలో చంద్రబాబు ప్రభుత్వం తమకు చేసిన అన్యాయాన్ని నిలదీస్తూ గ్రామానికి చెందిన రైతు దొండపాటి రామారావు మంత్రి నారాయణపై విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలోనే ఆయనకు గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. శనివారం అతడి మృతదేహాన్ని సందర్శించేందుకు కేంద్రమంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ రైతు ఇంటికి వెళ్లగా కుటుంబ సభ్యులు, రైతుల నుంచి నిరసన సెగ తగిలింది. 'మళ్లీ ఎవరిని చంపడానికి వచ్చారు. ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ వల్లే మా బావ చనిపోయారు' అంటూ రామారావు బావమరిది వారిపై విరుచుకుపడ్డాడు. 'మీరందరూ చంపేయడానికే వచ్చారా. మీ సానుభూతి మాకు అవసరం లేద'ంటూ కేకలు వేయడంతో చేసేదేమీ లేక వారు మిన్నకుండిపోయారు. రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా గ్రామ సభల పేరిట నామమాత్రంగా సమావేశాలు నిర్వహించి ప్రభుత్వానికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం వల్లనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని రైతులు మండిపడ్డారు. ఇకనైనా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు రైతుల అభిప్రాయాలను గౌరవించి నిర్ణయం తీసుకోకపోతే మరికొందరు రైతులు మనస్తాపానికి గురై మరణించే అవకాశాలు లేకపోలేదని రాజధాని ప్రాంత రైతులు పేర్కొంటున్నారు.

అమరావతి రైతుది ప్రభుత్వ హత్యే: సీపీఐ

తిరుపతి కల్చరల్: చంద్రబాబు ప్రభు త్వ నిర్లక్ష్యంతోనే అమరావతి రైతు రామారావు మరణించారని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. శనివారం ఆయన ఇక్కడి మీడియాతో మాట్లాడారు. అమరావతిలో ల్యాండ్ పూలింగ్ పేరిట రైతుల నుంచి భూములు తీసుకున్న ప్రభుత్వం ఇప్పటికీ వారికి న్యాయం చేయలేదని విమర్శించారు. పచ్చటి భూములను నమ్మకంతో ఇచ్చిన రైతులు ఇప్పుడు తీవ్ర అసంతృప్తితో జీవిస్తున్నారన్నారు. రెండు నెలల క్రితం అమరావతికి వెళ్లి రైతులను, టీడీపీ నేతలను, ఇతర రాజకీయ నేతలను కలిసినట్లు ఆయన తెలిపారు.

అమరావతి రైతులకిచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలి

- భూములతో పాటు ప్రాణాలు త్యాగం చేసినా పట్టించుకోని ప్రభుత్వం
- రైతులు ఎదుర్కొంటున్న కష్టనష్టాలకు మందడం గ్రామసభ సాక్ష్యం
- తీవ్ర మానసిక క్షోభతో రైతు ప్రాణాలు కోల్పోవడం విచారకరం
- మంగళగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నేత దొంతిరెడ్డి వేమారెడ్డి ఆగ్రహం

సాక్షి, అమరావతి: రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు న్యాయం చేయడంలో విఫలమైన బాబు సర్కారు.. వారి ప్రాణాలతో చెలగాటమాడుతోందని మంగళగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ.. 'బాబు ప్రభుత్వం బూటకపు గ్రామ సభలు నిర్వహిస్తూ రైతులను మభ్యపెడుతోంది. అన్నం పెట్టే భూమిని, నీడనిచ్చే ఇంటిని రాజధాని కోసం త్యాగం చేసిన రైతులకు ఎంతటి అన్యాయం జరుగుతోందో చెప్పేందుకు మందడం గ్రామసభే సాక్ష్యంగా నిలుస్తోంది. మానసిక క్షోభను భరించలేక సభలోనే దొండపాటి రామారావు అనే రైతు గుండెపోటుతో ప్రాణాలు కోల్పోవడం రాజధాని రైతుల కష్టనష్టాలకు, హృదయ విదారక పరిస్థితులకు అద్దం పడుతోంది. ఇది అత్యంత బాధాకరమైన విషయం. పదేళ్ల క్రితం రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు ఇప్పటికీ ప్లాట్లు కేటాయించకుండా మాయమాటలు చెబుతున్న సీఎం చంద్రబాబు.. మళ్లీ భూసేకరణ ఊసెత్తడంతో రైతుల్లో ఎన్నో అనుమానాలు కలుగుతున్నాయి' అని వేమారెడ్డి పేర్కొన్నారు.

హామీలను నెరవేర్చడంలో చిత్తశుద్ధి ఏది?

'ఏడాదిన్నరలోనే రూ. 2.81 లక్షల కోట్లు అప్పులు చేసిన చంద్రబాబు, ప్రజలకిచ్చిన హామీలతో పాటు అమరావతి రైతులకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలోనూ చిత్తశుద్ధిని ప్రదర్శించడంలేదు. ఇటీవల కురిసిన వర్షాలకు అమరావతి ప్రాంతమంతా నీట మునిగింది. అయితే చంద్రబాబు మాత్రం అంతర్జాతీయ రాజధాని అంటూ గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటు. రైతులను వంచించడం ఇకపై సాధ్యం కాదు. ఇప్పటికైనా అమరావతిపై రైతులకు వాస్తవం చెప్పాలి. అమరావతికి భూములిచ్చి దాదాపు పదేళ్లు దాటిపోయినా ఇంతవరకు ప్లాట్లు ఇవ్వకపోవడంతో తమ పరిస్థితి ఏమవుతుందో అర్థంకాక రైతులు సతమతం అవుతున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రైతులకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలి.' అని వేమారెడ్డి హితవు పలికారు.

- ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగేలా సీనరేజీ ఫీజులు మినహాయిస్తూ చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టుల కోసం వినియోగించే ఇసుక, కంకర, మట్టి వంటి మైనర్ మినరల్స్‌పై వసూలు చేస్తున్న సీనరేజ్ ఫీజులు, డీఎంఎఫ్, మెరిట్ చార్జీలను మినహాయించింది.

దిక్కుతోచని స్థితిలో చంద్రబాబు ప్రభుత్వం

- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ టెండర్లకు ఆదరణ కరువు
- వైఎస్సార్‌సీపీ కోటి సంతకాల సేకరణలో స్పష్టమైన జనాగ్రహం
- మరోవైపు రాజధాని రైతు మృతి..దీంతో కొత్త కుట్రలకు తెర
- డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా వైఎస్సార్‌సీపీపై విష ప్రచారం
- వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలపై కావాలనే రాద్ధాంతం
- మాజీ మంత్రి కురసాల కన్నబాబు ధ్వజం

సాక్షి, అమరావతి: ''ఓవైపు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాలతో ప్రజలు గళమెత్తడం, మరోవైపు రాజధాని అమరావతి కోసం ఇచ్చిన భూమికి బదులు వాగుల్లో ప్లాట్ కేటాయించారన్న ఆవేదనలో రైతు మృతి చెందడం, ఇంకోవైపు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌కు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక చంద్రబాబు దిక్కుతోచని స్థితిలోకి వెళ్లారు. దీంతో దుష్ప్రచారానికి దిగుతూ డైవర్షన్ డ్రామాలకు తెరతీశారు. ఇలాంటి చీప్ ట్రిక్స్ ప్రదర్శించడంలో టీడీపీకి పేటెంట్ ఉంది'' అని మాజీ మంత్రి కురసాల కన్నబాబు అన్నారు. వారం, పదిరోజుల నుంచి బాబు సర్కారు తీవ్ర ఒత్తిడిలో ఉందని పేర్కొన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేకపోయారని, రోడ్ల మీద గుంతలు పూడ్చే పరిస్థితి లేదని, ఏ కార్యక్రమమూ ముందుకుసాగట్లేదని, పబ్లిసిటీ తప్ప ఇంకేం చేసుకోలేకపోతున్నందున హై డ్రామా క్రియేట్ చేస్తున్నారని తప్పుబట్టారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. వైఎస్ జగన్ పుట్టిన రోజును ప్రజలు పండుగలా జరుపుకోవడాన్ని చంద్రబాబు ప్రభుత్వం తట్టుకోలేకపోతోందన్నారు. జంతు బలి అంటూ నానా గొడవ చేస్తున్న హోంమంత్రి అనిత... గతంలో చంద్రబాబు, బాలకృష్ణ ఫ్లెక్సీలకు పొట్టేళ్లను బలిచ్చి తలకాయలతో దండలు వేసిన వైనంపై ఏం సమాధానం చెప్తారని నిలదీశారు. ''మీ పార్టీ వారు చేస్తే తప్పులేదు? వేరే పార్టీ వారు చేస్తే మహాపరాధం, మహా నేరం. రప్పారప్పా తప్పయితే సెన్సార్ ఎలా ఆమోదిం చింది? రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి. దాన్ని కప్పిపుచ్చేందుకు హోంమంత్రి మీడియా ముందుకొచ్చి హడావుడి చేస్తున్నారు. ఒకప్పుడు తన నియోజకవర్గంలో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటును వ్యతిరేకించిన అనిత.. ఇప్పుడు ఉద్యమ నేత అప్పలరాజును ఎలా అరెస్టు చేయిస్తారు?'' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షాత్తు మున్సిపల్ మంత్రి నారాయణ ఎదుటే రాజధాని రైతు ప్రాణాలొదిలితే ఇతర మంత్రులు, బాధ్యత కలిగినవారి నుంచి కనీస స్పందన లేదని కన్నబాబు తప్పుబట్టారు. మీడియా సమావేశంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షుడు ఎం.మనోహర్ రెడ్డి, ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు ఎ.నారాయణమూర్తి పాల్గొన్నారు.

కుప్పంలో మహిళపై లైంగిక దాడి

- సీఎం చంద్రబాబు నియోజకవర్గంలో దారుణం
- ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన
- పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు
- తమకు ప్రాణరక్షణ కల్పించాలని వేడుకుంటున్న బాధితురాలు

కుప్పంరూరల్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరు జిల్లా కుప్పంలోనే మహిళలకు భద్రత కరువైంది. ఈ నెల 17వ తేదీన కుప్పం మండల పరిధిలో ఓ మహిళను ముగ్గురు యువకులు లాక్కెళ్లి లైంగిక దాడికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాలిలా.. కుప్పం మండల పరిధిలోని ఓ అటవీ గ్రామంలో ఓ మహిళ భర్త పశువులను మేత కోసం అడవికి తీసుకెళ్లగా, మాటు వేసిన ముగ్గురు యువకులు ఆమెను లాక్కెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డారు. విషయం బయటపెడితే ఎక్కడ గొడవలు జరుగుతాయో అని భయపడిన ఆమె మౌనంగానే మానసిక క్షోభను అనుభవించింది. వారం రోజులుగా అనారోగ్యంగా ఉన్న భార్యను ఏమైందని భర్త గట్టిగా నిలదీయడంతో శుక్రవారం అసలు విషయం బయటపెట్టింది. దీంతో అతను భార్యను కుప్పం ఏరియా ఆస్పత్రిలో చేర్పించి, అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు విషయాన్ని గోప్యంగా ఉంచి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని రహస్యంగా విచారిస్తున్నట్లు సమాచారం. పోలీసులు శనివారం రెండుసార్లు గ్రామాన్ని సందర్శించి ఘటన జరిగిన తీరు.. నిందితులు ఎంతమంది? అనే కోణాల్లో విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. వివాహితను సైతం పోలీసులు అదుపులోనే ఉంచుకున్నట్లు తెలిసింది. నిందితుల నుంచి తమకు ప్రాణహాని ఉందని, ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని ఓ వీడియో ద్వారా బాధితులు వేడుకున్నారు.

మేలు చేయుట నీ చేతనైనప్పుడు
దానిని పొందదగిన వారికి చేయకుండ
వెనుక తియ్యకుము.

– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు, పుష్య మాసం, **తిథి:** శు.అష్టమి ఉ.7.34 వరకు, తదుపరి నవమి తె.5.44 వరకు (తెల్లవారితే సోమవారం), **నక్షత్రం:** రేవతి తె.4.04 వరకు (తెల్లవారితే సోమవారం), తదుపరి అశ్వని, **వర్జ్యం:** సా.4.35 నుండి 6.07 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.03 నుండి 4.45 వరకు, **అమృత ఘడియలు:** లేవు.

సూర్యోదయం : 6.33
సూర్యాస్తమయం : 5.30
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

నితిన్ గడ్కరీ (హైవేస్ మినిస్టర్)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

ఇంకో మూడు కిలోమీటర్లు ముందుకెళితే కొత్త సంవత్సరం వస్తుంది. విండ్‌షీల్డ్ లోంచి మలుపులను చూస్తూ కూర్చున్నాను.

రోడ్లు చిత్రమైనవి. అవి వెనక్కి వెళుతూ, మనం ముందుకు పోతున్న భ్రమను కల్పిస్తాయి.

"లేదు, మనం ముందుకు వెళ్లటం భ్రమ కాదు. అవి వెనక్కుపోతున్నట్లు ఉండటమే భ్రమ" అని సైన్సు అనొచ్చు.

సివిక్ సెన్స్ ప్రకారం చూస్తే సైన్సు శుద్ధ తప్పు. రోడ్లే వెనక్కు నడుస్తున్నాయి. రోడ్లు ఎందుకు వెనక్కు నడుస్తాయంటే, మనిషికి రోడ్ సెన్స్ లేక!

అడవిలో నడవటానికి మాత్రమే మనిషి తయారు కాబడ్డాడా?!

రోడ్డు చక్కగా లైన్లు గీసిపెట్టి, "గురువు గారూ... లైను మారేటప్పుడు, మారుతున్నట్లుగా కాస్త చెప్పి మారుదురూ" అంటుంది. మనిషి మారడు. చెప్పాపెట్టకుండా లైన్ ఛేంజ్ అయిపోతాడు! లైన్‌తో పాటు లైఫూ ఛేంజ్ అయిపోతుంది. అతడి లైఫ్ మాత్రమే కాదు... వెనుక వస్తున్న వాళ్ల లైఫ్, ముందు వెళుతున్న వాళ్ల లైఫ్ కూడా!

రోడ్లు, హైవేల మంత్రిగా పన్నెండేళ్లుగా చూస్తున్నాను. రోడ్లు మారుతున్నాయి తప్పితే ఇంట్లోంచి బండేసుకుని రోడ్డు మీదకు వస్తున్న మనిషి మాత్రం మారటం లేదు!

"మీలా ఎవరూ ఇన్నేళ్లు హైవేల మినిస్టర్‌గా లేరు" అంటుంటారు! ఎంతకాలం ఉంటే ఏంటి?! రోడ్లను మార్చగలనే కాని, రోడ్డు మీదకు వచ్చే మనుషులను మార్చగలిగానా?

రూల్స్‌ని ఫాలో అవరు. రూల్సే వీళ్లను ఫాలో అవాలి! అసలు వీళ్లకు తెలిసినవి రెండే రూల్స్. అవీ వీళ్ల సొంత రూల్స్. 'వెనక్కు చూడకు', 'హారన్ కొట్టడం ఆపకు'.

వరల్డ్ క్లాస్ రోడ్లు ఉంటే ఏం లాభం? వరల్డ్ క్లాస్ మైండ్ సెట్ కూడా ఉండాలి.

ఫారిన్ కంట్రీస్‌లో బ్రేకుల్ని యూజ్ చేస్తారు. మనవాళ్లు బ్రేకులకు బదులుగా హారన్‌ని యూజ్ చేస్తారు. హారన్‌కి అతీంద్రియ శక్తులు ఉంటాయనుకుంటారో ఏమో! హారన్ ట్రాఫిక్‌ని క్లియర్ చేస్తుందనీ, ఆవుల్ని పక్కకు తప్పిస్తుందనీ, రెడ్ సిగ్నల్‌ని మనం అనుకున్న వెంటనే గ్రీన్ సిగ్నల్‌గా మార్చేస్తుందనీ మనవాళ్ల నమ్మకం. ఎనిమిది లైన్‌ల రోడ్డున్నా, రోడ్డు నడిమధ్యలోనే డ్రైవ్ చేసుకుంటూ వెళ్తారు! రోడ్డు మీద ఉన్న లైన్‌లు కాకుండా, ప్రతి ఒక్కరికీ సొంతంగా ఒక లైన్ ఉంటుంది!

డిసెంబర్ 31 రాత్రి హ్యాపీ న్యూ ఇయర్ చెబుతారు. జనవరి ఫస్ట్ ఉదయాన్నే రాంగ్ ప్లేస్‌లో బండిని పార్క్ చేస్తారు. ఇంకెక్కడి 'న్యూ' ఇయర్!!

మోదీజీ నన్ను రైట్ ప్లేస్‌లో పార్క్ చేశారో, రాంగ్ ప్లేస్‌లో పార్క్ చేశారో ఇప్పటికీ నాకు అర్థం కాని టర్న్ సిగ్నలే! ఒకటి మాత్రం తెలుస్తోంది. మోదీజీ దశాబ్దానికి పైగా నన్ను ఒకే చోట కదల్చకుండా పార్క్ చేసి ఉంచారు!

రోడ్లు ఉన్నది, బండ్లు ఉన్నచోటే ఉండిపోవటానికి కాదు. కాలం అన్నది మనిషిని ఉన్న చోటనే ఉంచేయటానికి కాదు.

ఉన్నచోటే ఉండిపోతే బండి దుమ్ము కొట్టుకునిపోతుంది. ఉన్నచోటే ఉండిపోతే రాజకీయ నాయకులలో కూడా విచారం గూడు కట్టుకుంటుంది.

ఎమ్మెల్యేకి... మినిస్టర్‌ని కాలేకపోయానే అని విచారం. మినిస్టర్‌కి... మంచి శాఖ లేదే అని విచారం. మంచి శాఖ ఉన్న మినిస్టర్‌కి... సీఎంని కాలేకపోయానే అని విచారం.

నా విచారం... మోదీజీకి నేను పెద్ద విచారంగా మారటం!

"సెల్ఫ్ రోస్టింగ్ వద్దు గడ్కరీ! నీ మినిస్ట్రీ మీద నువ్వే జోకులు వేసుకుంటుంటే... బండి నడపటం రాని వాళ్ల చేతికి బండిని ఇచ్చానని నన్నంటారు..." అంటారు ఆయన!

'సెల్ఫ్ రోస్టింగ్' చప్పిడి జీవితాన్ని రుచికరం చేస్తుంది. వదల్లేను నేను.

కొన్ని అలవాట్లు మనల్ని మారనివ్వవు. కొన్ని అలవాట్లను మనం మారనివ్వము. ఈ ప్రయాణం ఇలా సాగవలసిందేనా!

హ్యాపీ న్యూ ఇయర్. అండ్... హ్యాపీ రోడ్స్ అండ్ హైవేస్!

ప్రజారోగ్యంపై 'విషకీయం'

జనతంత్రం

వర్ధెల్లి మురళి

మెడికల్ కాలేజీల 'పీపీపీ' మీద ఈరోజు (శనివారం) రెండు ముఖ్యమైన దినపత్రికల్లోని ఎడిట్ పేజీల్లో స్పందనలు కనిపించాయి. ఇందులో 'ఈనాడు' దినపత్రికలో వచ్చిన ఎడిటోరియల్ కాలమ్ ఒకటి. ఈ కాలమ్‌లో వెలువడే అభిప్రాయాలు పత్రిక పాలసీ కింద లెక్క. వార్తా కథనాలకు భిన్నంగా ఈ సంపాదకీయ కాలమ్‌లో చేసే విమర్శలు సైతం నిర్మాణాత్మకంగా ఉండాలని పాఠకులు ఆశిస్తారు. ప్రపంచవ్యాప్తంగా అదొక సంప్రదాయం కూడా! ఈ కట్టుబాటును 'ఈనాడు' చాలాసార్లు ఉల్లంఘించింది. ప్రతిపక్ష నేత మీద పగతో ఆ సంపాదకీయం ఈ రోజున రగిలిపోయింది. సంపాదకీయ ప్రమాణాలను పాటించడం విషయంలో అది చిట్టచివరి జారుడు మెట్టుపై నుంచి కూడా కిందికి దొర్లింది.

ప్రభుత్వ ఆధ్వర్యంలో మొదలైన మెడికల్ కాలేజీలను 'పీపీపీ' ముసుగులో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ ఏపీలో కోటీ నాలుగు లక్షల మందికి పైగా తమ అడ్రస్, ఫోన్ నంబర్లు వేసి మరీ సంతకాలు చేశారు. ఈ నేపథ్యంలో మీడియాతో జగన్ మాట్లాడిన మాటలు కూటమిని ఇరుకున పెట్టాయి. 'పీపీపీ' ముసుగులో పెద్ద స్కామ్ దాగుందని ఆయన తొలి నుంచీ వాదిస్తున్నారు. ఆయన వాదనను మేధావులతో పాటు సామాన్య జనం సైతం విశ్వసిస్తున్నారు. అందుకు రికార్డు స్థాయిలో నమోదైన సంతకాలే సాక్ష్యం. మీడియాతో మాట్లాడినప్పుడు జగన్ అదే విషయాన్ని చెప్పారు. ఈ స్కామ్‌లో పాలు పంచుకొనేవారిని తాము అధికారంలోకి వచ్చిన తర్వాత విచారించి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఇందులో అభ్యంతరకరమైన విషయం ఏమున్నది?

జగన్ మాటలు కాదు, ఆ మాటల వెనకున్న జనాభిప్రాయం కూటమిని భయపెడుతున్నట్లున్నది. ప్రైవేట్ విద్యా వ్యాపారులు కూడా జనాభిప్రాయానికే జంకుతున్నారేమో! ఐదు కాలేజీలకు టెండర్లు పిలిస్తే ఒక్కదానికి కూడా పడలేదు. ముఖ్యమంత్రికి ఆంతరంగికుడైన మంత్రి నారాయణ స్వయానా అతిపెద్ద చదువుల బేహారి. ఆయన కూడా ముందుకు రాక పోవడం ఏమిటి? ఇది ముమ్మూర్తులా స్కామ్ కనుక, ఇందులో దొరకడం ఖాయమని భయపడ్డారేమో! ఆదోని కాలేజీకి 'కిమ్స్' యాజమాన్యం టెండర్ వేసిందని ముందు ప్రకటించారు. ఆస్పత్రి యాజమాన్యం ఖండించేసరికి, అందులో పనిచేస్తున్న దానయ్య ఎవరో దాఖలు చేశారని మాట మార్చారు. ఈ వ్యవహారం చూస్తుంటే 'స్కిల్ కుంభకోణం' గుర్తురావడం లేదూ? తొలుత సీమెన్స్ కంపెనీతో ఒప్పందం కుదిరిందని చెప్పారు. ఆ కంపెనీ రంగంలోకి వచ్చి ఖండించిన తర్వాత కాదు కాదు, అందులో పనిచేసే ఉద్యోగితో ఒప్పందం కుదిరిందని చెప్పుకొచ్చారు. అన్ని స్కామ్‌ల స్క్రిప్టూ ఒకే రకంగా ఉంటుందేమో?

'పీపీపీ'కి ప్రజాభిప్రాయం వ్యతిరేకంగా ఉండటానికి జగన్ కారణమని భావిస్తున్న కూటమి నేతలు ఆయనపై శివమెత్తి ఊగిపోయారు. ఇందులో డిప్యూటీ సీఎం, ఫోర్త్ టైమ్ సీఎం పోటీపడ్డారు. యెల్లో మీడియా పోషిస్తున్న పాత్రకు పరాకాష్ఠ ఇవ్వాళ్టి 'ఈనాడు' సంపాదకీయం. 'జగన్ విషరాజకీయాలు' అనే శీర్షికతో కలంలో విషం పోసి దాన్ని కాలమ్ నిండా వెదజల్లారు. ఈ విషవాహినిలో కొన్ని అపురూప విషయాలను కూడా అది దొర్లించింది. భిన్న పార్టీల సభ్యులతో కూడిన పార్లమెంట్ స్థాయీ సంఘం కూడా 'పీపీపీ' పద్ధతిలో మెడికల్ కాలేజీలను నిర్వహించుకోవాలని సూచించిందనీ, దాన్ని కూడా జగన్ చెవికెక్కించుకోలేదనీ 'ఈనాడు' వాపోయింది. ప్రభుత్వ రంగంలో ప్రారంభమై కొంతమేరకు పూర్తయిన కాలేజీలను కూడా 'పీపీపీ'కే అప్పగించాలని కూడా స్థాయి సంఘం చెప్పిందా? ఇక చేపట్టబోయే వాటి గురించి చెప్పిందా? ఏడాదిన్నర కాలంలో 2 లక్షల 70 వేల కోట్లకు పైగా చేసిన అప్పులో ఓ నాలుగు వేల కోట్లు కేటాయిస్తే పది కాలేజీలు పూర్తయ్యే అవకాశం ఉన్నా కూడా 'పీపీపీ'కే అప్పగించాలని స్థాయీ సంఘం చెప్పిందా?

అయినా దేశ వనరులన్నింటినీ ప్రైవేట్ పెట్టుబడిదారులకు కట్టబెట్టడం కోసం కంకణం కట్టుకున్న ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన స్టాండింగ్ కమిటీ ఏ సలహా ఇచ్చినా వేదవాక్కు అవుతుందా? యుగాల నాటి ఆరావళి పర్వతశ్రేణి ఎత్తు కొలతల్ని నిర్ణయించి, వాటిని తవ్వి పోసుకోవడానికి అనుమతులకు సిద్ధమైన ఎన్డీఏ సర్కార్ 'పీపీపీ'లకు అనుకూలం కాకపోతే వ్యతిరేకంగా ఉంటుందా? ఈ పద్ధతిలో చేపట్టే వైద్య కళాశాలలూ, ఆరోగ్య సేవల ప్రాజెక్టులకు మూలధన వ్యయంలో 30–40 శాతం, నిర్వహణ వ్యయంలో పాతిక శాతం గ్రాంటుగా ఇస్తామని కేంద్రం రాసిందట! కొత్త కాలేజీలు ప్రభుత్వ రంగంలోనే ఉంటే ఈ గ్రాంటు ఇవ్వబోమని కూడా కేంద్రం రాసిందా? ఆ విషయం కూడా చెప్పాలి కదా!

జనం ఛీకొట్టి 11 సీట్లకే పరిమితం చేసినా జగన్ తనకు అలవాటైన బెదిరింపు భాషను మానుకోలేదట! అలా అని 'ఛీనాడు' చెబుతున్నది. నిజమే, 11 సీట్లకే వైసీపీ పరిమితమైందన్న మాట వాస్తవమే! 40 శాతం ఓట్లు వచ్చాయన్న మాట కూడా నిజమే కదా! పవన్ కల్యాణ్ పార్టీతోపాటు బీజేపీతో కూడా పొత్తు పెట్టుకుంటే తప్ప, ఈ కూటమికి కొన్ని ముదనష్టపు మీడియా సంస్థలు తోడైతే తప్ప టీడీపీ నిలబడలేకపోయిందన్న మాట కూడా నిజమే కదా! పోలింగ్ సమయం ముగిసిన తర్వాత అసాధారణ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ పోలింగ్ పన్నెండున్నర శాతం పెరగడం అనుమానాలు రేకెత్తిస్తున్నదని కొన్ని జాతీయ సంస్థలు లెక్కలతో సహా వెల్లడించిన విషయం కూడా వాస్తవమే కదా! ఇటువంటి విషయాలన్నీ మరుగునపెట్టి జగన్‌ను 11 సీట్లకే పరిమితం చేశామంటూ రొయ్య మీసాలు తిప్పడం, సంపాదకీయాల్లో రంకెలు వేయడం చోద్యంగా లేదా? రాజధానికి భూమినిచ్చిన రైతు రామారావు నిన్న జరిగిన గ్రామ సభలో తనకు జరిగిన మోసాన్ని చెబుతూ మంత్రి సాక్షిగా గుండె పగిలి చనిపోతే ఆ వార్త వేయాలనే ఇంగితం లేని పత్రిక సుద్దులు చెబితే ఎట్లా?

జాతీయ ఆంగ్లపత్రిక 'ది హిందూ' ఎడిట్ పేజీలో కూడా 'పీపీపీ'ల అంశంపై ఇవాళ ప్రధాన వ్యాసం అచ్చయింది. మాజీ ఐఏఎస్ అధికారి, కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శిగా కూడా పనిచేసిన సుజాతారావు ఈ వ్యాసాన్ని రాశారు. ఆమె ఆంధ్రప్రదేశ్‌లో కూడా చాలాకాలం పనిచేశారు. 'పీపీపీ' విధానం ద్వారా ఆరోగ్య సేవలను అందజేయాలనుకోవడం వాంఛనీయం కాదని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ షరతులను కచ్చితంగా అమలుచేసే యంత్రాంగం లేకుండా ప్రజారోగ్యం వంటి కీలక రంగాల్లో ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టడం అవివేకమని ఆమె వ్యాఖ్యానించారు. గతంలోనే తెలుగుదేశం ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య సేవలను ముక్కల కింద విడగొట్టి అరడజన్ కాంట్రాక్టు సంస్థలకు అప్పగించిందనీ, వాటి అజమాయిషీ చేయలేకపోవడంతో ప్రజారోగ్య సేవలు గందరగోళంలో పడ్డ సంగతినీ సుజాతారావు గుర్తుచేశారు. 70 శాతం బెడ్ల కేటాయింపు, ఔట్ పేషెంట్ సేవలు ఉచితంగా అందజేయడం వంటి నిబంధనలను అమలు చేయడం సాధ్యం కాదని ఆమె కుండబద్దలు కొట్టారు.

ఒక్క సుజాతారావే కాదు, ఎందరో విజ్ఞులు వైద్యరంగ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నారు. 'పీపీపీ' అంటే ప్రైవేటీకరణ కాదనే డొల్ల వాదనను ఖండిస్తున్నారు. 'పీపీపీ' మీద ఇటీవల ముఖ్యమంత్రి ఒక విచిత్ర వాదన ముందుకు తెచ్చిన సంగతి తెలిసిందే. 'పీపీపీ పద్ధతిలో రోడ్లను అప్పగిస్తాం. వాళ్లు కొన్నాళ్లు వాటిని నిర్వహించి తిరిగి ప్రభుత్వానికి అప్పగిస్తారు. అంటే అవి ప్రభుత్వ ఆస్తిగానే ఉంటాయ'ని ఆయన చెప్పారు. కానీ దశాబ్దాల తరబడి కాంట్రాక్టర్లు ఆ రోడ్లను నిర్వహించినంత కాలం జనం టోల్ ఫీజు కట్టాలనే సంగతిని మాత్రం ఆయన చెప్పలేదు. ప్రభుత్వం ఇప్పటికే మెడికల్ కాలేజీల కోసం విలువైన భూముల్ని కేటాయించింది. వివిధ దశల్లో నిర్మాణాలు కూడా పూర్తి చేసింది. ఇంకో 4,500 కోట్లు ఖర్చుపెడితే ఆ పది కాలేజీలు ప్రభుత్వపరమవుతాయి. ఈ దశలో వాటిని పలు రాయితీలతో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి, రెండేళ్లపాటు సిబ్బంది జీతాలు కూడా ప్రభుత్వమే చెల్లించేలా నిబంధనలు రూపొందించి, ఇదే పెద్ద అభివృద్ధి మార్గంగా కూటమి ప్రచారం చేసుకుంటున్నది.

ఎందరో విజ్ఞులు వైద్యరంగ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నారు. 'పీపీపీ' అంటే ప్రైవేటీకరణ కాదనే డొల్ల వాదనను ఖండిస్తున్నారు. 'పీపీపీ' మీద ఇటీవల ముఖ్యమంత్రి ఒక విచిత్ర వాదన ముందుకు తెచ్చిన సంగతి తెలిసిందే. 'పీపీపీ పద్ధతిలో రోడ్లను అప్పగిస్తాం. వాళ్లు కొన్నాళ్లు వాటిని నిర్వహించి తిరిగి ప్రభుత్వానికి అప్పగిస్తారు. అంటే అవి ప్రభుత్వ ఆస్తిగానే ఉంటాయ'ని ఆయన చెప్పారు. కానీ దశాబ్దాల తరబడి కాంట్రాక్టర్లు ఆ రోడ్లను నిర్వహించినంత కాలం జనం టోల్ ఫీజు కట్టాలనే సంగతిని మాత్రం ఆయన చెప్పలేదు. ప్రభుత్వం ఇప్పటికే మెడికల్ కాలేజీల కోసం విలువైన భూముల్ని కేటాయించింది. వివిధ దశల్లో నిర్మాణాలు కూడా పూర్తి చేసింది. ఇంకో 4,500 కోట్లు ఖర్చుపెడితే ఆ పది కాలేజీలు ప్రభుత్వపరమవుతాయి. ఈ దశలో వాటిని పలు రాయితీలతో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి, రెండేళ్లపాటు సిబ్బంది జీతాలు కూడా ప్రభుత్వమే చెల్లించేలా నిబంధనలు రూపొందించి, ఇదే పెద్ద అభివృద్ధి మార్గంగా కూటమి ప్రచారం చేసుకుంటున్నది.

పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందకుండా, పేద విద్యార్థులకు వైద్యవిద్య అందకుండా చేసే ఈ విధానాన్ని జగన్‌మోహన్‌రెడ్డి వ్యతిరేకిస్తున్నారు. ఇందులో ఇమిడి ఉన్న అవినీతిని కూడా ఆయన ప్రశ్నిస్తున్నారు.

పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందకుండా, పేద విద్యార్థులకు వైద్యవిద్య అందకుండా చేసే ఈ విధానాన్ని జగన్‌మోహన్‌రెడ్డి వ్యతిరేకిస్తున్నారు. ఇందులో ఇమిడి ఉన్న అవినీతిని కూడా ఆయన ప్రశ్నిస్తున్నారు. విలువైన ప్రభుత్వ ఆస్తుల్ని కట్టబెట్టి, నిర్వహణ కోసం రాయితీలు ఇచ్చి, రెండేళ్లపాటు జీతాలు కూడా ఇచ్చే ఏర్పాటులో ఏ కుంభకోణం లేదని చెబితే ఎవరు నమ్ముతారు? జగన్ పిలుపుతో జనకోటి గళం కలపడంతో కూటమి నేతల గొంతులో పచ్చివెలక్కాయ పడినట్లయింది. అందుకే జగన్ మీద దాడి చేస్తున్నారు.

ఈ దాడి కేవలం జగన్ మీదనే అనుకోవడానికి వీల్లేదు. ఇది ప్రజావైద్యం మీద దాడి! పేద ప్రజల ఉన్నత విద్యా ఆకాంక్షల మీద దాడి!! రాజ్యాంగ ఆశయాల మీద దాడి!! వారు చేసే విమర్శలకు ఏ రకమైన ఆధారాన్ని చూపెట్టరు. ఏ లెక్కల ప్రకారం చెబుతున్నారో చెప్పరు. పుర్రెకు తోచింది చెబుతారు. నోటికి వచ్చింది మాట్లాడతారు. నిన్నగాక మొన్న పారిశ్రామిక ప్రగతిలో, వస్తూత్పత్తి రంగంలో జగన్ కాలంలో ఏపీ దక్షిణాదిలోనే నంబర్ వన్‌గా ఉన్నదని రిజర్వ్ బ్యాంకు చెప్పినా ఈ కూటమి వినదు. అన్ని రంగాల్లో ఏపీని జగన్ గాఢాంధకారంలోకి నెట్టారని సంపాదకీయంలో 'ఈనాడు' రాసింది. ఎవరు చెప్పారు? 'కాగ్' చెప్పిందా? 'నీతి ఆయోగ్' చెప్పిందా? జీఎస్టీ లెక్కలు చెప్పాయా? అటువంటి సంస్థల్ని ఉటంకిస్తే కూటమి లెక్కలు తారుమారవుతాయి. కనుక వాటి జోలికి పోరు. ప్రజాధనాన్ని ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెట్టడానికి కుట్రలు చేస్తున్న విషరాజకీయం, దానికి తాబేదారుగా 'ఈనాడు' ఒలకబోస్తున్న విష సంపాదకీయం – వెరసి ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్యంపై ఇదొక 'విషకీయ' క్రీడ!

vardhelli1959@gmail.com

అల్లకల్లోల ప్రపంచంలో అద్వితీయ చైనా

అభిప్రాయం

నైనాల గోవర్ధన్

సోవియట్ సోషలిస్ట్ నమూనా పతనం తర్వాత, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో ఏర్పడిన శూన్యాన్ని చైనా కమ్యూనిస్టు పార్టీ ఒక గొప్ప చర్చకు వేదికగా మార్చుకుంది. సోవియట్ మోడల్‌ను గుడ్డిగా అనుసరించడం కంటే, మార్క్సిజం–లెనినిజం సిద్ధాంతాలను చైనా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా మలుచుకోవాలని ఆ దేశ నాయకత్వం నిర్ణయించింది. దీని ఫలితంగా పుట్టిందే 'చైనా లక్షణాలతో కూడిన సోషలిజం'. 1947లో స్వాతంత్ర్యం పొందిన భారత దేశం కంటే రెండు ఏళ్ళు ఆలస్యంగా, 1949 అక్టోబర్ 1న 'పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా' ఏర్పడినప్పటికీ, నేడు ఆ దేశం సాధించిన ప్రగతి అసాధారణం. కొనుగోలు శక్తి సామర్థ్యం పరంగా చైనా ఇప్పటికే అమెరికాను అధిగమించి, అనేక రంగాలలో అగ్రగామిగా నిలిచింది.

భారతదేశం నేడు దారిద్ర్యం, నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం, రూపాయి పతనం వంటి తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎమ్ఎఫ్) భారత ఆర్థిక గణాంకాల పారదర్శకతను ప్రశ్నిస్తూ 'సీ గ్రేడ్' ఇచ్చింది. ఒకవైపు డాలర్‌తో రూపాయి విలువ 90 రూపాయలకు పడిపోతుంటే, మరోవైపు 'మేడ్ ఇన్ చైనా –2025' ప్రణాళికతో చైనా పారిశ్రామిక మౌలిక సదుపాయాలను సంపూర్ణ ఆటోమేషన్ దిశగా మలుస్తోంది. ప్రపంచంలోని చాలా దేశాలు చైనాతో భారీ వాణిజ్య లోటును ఎదుర్కొంటున్నాయి. ఇది ఆ దేశ ఉత్పత్తి సామర్థ్యానికి నిదర్శనం.

1978లో డెంగ్ జియావో పింగ్ ప్రారంభించిన 'ఓపెనింగ్ అప్' సంస్కరణలు చైనా స్వరూపాన్ని మార్చివేశాయి. గత మూడు దశాబ్దాలలో 85 కోట్ల మంది ప్రజలను పేదరికం నుండి బయటపడేయడం ప్రపంచ మానవాభివృద్ధి చరిత్రలోనే ఒక అద్భుతం. 30 ఏళ్ళ క్రితం 66%గా ఉన్న పేదరికాన్ని 2020 నాటికి సంపూర్ణంగా నిర్మూలించి, ప్రపంచానికి ఒక పాఠంగా చైనా నిలిచింది.

ప్రపంచ ఉత్పత్తిలో చైనా వాటా ఆశ్చర్యకరంగా ఉంది. ఉక్కు ఉత్పత్తిలో 53.9%, సిమెంట్ ఉత్పత్తిలో 51.1% వాటాతో చైనా ప్రపంచ ఫ్యాక్టరీగా మారింది. ప్రపంచంలోని మొత్తం హై స్పీడ్ రైల్ లైన్లలో 66% ఒక్క చైనాలోనే ఉన్నాయి. షిప్ బిల్డింగ్ రంగంలో కూడా అమెరికా, ఐరోపాలను తలదన్నేలా 51% భారీ ఓడలను చైనా నిర్మిస్తోంది. ముఖ్యంగా, 'కొస్కో' వంటి ప్రభుత్వ సంస్థలు 24,000 కంటైనర్ల సామర్థ్యం గల భారీ ఓడలను అత్యంత చౌకగా నిర్మిస్తున్నాయి. కేవలం రెండు దశాబ్దాల క్రితం ఈ రంగంలో ఉనికి లేని చైనా, నేడు జపాన్, సౌత్ కొరియాలను కూడా సవాలు చేస్తోంది.

చైనా నేడు ఏఐ రేసులో అగ్రస్థానంలో ఉంది. 2024లో పరిశోధనల కోసం ఆ దేశం 570 బిలియన్ డాలర్లను కేటాయించింది. సుమారు 5,000 ఏఐ కంపెనీలు, 16,000 ఇంక్యుబేటర్లతో పూర్తి స్థాయి



◆ ప్రపంచంలోని చాలా దేశాలు చైనాతో భారీ వాణిజ్య లోటును ఎదుర్కొంటున్నాయి. ఇది ఆ దేశ ఉత్పత్తి సామర్థ్యానికి నిదర్శనం. చైనా ప్రగతి అంకెల్లోనే కాదు, ఆ దేశ ప్రజల జీవన ప్రమాణాల్లో వచ్చిన మార్పులోనూ కనిపిస్తుంది.

ఆటోమేషన్ దిశగా అడుగులు వేస్తోంది. సామాజిక సామరస్యం కోసం 700 మిలియన్ల ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాలతో 'సోషల్ క్రెడిట్ సిస్టం' (ఎస్‌సీఎస్)ను అమలు చేస్తూ నేరాల రేటును గణనీయంగా తగ్గించింది. విద్యా రంగంలో కూడా ప్రతి ఏటా 5 మిలియన్ల 'స్టెమ్' (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథ్స్) విద్యార్థులు పట్టా పొందుతున్నారు. ఇది అమెరికా కంటే ఎన్నో రెట్లు ఎక్కువ.

అభివృద్ధికి వెన్నెముక విద్యుత్తు

చైనా విద్యుత్ వినియోగం అమెరికా, యూరోపియన్ యూనియన్, ఇండియా, రష్యాల మొత్తం వినియోగం కంటే ఎక్కువగా ఉండటం గమనార్హం. త్రీ గార్జెస్ డ్యామ్ (22,500 మె.వా.) వంటి భారీ ప్రాజెక్టులతో పాటు, దానికంటే రెండింతలు పెద్దదైన మెడోగ్ హైడ్రో పవర్ స్టేషన్ (60 వేల మె.వా.) నిర్మాణాన్ని ప్రారంభించింది. కాలుష్య రహిత విద్యుత్తు కోసం న్యూక్లియర్ ఫ్యూజన్ ప్రక్రియపై పరిశోధనలు చేస్తోంది. 2025 నాటికి ఏఐ డాటా సెంటర్ల కోసం భారీ స్థాయిలో విద్యుత్ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుంది.

వ్యవసాయ ఆధునికీకరణ, పర్యావరణ పరిరక్షణ, ఆహార భద్రత విషయంలో చైనా స్వయం సమృద్ధిని సాధించింది. 'బేదో' శాటిలైట్ ద్వారా నడిచే ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు, డ్రైవర్ లేని వరి నాటు యంత్రాలతో వ్యవసాయ రంగంలో 72% ఆధునికీకరణను సాధించింది. కొండ ప్రాంతాలలో నేలకోతను అరికట్టడానికి 'మూడు పాళ్ళు అడవి, రెండు పాళ్ళు గడ్డి భూమి' విధానాన్ని అమలు చేస్తూ పర్యావరణాన్ని రక్షిస్తోంది. దీనివల్ల మృత్తిక క్రమక్షయం 78% తగ్గింది.

1990లో 170గా ఉన్న పట్టణాల సంఖ్య నేడు 700కు పెరిగింది. ఇందులో 17 మెగా సిటీలు ఉన్నాయి. ఒకప్పుడు చిన్న చేపలు పట్టే గ్రామమైన షెన్జెన్, నేడు ప్రపంచానికి 'సిలికాన్ వ్యాలీ'గా రూపాంతరం చెందింది. ఈ అద్భుతమైన అభివృద్ధి వెనుక క్రమశిక్షణ కలిగిన రాజకీయ సంకల్పం, విప్లవాత్మక నాయకత్వం ఉన్నాయి. చైనా కేవలం ఆర్థిక శక్తిగా మాత్రమే కాక, అగ్రరాజ్యాల ఆధిపత్య వలస వాదానికి వ్యతిరేకంగా, బహుళ ధ్రువ ప్రపంచ వ్యవస్థ నిర్మాణం కోసం కృషి చేస్తోంది. చైనా అభివృద్ధి నమూనా ఇతర దేశాలకు గుడ్డిగా ఎగుమతి చేసేది కాదనీ, ప్రతి దేశం తమ భౌగోళిక, సాంస్కృతిక పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి చెందాలనీ సీపీసీ భావిస్తోంది. పర్యావరణ హితమైన 'నూతన ఉత్పత్తి శక్తుల' ఆవిష్కరణే లక్ష్యంగా ముందుకు సాగుతున్న చైనా, పెట్టుబడిదారీ వ్యవస్థకు ఒక వ్యవస్థాగత సవాలుగా నిలిచింది.

చైనా సాధించిన ఈ ప్రగతి కేవలం అంకెల్లో మాత్రమే కాదు, ఆ దేశ ప్రజల జీవన ప్రమాణాల్లో వచ్చిన విప్లవాత్మక మార్పులో కనిపిస్తుంది. పర్యావరణం, సాంకేతికత మానవ వనరుల సమతుల్యతతో కూడిన ఈ నమూనా ప్రపంచ దేశాలకు ఒక సరికొత్త దిశను చూపిస్తోంది. మొత్తంగా చూసినప్పుడు చైనా ప్రస్థానం కేవలం ఒక దేశాభివృద్ధి మాత్రమే కాదు, అది ఒక సిద్ధాంతానికీ, ఆచరణకూ మధ్య జరిగిన విజయవంతమైన ప్రయోగం.

వ్యాసకర్త సామాజిక విశ్లేషకులు

ఆదివాసీల కలలసౌధం

ఇన్ బాక్స్

పెద్దలకు చదువు అంటే తెలియదు. వారి పిల్లలు కూడా అంతే! వ్యవసాయం, అటవీ ఉత్పత్తుల సేకరణ వారి జీవనోపాధి. తరతరాలుగా ఆ విధంగానే వారు తమ జీవనం గడిపారు. అటువంటి ఆదివాసీల జీవితాలకు సంబంధించి 1975లో ఒక వినూత్న ప్రయోగం జరిగింది. అప్పటికే నెలకొల్పిన గురుకులాలు సత్ఫలితాలను అందిస్తుండటంతో... ప్రభుత్వానికి గిరిజనుల కోసం ప్రత్యేకంగా ఒక గురుకుల విద్యాలయాన్ని నెలకొల్పాలన్న ఆలోచన వచ్చింది. అందుకు అనుగుణంగా దట్టమైన అడవులు, ఎక్కువ గిరిజన జనాభా ఉన్న ఖమ్మం జిల్లా అనువైనదిగా భావించి జిల్లా కేంద్రానికి వంద కిలోమీటర్ల దూరంలోని పాల్వంచ పట్టణానికి 10 కిలోమీటర్ల దూరంలోని 'కిన్నెరసాని అభయారణ్యం'లో 'గిరిజన గురుకుల విద్యాలయా'న్ని మొదటగా ఏర్పాటు చేశారు.



రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని గిరిజనులకు ఇందులో ప్రవేశ సౌకర్యం కల్పించారు. దీనిలో అడ్మిషన్లు ప్రవేశ పరీక్ష ద్వారా జరుగుతాయి. ప్రయోగాత్మకంగా 50 శాతం ఎస్టీలకు, మిగిలిన 50 శాతం ఇతరులకు కేటాయించారు. తర్వాత కాలంలో అన్ని కులాల వారికి గురుకులాలు ఏర్పాటు కావడంతో 85% సీట్లు గిరిజనులకే కేటాయిస్తున్నారు. 20 ఏళ్లు కేవలం పదవ తరగతి వరకే ఇక్కడ విద్య అందుబాటులో ఉండేది. తదనంతరం ఈ పాఠశాల 1996లో కళాశాలగా అప్ గ్రేడ్ అయ్యి... ఇంటర్మీడియట్ విద్య కూడా గిరిజన విద్యార్థులకు అందుబాటులోనికి వచ్చింది.

ఈ గిరిజన గురుకులం రాష్ట్రంలోని ఇతర గురుకులాలకు ఆదర్శప్రాయంగా నిలిచింది. ఇక్కడ బంద్ అంటే తెలియదు. కాలుష్యం కానరాదు. బాహ్య ప్రపంచపు చీకాకులకు దూరంగా ఉంటారు. స్వచ్ఛమైన గాలి, నీరు వీరికి లభ్యమవుతాయి. చదువు మాత్రమే వీరి ప్రపంచం. అనేక అసౌకర్యాల మధ్య వారు ఎంతో పట్టుదలతో తమ చదువు లక్ష్యాన్ని పూర్తి చేయగలిగినారు. అమాయక గిరిజన బిడ్డలకు విద్యాబుద్ధులు నేర్పి వారిని ఉన్నతాధికారులుగా తీర్చిదిద్దారు ఉపాధ్యాయులు. ఐఐటీ, ఎన్ఐటీ, ఇంకా ప్రఖ్యాత కళాశాలల్లో ఇక్కడి నుంచి వెళ్లిన వేలాదిమంది విద్యార్థులు ఇంజినీరింగ్ పూర్తి చేసి ఉన్నత పదవులను అలంకరించారు. కొంతమంది డాక్టర్ వృత్తిని ఎంచుకున్నారు. ఎంతోమంది విద్యాశాఖ, పోలీసు శాఖ, అటవీ శాఖ, ఇంకా ప్రైవేటు రంగంలోనూ పని చేస్తున్నారు. నేటి పోటీ ప్రపంచంలో కిన్నెరసాని గురుకుల విద్యార్థులు కూడా ఇతర అభ్యర్థులకు తీసిపోకుండా పోటీలో నిలుస్తున్నారు.

ఈ గురుకులానికి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి స్వర్ణోత్సవాలను డిసెంబర్ 28న ఘనంగా జరుపుకొంటున్నారు. కొన్నేళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు... తమ సహచర విద్యార్థులను, విద్య నేర్పిన గురువులను కలుసుకోవడానికి సుదూర ప్రాంతాల నుండి విచ్చేస్తున్నారు. ఎంతోమంది మొదటి తరం గిరిజన విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన ఈ గురుకులం భవిష్యత్తులో తరువాత తరాల విద్యార్థుల ద్వారా మరిన్ని అద్భుతాలు సృష్టిస్తుందని ఆశిద్దాం.

– శ్రీ శ్రీ కుమార్ । కవి–విమర్శకుడు

(నేడు 'కిన్నెరసాని గిరిజన గురుకులం'లో స్వర్ణోత్సవాలు)

క్లుప్తంగా...

మహిళా కమిషన్‌ను కలిసిన ఆయేషామీరా తల్లిదండ్రులు

మహిళా కమిషన్ చైర్ పర్సన్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆయేషా తల్లిదండ్రులు

మంగళగిరి టౌన్: ఆయేషామీరా తల్లిదండ్రులు శంషాద్ బేగం, బాషా మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శైలజను శనివారం మంగళగిరిలోని కమిషన్ కార్యాలయంలో కలిశారు. తమ కుమార్తె కేసులో 18 ఏళ్లుగా న్యాయం కోసం పోరాటం చేస్తున్నామన్నారు. 2007 డిసెంబర్ 27న ఆయేషా మీరా హత్యకు గురైందని, నేటికీ న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కీలక సాక్ష్యాలు ధ్వంసం అయ్యాయని సీబీఐ నివేదికలో పేర్కొందన్నారు. తప్పుడు దర్యాప్తుతో అమాయకుడైన సత్యంబాబును కేసులో ఇరికించారని తెలిపారు. నేరస్తులను కాపాడేందుకు ప్రయత్నించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయేషా మీరా పేరుతో విద్యాసంస్థను నెలకొల్పి డిసెంబర్ 27న సంస్మరణ దినంగా నిర్వహించాలని మహిళా కమిషన్‌ను కోరారు. ఈ మేరకు ఆమెకు వినతిపత్రం ఇచ్చారు.

పులి దాడిలో అటవీ ఉద్యోగి దుర్మరణం

కర్ణాటకలో ఘటన

మృతుడు సన్నా హైద్

మైసూరు: అడవిలో గస్తీ తిరుగుతున్న అటవీ ఉద్యోగిని పెద్దపులి పొట్టనపెట్టుకుంది. మరో ఇద్దరు సిబ్బంది పులి దాడినుంచి తప్పించుకున్నారు. ఈ ఘటన కర్ణాటకలోని చామరాజనగర జిల్లా గుండ్లుపేట తాలూకాలోని బండీపుర అభయారణ్యంలో శనివారం చోటుచేసుకుంది. మధ్యాహ్నం 12 గంటలకు సన్నా హైద్ (46) అనే అటవీ శాఖ వాచర్, మరో ఇద్దరు సిబ్బంది మూరహళ్ల క్యాంప్ నుంచి గస్తీకి బయల్దేరారు. అడవిలో వేటగాళ్లు చొరబడి ఉచ్చులు, జింకలను వేటాడకుండా చూడటం వీరి పని. దట్టమైన అడవిలో వెళ్తుండగా ఓ పెద్దపులి సన్నా హైద్‌పై దాడిచేసి లాక్కెళ్లింది. దీంతో మిగతా ఇద్దరు సిబ్బంది భయంతో పరుగులు తీశారు. తరువాత మరికొందరు గార్డులను తీసుకుని గాలించగా సన్నా హైద్ మృతదేహం కనిపించింది. సన్నా 8 ఏళ్లుగా అటవీ శాఖలో వాచర్‌గా పనిచేస్తున్నాడు. బండీపుర అభయారణ్యంలో సుమారు 150 నుంచి 200 వరకు పెద్ద పులులు ఉన్నాయి. ఆసియాలో పెద్ద టైగర్ రిజర్వులో ఇది ఒకటి. రెండు, మూడేళ్ల మైసూరు, చామరాజనగర జిల్లాల్లో పులుల దాడులు అధికమయ్యాయి.

ఉప్పాడలో మహిళకు స్క్రబ్ టైఫస్

కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స

కొత్తపల్లి: కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ శివారు అనంతలక్ష్మి కాలనీకి చెందిన మహిళకు స్క్రబ్ టైఫస్ నిర్ధారణ అయ్యింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుష్మ శనివారం ఈ వివరాలు వెల్లడించారు. 15 రోజుల కిందట ఆమహిళ కాకినాడలోని కుమార్తె ఇంటికి వెళ్లి వచ్చింది. సుమారు 10 రోజుల నుంచి జ్వరంతో బాధపడుతోంది. ఆమెకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెంగీ, మలేరియా పరీక్షలు చేశారు. ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో ఈ నెల 24న కాకినాడ జీజీహెచ్‌లో చేరింది. వైద్యులు ఆమెకు ఎలీసా పరీక్ష నిర్వహించగా స్క్రబ్ టైఫస్ ఉన్నట్లు తేలడంతో అక్కడే చికిత్స పొందుతోంది.దీంతో అనంతలక్ష్మి కాలనీలో వైద్య శిబిరం నిర్వహించడంతో పాటు పారిశుధ్య డ్రైవ్ నిర్వహించారు.

దేవుడా.. ఇదేం విడ్డూరం!?

డిసెంబర్ 30, 31, జనవరి1న శ్రీవారి దివ్య దర్శనం, సర్వ దర్శనం టోకెన్లు బంద్

తిరుమల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా టీటీడీ నిర్ణయం

సాక్షి ప్రతినిధి, తిరుపతి : తిరుమల శ్రీవారి దర్శనం కోసం వెళ్లే భక్తులకు టీటీడీ పిడుగులాంటి వార్తను విడుదల చేసింది. వైకుంఠ ఏకాదశి నేపథ్యంలో దివ్య దర్శనం, టైం స్లాట్ టోకెన్ల పంపిణీని ముందుగానే నిలిపి వేసింది. టోకెన్లు కలిగిన భక్తులు మాత్రమే తిరుమలకు రావొచ్చని ప్రకటించింది. తిరుమల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా టీటీడీ తీసుకున్న నిర్ణయంపై భక్తులు మండిపడుతున్నారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని డిసెంబర్ 30వ తేదీ నుంచి పది రోజుల పాటు తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాన్ని కల్పిస్తున్న సంగతి తెలిసిందే. టీటీడీ తాజా నిర్ణయంతో సామాన్య భక్తులకు శ్రీవారి దర్శనం అందని ద్రాక్షలా మారింది. ఆన్‌లైన్ ద్వారా మాత్రమే వైకుంఠ ద్వార దర్శన టికెట్లు ఇవ్వడం ద్వారా గ్రామీణ, చదువుకోని భక్తులకు స్వామి వారి దర్శనాన్ని దూరం చేసిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోపక్క భక్తుల మనోభావాలు దెబ్బ తీసేలా లక్కుంటేనే వైకుంఠ ద్వార దర్శనం అంటూ ఆన్ లైన్ లక్కీ డిప్ విధానం అమలు చేయటంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హిందువులకు అత్యంత పవిత్రమైన ధనుర్మాసంలో భక్తులు ఆలయాలకు వెళ్లటం ఆనవాయితీ. ముఖ్యంగా కలియుగ వైకుంఠంలో కొలువైన శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు దేశ నలు మూలల నుంచి భక్తులు వస్తుంటారు. అలా వచ్చే వారిలో టోకెన్లు కలిగిన వారు, లేని వారూ ఉంటారు. ఆన్‌లైన్‌లో దర్శన టికెట్లు పొందలేని భక్తులు తిరుపతిలో టైం స్లాట్ టోకెన్లు తీసుకుని స్వామి వారి దర్శనానికి వెళుతుంటారు.

ఆ 3 రోజులూ తిరుమలకు రావొద్దు

డిసెంబర్ 30న వైకుంఠ ఏకాదశి, డిసెంబర్ 31న ద్వాదశి, జనవరి 1వ తేదీల్లో సామాన్య భక్తులు వెళ్లే సర్వ దర్శనం టోకెన్ల పంపిణీ నిలిపి వేసినట్లు టీటీడీ స్పష్టం చేసింది. ఆ మూడు రోజుల్లో కేవలం ఆన్‌లైన్‌లో లక్కీ డిప్ ద్వారా టోకెన్లు పొందిన వారిని మాత్రమే సర్వ దర్శనానికి అనుమతిస్తున్నట్లు తెలిపింది. లక్కీ డిప్ టికెట్ లేని భక్తులు ఈ మూడు రోజులు తిరుమల దర్శనానికి రావద్దని ప్రచారం చేస్తోంది. జనవరి 2 నుంచి 8 వరకు ఆఫ్‌లైన్‌లో సర్వ దర్శనం కోసం అనుమతిస్తామని ఓ ప్రకటనలో వెల్లడించింది. శ్రీవారి దర్శనం కోసం తిరుమలకు వచ్చే భక్తులు, నడక మార్గంలో వచ్చే భక్తుల ఉద్దేశించి సోషల్ మీడియా, దినపత్రికల్లో టీటీడీ ప్రకటనలు సైతం ఇచ్చింది. అదే విధంగా గోవింద మాల ధరించిన భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు ఉండవని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. మాల ధరించిన భక్తులు కూడా సర్వ దర్శనం ఆన్ లైన్ టోకెన్లు ఉంటేనే అనుమతి ఇస్తామని చెబుతున్నారు. ఈ విషయం ఏపీ, తెలంగాణ, కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లోని భక్తులకు కూడా తెలిసేలా విస్తృత ప్రచారం చేస్తున్నామని టీటీడీ ఈఓ తెలిపారు.

తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్ వద్ద ఖాళీగా ఉన్న క్యూలైన్లు

తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్ క్యూలైన్ గేట్లకు తాళాలు వేస్తున్న సిబ్బంది

నిర్వహణ చేతకాకేనా?

గత వైకుంఠ ద్వార దర్శనాల సమయంలో టోకెన్ల కోసం తొక్కిసలాట కారణంగా ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోగా, దాదాపు 40 మందికి పైగా భక్తులు గాయపడ్డ విషయం తెలిసిందే. దీంతో టీటీడీ తమ చేతికి మట్టి అంటకుండా అన్ని టికెట్లను ఆన్‌లైన్‌లో ఉంచి చేతులు దులుపుకుందని, నిర్వహణ చేతకాకే ఇలాంటి నిర్ణయం తీసుకుందని భక్తులు విమర్శిస్తున్నారు. టీటీడీ తాజా నిర్ణయం కారణంగా తొలి మూడు రోజులు సామాన్య భక్తులు వైకుంఠ ద్వార దర్శనాలకు దూరం అయ్యారు. లక్కీ డిప్ పేరుతో టీటీడీ పాలక మండలి భక్తుల మనోభావాలతో ఆడుకుంటోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైకుంఠ ద్వార దర్శనాల్లో భాగంగా మొదటి మూడు రోజుల తర్వాత మిగిలిన ఏడు రోజుల్లో శ్రీవారి భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తామని చెబుతున్నారు.

స్థానికుల పైనా వివక్ష!

చంద్రబాబు పాలనలో డిప్ సిస్టమ్ ఏర్పాటు చేసి తమను శ్రీవారి దర్శనానికి దూరం చేశారని స్థానికులు, స్థానికేతరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తిరుపతిలో సుమారు 8 లక్షల మంది జనాభా ఉంటే.. కేవలం 15 వేల టికెట్లు ఇచ్చి చేతులు దులుపుకోవటం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా టీటీడీ ఆంక్షలు విధించి టోకెన్లు ఇవ్వక పోవటంపై భక్తులు మండి పడుతున్నారు. వైకుంఠ ద్వారా దర్శనాల నేపథ్యంలో ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ దర్శనాలను టీటీడీ రద్దు చేసినట్లు ప్రకటించింది. అయితే టీటీడీ, బీజేపీ, జనసేన నేతలు ఎవరికి వారు కుటుంబాలతో సహా వైకుంఠ ద్వార దర్శనానికి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. కాగా, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో వైకుంఠ ఏకాదశి సమయంలో తిరుపతిలో భారీ ఏర్పాట్లు చేసి, నేరుగా భక్తులకు టోకెన్లు పంపిణీ చేశారు. క్యూలైన్లలో వచ్చిన వారు వచ్చినట్లు టోకెన్లు తీసుకుని వెళ్లేవారు. స్థానికులతో పాటు అలా ఎంతో మందికి శ్రీవారి దర్శన అవకాశం కలిగింది.

మృత్యువులోనూ వీడని స్నేహం

గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే ముగ్గురు మృతి

ద్వారకా తిరుమల నుంచి భీమడోలు వెళ్లేదారిలో ప్రమాదం

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న భీమడోలు సీఐ (ఇన్‌సెట్‌లో) చరణ్‌కుమార్, రఫీ, శ్రీరాములు

భీమడోలు: ఆ యువకులు ముగ్గురూ మంచి స్నేహితులు.. ముగ్గురూ కలిసి శుభకార్యాలకు ఫ్లవర్ డెకరేషన్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పనిలో భాగంగా ముగ్గురూ కలిసే వెళ్తారు. శనివారం తెల్లవారుజామున డెకరేషన్ పుష్పాల కోసం వెళ్లి బైక్‌పై తిరిగి వస్తున్న వారిని ఏలూరు జిల్లా భీమడోలు వద్ద జాతీయ రహదారిపై ఓ గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే చనిపోయారు. ఏలూరు నుంచి పోలసానిపల్లి వైపుగా ముగ్గురు యువకులు కలిసి వెళ్తుండగా వీరి బైక్ భీమడోలు వద్ద ప్రమాదానికి గురై ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. వీరిలో ద్వారకాతిరుమల మండలం తిమ్మపురానికి చెందిన మాండ్రోజు చరణ్‌కుమార్ (26), ద్వారకాతిరుమల గ్రామానికి చెందిన సయ్యద్ రఫీ (22), కొయ్యగర శ్రీరాములు అలియాస్ బన్నీ (21) ఉన్నారు. ఘటనాస్థలంలో నెత్తుటి మడుగులో ఉన్న బిడ్డలను చూసి కుటుంబసభ్యులు గుండెలవిసేలా రోదించారు. భీమడోలు సీఐ యూజే విల్సన్, ఎస్ఐ ఎస్కే మదీనా బాషా ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

ద్వారకాతిరుమలలో ఆదివారం జరిగే ఓ ఫంక్షన్‌కు డెకరేషన్ కోసం పువ్వుల కొనుగోలుకు చరణ్‌కుమార్ తన తమ్ముడి కొత్త బైక్‌పై రఫీ, బన్నీతో కలిసి శుక్రవారం రాత్రి బయలుదేరి వెళ్లాడు. ఏలూరులో ఫ్లవర్స్ ఆర్డర్ ఇచ్చి తిరిగి వస్తున్న వీరు భీమడోలు ఫ్లైఓవర్ సమీపంలో చనిపోయారు. దట్టమైన పొగమంచు కురుస్తుండడం కూడా ప్రమాదానికి కారణమై ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. భీమడోలు సీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దట్టమైన పొగమంచే కారణమా?

అమరేశ్వరస్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

అమరావతి: అమరావతిలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన శ్రీబాలచాముండికా సమేత అమరేశ్వర స్వామివారిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వడ్డిబోయిన సుజాత శనివారం దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. పండితులు న్యాయమూర్తికి వేదాశీర్వచనం చేసి, స్వామివారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

బంగారు గుడిని సందర్శించిన మోదీ సతీమణి

వేలూరు: శ్రీపురంలోని బంగారు గుడిని ప్రధాని నరేంద్రమోదీ సతీమణి యశోద బెన్ శనివారం రాత్రి సందర్శించారు. పీఠం సంప్రదాయాల ప్రకారం ఆమెకు బంగారు గుడి ఆంధ్ర రాష్ట్ర పీఆర్ఓ కళ్యాణ్ స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. పీఠాధిపతి సత్యం ఆశీస్సులిచ్చి అమ్మవారి ప్రసాదాలను ఆమెకు అందజేశారు.

అనంతపురంలో పోలీసుల 'పచ్చ'పాతం

'కొడుకులను ఈడ్చుకెళ్లి లోపల పడేయండి' అంటూ డీఎస్పీ శ్రీనివాసరావు దురుసు ప్రవర్తన

వైఎస్సార్‌సీపీ శ్రేణులతో దురుసుగా ప్రవర్తిస్తున్న పోలీసులు

అనంతపురం క్రైం: వైఎస్సార్‌సీపీ శ్రేణులపై అనంతపురం పోలీసులు రెచ్చిపోయారు. 'పచ్చ'పాత ధోరణితో వ్యవహరించారు. అనంతపురం నగరంలోని గుల్జార్ పేట్‌లో శనివారం రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా టీడీపీ జెండా దిమ్మెను ఆ పార్టీ కాంట్రాక్టరే తొలగించారు. అయితే అందుకు వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ ముంతాజ్‌బేగం కుమారుడు దాదాపీర్ కారణమని ఆరోపిస్తూ టీడీపీ నేతలు ఫిర్యాదు చేయడంతో టూటౌన్ పోలీసులు ఆగమేఘాలపై కేసు నమోదు చేసి, అరెస్టు చేశారు. దీనిపై అడిగేందుకు టూటౌన్ పోలీసు స్టేషన్‌కు వెళ్లిన వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలను టూటౌన్ సీఐ శ్రీకాంత్‌యాదవ్ ప్రధాన గేటు బయటే అడ్డుకోగా..వారు నిరసనకు దిగారు. దీంతో అక్కడికి వచ్చిన డీఎస్పీ శ్రీనివాసరావు, త్రీటౌన్ సీఐ రాజేంద్రనాథ్ యాదవ్, మరింత దురుసుగా ప్రవర్తించారు. 'కొడుకులను ఈడ్చుకెళ్లి లోపలేయండి' అంటూ డీఎస్పీ రెచ్చగొట్టేలా మాట్లాడారు. పోలీసుల తీరును నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఆందోళన ఉధృతం చేశారు. చివరకు జిల్లా ఎస్పీ జగదీష్ జోక్యం చేసుకున్నారు. ఆయన ఆదేశాలతో స్టేషన్‌లోకి వైఎస్సార్‌సీపీ నేతలను పిలిచి మాట్లాడడంతో గొడవ సద్దుమణిగింది.

టీడీపీ రౌడీ మూకల వీరంగం

- నెల్లూరు రోడ్లపై కత్తులు తిప్పుతూ.. తరుముకుంటూ.. తన్నుకుంటూ వీరంగం
- భయాందోళనకు గురైన ప్రజలు
- టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిక పేరుతో రచ్చ

వీరంగం సృష్టిస్తున్న టీడీపీ రౌడీమూకలు

సాక్షి ప్రతినిధి నెల్లూరు: టీడీపీ రౌడీ మూకలు శనివారం నెల్లూరు నగర రోడ్లపై వీరంగం సృష్టించాయి. కత్తులు తిప్పుతూ.. తరుముకుంటూ.. తన్నుకుంటూ నగరంలో వీరంగం వేస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేశాయి. ఇంత జరుగుతున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాలు.. నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి చెందిన టీడీపీ సానుభూతిపరుడు మనోజ్ చౌదరి ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరేందుకు స్థానిక ఇస్కాన్ సిటీ నుంచి ర్యాలీ నిర్వహించారు. పెద్ద ఎత్తున యువతను టీడీపీలో చేరుస్తున్నట్లు బిల్డప్ ఇచ్చేందుకు.. భారీగా నగదు పంపిణీ చేసి రౌడీ మూకను పోగు చేశారు. వారంతా అన్నమయ్య సర్కిల్ ప్రధాన రహదారి వద్దకు వచ్చే సరికి బైక్‌లు పైకి లేపుతూ.. హల్‌చల్ చేశారు. ఈక్రమంలో ఓ యువకుడి బైక్ మరో యువకుడికి తగలడంతో ఘర్షణ జరిగింది. రోడ్లపై ఒకరి వెంట ఒకరు పరుగులు పెడుతూ.. సినిమాల్లో మాదిరి కత్తులు తిప్పుతూ, తరుముకుంటూ, తన్నుకుంటూ విచక్షణారహితంగా పరస్పర దాడులు చేసుకున్నారు. దీంతో రోడ్డుపై ట్రాఫిక్ కూడా స్తంభించింది. టీడీపీ రౌడీ మూకల వీరంగం చూసిన మహిళలు, స్థానిక ప్రజలు భయాందోళనకు గురయ్యారు. వారు గంజాయి, మద్యం సేవించారని స్థానికులు పేర్కొన్నారు. ఇంత జరుగుతున్నా పోలీసులు చర్యలు తీసుకోకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ అండదండలతో నగరంలో రౌడీ మూకలు రెచ్చిపోతున్నాయని మండిపడ్డారు. రోడ్డు మీదకు రావాలంటే భయపడే పరిస్థితికి తెచ్చారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి బ్యాచ్‌ల వల్ల నగరం నరకంలా మారిందన్నారు. పోలీసులు ప్రకటనలకు పరిమితం కాకుండా.. టీడీపీ రౌడీమూకలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

షిరిడీసాయి ఆలయ ప్రహరీ కూల్చివేత

టీడీపీ ఎమ్మెల్యే కోట్ల ఇంటి రహదారి కోసం బరితెగింపు?

ఆ పార్టీ బహిష్కృత నేత కేశన్నగౌడ్ అనుచరుల ఇష్టారాజ్యం

షిరిడీ సాయి ఆలయ ప్రహరీ కూల్చివేత దృశ్యం

డోన్: టీడీపీ నేతలు తమ స్వలాభానికి ఎంతకైనా తెగిస్తున్నారు. నంద్యాల జిల్లా డోన్ పట్టణ శివారులో భక్తుల సహకారంతో రూ.కోట్ల వ్యయంతో నిర్మించిన షిరిడీ సాయి ఆలయ ప్రహరీని టీడీపీ బహిష్కృత నేత, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కేశన్నగౌడ్ అనుచరులు శనివారం వేకువజామున పొక్లెయిన్లతో కూల్చివేశారు. కనీసం ఆలయ కమిటీకి కూడా సమాచారం లేకుండా తమ రియల్ ఎస్టేట్ వెంచర్ రహదారి కోసం ప్రహరీని కూల్చేయడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ఈ వెంచర్‌లో నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి ఇంటి నిర్మాణం చేపడుతున్నారు. ఆయన ఇంటి కోసమే ఈ ప్రహరీ కూల్చారనే అభిప్రాయం స్థానికంగా వ్యక్తమవుతోంది. భక్తుల మనోభావాలను గౌరవించాల్సిన ప్రజాప్రతినిధి.. ప్రహరీ కూల్చివేతను అడ్డుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ప్రహరీ కూల్చివేతతో భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ఆలయ కమిటీ చైర్మన్, టీడీపీ నేత ధర్మవరం సుబ్బారెడ్డి, కమిటీ సభ్యులు శనివారం డీఎస్పీ శ్రీనివాసులుకు ఫిర్యాదు చేశారు. తిరిగి యథాస్థానంలో గోడ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని, లేదంటే బాధ్యులైన వారందరిపై కేసు నమోదు చేయాలని డీఎస్పీని కోరారు.

వైఎస్సార్‌టీయూసీ నేత కారు ధ్వంసం

శ్రీనివాస్‌ను పరామర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ ఏలూరు సమన్వయకర్త జయప్రకాష్, పార్టీ నేతలు

ఏలూరు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు

ఏలూరు టౌన్: వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు, ఏలూరు నగరానికి చెందిన పల్లి శ్రీనివాస్ కారును గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు. ఏలూరు నగరంలో తన నివాసం వద్ద పార్కింగ్ చేసిన కారు శనివారం ఉదయం లేచి చూసేసరికి వెనుక గ్లాస్‌లు ధ్వంసమై ఉన్నాయి. దీంతో శ్రీనివాస్ ఏలూరు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజకీయ కక్షల నేపథ్యంలో దాడి జరిగిందా? లేక మరేదైనా కారణాలు ఉన్నాయా అని పోలీసులు ఆరా తీస్తున్నారు. శ్రీనివాస్ ఇంటి వద్ద సీసీ కెమెరాలు లేకపోవడంతో అక్కడికి సమీపంలోని సీసీ కెమెరాల ఫుటేజిని పరిశీలిస్తున్నారు. రాజకీయ విద్వేషాలు రేకెత్తించేలా ఎవరు ఈ దాడికి పాల్పడ్డారనేది సందేహంగా మారింది. ఏలూరు నగరంలో పరిస్థితి దారుణంగా ఉందని, తనపై కావాలనే దాడులకు పాల్పడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కారును ధ్వంసం చేసిన దుండగులను పట్టుకుని చట్టప్రకారం చర్యలు చేపట్టాలని శ్రీనివాస్ కోరారు. ఇటీవల వైఎస్సార్‌సీపీ ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజల పక్షాన పోరాటం చేయటాన్ని సహించలేకే ఇలాంటి దాడులకు పాల్పడి ఉంటారని ఆయన తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఏలూరు నియోజకవర్గ సమన్వయకర్త మామిళ్ళపల్లి జయప్రకాష్ ఘటనాస్థలాన్ని పరిశీలించారు. శ్రీనివాస్‌ను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పార్టీ అండగా ఉంటుందని, ఎలాంటి ఇబ్బంది వచ్చినా పోరాటం చేస్తామని భరోసా కల్పించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం విఫలమైందనేందుకు ఈ దాడులే నిదర్శనమని విమర్శించారు. జయప్రకాష్ వెంట వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు నెరుసు చిరంజీవి, జిల్లా అధికార ప్రతినిధి మున్నుల జాన్‌గురునాథ్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు పాతినవలస రాజేష్ ఉన్నారు.

పోలీసుల తీరు ఆక్షేపణీయం

మారేడుమిల్లి పోలీసులపై న్యాయవాదుల ఆరోపణ

రంపచోడవరం (అల్లూరి సీతారామరాజు జిల్లా): మారేడుమిల్లి మండలంలో హిడ్మా ఎన్‌కౌంటర్ జరిగిన స్థలాన్ని సబ్ కలెక్టర్ అనుమతితో సందర్శించేందుకు వెళ్తున్న తమను శనివారం మారేడుమిల్లి పోలీసులు అడ్డుకున్నారని న్యాయవాద సంఘాల వారు ఆరోపించారు. శనివారం వారు రంపచోడవరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. విజయవాడ, హైదరాబాద్ ప్రాంతాల నుంచి వచ్చిన తాము హిడ్మా ఎదురు కాల్పులు జరిగిన అటవీ ప్రాంతానికి బయలుదేరామని తెలిపారు. అయితే మారేడుమిల్లికి కిలోమీటరు ముందు తమను సీఐ సాల్మన్‌రాజు, పోలీసులు అడ్డుకుని, వ్యూహాత్మకంగా ట్రాఫిక్‌ను స్తంభింపజేశారన్నారు. ప్రయాణికుల హక్కులను దృష్టిలో ఉంచుకుని తాము వెనక్కి వచ్చామన్నారు. సబ్ కలెక్టర్ శుభం నొఖ్వాల్ ఇచ్చిన అనుమతిని కూడా లెక్క చేయకుండా వెనక్కి పంపిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకుని నిజనిర్ధారణను సజావుగా సాగేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం న్యాయవాదులు, ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఫర్ సర్వీస్ న్యాయవాదులు వేడంగి చిట్టిబాబు, చిలకా చంద్రశేఖర్, నంబూరి శ్రీమన్నారాయణ, గోపాల్, జాగత శివ, రాజశేఖర్, సురేష్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అయితే ట్రాఫిక్ స్తంభించిన ప్రాంతంలో న్యాయవాదులకు వ్యతిరేకంగా కొంతమంది ప్లకార్డులు ప్రదర్శించడం గమనార్హం.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
ఎస్.వి. గోసంరక్షణ శాల, తిరుపతి
ఇ-టెండరు ప్రకటన
NIT No.TTD-30/43/2025-SV GOSHALA తేది: 26.12.2025
ఒక సంవత్సర కాలవ్యవధి కోసం ఇ-టెండరు ద్వారా పాశ్చరైజ్డ్ టోన్డ్ మిల్క్ సేకరణ కోసం ఇ-టెండర్లు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్లను https://tender.apeprocurement.gov.in కి లాగిన్ అయ్యి, current tendersను సెలెక్ట్ చేసి మరియు more పై క్లిక్ చేసి, ఆ తర్వాత డిపార్ట్‌మెంట్ ఫీల్డ్ వద్ద "Tirumala Tirupati Devasthanams" ను మరియు సర్కిల్/డివిజన్ ఫీల్డ్‌లో "S.V.Gosamrakshana Shala Dairy Farm" ను సెలెక్ట్ చేసి, అపై search బటన్ క్లిక్ చేసి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 28.12.2025 న సా.5.00 గం.కు మరియు టెండరు దాఖలుకు చివరి తేది: 12.01.2026న సా.5.01 గం.కు. తదుపరి వివరాల కొరకు సంప్రదించాల్సిన మొబైల్ నం.9281413626.
TTD-40021/10/2025-PRO SEC (Adv.No.339) Dt: 27-12-2025 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

గుంటూరు నగరపాలక సంస్థ
"ఇ" - ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
ఇ.టి. నెం. 68/2025-2026 తేది: 26-12-2025
గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేయుటకు గాను "ఇ" ప్రొక్యూర్ మెంట్ ప్లాట్ ఫారం ద్వారా టెండర్ పద్ధతిన రిజిష్టరు కాంట్రాక్టు దారుల నుండి టెండర్ కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.apeprocurement.gov.in (e procurement platform) వద్ద చూడవచ్చును.
(A) "ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ఇ.టి. నెం.68.70/2025-2026
టెండర్ నోటీసు

మొత్తం పనుల సంఖ్య	:	23
అంచనా మొత్తం	:	రూ. 17,56,18,941/-
పనుల వివరములు	:	రోడ్లు, కాలువలు మరియు ఇతర అభివృద్ధి పనులు
టెండరు బిడ్ తెరువు తేది	:	24-12-2025, ఉదయం10:30 AM
టెండరు బిడ్‌లను వేయుటకు ఆఖరుతేది	:	08-01-2026, మధ్యాహ్నం 3:00 PM
టెండరు బిడ్‌లను తెరుచు తేది	:	08-01-2026, మధ్యాహ్నం 3:15 PM

(B) "ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ఇ.టి. నెం.15,37,60,69,70,136/2025-2026
షార్టు టెండర్ నోటీసు

మొత్తం పనుల సంఖ్య	:	08
అంచనా మొత్తం	:	రూ. 6,50,70,000/
పనుల వివరములు	:	ఇతర అభివృద్ధి పనులు
టెండరు బిడ్ కనబడు తేది	:	24-12-2025, ఉదయం10:30 AM
టెండరు బిడ్‌లను వేయుటకు ఆఖరుతేది	:	31-12-2025, మధ్యాహ్నం 3:00 PM
టెండరు బిడ్‌లను తెరుచు తేది	:	31-12-2025, మధ్యాహ్నం 3:15 PM

Sd/- Superintending Engineer
Guntur Municipal Corporation

2025 ట్రంప్ నామ సంవత్సరం

ఈ ఏటి టాప్ 10 న్యూస్ మేకర్స్

- ట్రంప్ నుంచి శుభాంశు దాకా
- ఉత్థాన పతనాల ఎలాన్ మస్క్
- మహిళా శక్తికి ప్రతీకగా కల్నల్ సోఫియా, వింగ్ కమాండర్ వ్యోమికా
- రికార్డు కలెక్షన్లతో దుమ్మురేపిన టేలర్ స్విఫ్ట్

కాలం నిజంగానే మాయల మరాఠీ. రెప్పపాటే అనిపిస్తుంది గానీ చూస్తుండగానే శరవేగంగా సాగిపోతుంది. ఆ క్రమంలో మరో ఏడాది కాలగర్భంలో కలిసిపోనుంది. మంచీ చెడుల మిశ్రమ అనుభూతులు పంచి 2025 త్వరలో వీడ్కోలు చెప్పనుంది. ఈ సంవత్సరంలో ఎంతోమంది ప్రముఖులు మెరుపులు మెరిపించారు. కొందరు మరకలు అంటించుకుని తల దించుకున్నారు. ఇంకొందరు అనన్య సామాన్యమైన సాహసాలు, రికార్డులతో ప్రముఖుల జాబితాలో చేరిపోయారు. అలా 2025లో వార్తల్లో వ్యక్తులుగా నిలిచి అందరి నోళ్లలోనూ నానిన టాప్ 10 ప్రముఖుల గురించి ఒకసారి చూద్దాం...

తంపులమారి (డొనాల్డ్ ట్రంప్)

నిస్సందేహంగా 2025 ట్రంప్ నామ సంవత్సరమే అని చెప్పాలి. మీడియా వ్యతిరేకత, దుష్ప్రచారాల మోత తదితరాలను సమర్థంగా కాచుకుంటూ 78 ఏళ్ల లేటు వయసులో రెండోసారి అమెరికా అధ్యక్ష పగ్గాలు చేపట్టి ఔరా అనిపించారు. కానీ ఈ ఏడాది మొదట్లో పీఠమెక్కింది మొదలు రోజుకో ఆకస్మిక నిర్ణయంతో దేశాల గుండెల్లో అక్షరాలా రైళ్లు పరుగెత్తించారు. ముఖ్యంగా ఆయన ఎడాపెడా బాదిన టారిఫ్‌ల ధాటికి భారత్ తో సహా చాలా దేశాలు ఉక్కిరిబిక్కిరే అయ్యాయి. అయితే వాటిని అంతే వేగంగా తగ్గించడం, రద్దు చేయడం వంటి చర్యలతో ట్రంప్ నవ్వులపాలు కూడా అయ్యారు. అమెరికాతో పరువుతో పాటు అగ్ర రాజ్య అధ్యక్ష పీఠం హుందాతనాన్నీ తన ప్రవర్తనతో పలుమార్లు పలుచన చేశారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత్, పాక్ ఘర్షణలను తానే ఆపానని ఇప్పటికి కనీసం 75 సార్లకు పైగా ప్రకటించుకున్నారు. భారత్ నిర్ద్వంద్వంగా ఖండించినా, పాక్ కాళ్లబేరానికి వచ్చినందుకే కాల్పుల విరమణ జరిగిందని స్పష్టం చేసినా పట్టించుకోలేదు. ఈ విషయంలో సెంచరీ కొట్టడమే ట్రంప్ లక్ష్యం కనిపిస్తోందంటూ సోషల్ మీడియాలో జోకులు కూడా పేలాయి. రష్యా–ఉక్రెయిన్, గాజాపై ఇజ్రాయెల్ యుద్ధాలను కూడా చిటికెలో ఆపేస్తానంటూ బీరాలు పలికినా అవిప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. మరోవైపు గాజాను స్వాధీనం చేసుకునేందుకు, వెనిజులాలోని చమురు నిల్వలను చెర పట్టేందుకు ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలు అంతర్జాతీయంగా కాక రేపుతున్నాయి. రెండో టర్ములో ఇంకా ఏడాదైనా పూర్తవకుండానే ఇన్ని చుక్కలు చూపిన తంపులమారి ట్రంపు 2026లో ఇంకెంత విశ్వరూపం చూపుతారో చూడాలి!

నిప్పులు చిమ్మి... (ఎలాన్ మస్క్)

ఈ ప్రపంచ కుబేరునికి 2025 అక్షరాలా ఒక పీడకలగా మిగిలిపోతుంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల వేళ ట్రంప్ తో కుదిరిన దోస్తీ మూణ్నాళ్ల ముచ్చటగానే ముగిసింది. దాంతో అమెరికాను మళ్లీ గొప్పగా తీర్చిదిద్దేందుకంటూ ట్రంప్ తనకు అప్పగించిన డోజ్ సారథ్యం కూడా అటకెక్కింది. చూస్తుండగానే ట్రంప్ తో మస్క్ విభేదాలు రచ్చకెక్కాయి. వారి రచ్చ నిత్యం వార్తల్లో నిలిచింది. దాంతో మస్క్ కంపెనీలు ఎక్స్, టెస్లా షేర్లు ఈ ఏడాదంతా భారీగా నేల చూపులే చూశాయి. కాకపోతే, ఏదో ఒక రూపంలో నిత్యం పతాక శీర్షికల్లో మాత్రం నిలవడం ఒక్కటే ఆయనకు ఊరట!

నిరసన పతాక (మరియా కొరీనా మచాడో)

వెనిజులా విపక్ష నేత. మదురో నియంతృత్వానికి వ్యతిరేకంగా చేసిన మడమ తిప్పని పోరాటానికి ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి ఆమెను వచ్చి వరించింది. దేశాన్ని ప్రజాస్వామ్యం వైపు నడిపే పోరాటంలో అవసరమైతే ప్రాణార్పణకు కూడా సిద్ధమంటూ కొన్నాళ్ల క్రితం ఆమె చేసిన స్ఫూర్తిదాయక ప్రసంగం అంతర్జాతీయంగా మన్ననలు అందుకుంది. ఆమెకు నోబెల్ బహుమానం నేపథ్యంలో వెనిజులాలో మానవ హక్కుల ఉల్లంఘన, మదురో నియంతృత్వం తదితరాలు మరోసారి చర్చల్లో నిలిచాయి. ట్రంప్ ను వెనక్కి నెట్టి మరీ ఆమె నోబెల్ శాంతి పురస్కారం అందుకోవడం విశేషం. అయితే, 'వెనిజులా ప్రజాస్వామిక పోరాటానికి ఇస్తున్న నిరంతర మద్దతుకు' గాను ఆమె తన పురస్కారాన్ని ట్రంప్ కు అంకితం చేయడం విశేషంగా నిలిచింది. మచాడో తరఫున ఆమె కూతురు ఇటీవలే నోబెల్ పురస్కారాన్ని అందుకున్నారు.

కుట్రలకు బలి (షేక్ హసీనా)

బంగ్లాదేశ్ లో తెర వెనక కుట్రలకు బలైన మరో నేతగా నిలిచిన మాజీ ప్రధాని. భారత్ తో నిత్యం సత్సంబంధాలు కొనసాగించడమే ఆమె పాలిట శాపమైంది. విద్యార్థులు, యువత మాటు మతోన్మాద, భారత వ్యతిరేక శక్తులు ఆజ్యం పోసిన అల్లర్లకు ప్రధాన లక్ష్యంగా మారారు. ప్రధాని పదవిని, దేశాన్ని వీడి భారత్ కు పారిపోయి వచ్చారు. అనంతరం పలు నేరాలపై అక్కడి కోర్టు ఆమెకు మరణశిక్షతో సహా పలు కఠిన శిక్షలు విధించాయి. ఆమె పార్టీ అవామీ లీగ్ గుర్తింపు కూడా రద్దయింది. 15 ఏళ్లపాటు దేశాన్ని పాలించిన హసీనా ఇప్పుడు 78 ఏళ్ల వయసులో పొరుగు దేశంలో చివరి రోజులు గడపాల్సిన పరిస్థితిలో పడ్డారు.

నారీ శక్తులు (వ్యోమికా సింగ్, సోఫియా ఖురేషీ)

నారీ శక్తికి ప్రతిరూపాలు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా పాక్ లో మన సైన్యం సాగించిన విధ్వంసం తాలూకు విశేషాలను ఎప్పటికప్పుడు మీడియాకు వివరిస్తూ 3 రోజుల పాటు ప్రపంచమంతటి దృష్టినీ ఆకర్షించారు. పాక్ తప్పుడు ప్రచారాలను రుజువులతో సహా ఎండగట్టారు. యుద్ధరంగంలోనే గాక మీడియా వార్ లో కూడా భారత్‌ను తిరుగులేని స్థాయిలో నిలిపారు. దాంతో వారి పేర్లు చాలా రోజుల పాటు సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో నిలిచాయి. అంతర్జాతీయ సైనిక కవాతులో భారత దళానికి సారథ్యం వహించిన తొలి మహిళా ఆఫీసర్ అన్న రికార్డు సోఫియాది. కాగా వైమానిక దళంలో ఉజ్వలమైన కెరీర్ తో దేశ మహిళలకు స్ఫూర్తినిచ్చారు వ్యోమిక.

వ్యోమ వీరుడు (శుభాంశు శుక్లా)

ఆక్సియం – 4 మిషన్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. ఆ ఘనత సాధించిన తొలి భారతీయునిగా చరిత్ర సృష్టించారు. రాకేశ్ శర్మ తర్వాత అంతరిక్షంలో కాలు పెట్టిన రెండో భారతీయుడు ఆయనే కావడం విశేషం. ఈ ఏడాది మన నెటిజన్లు అత్యధికంగా సెర్చ్ చేసిన టాప్ 10 పేర్లలో చేరారు. వైమానిక దళ గ్రూప్ కెప్టెన్ అయిన శుభాంశు అంతరిక్ష యాత్ర దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో ఆ రంగం పట్ల ఎనలేని ఆసక్తిని పెంచింది.

జపాన్‌లో నారీ భేరి (సనాయే టకైచీ)

ఈ అక్టోబర్ లో జపాన్ ప్రధానిగా ఎన్నికయ్యారు. ఆ ఘనత సాధించిన తొలి మహిళగా రికార్డు సృష్టించారు. రాజకీయ రంగంలో స్త్రీలను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూసే సంప్రదాయం ప్రబలంగా ఉన్న జపాన్ లో ఇది నిజంగా అనూహ్యమే. అయితే టకైచీ కేబినెట్ మాత్రం పూర్తిగా పురుషులతోనే కిటకిటలాడిపోవడం విశేషం. దాంతో, స్త్రీ శక్తిపరంగా నిజమైన మార్పులను ఊహించిన వారంతా ఆశాభంగమే చెందారు.

నూతన సారథి (పోప్ లియో 14)

పోప్ ఫ్రాన్సిస్ మరణానంతరం సుదీర్ఘ ఎంపిక ప్రక్రియ అనంతరం వాటికన్ పగ్గాలు చేపట్టారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న రోమన్ కాథలిక్కులకు సారథిగా గత మే నెలలో కొలువుదీరారు. అమెరికా ఖండం నుంచి వచ్చిన తొట్ట తొలి పోప్ గా కొత్త చరిత్ర సృష్టించారు.

అప'హాస్యం' (సమయ్ రైనా, రణ్ వీర్ అలహాబాదియ)

హాస్యం కాస్తా శ్రుతి మించితే ఏమవుతుందో ఫేమస్ యూట్యూబర్ రణ్ వీర్, స్టాండప్ కమెడియన్ రైనా వివాదం నిరూపించింది. తల్లిదండ్రులు, పిల్లల గురించి లైంగికపరంగా అత్యంత అసభ్యమైన కామెంట్లు, దివ్యాంగుల గురించి చౌకబారు వ్యాఖ్యలతో ప్రసారమైన వీరి పాడ్ కాస్ట్ లు అందరి ఆగ్రహానికి గురయ్యాయి. చివరికి విషయం అంటున్న న్యాయస్థానం దాకా చేరింది. కోర్టు వాళ్లకు పదేపదే అక్షింతలు వేయాల్సి వచ్చింది. క్రియేటివ్ ఫ్రీడం పేరిట వెర్రితలలు వేసే పోకడలను భారత సమాజం హర్షించబోదని ఈ ఎపిసోడ్ మరోసారి చాటింది.

కాసుల వర్షమే (టేలర్ స్విఫ్ట్)

సూపర్ సింగర్ టేలర్ స్విఫ్ట్ ఈ ఏడాది అరుదైన రికార్డు సొంతం చేసుకున్నారు. ఆమె 'ఎరాస్' అత్యధిక కలెక్షన్లు కొల్లగొట్టిన సింగిల్ టూర్ గా కొత్త చరిత్ర సృష్టించింది. ఈ షోలో భాగంగా స్విఫ్ట్ ఏకంగా ఐదు ఖండాల్లో 149 షోలు చేసి అభిమానులను ఉర్రూతలూగించారు. దాంతో 'ఎరాస్' షో దాదాపుగా 200 కోట్ల డాలర్ల కలెక్షన్లు రాబట్టి ఔరా అనిపించింది.

– సాక్షి, నేషనల్ డెస్క్

ఫొటో 2025

వేయి వాక్యాల్లో చెప్పలేని విషయాన్ని ఒక్క ఫొటో పట్టిచూపుతుందని ఒక విశ్లేషణ. అలా 2025 ఏడాదిలో విశ్వవ్యాప్తంగా పలు ఘటనలు చరిత్రలో నిలిచిపోయాయి. సమాజంపై ప్రభావితంచూపిన, చర్చనీయాంశమైన చిత్రాలివి..

పెళ్లయి కాళ్లకు పారాణి కూడా ఆరకముందే ఉగ్రవాదుల పైశాచికకాండలో భర్తను కోల్పోయి అతని మృతదేహం వద్ద నిశ్చేష్టురాలై కూలబడిన నవ వధువు ఫొటో ఇది. పెళ్లయిన ఆరు రోజులకే నూరేళ్లు నిండిపోయిన భారత నావికాదళాధికారి లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్‌ను ఉగ్రవాదులు పొట్టనబెట్టుకోగా కాపాడండి అంటూ దిక్కులు పిక్కటిల్లేలా అరచి అలసిపోయిన భార్య హిమాన్షీ ఫొటో ప్రపంచవ్యాప్తంగా అన్ని మీడియాలో ప్రచురితమైంది. ఏప్రిల్ 22వ తేదీ జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం పరిధిలోని బైసారన్ పచ్చిక బయళ్లలో అమాయక పర్యాటకులపై ఉగ్రమూకలు దాడిచేయడం, అందుకు ప్రతిగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రమూకల స్థావరాలపై భారత్ ఆపరేషన్ సిందూర్ పేరిట దాడులు చేయడం తెల్సిందే.

అగ్రరాజ్యాధినేత అధికారి నివాసం వైట్‌హౌస్ ఒక్కసారిగా రచ్చబండగా మారిన అరుదైన క్షణం తాలూకు ఫొటో ఇది. మాట్లాడుకుందాం అంటూ ఆహ్వానించి మీడియా ప్రతినిధుల ఎదుట ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తక్కువచేసి మాట్లాడటం, దానికి జెలెన్‌స్కీ దీటుగా బదులివ్వడం, చివరకు ద్వైపాక్షిక భేటీ వాగ్వాదాలమయంగా మారడం తెల్సిందే. ఫిబ్రవరి 28వ తేదీన జరిగిన ఈ వాగ్వాదాన్ని ప్రత్యక్ష ప్రసారాల్లో ప్రపంచదేశాలన్నీ చూశాయి. అతిథిని అవమానించిన ట్రంప్‌పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి.

గుజరాత్‌లోని అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి లండన్‌కు బయల్దేరిన విమానం గాల్లోకి లేచిన 32 సెకన్లకే ఎదురుగా ఉన్న వైద్యకళాశాల భవనంపై కుప్పకూలిన అత్యంత విషాధ ఘటన తాలూకు ఫొటో ఇది. 12 మంది విమాన సిబ్బంది, 230 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం కూలి అగ్నిగుండంగా మారి బూడిదైంది. ఈ ఘటనలో ఒక్కరే బతికి బయటపడ్డారు. విమానంలో సాంకేతిక లోపమా? పైలట్ తప్పిదమా అనేది మిస్టరీగా మారింది. దేశీయ విమానయాన రంగ భద్రతపైనా ఈ దుర్ఘటన నీలినీడలు కమ్మేలా చేసింది.

వేగంగా మండే స్వభావమున్న వెదురు కర్రలు, స్టీరోఫోమ్ కిటికీలను నెలలతరబడి మరమ్మతుల కోసం వినియోగించడంతో అనుకోకుండా అంటుకున్న నిప్పురవ్వలు చివరకు హాంకాంగ్‌లోని ప్రముఖ వాంగ్‌ఫుక్ కోర్ట్ కాంప్లెక్స్ బహుళ అంతస్తుల భవనాలను నిలువునా బూడిదచేసిన దారుణోదంతం ఫొటో ఇది. ఈ ఘటనలో ఏకంగా 161 మంది ప్రాణాలు కోల్పోయారు. నవంబర్ 26వ తేదీన జరిగిన ఈ ఘోర అగ్నిప్రమాదం తర్వాత హాంకాంగ్‌లో వెదురు కర్రలు, స్టీరోఫోమ్ వినియోగంపై పెద్ద చర్చే మొదలైంది.

అవినీతి, వారసత్వ రాజకీయాలు, నేతల విలాసవంత జీవితం, అసమర్థ, అస్తవ్యస్త పాలనతో విసిగిపోయిన నేపాల్ యువత ఉవ్వెత్తున నిరసనోద్యమంగా ఎగసిపడిన క్షణం నాటి ఫొటో ఇది. జెన్ జెడ్ ఉద్యమంగా నేపాల్ ప్రధాన నగరాల్లో వేలాదిగా బారులుతీసిన విద్యార్థులు ప్రభుత్వాన్ని బలవంతంగా కూలదోశారు. ఈ దెబ్బకు సెప్టెంబర్ 9న నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ, కేబినెట్ మంత్రులు పదవులకు రాజీనామాచేసి సురక్షిత ప్రాంతాలకు పారిపోవడం తెల్సిందే. వారం తిరిగేలోపే మాజీ సుప్రీంకోర్టు మహిళా న్యాయమూర్తి సుశీల కర్కి తాత్కాలిక ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు.

గాజాపై నెలల తరబడి వేలకొద్దీ బాంబులతో ఇజ్రాయెల్ విరుచుకుపడుతుండటంతో ఇళ్లు, ఆస్పత్రులు సహా ప్రతి కట్టడం కుప్పకూలడంతో నిలువనీడలేక, తినడానికి తిండిలేక, దుర్భర దారిద్ర్యంలో బతుకీడుస్తూ అన్నదాన శిబిరాల వద్ద గిన్నె పట్టుకుని ఆహారం కోసం పోటీపడుతున్న చిన్నారులు వీరంతా. ఈ ఏడాది మొదట్లో గాజాలో ఓ శరణార్థి శిబిరంలో తీసిన ఈ ఫొటో అక్కడి దయనీయ స్థితికి అద్దంపడుతోంది. ఇకనైనా ఇజ్రాయెల్ దారుణదాడులను నిలిపివేయాలని ప్రపంచదేశాలు వేడుకుంటున్నా అమెరికా అండతో ఇజ్రాయెల్ ఈ అభ్యర్థనలను పెడచెవిన పెడుతోంది.

– సాక్షి, నేషనల్ డెస్క్

అస్సాంలో 10.56 లక్షల పేర్లు తొలగింపు

ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

గౌహతి: అస్సాంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ద్వారా 10.56 లక్షల ఓటర్ల పేర్లను ఎన్నికల సంఘం తొలగించింది. ఈ మేరకు ముసాయిదా ఓటర్ల జాబితాను శనివారం విడుదల చేసింది. రాష్ట్రంలో 2.51 కోట్ల మంది అర్హులైన ఓటర్లు ఉన్నట్లు తేల్చింది. అంతేకాకుండా 93,021 డి–ఓటర్లు(డౌట్‌ఫుల్‌ఓటర్స్) ఉన్నట్లు గుర్తించింది. మరణించడం, వలసవెళ్లడం, బహుళ ఎంట్రీలు వంటి కారణాలతో 10,56,291 మంది పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించింది. పౌరసత్వం లేకున్నా ఓటర్ల జాబితాలో పేరు ఉన్నవారిని డి–ఓటర్లుగా పరిగణిస్తారు. వీరికి ఓటు వేసే హక్కు ఇవ్వడం లేదు.

17 ఏళ్ల తర్వాత ఓటరుగా..

బంగ్లాదేశ్‌లో పేరు నమోదు చేసుకున్న బీఎన్‌పీ నేత తారిఖ్ రహ్మాన్

ఢాకా/న్యూఢిల్లీ: బ్రిటన్‌లో ప్రవాసజీవితం గడుపుతున్న బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ(బీఎన్‌పీ) తాత్కాలిక చైర్మన్, మాజీ మహిళా ప్రధాని ఖలీదా జియా తనయుడు తారిఖ్ రెహ్మాన్ పదిహేడు సంవత్సరాల తర్వాత మళ్లీ బంగ్లాదేశ్ ఓటరుగా తన పేరును నమోదుచేయించుకున్నారు. లండన్ నుంచి ఇటీవల స్వదేశానికి తిరిగొచ్చిన రెహ్మాన్ శనివారం ఓటరు జాబితాలో తన పేరును జతచేయడంతోపాటు జాతీయ గుర్తింపు(ఎన్ఐడీ) కార్డును సంపాదించినట్లు బంగ్లాదేశ్ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ శనివారం ఢాకాలోని ఎన్నికల సంఘం కార్యాలయానికి వచ్చిన రహ్మాన్ నుంచి అధికారులు వేలి గుర్తులు, ఐరిస్ స్కాన్ తీసుకుని ఓటర్‌గా పేరు నమోదుచేశారు. అంతకుముందే రెహ్మాన్ తన ఓటరు దరఖాస్తును ఆన్‌లైన్‌లో సమర్పించారని ఎన్నికల కమిషన్‌లోని జాతీయ గుర్తింపు నమోదు విభాగ డైరెక్టర్ జనరల్ హుమయూన్ కబీర్ వెల్లడించారు. రెహ్మాన్‌తోపాటు ఆయన కుమార్తె జైమా సైతం ఎన్ఐడీ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. 2007–08 రాజకీయ సంక్షోభం తర్వాత ఫక్రుద్దీన్ అహ్మద్ సారథ్యంలోని సైనిక తాత్కాలిక ప్రభుత్వం తొలిసారిగా 2008లో బంగ్లాదేశ్‌లో ఫొటో, బయోమెట్రిక్ డేటాతో ఓటర్ జాబితాను తయారుచేయడం తెల్సిందే. ఆ కాలంలో రాజకీయ ఖైదీగా ఉన్న రెహ్మాన్‌ను జైలు నుంచి విడుదలచేయగానే ఆయన 2008 సెప్టెంబర్ 11వ తేదీన లండన్‌కు వెళ్లిపోయారు. దీంతో ఆయన పేరు ఓట్ల జాబితాలో నమోదుకాలేదు. ఆ తర్వాత వైరి వర్గానికి చెందిన షేక్ హసీనా పార్టీ అధికారంలోకి రావడంతో రెహ్మాన్ ఇంకెప్పుడూ స్వదేశానికి రాలేదు.

5 నుంచి ప్రజా ఉద్యమం

'జీ రామ్ జీ'కి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 'మన్‌రేగా బచావో అభియాన్'

- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో నిర్ణయం
- పలు అంశాలపై ప్రతిజ్ఞ చేసిన సీడబ్ల్యూసీ సభ్యులు
- పేదల జీవనాధారాన్ని మోదీ ప్రభుత్వం నాశనం చేసింది
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆగ్రహం



మీడియా సమావేశంలో రాహుల్, ఖర్గే

సాక్షి, న్యూఢిల్లీ: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(మన్‌రేగా) స్థానంలో మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత్ భారత్–గ్యారంటీ ఫర్ రోజ్‌గార్, అజీవికా మిషన్–గ్రామీణ(వీబీ–జీ రామ్ జీ) చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) నిర్ణయించింది. జనవరి 5వ తేదీ నుంచి 'మన్‌రేగా బచావో అభియాన్' పేరుతో కార్యక్రమాలు చేపట్టాలని తీర్మానించింది. శనివారం ఢిల్లీలోని ఇందిరాభవన్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జు ఖర్గే నేతృత్వంలో సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, తెలంగాణ, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, సిద్ధరామయ్య, సుఖ్వీందర్ సింగ్ సుఖు, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనరసింహ, సీనియర్ నేతలు హరీష్‌రావత్, సల్మాన్ ఖుర్షీద్, ఎంపీ శశిథరూర్ తదితులు పాల్గొన్నారు. మన్‌రేగా రద్దు విషయంలో మోదీ ప్రభుత్వ తీరును ఎండగట్టడం, వచ్చే ఏడాది పలు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు సహా పలు కీలక అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఉపాధి హామీ పథకాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ కాపాడుతామంటూ సీడబ్ల్యూసీ సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. సమావేశం ప్రారంభానికి ముందు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఇటీవల మృతిచెందిన పార్టీ సీనియర్ నేతలు శివరాజ్ పాటిల్, శ్రీప్రకాశ్ జైస్వాల్‌కు సంతాపం ప్రకటించారు.

పేదల వెన్నులో కత్తి దించడమే: ఖర్గే

మోదీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి కోట్లాది మంది పేదలు, గ్రామీణ కూలీలు, బలహీనవర్గాల జీవనాధారాన్ని నాశనం చేసిందని మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఆయన సీడబ్ల్యూసీ భేటీలో ప్రారంభోపన్యాసం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మోదీ ప్రభుత్వ వైఖరిపై విరుచుకుపడ్డారు. యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం గ్రామీణ భారత ముఖచిత్రాన్ని మార్చేసిందని చెప్పారు. కోవిడ్ సమయంలో ఈ పథకం లేకపోతే లక్షల మంది ప్రాణాలు కోల్పోయేవారని తెలిపారు. గొప్ప పథకాన్ని రద్దు చేయడం పేదల కడుపు కొట్టడమే కాకుండా వారి వెన్నులో కత్తి దించడమే అవుతుందన్నారు. జీ రామ్ జీ చట్టానికి వ్యతిరేకంగా జనవరి 5 నుంచి దేశవ్యాప్తంగా 'మన్‌రేగా బచావో అభియాన్' చేపట్టబోతున్నట్లు ప్రకటించారు. గతంలో నల్ల చట్టాలకు వ్యతిరేకంగా చేపట్టిన ప్రజా ఉద్యమాల వల్లే మోదీ ప్రభుత్వం వాటిని వెనక్కి తీసుకుందని గుర్తుచేశారు. అదే తరహాలో జీ రామ్ జీ చట్టాన్ని వెనక్కి తీసుకునేదాకా దేశవ్యాప్తంగా సడక్ నుంచి సంసద్(రోడ్డు నుంచి పార్లమెంట్) వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ పోరాటాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలని కాంగ్రెస్ శ్రేణులకు ఖర్గే పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించే వరకూ ఉద్యమం కొనసాగించాలని పేర్కొన్నారు. అంతిమ విజయం ప్రజలదే అవుతుందన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం మీడియా సహా ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని విన్నవించారు.

సీడబ్ల్యూసీ సమావేశంలో ప్రతిజ్ఞ

''ఉపాధి హామీ పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పరిరక్షిస్తాం. గ్రామీణ కూలీల గౌరవం, ఉపాధి, కనీస వేతనం, సమయానికి చెల్లింపుల కోసం కచ్చితంగా పోరాడుతాం. డిమాండ్ ఆధారిత ఉపాధి, గ్రామసభల హక్కులను కాపాడుతాం. ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నాలను, కూలీల హక్కులను హరించే కుట్రలను ప్రజాస్వామ్యబద్ధంగా ప్రతిఘటిస్తాం'' అని సీడబ్ల్యూసీ భేటీలో సభ్యులు ప్రతిజ్ఞ చేశారు.

బీజేపీ-ఆర్ఎస్ఎస్‌ల సంస్థాగత బలం అద్భుతం

- సామాన్య కార్యకర్త ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి కాగలడు
- 'ఎక్స్'లో కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ ప్రశంసలు

న్యూఢిల్లీ: విపక్ష కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు మరోసారి బయటపడ్డాయి. ఆ పార్టీ సీనియర్ నేత, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్ కాంగ్రెస్ అధిష్టానం తీరుపై తన అసంతృప్తిని బహిర్గతం చేశారు. బీజేపీ–ఆర్ఎస్ఎస్‌లపై ప్రశంసల వర్షం కురిపించారు. ఈ మేరకు శనివారం ఎక్స్‌లో పోస్టుచేశారు. 1990 దశకం నాటి ఫోటోను పంచుకున్నారు. ఇది గుజరాత్ ముఖ్యమంత్రిగా శంకర్‌సింహ్ వాఘేలా ప్రమాణ స్వీకారం సందర్భంగా చిత్రీకరించిన ఫోటోగా తెలుస్తోంది. ఇందులో బీజేపీ అగ్రనేత ఎల్.కె.అద్వానీ కుర్చీలో కూర్చొని ఉండగా, ఆయన పాదాల వద్ద నరేంద్ర మోదీ కూర్చొని కనిపిస్తున్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్)లో సాధారణ కార్యకర్తగా ప్రస్థానం ఆరంభించిన మోదీ ఇప్పుడు ప్రధానమంత్రిగా అత్యున్నత స్థాయికి చేరుకున్న సంగతి తెలిసిందే. బీజేపీ–ఆర్ఎస్ఎస్‌ల సంస్థాగత బలం అద్భుతం అంటూ దిగ్విజయ్ సింగ్ కొనియాడారు. ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) సమావేశం జరుగుతున్న సమయంలోనే ఆయన 'ఎక్స్'లో ఈ పోస్టు చేయడం గమనార్హం. బీజేపీ–ఆర్ఎస్ఎస్‌లో క్షేత్రస్థాయిలో పనిచేసిన సామాన్య కార్యకర్తలు సైతం ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ''ఈ ఫోటో ఇంటర్నెట్‌లో కనిపించింది. ఇది నిజంగా చాలా ప్రభావవంతమైన చిత్రం. అగ్ర నాయకులు పాదాల చెంత నేలపై కూర్చున్న ఆర్ఎస్ఎస్ స్వయంసేవకుడు, జనసంఘ్/బీజేపీ కార్యకర్త ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి, దేశానికి ప్రధానమంత్రిగా కాగలడు. బీజేపీ–ఆర్ఎస్ఎస్‌ల సంస్థాగత బలం ఇదే. జైశ్రీరామ్''అంటూ దిగ్విజయ్ పోస్టు చేయడం విశేషం. అంతేకాకుండా కాంగ్రెస్ ముఖ్యనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సోషల్ మీడియా ఖాతాలను ఆయన ట్యాగ్ చేయడం చర్చనీయాంశంగా మారింది. నేరుగా కాంగ్రెస్ అధిష్టానానికే తన సందేశం చేరవేయాలన్నది దిగ్విజయ్ ఉద్దేశంగా కనిపిస్తోంది.

సాక్షి
గుంటూరు
ఆదివారం । 28 । డిసెంబర్ । 2025

శ్రీవారికి ధనుర్మాస పూజలు

నగరం: బాపట్ల జిల్లా జిల్లేపల్లి గ్రామంలోని శ్రీ వేంటేశ్వరస్వామి దేవస్థానంలో ధనుర్మాసం పురస్కరించుకుని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానం చేపట్టారు.



పులిచింతల ప్రాజెక్టు సమాచారం

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టుకు ఎగువ నుంచి నీరు రావడం లేదు. దిగువకు 2500 క్యూసెక్కులు వదులుతున్నారు. ప్రస్తుత నీటి నిల్వ 41.4867 టీఎంసీలు.



పశ్చిమ డెల్టాకు నీటి విడుదల

దుగ్గిరాల: ప్రకాశం బ్యారేజీ నుంచి పశ్చిమ డెల్టాకు 2,304 క్యూసెక్కులు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. బ్యారేజీ వద్ద 12 అడుగుల నీటి మట్టం స్థిరంగా ఉంది.

కళామతల్లి కంఠ ఆభరణం

- విలక్షణ నటుడు కొంగర జగ్గయ్య
- ఈ నెల 31 నుంచి శత జయంతి సంవత్సరం నిర్వహణకు ఏర్పాట్లు

నాటకం, న్యూస్ రీడింగ్, సినిమా, డబ్బింగ్, సాహిత్యం, చిత్రలేఖనం వంటి కళల్లో అభినివేశం. అపార ప్రతిభ కలిగిన కళామతల్లి 'కంఠ'హారం కొంగర జగ్గయ్య. చక్కని రూపం, గళంలోని గాంభీర్యం, చక్కని నటనతో 'కళావాచస్పతి' కీర్తి కిరీటాన్ని అందుకున్నారు. హీరోగా, విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న జగ్గయ్య శతజయంతి సంవత్సరం ఈ నెల 31న ఆరంభం కానుంది. ఆ బహుముఖ ప్రజ్ఞాశాలిని స్మరించుకోవటం సందర్భోచితం...

గ్రామ సచివాలయం నడుస్తున్న మోరంపూడిలోని జగ్గయ్య ఇల్లు

తెనాలి: తెనాలి ప్రాంతానికి చెందిన ప్రఖ్యాత సినీతారలు సావిత్రి, జమున. ఇద్దరూ నాటక రంగంలో నిరూపించుకుని వెండితెరకు ఎదిగారు. అద్భుతమైన నటనతో తెలుగు సినిమా పరిశ్రమలో తమ తమ అధ్యాయాలను లిఖించుకున్నారు. ఆ ఇద్దరు నటీమణులను నాటక రంగానికి పరిచయం చేసింది కొంగర జగ్గయ్య. నటుడు శ్రీధర్‌ను, సంగీత దర్శకుడు కోదండపాణిని సినిమాకు తీసుకొచ్చిందీ ఆయనే. ప్రఖ్యాత తమిళ నటుడు శివాజీగణేశన్‌కు గాత్రం అందించిన డబ్బింగ్ ఆర్టిస్టు, తొలి రాజకీయ చిత్ర నిర్మాత కూడా జగ్గయ్యే.

మన మోరంపూడి అబ్బాయే...

ఇన్ని ప్రత్యేకతలున్న జగ్గయ్య స్వస్థలం తెనాలి సమీపంలోని దుగ్గిరాల మండల గ్రామం మోరంపూడి. సంపన్న కుటుంబంలో ఏడుగురి సంతానంలో మధ్యముడిగా 1926 డిసెంబర్ 31న జన్మించారు. తండ్రి సీతా రామయ్య తెలుగు, సంస్కృత భాషల్లో దిట్ట. నాటక రంగ వికాసానికి ఎంతో కృషిచేశారు. దుగ్గిరాలలో టెంట్ సినిమాహాలు నడుపుతూ గాలివానకు కూలిపోవటంతో తెనాలిలో రత్నా టాకీస్ నడిచిన స్థలంలో 'శ్రీకృష్ణ సౌందర్య భవనం' పేరుతో నాటకశాలను నిర్మించారు. దీంతో జగ్గయ్యకు చిన్నతనంలోనే సాహిత్య, నాటక కళల్లో ఆసక్తి, ప్రవేశం కలిగాయి. మోరంపూడికి దగ్గర్లోని దుగ్గిరాల బోర్డు హైస్కూలులో చదివారు. గాంధీ ప్రభావంతో తోటి మిత్రులతో కలిసి దళితవాడకు వెళ్లి, పత్రికల్లోని అంశాలను చదివేవారు. నాటి గ్రంథాలయోద్యమం స్ఫూర్తితో ఊళ్లో చిన్న గ్రంథాలయాన్నీ ప్రారంభించారు.

టీచర్ ఉద్యోగానికి రాజీనామా..

టీచర్ ఉద్యోగం తర్వాత ఢిల్లీలోని ఆకాశవాణి కేంద్రంలో మూడేళ్లు అనౌన్సర్/న్యూస్ రీడర్‌గా చేశారు. అప్పుడే తెనాలికి చెందిన ప్రసిద్ధ రచయిత, దర్శకుడు త్రిపురనేని గోపీచంద్ 'పేరంటాలు' సినిమాకని పిలిపించారు. మళ్లీ అదే దర్శకుడు 'ప్రియురాలు' చిత్రంలో హీరోగా అవకాశం ఇచ్చారు. తర్వాత మూడు చిత్రాల్లో నటించే అవకాశం రావటంతో ఉద్యోగానికి రాజీనామా చేశారు. కట్ చేస్తే...మొత్తం 500 సినిమాలు...అందులో 125 సినిమాల్లో హీరోగా, మిగిలినవాటిలో సైడ్‌హీరోగా, విలన్‌గా, క్యారెక్టర్ యాక్టర్‌గా నటించారు.

తొలి రాజకీయ చిత్రం ...

గాంధీజీ సహాయనిరాకరణ ఉద్యమం ప్రేరణగా 'పదండి ముందుకు' సినిమా తీశారు. తెలుగులో తొలి రాజకీయ చిత్రం అదే. రాష్ట్రప్రభుత్వం రూ.50 వేల పారితోషికాన్ని ఇచ్చింది. ప్రభుత్వ సబ్సిడీ రావటం ఆ చిత్రంతోనే ప్రారంభమైంది. తాష్కెంట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లోనూ ప్రదర్శితమైంది. కోదండపాణిని సంగీత దర్శకుడిగా పరిచయం చేశారు. హీరో కృష్ణ ఆ సినిమాలో చిన్న పాత్రలో తెలుగు తెరకు పరిచయమయ్యారు. తమిళ నటుడు శివాజీగణేశన్‌కు 'మనోరమ' తెలుగు వెర్షనులో డబ్బింగ్ చెప్పారు.

ఎన్టీ రామారావుతో కలిసి నాటకాలు...

గుంటూరులోని ఏసీ కాలేజీలో చేరాక, నాటకాలు, విద్యార్థి ఉద్యమాల్లోనూ పాల్గొంటూ వచ్చారు. ప్రజా నాట్యమండలి సభ్యులతో నాటకాలు వేశారు. సాహితీ సంస్థల్లో సభ్యుడయ్యారు. అప్పట్లో గుంటూరులో ఉంటున్న అడవి బాపిరాజు వద్ద మూడేళ్లు చిత్రలేఖనంలో శిక్షణ పొందారు. ఏసీ కాలేజీలో సహ విద్యార్థి ఎన్టీ రామారావుతో కలిసి నాటకాలు ఆడారు. ఆ రోజుల్లోనే మిత్రులతో కలిసి 'శోభ' లిఖిత పత్రిక నడిపారు. 1947లో బీఏ పూర్తి చేసి దుగ్గిరాలలోని జిల్లా బోర్డు హైస్కూలులో ఉపాధ్యాయుడిగా చేరారు. అక్కడి నుంచే రోజూ సాయంత్రం రైలులో విజయవాడ వెళ్లి ఎన్టీ రామారావు నిర్వహిస్తున్న 'నేషనల్ ఆర్ట్ థియేటర్'లో నాటకాలు వేశారు. రవీంద్రనాథ్ ఠాగూర్ 'శాక్రిఫైస్' నాటికను జగ్గయ్య బలిదానం పేరుతో అనువదించారు.

ఒంగోలు నుంచి ఎంపీగా విజయం

ఎన్నికల ప్రచారంలో....

రాజకీయాలతో తొలి నుంచి అనుబంధం కలిగిన జగ్గయ్య 1967లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఒంగోలు నుంచి పోటీచేసి ఎంపీగా గెలిచారు. భారతదేశంలో ప్రజలచేత ఎన్నికై లోక్ సభకు వెళ్లిన తొలి నటుడుగా గుర్తింపు పొందారు. 1967లో ఢిల్లీ అంతర్జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం జగ్గయ్యను 'కళావాచస్పతి' బిరుదుతో సత్కరించింది. 1991లో తెలుగు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. 1992లో భారత ప్రభుత్వం 'పద్మభూషణ్'తో గౌరవించింది. అనారోగ్యంతో చికిత్స పొందుతూ 2004 మార్చి 5న మృతి చెందారు.

దేదీప్యమానం.. నృసింహ ఆలయం

మంగళగిరి టౌన్ : ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం విద్యుద్దీప కాంతులతో దేదీప్యమానంగా వెలిగిపోతోంది. ఈ నెల 30వ తేదీన వేడుకలకు ఆలయం ప్రాంగణంలో ప్రత్యేక అలంకరణ చేపట్టారు. విద్యుత్ దీపాలతో ప్రధాన ఆలయం, గాలి గోపురం, ఉత్తర గాలి గోపురం తీర్చిదిద్దారు. స్వామి రూపంలో లైటింగ్‌ను ఏర్పాటు చేశారు. దేవాలయ పరిసర ప్రాంతాలన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ధ్వజస్తంభంతో పాటు ఆలయం చుట్టూ విద్యుత్ లైట్లను అలంకరించారు.

విద్యుత్ దీపాలంకరణలో ప్రధాన గాలిగోపురం, ధ్వజస్తంభం

న్యూస్‌రీల్

బలరామావతారంలో వైకుంఠవాసుడు

తెనాలిటౌన్: శ్రీ విశ్వావసు నామ సంవత్సర ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం వైకుంఠపురంలో స్వామివారికి ముక్కోటి ఏకాదశి దశావతార మహోత్సవాలు కనుల పండువగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం స్వామివారిని శ్రీ బలరామావతారంలో అలంకరించి పురవీధుల్లో రథంపై ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి వి.అనుపమ, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

దర్శి శేషారావుకు జాతీయ స్థాయి ఉత్తమ ప్రకృతి రైతు అవార్డు

పెదకూరపాడు: జాతీయస్థాయిలో ఉత్తమ ప్రకృతి రైతు అవార్డును కేంద్ర ప్రభుత్వ విభాగం ఆర్.సి.ఓ.ఎన్.ఎఫ్ నుంచి పెదకూరపాడు గ్రామానికి చెందిన దర్శి శేషారావుకు అందించారు. శనివారం గుంటూరులో ప్రకృతి వ్యవసాయంపై జాతీయస్థాయి సదస్సు నిర్వహించారు. ఆ సదస్సులో జాతీయ ఉత్తమ రైతు అవార్డును శేషారావుకు అందించారు. ఆర్.సి.ఓ.ఎన్.ఎఫ్ డైరెక్టర్ డాక్టర్ అజయ్ సింగ్ రాజ్‌పుత్, ఆ సంస్థ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టరు వి.ప్రవీణ్ కుమార్, ఆర్.వై.ఎస్.ఎస్ మార్కెటింగ్ మేనేజర్ విజయ్, కో–ఆర్డినేటర్ మల్లేశ్వరి, పలువురు శాస్త్రవేత్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నడిరోడ్డుపై మొరాయించిన 108 వాహనం

పెదకూరపాడు: రోగుల ప్రాణాలు కాపాడాల్సిన 108 అంబులెన్స్ నడిరోడ్డుపై మొరాయించిన ఘటన పల్నాడు జిల్లా పెదకూరపాడులో శనివారం జరిగింది. జలాల్‌పురం గ్రామానికి చెందిన మరియమ్మకు ఊపిరి అందకపోవటంతో పెదకూరపాడు సీహెచ్‌సీ నుంచి మెరుగైన వైద్యం కోసం 108 వాహనం ద్వారా గుంటూరు తరలించారు. రోగిని ఆసుపత్రిలో దించి పెదకూరపాడు బయలుదేరిన 108 వాహనం ఎంతకీ స్టార్ట్ కాకపోవడంతో రోగి తరపు కుటుంబ సభ్యులు, సెక్యూరిటీ గార్డులతో ముందుకు నెట్టగా ఎట్టకేలకు కదిలింది. అయితే వాహనం పెదకూరపాడు చేరుకునే క్రమంలో పాటిబండ్ల మార్గంలో మరోమారు నిలిచిపోయింది. బ్యాటరీ దిగిపోవడంతో ఈ పరిస్థితి తలెత్తినట్టు తెలిసింది. ఇటీవల ప్రభుత్వం 108 వాహనాల రంగులు మార్చి సొబగులు అద్దినప్పటికీ డీజిల్ కారటం, బ్యాటరీలు రీచార్జి కాకపోవడం, సీట్లు చినిగిపోయి అధ్వానంగా మారటం, ఎయిర్ కండిషనర్ సైతం మరమ్మతులకు గురవుతున్నా నిర్వహణ బాధ్యతను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

ముక్కోటి ఏర్పాట్లపై అధికారుల సమీక్ష

మంగళగిరిటౌన్: ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఈనెల 30వ తేదీన మంగళగిరి శ్రీ పానకాల లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకునేందుకు తరలివచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా పక్కా ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. శనివారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన కార్యనిర్వహణాధికారి సునీల్ కుమార్ అధ్యక్షతన ముక్కోటి ఏకాదశి ఉత్సవ ఏర్పాట్లపై తహసీల్దార్ దినేష్ రాఘవేంద్ర, నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ, పట్టణ సీఐ వీరాస్వామిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. స్వామివారి దర్శనానికి వాహనాల్లో తరలివచ్చే భక్తులు, వీఐపీల సౌకర్యార్థం వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక పార్కింగ్ వసతి ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు తొలిసారిగా స్లాట్ బుకింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

అక్రమాలకు గేట్లు 'ఓపెన్'!

- ఓపెన్ స్కూల్ సొసైటీలో అడ్డగోలుగా నియామకాలకు సన్నాహాలు
- అనర్హులను జిల్లా సమన్వయకర్తలుగా నియమించేందుకు రంగం సిద్ధం

గుంటూరులోని ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ కార్యాలయం (ఫైల్)

గుంటూరు ఎడ్యుకేషన్ : చదువుకు దూరమైన వారిని టెన్త్, ఇంటర్మీడియెట్ విద్యతో సాధారణ విద్యావంతులుగా చేసేందుకు ఉద్దేశించిన ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ (ఏపీఓఎస్ఎస్)లో అడ్డదారిలో నియామకాలు చేసేందుకు రంగం సిద్ధమవుతోంది. ఏపీఓఎస్ఎస్ కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో సమన్వయకర్తలు ఉంటారు. ప్రభుత్వ, జెడ్పీ హైస్కూళ్లలో పని చేస్తున్న స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను ఫారిన్ సర్వీసుపై ఈ పోస్టులో నియమిస్తారు. 2021లో గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నిబంధనల మేరకు ఐదుగురు జిల్లా, ఏడుగురు స్టేట్ కోఆర్డినేటర్లు నియమించింది. ఐదేళ్ల కనీస సర్వీసుతో పాటు 50 ఏళ్ల లోపు వయసు కలిగిన స్కూల్ అసిస్టెంట్లు అర్హులుగా నిర్ణయించారు. ఉద్యోగ విరమణకు దగ్గర్లో ఉన్న వారు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లకు అర్హత లేదు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తరువాత ఒకేసారి ఆరు జిల్లాల్లో పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టారు. రాజకీయ ప్రయోజనాలతో తమవారికి అడ్డగోలుగా కట్టబెట్టేందుకు రంగం సిద్ధం చేశారు. ప్రభుత్వ స్థాయిలో నిర్ణయించి సెక్రటేరియట్ నుంచి నియామకాలను చేపడుతున్నారు. విద్యాశాఖ మంత్రి కార్యాలయం నుంచి ఈ తంతు జరుగుతోంది.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అక్రమాలకు చెక్

గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జిల్లాల పునర్విభజన తరువాత కొత్త జిల్లాల్లో కో ఆర్డినేటర్ పోస్టులు మంజూరు చేయలేదు. విద్యాశాఖ, ప్రభుత్వ పరీక్షల విభాగం ద్వారా టెన్త్ పరీక్షల పర్యవేక్షణ చేస్తున్న అసిస్టెంట్ కమిషనర్లకే దూరవిద్య టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు, పరీక్షల నిర్వహణ అప్పగించారు. డీఈవోల ఆధ్వర్యంలో రెగ్యులర్ పరీక్షల మాదిరిగా కఠినంగా నిర్వహించారు.

జాబితాలోని ఆరుగురి వివరాలివీ..

చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలోని జెడ్పీ హైస్కూల్ ప్లస్‌లో పని చేస్తున్న డాక్టర్ జయప్రకాష్ నాయుడు వయస్సు 58 ఏళ్లు. నియామక అర్హత లేదు. గుంటూరు వేణుగోపాల్‌నగర్లోని నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న బి.హైమారావు, విజయవాడ పటమటలోని నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న జె.శ్రీనివాసరావులు అసలు ఇప్పటివరకు లేని పోస్టు 'అసిస్టెంట్ కో ఆర్డినేటర్'కు దరఖాస్తు చేసినట్లు ప్రతిపాదనల్లో చూపారు. మున్సిపల్ స్కూల్ కావడంతో అర్హత లేదు. పశ్చిమ గోదావరి జిల్లా ఉండి మండలంలోని ఎంపీ యూపీ స్కూల్లో ఎస్జీటీగా పని చేస్తున్న పీవీ సత్యనారాయణ రాజు కూడా ఇదే తరహా దరఖాస్తు చేశారు. ఎస్జీటీ కావడంతో అర్హత లేదు. అనకాపల్లి జిల్లా కొలతలబుచ్చాయపేటకు చెందిన జెడ్పీ హైస్కూల్లో పని చేస్తున్న టి.వెంకటరమణ కూడా ఇలానే దరఖాస్తు చేసినట్లు చూపారు. వైఎస్సార్ జిల్లా కాజీపేట మండలం సి.కొత్తపేట జెడ్పీ హైస్కూల్లో ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ఏబీ రామకృష్ణరాజు కూడా ఇదే దరఖాస్తు చేశారు. వాస్తవానికి పీఈటీలకు అర్హత లేదు.

ఎందుకింత డిమాండ్?

దూరవిద్య టెన్త్, ఇంటర్ పరీక్షల నిర్వహణ సమయంలో అభ్యర్థుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసుకునేందుకు అవకాశాలు ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో నిబద్ధతతో పరీక్షలు నిర్వహిస్తున్నారు. మరికొన్ని చోట్ల రూ.లక్షలు చేతులు మారిన ఘటనలు ఉన్నాయి. 2014–19 మధ్య టీడీపీ పాలనలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఇదే తంతు నడిచింది. ఇప్పుడూ అయినవారికి దోచిపెట్టడానికి చంద్రబాబు సర్కారు ప్రయత్నిస్తోంది.

గ్రామాల విలీనంపై సుదీర్ఘ చర్చ

- ప్రక్రియను వ్యతిరేకించిన టీడీపీ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్
- ప్రత్తిపాడు ఎమ్మెల్యే ప్రతిపాదనకు మేయర్ అంగీకారం
- మొత్తం 18 గ్రామాలు విలీనం చేయాలని తీర్మానానికి ఆమోదం
- శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణంతో ట్రాఫిక్ కష్టాలపై కౌన్సిల్‌లో ప్రస్తావన

టీడీపీ, వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ల మధ్య వాగ్వాదం

నెహ్రూనగర్ (గుంటూరు ఈస్ట్): గుంటూరు నగరపాలక సంస్థలో 11 గ్రామాల విలీనంపై సుదీర్ఘ చర్చ సాగింది. నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అధ్యక్షతన శనివారం ఉదయం 10.40 గంటలకు నగరపాలక సంస్థ సాధారణ కౌన్సిల్ సమావేశం జరిగింది. సభ్యుల 46 ప్రశ్నలపై సాయంత్రం వరకు చర్చ కొనసాగింది. 104 కార్పొరేషన్ ప్రియాంబుల్స్, టేబుల్ ఎజెండాను నగర మేయర్ ఆమోదిస్తూ తీర్మానం చేశారు. గుంటూరు నగరపాలక సంస్థలో ప్రస్తుతం ఉన్న 10 గ్రామాలతోపాటు అదనంగా మరో 11 గ్రామాలను విలీనం చేయాలని కొద్ది రోజుల క్రితం అధికారులు ప్రత్యేక కౌన్సిల్ నిర్వహించారు. అందులో మెజార్టీ సభ్యులు వ్యతిరేకించారు. తీరా శనివారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఎజెండాలో లేని అంశాన్ని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు తీసుకువచ్చి చర్చకు దారి తీశారు.

అంగీకరించని తూర్పు ఎమ్మెల్యే

గ్రామాలను కార్పొరేషన్‌లో విలీనం చేయడం ద్వారా పరిపాలన సమస్యలు వస్తాయని తూర్పు ఎమ్మెల్యే నసీర్ పేర్కొన్నారు. సరిపడా సిబ్బంది లేకపోవడంతో పనులు ఆలస్యమవుతున్నాయని చెప్పారు. నగర పరిధిలోని తాగునీటి సమస్య ఇప్పుడు గ్రామాలు విలీనం చేస్తే మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు. ఎక్కడో దూరంగా ఉన్న గ్రామాలను కలుపడం కన్నా దగ్గరలో ఉన్న తక్కెళ్లపాడు, వెనిగండ్ల, ఆగతవరప్పాడు గ్రామాలను విలీనం చేయాలని కోరారు.

స్థానికుల అభిప్రాయం తీసుకోవాలి

డిప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు మాట్లాడుతూ గ్రామాల విలీనానికి వైఎస్సార్‌సీపీ అడ్డుకాదన్నారు. కానీ శాస్త్రీయంగా, సాంకేతికంగా సమస్యలు లేకుండా స్థానికుల అభిప్రాయాలను తీసుకుని విలీనం చేస్తే బాగుంటుందని చెప్పారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ నగరపాలక సంస్థలో గ్రామాలను విలీనం చేయడం ద్వారా వచ్చే లాభనష్టాలను బేరీజు వేసుకుని ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలన్నారు.

విలీనానికి కౌన్సిల్ ఆమోదం

చివరకు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ ప్రతిపాదిత 11 తోపాటు మరో 7 చేర్చి మొత్తం 18 గ్రామాలను విలీనం చేస్తూ తీర్మానాన్ని ఆమోదించారు. లాల్‌పురం, చల్లావారిపాలెం, వెంగళాయపాలెం, మల్లవరం, చినపలకలూరు, దాసుపాలెం, తురకపాలెం, తొక్కవర పాలెం, గొల్లవారిపాలెం, ఓబులు నాయుడు పాలెం, జొన్నలగడ్డ, ఆగతవరప్పాడు, వెనిగండ్ల, కొర్నెపాడు, పుల్లడిగుంట, తక్కెళ్లపాడు, లాం, పెదకాకాని గ్రామాల విలీనానికి తీర్మానించారు. ఈ క్రమంలో సభలో టీడీపీ, వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ల మధ్య వాగ్వాదం జరిగింది.

'మానస సరోవరానికి' రూ.25 కోట్లా?

మానస సరోవరం పార్కు వ్యవహారం కోర్టు కేసులో ఉంటే దాని అభివృద్ధికి రూ.25 కోట్లు ఏ విధంగా ఖర్చు పెడతారంటూ టీడీపీ కార్పొరేటర్ వేములపల్లి శ్రీరాంప్రసాద్ ప్రస్తావించారు. దీనిపై కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇన్సెంటివ్ రూపంలో రూ.25 కోట్ల వరకు ఇవ్వనుందని, కార్పొరేషన్ నుంచి రూపాయి కూడా ఖర్చు చేయబోమని స్పష్టం చేశారు.

బ్రిడ్జి నిర్మాణంపై శ్వేతపత్రం విడుదల చేయండి

వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ అచ్చాల వెంకటరెడ్డి మాట్లాడుతూ రోడ్డు విస్తరణ, స్థల సేకరణ జరగకుండానే కోర్టులో వివాదాలు నడుస్తున్నప్పటికీ అధికారులు శంకర్ విలాస్ బ్రిడ్జి కూల్చడం వల్ల నగర ప్రజలు ట్రాఫిక్ సమస్యతో సతమతం అవుతున్నారని చెప్పారు. బ్రిడ్జి డీపీఆర్ ఏంటి? రైల్వే అనుమతి ఇచ్చారా? వంటి అంశాలపై డిప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు మాట్లాడారు. డీపీఆర్, రోడ్లు ఎన్ని అడుగుల మేర వేయబోతున్నారు? ఎప్పటికి పూర్తవుతుంది? వంటి అంశాలను ప్రజలకు, ప్రజాప్రతినిధులకు తెలిసేలా ఒక శ్వేతపత్రం విడుదల చేయాలని వజ్రబాబు కోరారు.

దివ్యాంగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా

అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

గుంటూరు వెస్ట్: దివ్యాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్‌లో దివ్యాంగుల నుంచి ఆమె అర్జీలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖలలో బ్యాక్‌లాగ్ పోస్టుల ఖాళీల వివరాలను బుధవారం నాటికి అందించాలన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో షాపులు కేటాయింపు, ఇతర పథకాల అమల్లో దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన ర్యాంపులు, లిఫ్టుల ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తామన్నారు. 64 అర్జీలను కలెక్టర్ తోపాటు జిల్లా అధికారులు పరిశీలించారు. డీఆర్వో షేక్ ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీకుమారి, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి, హౌసింగ్ పీడీ ప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మెప్మా అవినీతిపై విచారణ కమిటీ

నరసరావుపేట: పల్నాడు జిల్లాలోని పలు ప్రదేశాల్లో ఉన్న పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)లో వెలుగుచూసిన రూ.కోట్ల కుంభకోణంపై విచారణకు కమిటీని నియమిస్తూ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఉత్తర్వులు జారీ చేశారు. నరసరావుపేట మెప్మాలో ఇద్దరు మహిళా ఉద్యోగులు టీడీపీ నేతల సహకారంతో 140 నకిలీ గ్రూపులను సృష్టించి సుమారు రూ.20 కోట్ల కుంభకోణానికి తెరతీశారని, దానిపై సమగ్రమైన దర్యాప్తు జరిపించి చర్యలు తీసుకోవాలంటూ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కలెక్టరేట్‌లో వినతి పత్రం సమర్పించారు. ఈ మేరకు నరసరావుపేట ఆర్డీఓ, డీఎస్పీ, మెప్మా పీడీ, ఎల్‌డీఎంలను కమిటీ సభ్యులుగా నియమించారు.

యువకుడు దారుణ హత్య

మృత్యుంజయరావు మృతదేహం

చేబ్రోలు: మండల పరిధిలోని నారాకోడూరు గ్రామం సమీపంలో శనివారం రాత్రి యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. నారాకోడూరు దళితవాడ ప్రాంతానికి చెందిన నత్తల మృత్యుంజయరావు (45) తెనాలి రోడ్డులోని వాటర్ ప్లాంట్ ఎదురుగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు బైక్‌లపై వచ్చి అడ్డగించారు. మారణాయుధాలతో పథకం ప్రకారం దాడి చేశారు. తీవ్ర గాయాలపాలై అతడు అక్కడికక్కడే మరణించాడు. నారాకోడూరు ఎంపీటీసీ సభ్యుడైన టీడీపీకి చెందిన నత్తల రమేష్ సోదరుడు మృత్యుంజయరావు గ్రామంలోని గజవెల్లి స్పిన్నింగ్ మిల్లులో ఉద్యోగం చేస్తున్నాడు. విధులు ముగించుకొని బైక్‌పై ఇంటికి వస్తున్న సమయంలో హత్యకు గురయ్యాడు. పొన్నూరు రూరల్ సీఐ, చేబ్రోలు ఎస్ఐ పి.వీరనారాయణ సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృత్యుంజయరావుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

క్లుప్తంగా

సీఆర్డీఏ గ్రీవెన్స్‌కు 37 అర్జీలు

తాడికొండ: రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం రాయపూడిలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయం గ్రౌండ్ ఫ్లోర్‌లో 'గ్రీవెన్స్ డే'కు 37 అర్జీలు వచ్చాయి. గ్రామ కంతాలు, ఎల్‌పీఎస్ లే అవుట్లు, రిటర్నబుల్ ప్లాట్ల రీ అలాట్‌మెంట్ తదితర సమస్యల గురించి పలువురు అడిషనల్ కమిషనర్ ఎ. భార్గవ తేజకు అందజేశారు. ప్రాధాన్యత క్రమంలో సమస్యలు పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. సీఆర్డీఏలోని వివిధ విభాగాల అధికారులు పలు ఫిర్యాదులకు అక్కడికక్కడే పరిష్కరించారు. స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ వసంతరాయడు, జీఆర్‌ఎం నోడల్ అధికారిణి పి.జయశ్రీ , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం.శేషిరెడ్డి, కేఎస్ భాగ్యరేఖ, పి.పద్మావతి, ఏజీ చిన్నికృష్ణ, జి. రవీందర్, బి.సాయి శ్రీనివాస్ నాయక్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే(ఎల్‌ఏ) ఎస్. రవీంద్ర ప్రసాద్, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా వజ్రోత్సవ ప్రతిభా పురస్కార కార్యక్రమం

గుంటూరు ఎడ్యుకేషన్: శ్యామలానగర్‌లోని శ్రీ వెంకటేశ్వర బాల కుటీర్ వజ్రోత్సవ ప్రతిభా పురస్కార కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థిని, ఉత్తరప్రదేశ్ గనులశాఖ కార్యదర్శి మాల శ్రీవాత్సవ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వృత్తి పరమైన బాధ్యతల్లో బిజీగా ఉన్నప్పటికీ తాను చదివిన పాఠశాలకు రావడం ఎంతో ఆనందంగా ఉందని ఆమె అన్నారు. ప్రత్యేక అతిథులుగా అనిల్ హర్నాథక, ఐపీఎస్ అధికారి అశ్విన్, మద్ది సుదర్శన్ పాణి, విజయ, ఝాన్సీలక్ష్మి, బాలకుటీర్ వ్యవస్థాపకురాలు డాక్టర్ ఎన్.మంగాదేవి, సంయుక్త కార్యదర్శి జయశ్రీ , సీఏవో దుర్గా రఘురాం, రావెల సాంబశివరావు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీడీపీ జిల్లా అధికార ప్రతినిధిపై కేసు నమోదు

న్యాయవాదిని దూషించిన చల్లా సుబ్బారావు

నరసరావుపేట టౌన్: న్యాయవాదిని దూషించిన టీడీపీ పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి చల్లా సుబ్బారావుపై కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ సీఐ ఫిరోజ్ శనివారం తెలిపారు. పట్టణానికి చెందిన న్యాయవాది శ్రీరామినేని ప్రసాద్ తనను అసభ్య పరుష పదజాలంతో దూషించాడని వన్‌టౌన్ పోలీసులకు ఇటీవల ఫిర్యాదు చేశాడు. గొడవపడుతూ తిట్టిన ఫోన్ ఆడియో రికార్డును అందజేశారు. ఇచ్చిన ఫిర్యాదు నాన్ కాగ్నిజబుల్ కావడంతో న్యాయాధికారి నుంచి వచ్చిన అనుమతితో కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

జిల్లా వ్యవసాయాధికారి ఎం.జగ్గారావు

రాజుపాలెం: ఎరువులను అధిక ధరలకు అమ్మినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి ఎం.జగ్గారావు తెలిపారు. మండలంలోని గణపవరంలో గల ఎరువులు, పురుగు మందుల దుకాణాలను జిల్లా వ్యవసాయాధికారి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా స్టాక్ రిజిస్టర్, బిల్లు పుస్తకాలు, స్టాక్ డిస్‌ప్లే బోర్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఏఓ మాట్లాడుతూ ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని రైతులకు సూచించారు. దుకాణాదారులు ఎరువులు అమ్మినవెంటనే ఈ-పాస్ తప్పని సరిగా చేయాలని సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి పి.వెంకటనర్సయ్య ఉన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

వేమూరు: విద్యుదాఘాతంతో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో బేతాళపురంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన అట్లూరు సునీల్(22) అదే గ్రామానికి చెందిన కోగంటి శ్రీకాంత్ పొలంలో మొక్కజొన్న పంటకు ఎరువులు దింపేందుకు వెళ్లాడు. ఎరువుల ట్రాక్టర్‌ను 11 కేవీ లైను కింద పార్క్ చేశారు. సునీల్ కొంత మంది కూలీలతో కలసి ఎరువులను ట్రాక్టర్‌పైకి లోడు చేస్తున్నారు. విద్యుత్ తీగలు తగలడంతో కింద పడిపోయాడు. అక్కడ పని చేస్తున్న కూలీలు ద్విచక్ర వాహనంపై సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొని వెళ్తుండగా మధ్యలోనే మృతి చెందాడు.

తండ్రి ఆత్మహత్య

విషాద వార్త విన్న తండ్రి గుండె తల్లడిల్లిపోయింది. చేతికాడికొచ్చిన బిడ్డను దేవుడు తీసుకెళ్లి పోయాడంటూ విలపించాడు. భార్యను ఏ విధంగా సముదాయించాలని మదనపడ్డాడు. విషాదంలో మునిగిపోయాడు. ఇరుపొరుగు సర్దిచెప్పారు. సాయంత్రానికి తేరుకుంటాడనుకునేలోపు కొడుకు లేని జీవితం ఎందుకని భావించాడు. రైలు కిందపడి తనువు చాలించాడు. శనివారం సాయంత్రం ధర్మపురం వద్ద రేపల్లె నుంచి గుంటూరు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.

రాజధాని రైతుల ఆవేదనకు నిదర్శనమే రామారావు మరణం

- చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని సీపీఎం నేతల మండిపాటు
- రైతు దొండపాటి రామారావు భౌతిక కాయానికి నివాళులు

రామారావు భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

తాడికొండ: రాజధాని రైతుల ఆవేదనకు నిదర్శనమే రైతు రామారావు మరణమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సీహెచ్ బాబురావు అన్నారు. రాజధానిపై కేంద్ర సర్కార్, చంద్రబాబు ప్రభుత్వాల నిర్లక్ష్యమే దీనికి కారణమన్నారు. శనివారం రామారావు భౌతిక కాయాన్ని మందడంలోని ఆయన నివాసానికి కుటుంబసభ్యులు తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న బాబురావు, పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి వై. నేతాజీ, రాజధాని ప్రాంత కార్యదర్శి ఎం. రవి తదితరులు మందడంలో రామారావు నివాసానికి వెళ్లి భౌతిక కాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

– సీహెచ్ బాబురావు మాట్లాడుతూ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ భార్గవ్ తేజ ఏర్పాటు చేసిన సమావేశానికి వెళ్లిన దొండపాటి రామారావు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వ చర్యలపై ఆవేదనతో అక్కడికక్కడే మరణించడం ఇక్కడి అన్నదాతల పరిస్థితికి నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను మభ్యపెడుతోందని, వారి సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. సమస్యలను ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. మందడం చుట్టూ 60 మీటర్ల వెడల్పుతో రోడ్లు ఉన్నా, ఊరి మధ్యలో నుంచి రోడ్డు వేయాలనే పేరుతో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారన్నారు. ఇప్పటికే భూములు ఇచ్చి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న రైతులు ఇళ్లు కూడా తీసుకుంటామనడంతో తీవ్ర ఒత్తిడికి గురయ్యారని చెప్పారు. గ్రామం మధ్యలో నుంచి వెళ్లే ఎన్– 8 రహదారి ఏర్పాటు నిర్ణయాన్ని పునరాలోచించాలని సూచించారు. ఆయన వెంట పలువురు సీపీఎం నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు ఏవీ?

ప్లకార్డులతో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

- యువతను నమ్మించి మోసం చేసిన టీడీపీ ప్రభుత్వం, మంత్రి నారా లోకేష్
- కలెక్టరేట్ ఎదుట ఏఐవైఎఫ్ నాయకుల భిక్షాటన

నరసరావుపేట: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సీఎం నారా చంద్రబాబు నాయుడు వెంటనే నెరవేర్చాలనీ, నిరుద్యోగ భృతి, ఉద్యోగం , యువతకు హక్కు అని, వారికి ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఏఐవైఎఫ్) రాష్ట్ర సహాయ కార్యదర్శి సుభాని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా భిక్షాటన చేస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టాలనే పిలుపులో భాగంగా శనివారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురు జిల్లా కార్యదర్శి సుభాని ఆధ్వర్యంలో అర్ధనగ్నంగా భిక్షాటన చేస్తూ నిరసన తెలియజేశారు. ఈసందర్భంగా సుభాని మాట్లాడుతూ సూపర్ సిక్స్‌లో యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనీ, నిరుద్యోగులకు నెలకు రూ.3వేల నిరుద్యోగ భృతిని వెంటనే ఇవ్వాలని, రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖల ఖాళీలను వెంటనే భర్తీచేయాలని డిమాండ్ చేశారు. అమరావతిని జీవనాధారంగా గుర్తించి 26 జిల్లాల యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండు చేశారు. చంద్రబాబు ప్రభుత్వం యువతకు మోసం చేసిందని, మంత్రి నారా లోకేష్ యువకులను నమ్మించి నట్టేట ముంచారని, లోకేష్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం డీఆర్‌ఓ ఏకా మురళిని కలసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లా నాయకులు వైదన వెంకట్, కె.మల్లికార్జున్, రాంబాబు నాయక్, వెంకటేష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో పాస్టర్ మృతి

అమరావతి: మండల పరిధిలోని ఉంగుటూరు శివారులోని నెమలికల్లు రోడ్డుపై శనివారం రాత్రి జరిగిన ప్రమాదంలో పాస్టర్ మరణించగా అతని భార్యకు తీవ్రగాయాలైన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు, బంధువులు అందించిన వివరాల ప్రకారం.. మండల పరిదిలోని లేమల్లె గ్రామానికి చెందిన హరనాథ్‌బాబు(50) పాస్టర్‌గా పనిచేస్తూ లేమల్లె మండెపూడి గ్రామాలలో చర్చిలు ఏర్పాటు చేసి ప్రార్థనలు చేస్తుంటారు. ఈక్రమంలో ఆదివారం ప్రార్థనలు నిర్వహించటం కోసం శనివారం రాత్రి లేమల్లె గ్రామం నుంచి స్కూటీపై భార్య వెంకటరత్నంతో కలిసి హరనాథ్‌బాబు మండెపూడికి బయలు దేరారు. ఈక్రమంలో ఉంగుటూరు శివారు నెమలికల్లు రోడ్డులో మిరపకాయల బస్తాలు లోడ్ చేయటానికి ఆపి ఉన్న ట్రాక్టర్ ట్రక్ వెనుక భాగాన్ని ప్రమాదవశాత్తు ఢీకొట్టారు. ప్రమాద శబ్దానికి పొలంలో ఉన్న రైతులు వచ్చి అంబులెన్స్‌కు సమచారమిచ్చి అమరావతి కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌కు తరలించారు. ఈసంఘటనలో పాస్టర్ హరనాథ్‌బాబు మరణించగా ఆయన భార్య వెంకటరత్నంకు తీవ్ర గాయాలు కాగా మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడు హరనాథ్‌బాబుకు ఇద్దరు వివాహితులైన కుమారులు ఉన్నారు. అమరావతి పోలీసులు ఈ ప్రమాద సంఘటనపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

ముగిసిన 'కొలరిడో - నేషనల్ ఫెస్ట్'

క్రీడాపోటీల్లో విజేతలతో కళాశాల యాజమాన్యం

గుంటూరు రూరల్: మండలంలోని చౌడవరం గ్రామంలోగల ఆర్‌వీఆర్‌జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న కొలరిడో 2025 నేషనల్ ఫెస్ట్ శనివారంతో ముగిసింది. దేశ నలుమూలల నుంచి వచ్చిన సుమారు 25 వేల మంది విద్యార్థులతో కళాశాల ప్రాంగణం కళకళలాడింది. సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. టెక్నికల్ విభాగంలో వినూత్న, సృజనాత్మక ఆలోచనలతో ఆకట్టుకున్నారు. కోడింగ్ చాలెంజ్‌లు, ప్రాజెక్ట్ ప్రదర్శనల్లో ప్రతిభ చాటారు. క్రీడా పోటీలు రసవత్తరంగా సాగాయి. ప్రముఖ హాస్య నటుడు షకలక శంకర్ అందించిన స్కిట్ ప్రేక్షకులపై నవ్వుల జల్లు కురిపించింది. అతిథుల చేతుల మీదుగా మొత్తం రూ.5 లక్షల విలువైన నగదు బహుమతులు, మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. యువతలోని సృజనాత్మక ఆలోచనలు, సాంకేతిక నైపుణ్యాలే దేశ భవిష్యత్తును నిర్దేశిస్తాయని కళాశాల అధ్యక్షుడు డాక్టర్ ఆర్. శ్రీనివాస్ తెలిపారు. ఉపాధ్యక్షులు జె.మురళీమోహన్, డాక్టర్ ఎం. జగదీష్, కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ ఆర్. గోపాలకృష్ణ, ట్రజరర్ డాక్టర్ కె. కృష్ణప్రసాద్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, డైరెక్టర్ డాక్టర్ కె. రవీంద్ర, ఏవో డైరెక్టర్ డాక్టర్ ఎన్వీ శ్రీనివాసరావు, కల్చరల్ కమిటీ ఇన్‌చార్జి కన్వీనర్ రంగరాయచౌదరి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో హైడ్రామా

- అక్రమంగా గంజాయి కేసు పెట్టారని ఆరోపణలు
- ఉన్నతాధికారులు నిజాలు నిగ్గు తేల్చాలన్న తల్లిదండ్రులు

ఓ నాయకుడి కాళ్లు పట్టుకుంటున్న మహిళ

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పోలీస్‌స్టేషన్ ముందు గంటపాటు హైడ్రామా నడిచింది. తన కొడుకుతో పాటు మరో ముగ్గురిపై అక్రమంగా గంజాయి కేసు పెట్టారని శనివారం రాత్రి ఓ మహిళ రోదిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. బాధితురాలు నాగమణి తెలిపిన వివరాల ప్రకారం... సోమవారం ఉదయం తాడేపల్లి ఎస్ఐ సాయి తమ ఇంటికి వచ్చి తన కుమారుడిని గంజాయి విక్రయిన్నాడనే ఆరోపణలతో స్టేషన్‌కు తీసుకెళ్తున్నామని చెప్పారన్నారు. ఆధార్ కార్డు, ఇతర ప్రూఫ్‌లు ఇస్తే పంపించేస్తామని నమ్మబలికారని తెలిపారు. అవన్నీ తీసుకున్నాక స్టేషన్‌లో కాకుండా పక్కన వేరే గదిలో పెట్టి చిత్ర హింసలకు గురిచేశారన్నారు. తమ కుమారుడు తేజ ముంతతోపాటు గాంధీనగర్‌లో నివసించే దినేష్, ప్రేమ్‌చంద్, యర్రబాలెంలో నివాసం ఉండే పవన్‌లను కూడా ఇదే తరమాలో తీసుకొచ్చారని ఆరోపించారు. దీనిపై నిలదీస్తే అసభ్య పదజాలంతో తనను దూషించారని వాపోయారు. ఇంతలో ఒక నాయకుడు అటుగా రావడంతో సీఐ అరాచకాలను నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన కాళ్లు పట్టుకుని ఆమె బతిమిలాడారు. ఓ నాయకుడు ఆ మహిళను సీఐ వద్దకు తీసుకెళ్లగా అందరి సమక్షంలోనే ''200 మంది పోలీసులను 10 నిమిషాల్లో దించుతాను. మర్యాదగా చెప్పింది చెయ్యి. కపత్రాల తిప్పలో నీలాంటి వాళ్లను ఎంతోమందిని చూశాను. ఎవరు ఏం చేస్తారో చూస్తాను'' అంటూ పెద్దపెద్దగా మాట్లాడారు. విధులకు ఆటంకం కలిగించినట్లు ఆమెపై కేసు పెట్టండని సిబ్బందిని ఆదేశించారు. మరో మహిళ కూడా సీఐ తీరుపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఇదంతా చూసి ఎస్ఐలు అవాక్కయ్యారు. సోమవారం అదుపులోకి తీసుకున్న వారిపై శనివారం ప్రకాష్‌నగర్ శ్మశానవాటిక వద్ద పట్టుకున్నట్లు కేసు నమోదు చేయడం ఏంటని, ఇది తమ తలకు చుట్టుకునేలా ఉందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై సక్రమంగా ఉన్నతాధికారులు విచారణ చేయాలని బాధిత కుటుంబాలు కోరుతున్నాయి.

జనం చెప్పలతో కొట్టేలా ఉన్నారు

- వార్డులో తట్ట మట్టి వేయలేదు.. ప్రజలకు ముఖం చూపించలేకపోతున్నాం
- సత్తెనపల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో 16వ వార్డు టీడీపీ కౌన్సిలర్ కంభంపాటి అబ్రహం

కౌన్సిల్ సమావేశంలో ఆవేదన వ్యక్తం చేస్తున్న 16వ వార్డు కౌన్సిలర్ కంభంపాటి అబ్రహం

సత్తెనపల్లి: సత్తెనపల్లిలోని తన వార్డులో తట్ట మట్టి వేయలేదని, ఒక చిన్న అభివృద్ధి పని కూడా చేయలేదని, వార్డులో ప్రజల వద్దకు వెళితే చెప్పుతో కొట్టేలా ఉన్నారని 16వ వార్డు టీడీపీ కౌన్సిలర్ కంభంపాటి అబ్రహం ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ చల్లంచర్ల లక్ష్మీ తులసి అధ్యక్షతన శనివారం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగింది. 16వ వార్డు కౌన్సిలర్ కంభంపాటి అబ్రహం మాట్లాడుతూ 16వ వార్డులో రెండు గోనలు ఏర్పాటు చేయాలని సంవత్సరం నుంచి అడుగుతున్నానని.. అదిగో, ఇదిగో అంటున్నారు తప్ప ఇంతవరకు కార్యరూపం దాల్చలేదన్నారు. వార్డులోకి వెళితే ఓ మహిళ సమస్యలపై నిలదీసి తనను చెప్పుతో కొడతానన్నదని, అది చెప్పుకోవాలంటేనే సిగ్గుచేటుగా ఉందన్నారు.

■ తన వార్డులో ఆదివారం సాయంత్రం లోగా రెండు గోనలు ఏర్పాటు చేయకుంటే విలేకరులను పిలిచి ఎమ్మెల్యే కన్నా హయాంలో తమ వార్డులో ఎలాంటి అభివృద్ధి జరగలేదనేది బహిరంగంగా ప్రకటిస్తానని అల్టిమేటం జారీ చేశారు. చంద్రబాబు ప్రభుత్వం పేరు చెబితే ప్రజలు చెప్పులు, చీపురులు తీసుకొని కొట్టేలా ఉన్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఆ సమయంలో 19వ వార్డు వైఎస్సార్ సీపీ తరఫున గెలిచి టీడీపీలోకి వెళ్లిన కౌన్సిలర్ అవ్వారు శ్రీనివాసరావు జోక్యం చేసుకొని రూ. 7 కోట్లతో ఎమ్మెల్యే కన్నా హయాంలో అభివృద్ధి పనులు జరిగాయంటూ చెప్పబోతుండగా... కంభంపాటి అబ్రహం అడ్డుపడి ఆపవయ్యా.. అటు ఇటు మాట్లాడేవాళ్లు ఉండబట్టే పరిస్థితి ఇలా తయారైందన్నారు. మనకు రావాల్సిన గౌరవ వేతనాలే సరిగ్గా ఇవ్వడం లేదని, ఆరు నెలలుగా గౌరవవేతనాలు రావడంలేదని తనదైన శైలిలో ఆవేదన వ్యక్తపరుస్తూ మండి పడ్డారు. అంతేకాకుండా ఉన్నది ఉన్నట్లు మాట్లాడాలని కౌన్సిలర్ అవ్వారు శ్రీనివాసరావుకు హితబోధ చేశాడు. కో–ఆప్షన్ మెంబర్ కొణతం స్వాతి, 24వ వార్డు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, 31వ వార్డు కౌన్సిలర్ తురకా మేరీగ్రేస్, 20వ వార్డు కౌన్సిలర్ కూకుట్ల లక్ష్మి తదితరులు తమతమ వార్డుల్లోని సమస్యలను ప్రస్తావించారు. అజెండాలోని అన్ని అంశాలను ఆమోదించారు. సమావేశంలో మున్సిపల్ డీఈ మధుసూదన్‌రావు, కౌన్సిలర్లు, కోప్షన్ మెంబర్లు, సెక్షన్ హెడ్లు, ఉన్నారు.

ఘనంగా కేఎల్‌యూ స్నాతకోత్సవం

5 వేల మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం

పీహెచ్‌డీ డిగ్రీ అందుకుంటున్న విద్యార్థిని

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీ 15వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ – ఇండియా అధ్యక్షుడు ప్రొఫెసర్ వినోద్ కె. సింగ్ విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నిజాయతీగా జీవించడానికి, దేశ అభ్యున్నతి కోసం పనిచేయడానికి ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. టాటా మెమోరియల్ సెంటర్ – ముంబై ఎండీ, ఐఏపీ పీడియాట్రిక్ హిమాటో ఆంకాలజీ విభాగ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ శ్రీపాద్ బనవల్లి గౌరవ అతిథిగా విచ్చేసి విద్యార్థులకు డిగ్రీలను అందజేశారు. వర్సిటీ చాన్సలర్ కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులందరికీ ప్లేస్‌మెంట్ సాధించామన్నారు. వైస్ చాన్సలర్ డాక్టర్ జి. పార్థసారథి వర్మ మాట్లాడుతూ విద్యాభ్యాసం పూర్తిచేసుకున్న 5 వేల మందికి వేడుకలో డిగ్రీలను ప్రదానం చేశామన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు మాట్లాడుతూ గత విద్యాసంవత్సరంలో ప్రతిభ కనబరిచిన 44 మందికి బంగారు, 40 మందికి రజత పతకాలను, నగదు బహుమతులను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేఎల్ఈఎఫ్ కార్యదర్శి కోనేరు శివకాంచనలత, ఉపాధ్యక్షులు కోనేరు రాజా హరీన్, బోర్డు సభ్యురాలు కోనేరు నిఖిల, ప్రో చాన్సలర్, వైస్ చాన్సలర్, ప్రో వైస్ చాన్సలర్లు, అన్ని విభాగాల డీన్లు, డైరెక్టర్లు, ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ రైతులకు అవార్డులు

కొరిటెపాడు: ప్రకృతి వ్యవసాయంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన రైతులకు గుంటూరులోని రెవెన్యూ కల్యాణ మండపంలో శనివారం అవార్డులను అందజేశారు. రీజినల్ కౌన్సిల్ ఫర్ ఆర్గానిక్ అండ్ నేచురల్ ఫార్మింగ్ (ఆర్‌సీఓఎన్ఎఫ్) ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. గుంటూరు జిల్లా నుంచి 28 మంది రైతులు, ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు. ఎన్.ధనుంజయరావుకు ఉత్తమ రైతు, షేక్ మస్తాన్‌బీకి బీఆర్సీ అవార్డును ప్రదానం చేశారు. రెండు సంవత్సరాల క్రితం జిల్లాకు చెందిన మహిళా రైతు కె.జయకు ఈ అవార్డు ప్రదానం చేశారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■ GD కానిస్టేబుల్ కోచింగ్ అర్హత: 10వ తరగతి 100% గ్యారంటీ శిక్షణ ఇవ్వబడును. చివరి తేది :31-12-2025. సంప్ర: 83906 11350, 80744 82366

■ Industrial Safety Course seats @ Pro Tech Safety Engineers, Guntur Affiliated to SBTET A.P. Contact: 9866098255

REAL ESTATE

■ నూతనసంవత్సర శుభాకాంక్షలు, గుంటూరు జిల్లాలో శ్రీభ్రమరాంబపురంకాలనీ & జనచైతన్య ప్లాట్స్ & UDAఅప్రూవ్‌ప్లాట్స్ & పొలములు. అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్. మీ లతీష్ గౌడ్. నం: 9848980831

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజ మరెక్కడైనా ప్లాట్స్ అ/కొ. సంప్ర: జనచైతన్య ప్లాట్స్ మా ప్రత్యేకత. 9492770739

■ జిల్లా కేంద్రం నరసరావుపేటలో బైపాస్ రోడ్డుకు దగ్గరగా ఇంటి స్థలాలు లభించును. ఫోన్: 7386948543

HOUSE FOR SALE

■ తెనాలి అమరావతి ప్లాట్స్‌లో 168 చ.గ. నార్త్‌ఫేస్ G+2 ఇండిపెండెంట్ ఫ్లాట్ L.I.g A/40 అమ్మకం. 9885055646, 8309706440

OLD BUILDINGS

■ కోటి పాత బిల్డింగ్స్, పెంకుటిల్లు, రేకుల షెడ్లు పగలకొట్టి నేలమట్టం చేయబడును. పాత దర్వాజాలు, కిటికీలు, కలప, ఐరన్ కొనబడును. సెల్లార్ తీయబడును. 9949760367, 9966433122

■ పాత బిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్లు పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర: 9703290782, 9700442419

PLOT FOR SALE

■ గుంటూరు నుండి 6కి.మీ బుడంపాడు మెయిన్ రోడ్డు దగ్గర్లో వెంచర్, 40అ|33అ. రోడ్డు, కరెంట్ సౌకర్యం... స్పాట్ రిజిస్ట్రేషన్. గజంరే15వేలు మాత్రమే. 8317528192

■ గుంటూరు జిల్లా, చేబ్రోలు గ్రామంలో 172 చ.గ.ల పడమర ఫేసింగ్ నివాస ఖాళీ స్థలం అమ్మకానికి కలదు. 16లక్షలు. 6303031167, 89859 65594

హోటల్ 'లీజు'కు

గుంటూరు అరండల్‌పేట లో హోటల్ (లాడ్జ్,రెస్టారెంట్, కేఫ్) లీజుకి ఇవ్వబడును (హోటల్ సామగ్రి తో లాడ్జి / రెస్టారెంట్ ఇవ్వబడును. రెస్టారెంట్ అమ్మబడును) సెల్ : 9900961963

TOLET

■ మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్ రోడ్ ఫేస్-1 లో (2రోడ్ కార్నర్ బిట్) 1st ఫ్లోర్ 2 షాప్స్ అద్దెకు ఇవ్వబడును. Just bake (పైన) గోరంట్ల. సెల్: 86393 56174

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర: 7989731043

WANTED

■ గుంటూరులోని హాస్పిటల్ నందు ANM, GNM అనుభవం కలిగిన M/F నర్సింగ్ స్టాఫ్ కావలెను. రూమ్ సౌకర్యం, 10th, బాయ్స్ కావలెను. సంప్ర: 9963287870

■ అకౌంట్స్ మేనేజర్ కావలెను, బికాం, 5సం॥లు అకౌంట్స్‌పై అనుభవం, ఇన్‌కంటాక్స్, GST రిటన్స్ చేయగలిగిన వారు hoadvtjobs@gmail.comకు పంపగలరు.

■ టైటానిక్ శారీస్ + రెడిమేడ్స్ షోరూం నందు సేల్స్‌మెన్స్, హెల్పర్స్ (M/F)(P/F) కావలెను. ఆకర్షణీయమైన జీతం+కమీషన్ కలదు. జిన్నా టవర్ సెంటర్ దగ్గర, గుంటూరు. 08632210827

■ గుంటూరులోని హాస్పిటల్ నందు ANM, GNM M/F నర్సింగ్ స్టాఫ్ మరియు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. వసతి కలదు. ✆ 91339 19291

■ గాయత్రి ఓల్డేజ్ హోమ్, ఇండ్లలో వృద్ధులు /పేషంట్లుసేవ, ఇంటి/ వంటపని, బేబీ కేర్ కొరకు వర్కర్లు కావలెను. భో+వ+జీ 16-18 వేలు ✆ 92907 95581, 72071 37329

■ విశ్వశాంతి ట్రస్ట్, VJA. సేవ/డ్యూటీ చేయుటకు టెలికాలర్స్, వాలంటీర్స్, అన్ని రకాల స్టాఫ్ కావలెను. భో+వ+ జీతము. 9491821122, 9949021122

■ రామకృష్ణ ఓల్డేజ్ హోమ్, ఇండ్లలో వృద్ధులు /పేషంట్లు సేవ, ఇంటి/ వంటపని, బేబీ కేర్ కొరకు వర్కర్లు కావలెను. భో + వ + జీ 16-18 వేలు. ✆ 90631 72246, 96525 31847

■ Web designing, మల్టీమీడియా, యూట్యూబ్ వీడియో వర్క్ పనిచేయుటకు ఎడిటింగ్ తెలిసిన వ్యక్తి హాస్పిటల్లో కావలెను. యర్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరు. నం : 8019559657, 9949125425, 9133430333.

■ ఇంటిపని, ఆవులు, గేదెలు, డ్రైవింగ్, ఆర్గానిక్ వ్యవసాయం తెలిసిన వారు కావలెను. పాలు పితుకు & డ్రైవింగ్ వచ్చిన వారికి ప్రాధాన్యత ఉచిత వసతి + ఆకర్షణీయమైన జీతము. 98481 32048

■ Suman TV, చీరాల, పర్చూరు, అద్దంకి, నియోజకవర్గాలలో మండలాల వారీగా పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. సంప్రదించండి. సెల్.90590 20707.

■ తెనాలిలోని ప్రముఖ కంపెనీ నందు పని చేయుటకు అనుభవం గల లేడీ కంప్యూటర్ ఆపరేటర్ (M.S. Office) మంచిజీతం. సంప్ర: 86869 35606

■ డ్యూటీ డాక్టర్స్, రిసెప్షనిస్ట్, నర్సెస్ (MPHW) వాచ్‌మెన్స్ కావలెను. కొత్తవారికి కూడా ప్రాధాన్యత.ఆహల్యా నర్సింగ్‌హోమ్, శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. 92464 27459

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ వారికి విజయవాడ, గుంటూరు జిల్లాలలో మార్కెటింగ్ చేయుటకు (M/F) అభ్యర్థులు కావలెను. అర్హత: 10th to Any Degree. జీతం: అర్హత అనుభవమును బట్టి 16 వేల నుండి 35 వేల వరకు. సంప్ర: 9394 66 77 88

■ ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు గుంటూరు, చిలకలూరిపేట, నరసరావుపేట ప్రాంతాల నుండి M/F Executives కావలెను. మంచి కమీషన్ + ఇన్సెంటివ్స్, LIC ఏజెంట్స్, రిటైర్డ్ టీచర్స్, గృహిణులు & Freshers కూడా సంప్ర: 82478 24262

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు హాస్టల్ ఇన్‌ఛార్జ్స్, వార్డెన్స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12,000/- నుండి 15,000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనము వసతి కల్పించబడును.) విద్యా అర్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22సంవత్సరములపైన ఉండవలెను. వివరముల కొరకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ : 8978480429

■ గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు అకడమిక్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేయుటకు వివాహితులైన, లోకల్ పురుషులు కావలెను. జీతము: 25,000/- నుండి 30,000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: డిగ్రీ నుండి పి.జి వరకు, వయస్సు: 30 నుండి 45సంవత్సరాలు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్:9248722217

■ గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్లాసు ఇన్‌ఛార్జ్స్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జ్స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 14,000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. అర్హతలు : ఇంటర్ నుండి పి.జి వరకు వయస్సు 22 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి, వివరముల కొరకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ : 9248713335

■ శ్రీ కంప్యూటర్, M.S Office, స్పోకెన్ ఇంగ్లీష్, కోర్సు 3 నెలల శిక్షణ ఇచ్చి జాబ్ చూపించబడును. అర్హత: 10th-Degree, 18-28సం॥. 9133444985/89

■ గుంటూరు లక్ష్మీపురం ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గంటలు డ్యూటీ. సంప్రదించండి ✆ 96761 07661

■ పెదకాకాని దగ్గర శంకర్ కంటి ఆసుపత్రి ప్రక్కన కన్‌స్ట్రక్షన్ సైట్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (5 గురు) కావలెను. జీ: 14 వేలు, 12 గం॥ డ్యూటీ ✆ 93911 11702

■ ఉద్యోగం చేస్తూనే అదనపు ఆదాయం కోసం చూస్తున్నారా? నిరుద్యోగులు, మహిళలు part-time or full time ఖాళీ సమయాల్లో పనిచేస్తూ డబ్బు సంపాదించాలని అనుకుంటున్నారా? సంప్రదించండి. సెల్.85003 53577.

■ డ్వాక్రా మహిళలకు, నిరుద్యోగులకు, ఇంట్లో ఉంటూ పెట్టుబడి మీరే పెట్టుకొని కొవ్వొత్తులు, పెన్సిల్స్ తయారు చేసి మాకు ఇవ్వండి వీక్లీ పేమెంట్. 9640729906

ఈ పేజీలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167663
7075167541

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

గోదాదేవికి విశేష పూజలు

ఫిరంగిపురం: స్థానిక గీతా మందిరంలో గోదారంగనాథస్వామికి శనివారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయాన్నే ఉత్సవమూర్తులకు అర్చకులు వి.రాజేంద్రశర్మ విశేష పూజలు, అష్టోత్తర, సహస్ర నామ పూజలు చేశారు. పాశురాలు పాడి వినిపించారు. గీతా భజన మండలి ఆధ్వర్యంలో విష్ణు, లలితా సహస్ర నామావళి పఠించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

మంగళగిరి టౌన్ : మంగళగిరి మండలంలోని కాజ గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం. పద్మావతి శనివారం పలు ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సురేష్ ఫెర్టిలైజర్స్ దుకాణంలో రూ. 12.75 లక్షల విలువైన ఎరువులను సీజ్ చేశారు. సరైన పత్రాలు, ఈ–పాస్ మిషన్ నిల్వలు సరిపోని కారణంగా సీజ్ చేసామని, 6–ఎ కింద కేసు నమోదు చేశామని పద్మావతి తెలిపారు. కార్యక్రమంలో మంగళగిరి మండల వ్యవసాయ అధికారిణి శైలజారాణి, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

దుగ్గిరాల బాలికల హైస్కూలుకు ప్రథమ స్థానం

దుగ్గిరాల: బ్యూటీ వెల్‌నెస్ ఒకేషనల్ ట్రేడ్‌లో దుగ్గిరాల బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రథమ స్థానంలో నిలిచినట్లు హెచ్.ఎం. ఎస్.శోభాదేవి తెలిపారు. శనివారం పాఠశాలలో విద్యార్థినులకు ఆమె సర్టిఫికెట్లు, మెడల్స్, జ్ఞాపికలు అందించారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థినులను ఉపాధ్యాయులు అభినందించారు.

కుమార్ పంప్స్ అధినేతకు 'తెనాలి బంధు' బిరుదు

తెనాలి: పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం 75వ జన్మదిన వేడుకలను శ్రీమహత్మ్య సేవాశాంతి ఆశ్రమంలో శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ నిర్వాహకుడు వణ్యాల రామలింగాచారి ఆయనకు 'తెనాలి బంధు' బిరుదును ప్రదానం చేసి సత్కరించారు. కొత్తపల్లి భావన్నారాయణ (రాజా), పావులూరి నరసింహారావు, గుడిపూడి అశోక్ తదితరులు పాల్గొన్నారు. తనకు జరిగిన సత్కారానికి కొత్త సుబ్రహ్మణ్యం ధన్యవాదాలు తెలియజేశారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

తెనాలిరూరల్: వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు గాయాలపాలయ్యారు. విజయవాడకు చెందిన వ్యక్తి ద్విచక్ర వాహనంపై శనివారం తెనాలి వస్తుండగా అబోతునగర్ వద్ద వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ ఢీ కొట్టింది. రోడ్డు పక్కకు పడడంతో గాయాలతో బయటపడ్డాడు. వాహనాన్ని సుమారు 20 అడుగుల మేర లారీ ఈడ్చుకెళ్లింది. నిర్లక్ష్యంగా లారీని నడపడమే కాకుండా, కేసు పెట్టకున్న ఫ్లారోదని, గంటలో బయటకు వస్తానంటూ బాధితుడిని దూషిస్తూ మాట్లాడి లారీ డ్రైవర్ వెళ్లిపోయాడు. మరో ఘటనలో అంగలకుదురు వద్ద వృద్ధుడిని యువకుల బైక్‌తో ఢీ కొట్టగా తీవ్ర గాయాలపాలయ్యాడు. రెండు ఘటనలపై రూరల్ పోలీసులు విచారిస్తున్నారు.

గోవాడ ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ మృతి

అమృతలూరు(భట్టిప్రోలు): అమృతలూరు మండలంలోని గోవాడ శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ బాలకోటేశ్వరస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు నర్ర వెంకట శ్రీనివాస శర్మ (49)శనివారం మృతి చెందారు. ఆయన అనారోగ్యంతో హైదరా బాదులోని ప్రైవేట్ వైద్యశాలలో గత 10 రోజులుగా చికిత్స పొందుతూ మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు. ఆదివారం చెరుకుపల్లి మండలం గుళ్లపల్లిలో అంతిమ యాత్ర జరుగుతుందని ఎస్ఎస్ఎఫ్ దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ, అంజనేయులు, చావలి శ్రీధర్ శర్మ తెలిపారు.

నవులూరులో నీళ్ల దొంగలు !

- ప్రతి రోజూ పదుల సంఖ్యలో ట్రాక్టర్లు, లారీల్లో లోడింగ్
- పట్టించుకోని అధికారులు

చెరువు వద్ద ఏర్పాటు చేసిన ఆయిల్ ఇంజన్

తాడేపల్లి రూరల్ : కాదేదీ వ్యాపారానికి అనర్హం అన్నట్లు చెరువు నీళ్లను కూడా కొందరు అమ్ముకుంటూ సంపద సృష్టించుకుంటున్నారు. దీనిపై స్థానికులు సచివాలయంలో పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. నవులూరులోని ప్రభుత్వ చెరువులో రొడ్డీషీటర్, గ్రామస్థాయి టీడీపీ నాయకుడు కలిసి ఈ దందాకు పాల్పడుతున్నారు. రాజధాని ప్రాంతంలో పలుగ్రామాల్లో రహదారులు నిర్మిస్తున్న సమయంలో నీళ్ల అవసరమవుతున్నాయి. దీన్ని ఆసరాగా చేసుకుని అక్రమార్కులు రెండు నెలల కిందట చెరువు పక్కన ఆయిల్ ఇంజన్ ఏర్పాటు చేసి, దాని ద్వారా నీటిని యథేచ్ఛగా తోడుతున్నారు. ఒక ట్రాక్టర్‌కు రూ.

లోడింగ్ అవుతున్న ట్రాక్టర్

150, మినీ లారీకి రూ. 250, పెద్ద లారీకి రూ. 500 వసూలు చేస్తున్నారు. ప్రతిరోజూ ఈ చెరువు వద్దకు 25 నుంచి 30 ట్రాక్టర్లు, 10 నుంచి 15 మినీ లారీలు, అప్పుడప్పుడు పెద్ద లారీలు వచ్చి నీటిని తీసుకువెళ్తున్నాయి. ప్రతిరోజూ ఇద్దరి ఆదాయం ఖర్చులు పోను రూ. 4 వేల వరకు ఉంటుంది.

గ్రామస్తులపై దాడి

నవులూరు గ్రామస్తులు ఈ దందాపై సచివాలయంలో ఫిర్యాదు చేశారు. సిబ్బంది వారి పేర్లను ఆ నీటి మాఫియాకు చెప్పడంతో వారిపై దాడికి యత్నం చేశారు. గతంలో ఇదే రౌడీషీటర్ మట్టి దందాకు పాల్పడినప్పుడు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక అధికార పార్టీ నాయకులతో కలిసి దందాలు చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. గ్రామంలో అసలే భూగర్భ జలాలకు కరువు. ఇలాంటి పరిస్థితుల్లో చెరువులో ఉన్న కొద్దిపాటి నీటిని తోడివేస్తే తమ పరిస్థితి ఏమిటని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కల్పించుకుని తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కార్పొరేట్లకు కొమ్ము కాస్తున్న ప్రభుత్వాలు

ప్రచార జాతా ప్రారంభిస్తున్న లక్ష్మణరావు

మంగళగిరి టౌన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా కార్పొరేట్లకు కొమ్ముకాసి కార్మిక ఉద్యమాలను అణచి వేస్తున్నాయని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు లక్ష్మణరావు విమర్శించారు. మంగళగిరి మండలం ఎర్రబాలెంలో శనివారం సీఐటీయూ అఖిల భారత 18వ మహాసభల ప్రచార జాతాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు విశాఖలో జరగనున్న మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేటికీ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్స్ రద్దు అయ్యేవరకు సీఐటీయూ పోరాడుతుందని తెలిపారు. కార్మిక వర్గ అనుకూల విధానాలను అమలు చేయడానికి పాలక వర్గంపై ఒత్తిడి పెంచుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు భాగ్యరాజ్, యూనియన్ నాయకులు బాబు, ఆదిలక్ష్మి, కోటేశ్వరి, సుభాని, పార్వతి, తిరుమలేష్ పాల్గొన్నారు

తాడేపల్లి రూరల్‌లో..

విశాఖలో నిర్వహించనున్న మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ నేతలు శనివారం తాడేపల్లి రూరల్ పరిధిలోని పెనుమాక, ఉండవల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాజధాని డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం. రవి, భాగ్యరాజ్ మాట్లాడుతూ విశాఖ సభల్లో దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, 15 మంది విదేశీ ప్రతినిధులు హాజరై కార్మికుల స్థితిగతులను చర్చించి, భవిష్యత్తు పోరాటాలకు మార్గనిర్దేశం చేయనున్నారని పేర్కొన్నారు. జనవరి 4వ తేదీన విశాఖపట్నంలో లక్షలాది మందితో జరిగే ర్యాలీలో రాజధాని ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొనాలని ఆయన కోరారు.

బాలికలకు ఉచిత హెచ్‌పీవీ టీకాలు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ప్రతినిధులు

తాడేపల్లి రూరల్: రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో బాలికలకు ఉచిత హెచ్‌పీవీ టీకాలు వేయనున్నట్లు క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. శనివారం తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం దీపిక ప్రాంగణంలో బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ, మున్సిపల్, ఎయిడెడ్, జిల్లా పరిషత్, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న 9 నుంచి 15 సంవత్సరాలలోపు బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుండి రక్షణ కల్పించే క్వాడ్రివాలెంట్ హెచ్‌పీవీ టీకాలను జనవరి 7,8,9 తేదీల్లో ఉచితంగా వేయనున్నట్లు తెలిపారు. రూ. 50 లక్షల వ్యయంతో తల్లిదండ్రుల అనుమతితో పూర్తిగా ఉచితంగా రోటరీ ఆధ్వర్యంలో అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రముఖ క్యాన్సర్ నిపుణులు, అనుభవజ్ఞులైన వైద్యులు, నర్సుల పర్యవేక్షణలో టీకా కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 31వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల నుంచి అంగీకార పత్రం తీసుకుంటామని, మరిన్ని వివరాలకు 9948074365, 9703934444, 9032331199, 8466812222లను సంప్రదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి పాస్ట్ ప్రెసిడెంట్ మున్నంగి వివేకానందరెడ్డి, ప్రెసిడెంట్ ఎలెక్ట్ కాట్రగడ్డ శివన్నారాయణ, బోర్డు సభ్యులు శెట్టి కేశవరావు, పలగాని శ్రీకాంత్, చంద్ర ఓబులరెడ్డి పాల్గొన్నారు.

కార్మికులకు ఇచ్చిన హామీని లోకేశ్ నెరవేర్చాలి

కార్మికుల దీక్ష శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న నాయకులు

తాడేపల్లి రూరల్: మంత్రి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేశ్ ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ డిమాండ్ చేశారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో శనివారం కార్మికుల దీక్షా శిబిరాన్ని యూనియన్ నాయకులు ముసలా సాంబశివరావు, సుభాని, అంకయ్య, తుపాకుల నాగేశ్వరరావు, వై. సాంబశివరావులతో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఈ ప్రాంతాన్ని పర్యటించినపుడు నారా లోకేశ్‌కు కార్మికులు సమస్యను విన్నవించుకున్నారన్నారు. అప్పుడు ఆయన తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తప్పక సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. దీక్షల్లో దేరంగుల రమణమ్మ, కాసమ్మ, రిబ్కా, శారద, లక్ష్మమ్మ, రమాదేవి, శారమ్మ, సువర్ణకుమారి, అన్నమ్మ, యహోషువా, డి. నాగేశ్వరరావు, ఆశీర్వాదం, కొండా పాల్గొన్నారు.

చదువుతో పాటు ఆటలూ అవసరమే..

మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీహరిబాబు

మంగళగిరి టౌన్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి చూపాలని, తద్వారా ఆరోగ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చని మంగళగిరి పట్టణ ఎస్ఐ శ్రీహరిబాబు తెలిపారు. మంగళగిరి డాన్‌బాస్కో స్కూల్ ఆవరణలో శనివారం గుంటూరు ఆక్స్‌ఫర్డ్ స్కూల్ మంగళగిరి బ్రాంచ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ శ్రీహరిబాబు మాట్లాడుతూ ఆటల పోటీలు మానసిక, వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. తొలుత శాంతి చిహ్నమైన పావురాళ్లను ఎగురవేసి పోటీల్ని ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆక్స్‌ఫర్డ్ స్కూల్ రీజినల్ ఇన్‌చార్జి అమీనా బేగం, ప్రిన్సిపాల్ చైతన్య, స్కూల్ చైర్మన్ ఫ్రాన్సిస్ రెడ్డి, డైరెక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, జోసఫ్ రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అదనపు లోడు క్రమబద్ధీకరణకు అవకాశం

తెనాలిటౌన్: గృహ విద్యుత్‌కు సంబంధించి అదనపు లోడు క్రమబద్ధీకరించుకొనడానికి ఈ నెల 31వ తేదీ వరకు రాయితీతో కూడిన అవకాశం కల్పిస్తున్నట్లు విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అక్కల సత్యనారాయణ తెలిపారు. స్థానిక చెంచుపేటలోని విద్యుత్ కార్యాలయంలో శనవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తెనాలి పట్టణ, పొన్నూరు, తెనాలి రూరల్, కొల్లిపర, చేబ్రోలు, పొన్నూరు రూరల్, కాకుమాను, పెదనందిపాడు మండలాల గృహ విద్యుత్ వినియోగదారులు అదనపు లోడుకు సంబంధించి నగదును చెల్లించాలనుకుంటే కిలో వాట్‌కి కేవలం రూ.1250 చొప్పున ఏపీసీపీడీసీఎల్ వెబ్‌సైట్‌లో గానీ, దగ్గర లోని మీ సేవా కేంద్రంలో గానీ విద్యుత్ రెవెన్యూ కార్యాలయం వద్ద గానీ చెల్లించి రశీదు పొందాలని సూచించారు. 50 శాతం రాయితీతో అవకాశం ఉన్నట్లు చెప్పారు.

విద్యార్థిని కుటుంబానికి ఆర్థిక సాయం

తాడేపల్లి రూరల్: ఓ విద్యార్థిని చదువు నిమిత్తం రామ్ చారిటబుల్ ట్రస్ట్ శనివారం ఆర్థిక సాయాన్ని అందించింది. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ పలగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ విజయవాడ యనమలకుదురు ప్రాంతానికి చెందిన బెల్లంకొండ పునీత ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోందన్నారు. ఆమె కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతోందని తెలుసుకుని రూ. 10వేల సాయాన్ని అందజేశామని తెలిపారు. విద్యార్థిని తండ్రి రమేష్‌బాబు మాట్లాడుతూ డాక్టర్ పలగాని శ్రీనివాసరావు, దాత కాటూరి శివకు కృతజ్ఞతలు తెలిపారు.

అంగలకుదురులో ఎన్టీఆర్ క్యాంస విగ్రహానికి శంకుస్థాపన

తెనాలి: సినిమారంగంలో తిరుగులేని నటుడుగా కొనసాగిన ఎన్టీరామారావు రాజకీయాల్లోనూ ప్రజాసంక్షేమం కోసం పాటుపడిన నాయకుడిగా గుర్తింపును సాధించారని గుంటూరు జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా అన్నారు. తెనాలి రూరల్ మండల గ్రామం అంగలకుదురులో ఎన్టీ రామారావు కాంస్య విగ్రహ శంకుస్థాపన శనివారం నిర్వహించారు. సభలో హెనీ క్రిస్టినా మాట్లాడుతూ నటనలో, రాష్ట్ర పరిపాలనలో ఎన్టీఆర్ తనకు తానే సాటి అనిపించుకున్నారని చెప్పారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెలుగువారికి గౌరవం, ఖ్యాతి తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. ఎమ్మెల్యే నక్కా.ఆనంద్ బాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ దేశంలోనే తెలుగువారికి గుర్తింపును తీసుకొచ్చారని చెప్పారు. మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, లిడ్క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు మాట్లాడారు. ఎన్టీఆర్ విగ్రహానికి హెచ్‌సీవీ అధినేత కరణం వెంకటేశ్వరరావు రూ.3 లక్షల చెక్కును అందజేశారు. మాజీ ఎంపీపీ సూర్యదేవర వెంకట్రావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

తైక్వాండో ఫెడరేషన్ కప్ పోటీలు ఆరంభం

తెనాలి: తెనాలిలోని శ్రీలక్ష్మీ నరసింహ సోమయాజి ఇండోర్ స్టేడియంలో సెకండ్ ఏపీ స్టేట్ తైక్వాండో ఫెడరేషన్ కప్ పోటీలను శనివారం ప్రారంభించారు. త్రీటౌన్ సీఐ ఎస్. సాంబశివరావు, అంగలకుదురు గణేష్ యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్, గుమ్మడి రమేష్, కుర్రా శ్రీనివాసరావు పోటీలను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 300 మంది క్రీడాకారులు పాల్గొంటున్నట్టు రాష్ట్ర తైక్వాండో సంఘం ప్రధాన కార్యదర్శి మాస్టారు వెంకటేశ్వరరావు తెలిపారు.

నేడు 'అన్నమయ్య పదాంజలి'

తెనాలి: పట్టణానికి చెందిన సంకీర్తన సంస్థ ఆధ్వర్యంలో ఏటా నిర్వహిస్తున్న అన్నమయ్య పదాంజలి ఆదివారం జరగనుంది. ఆహ్వాన పత్రికను సంస్థ అధ్యక్షుడు డాక్టర్ కె.పురుషోత్తమరావు శనివారం సాయంత్రం ఆవిష్కరించి వివరాలను తెలియజేశారు. కొత్తపేటలోని తెనాలి రామకృష్ణకవి కళాక్షేత్రంలో సాయంత్రం 6 నుంచి 8.30 గంటల వరకు జరిగే కార్యక్రమంలో అన్నమయ్య పద కవితలను సాతులూరి సుచరిత, నల్లపాటి దివ్యశ్రీ, తాడేపల్లి శ్రీకాంతి, పులివర్తి రత్నప్రియాంక, పంచాంగం కష్ణశ్రీలత, మతుకుమల్లి సంతోషి, కళ్యాణం పార్థు, శివసాయి రోహిత్, పంచాంగం ఉదయ శ్రీహరిణి, అందె తన్మయి, సూరాబత్తుల దేవీలలిత, గౌరావఝుల ఆంజనేయశాస్త్రి, కె.రాజేశ్వరరావు, డాక్టర్ కె.పురుషోత్తమరావు గానం చేస్తారు. పలువురు కళాకారులు వాయిద్య సహకారం అందిస్తారని వివరించారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం

పనులకు శంకుస్థాపన చేస్తున్న కమిషనర్ తదితరులు

తాడేపల్లి రూరల్ : తాడేపల్లి నుంచి రాజధానికి వెళ్లే పలు మార్గాల్లో ఎంటీఎంసీ కమిషనర్ అలీమ్ బాషా రోడ్డు విస్తరణతో పాటు అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ అలీమ్ బాషా మాట్లాడుతూ ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రించేందుకు మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు పలు జంక్షన్లను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. దానిలో భాగంగా ప్రకాశం బ్యారేజ్ లోటస్ జంక్షన్ వద్ద రూ. 1.91 కోట్లతో, ఉండవల్లి సెంటర్‌లో నాలుగు రోడ్ల కూడలిలో రూ. 1.69 కోట్లతో, సాయిబాబా గుడి వద్ద రూ. 27 లక్షలతో, మంగళగిరి డాన్‌బాస్కో వద్ద రూ. 90 లక్షలతో రోడ్డును విస్తరించి, ప్రతి చోట సీసీ జంక్షన్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, పాదచారుల భద్రతతో పాటు సులభంగా వెళ్లడం, వాహన వేగం తగ్గడం, ప్రమాదాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ కూడళ్లను రూపొందించనున్నట్లు తెలియజేశారు. రాష్ట్రంలోనే ఎంటీఎంసీని ఉత్తమ మున్సిపల్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నేతలు, ఎంటీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

నేరాల కట్టడికే కార్డన్ సెర్చ్

డీఎస్పీ సీహెచ్. మురళీకృష్ణ

గండాలయపేటలో కార్డన్ సెర్చ్‌కు సన్నద్ధమవుతున్న పోలీసులు

మంగళగిరి టౌన్ : నేరాల కట్టడి కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని మంగళగిరి నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ సీహెచ్. మురళీకృష్ణ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం తెల్లవారుజామున మంగళగిరి పట్టణ గండాలయపేటలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలపై ఆరా తీశారు. సరైన ధ్రువపత్రాలు లేని పలు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ గంజాయి వినియోగం, నిల్వ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్ని హాట్ స్పాట్‌లుగా గుర్తించామని, అందులో భాగంగానే కార్డన్ సెర్చ్ చేపట్టినట్లు వివరించారు. వివిధ నేరాలకు పాల్పడిన వారు, అనుమానాస్పదంగా సంచరిస్తున్న వారిని గుర్తించి కౌన్సెలింగ్ ఇచ్చామని తెలిపారు.

మత్తుకు అలవాటు పడితే జీవితాలు అంధకారం

మత్తు పదార్థాలకు యువత బానిసలు కావద్దని, వాటికి అలవాటు పడితే జీవితాలు అంధకారం అవుతాయని డీఎస్పీ మురళీకృష్ణ సూచించారు. గుంటూరు జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. గంజాయి రవాణా, విక్రయాలు, వినియోగంపై స్థానిక పోలీసులకు, 1972కు సమాచారం అందిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డ్రగ్స్‌పై ప్రజలను చైతన్యవంతం చేయడం, నేరాలను అరికట్టడమే లక్ష్యంగా రాబోవు రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. స్థానికులతో సంకల్పం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మంగళగిరి పట్టణ, రూరల్ సీఐలు వీరాస్వామి, బ్రహ్మం, పెదకాకాని సీఐ నారాయణస్వామి, ఎస్ఐలు శ్రీహరిబాబు, రవీంద్ర నాయక్, వెంకట్‌లతో పాటు 80 మంది సిబ్బంది పాల్గొన్నారు.

మిరపలో తెగుళ్లపై అశ్రద్ధ వద్దు

రైతులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా ఉద్యానశాఖాధికారి బి.రవీంద్ర

ఫిరంగిపురం: మండలంలోని 113 తాళ్లూరులో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మిరపలో తెగుళ్లు, నివారణ గురించి శనివారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి బి.రవీంద్ర పాల్గొని మాట్లాడారు. మిరపలో తెగుళ్లను అశ్రద్ధ చేయవద్దని తెలిపారు. నివారణకు పాటించాల్సిన మెళుకువలు, నల్ల తామర పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఉద్యాన శాఖ ద్వారా రైతులకు అందించే రాయితీలు గురించి వివరించారు. కార్యక్రమంలో సంహిత సాయిల్ సొల్యూషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. జీవన ఎరువులు, జీవ సంబంధిత పురుగు మందులు వాడే విధానం, వాటివల్ల కలిగే ప్రయోజనాలు గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఉద్యానశాఖాధికారి సీహెచ్. జనని, ఉద్యాన సహాయకులు ఎస్‌కే.సుభాని, బాషా పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడాలి

పవర్ పాయింట్ ప్రజంటేషన ద్వారా అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ సీఐ వీరాంజనేయులు

మంగళగిరి టౌన్ : విద్యార్థులు మత్తు పదార్థాలకు ఆకర్షణ కాకుండా వాటికి వ్యతిరేకంగా పోరాడాలని మంగళగిరి ఎక్సైజ్ సీఐ వీరాంజనేయులు తెలిపారు. మంగళగిరి మండలం పెదవడ్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మాదక ద్రవ్యాల వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ మత్తు పదార్థాల నిర్మూలనలో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ నిర్మూలన విద్యార్థులు, యువత చేతిలో ఉందని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలని చెప్పారు. డ్రగ్స్ వాడకంతో తలెత్తే పరిణామాలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం విద్యార్థులతో మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు ఎల్‌పీఓసీ సర్టిఫికెట్ల పంపిణీ

సర్టిఫికెట్లు అందజేస్తున్న సీఆర్డీఏ అడిషనల్ కమిషనర్ భార్గవ్ తేజ

తాడికొండ: రాజధాని అమరావతికి అసైన్డ్ భూములను అందజేసిన పలువురు రైతులకు ల్యాండ్ పూలింగ్ ఓనర్‌షిప్ సర్టిఫికెట్(ఎల్‌పీఓసీ)లను శనివారం సీఆర్డీఏ అడిషనల్ కమిషనర్ ఏ. భార్గవ తేజ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతికి అసైన్డ్ భూములిచ్చిన రైతులకు ఊరట కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుందని తెలిపారు. భూయజమానులకు కేటాయించిన రిటర్నబుల్ ఫ్లాట్‌లకు సంబంధించిన ఎల్‌పీఓసీలో అసైన్డ్ అని ఉండటంతో తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తోందని రాజధాని రైతులు మంత్రి పొంగూరు నారాయణ, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబుకి విన్నవించారన్నారు. వారి విజ్ఞప్తిని మంత్రి, కమిషనర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లగా సమస్య పరిష్కారం అయిందని తెలిపారు.ఎల్‌పీఓసీలో అసైన్డ్ అనే పదం తొలగించి పట్టా భూమి అని పేర్కొనాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ల్యాండ్ పూలింగ్ చట్టం 9.24లోని కాలమ్ నంబర్ 7, రూల్ నంబర్ 11(4) క్లాజ్‌ను మారుస్తూ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఎల్‌పీఓసీలో అసైన్డ్ బదులు పట్టా భూమి అని వెల్లడించడానికి పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ జీవో ఎం.ఎస్. నంబర్ 187ను 2025 సెప్టెంబర్‌లో విడుదల చేశారని, దీనికి అనుగుణంగా రైతులకు సర్టిఫికెట్లు అందిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్/ డైరెక్టర్ (ల్యాండ్స్)క్యాపిటల్ సిటీ వసంతరాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. శేషిరెడ్డి, తహసీల్దార్ సునీల్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com

క్లుప్తంగా...

విజయవాడలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం కేంద్రం

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ (ఏపీ ట్రాన్స్‌కో) ఆధ్వర్యంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం(డబ్ల్యూఎఫ్), ఆంధ్రప్రదేశ్ ఎనర్జీ ట్రాన్సిషన్, సైబర్ రెసిలెన్స్ సెంటర్ ఏర్పాటు కానుంది. విజయవాడలోని విద్యుత్ సౌధలో వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి ఈ కేంద్రం కార్యకలాపాలు ప్రారంభించనుంది. సమన్వయం, అమలు, పరిపాలన కోసం ఇంధన శాఖ నోడల్ విభాగంగా ఉంటుంది. ఏపీ ట్రాన్స్‌కో నుంచి సమన్వయం కోసం చీఫ్ కో–ఆర్డినేటర్‌ను, ఇతర సిబ్బందిని నియమించనున్నారు. రాష్ట్రప్రభుత్వం తరఫున వరల్డ్ ఎకనామిక్ ఫోరంతో అధికారిక అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడానికి కూడా ఈ కేంద్రానికి అధికారం వస్తుంది. ఒప్పందంపై సంతకం చేయడానికి ఏపీ ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ (హెచ్ఆర్–అడ్మిన్)కు అధికారం ఇచ్చారు.

ఉల్లి రైతులకు సాయం అందించండి

వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి (రైతు విభాగం) ఎంవీఎస్ నాగిరెడ్డి

సాక్షి, అమరావతి: ఉల్లి రైతులకు అందించే ఆర్థిక సాయం కర్నూలు, వైఎస్సార్ కడప జిల్లాలకే పరిమితం చేయడం సరికాదని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (రైతు విభాగం) ఎంవీఎస్ నాగిరెడ్డి అన్నారు. ఈ రెండు జిల్లాలతో పాటు నంద్యాల, అనంతపురం జిల్లాల్లో కూడా ఉల్లి సాగవుతుందన్నారు. రైతులతో పాటు వైఎస్సార్‌సీపీ వివిధ రూపాల్లో ఒత్తిడి తీసుకురావడంతో ఎకరాకు రూ.20 వేల చొప్పున కర్నూలు, వైఎస్సార్ కడప జిల్లాల్లో 37,752 మంది రైతులకు రూ.128.33 కోట్లు విడుదల చేశారని చెప్పారు. కానీ.. అనంతపురం, నంద్యాల జిల్లాల్లో ఉల్లి సాగుచేసే రైతులకు కూడా ఇదే రీతిలో ఆర్థిక సాయం అందించాలని శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

30 నుంచి చంద్రబాబు విదేశీ పర్యటన

- 28న అయోధ్యకు పయనం
- ఇప్పటికే విదేశాలకు చినబాబు

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 30 నుంచి విదేశీ పర్యటనకు వెళ్లనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. పర్యటన వివరాలు మాత్రం వెల్లడించలేదు. సతీమణి భువనేశ్వరితో కలిసి ఆయన యూరోప్‌లో మూడు రోజులు పర్యటిస్తారని తెలిసింది. విదేశాల్లోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటారని పార్టీ వర్గాలు తెలిపాయి.కాగా శనివారం మధ్యాహ్నం చంద్రబాబు హైదరాబాద్ వెళ్లిపోయారు. అక్కడి నుంచి ఆదివారం ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య వెళ్లనున్నారు. తిరిగి మధ్యాహ్నం బయలుదేరి విజయవాడ చేరుకుంటారని అధికారులు తెలిపారు. మరోవైపు చినబాబు, మంత్రి లోకేశ్ ఇప్పటికే విదేశీ పర్యటనకు వెళ్లినట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. ఆయన ఎక్కడికి వెళ్లారనే విషయాన్ని రహస్యంగా ఉంచారు.

ప్రజల కోసం పోరాడితే అరెస్టు చేస్తారా?

సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు రాఘవులు



సాక్షి, అమరావతి: అనేక అక్రమాలకు, దుర్మార్గాలకు పాల్పడుతున్న నేరస్తులు మన కళ్ల ముందే దర్జాగా తిరుగుతుంటే పట్టించుకోని ప్రభుత్వం.. ప్రజల కోసం పనిచేస్తున్న అప్పలరాజును భారీగా పోలీసులను మోహరించి అరెస్టు చేయడం ప్రజాస్వామ్యమేనా అని సీపీఎం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు ప్రశ్నించారు. అనకాపల్లి జిల్లా సీపీఎం కార్యదర్శివర్గ సభ్యుడు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.అప్పలరాజుపై అక్రమంగా పెట్టిన పీడీ యాక్ట్ ఉపసంహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయమై సీఎం చంద్రబాబుకు రాసిన లేఖను ఆయన శనివారం మీడియాకు విడుదల చేశారు.

చంద్రబాబు నిరంకుశ వైఖరి సరికాదు

అప్పలరాజుపై చంద్రబాబు ప్రభుత్వం పీడీ యాక్ట్ ప్రయోగించి అక్రమంగా నిర్బంధించిందని ఏపీ రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ప్రధాన కార్యదర్శులు కె.ప్రభాకరరెడ్డి, వి.వెంకటేశ్వర్లు ఆరోపించారు. చంద్రబాబు ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండించారు. అప్పలరాజును తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. చంద్రబాబు ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ ఈ నెల 28న విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

బాబు ద్వంద్వ ప్రమాణాలతో రాష్ట్రానికి నష్టం

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

సాక్షి, అమరావతి: ఒక వైపు విదేశీ పెట్టుబడులు, విదేశీ విద్యావిధానాన్ని దిగుమతి చేసుకుంటున్న సీఎం చంద్రబాబు.. మరోవైపు విదేశీ సంస్కృతికి వ్యతిరేకంగా మాట్లాడడం ఆయన ద్వంద్వ ప్రమాణాలు, ప్రజలను ఏమార్చే విధానాలకు లకు నిదర్శనమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తప్పుబట్టారు. లౌకిక పార్టీగా చెప్పుకునే టీడీపీ అలా వ్యవహరించడం రాష్ట్రానికి ఎనలేని నష్టాన్ని కలిగిస్తుందన్నారు.

ఎరువు.. ధరల దరువు

సాక్షి, అమరావతి: ఎరువుల ధరలు మోతమోగిస్తున్నాయి. అదునుకు యూరియా అందక అగచాట్లు పడుతున్న అన్నదాతలకు మిశ్రమ (కాంప్లెక్స్) ఎరువుల ధరల పెరుగుదల గోరుచుట్టుపై రోకలి పోటులా పరిణమించింది. చంద్రబాబు ప్రభుత్వ నిర్వాకం వల్ల రైతులకు యూరియా, డీఏపీ ఎరువులు దొరకడం లేదు. వాటిని బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరకు కొనుగోలు చేస్తున్న అన్నదాతలకు తాజాగా కాంప్లెక్స్ ఎరువుల ధరలు సైతం పెరగడం భారంగా మారింది. గతేడాదితో పోలిస్తే కాంప్లెక్స్ ఎరువుల ధరలు బస్తాకు రూ.100 నుంచి రూ.500 వరకు పెరిగాయి. చైనా ఆంక్షల ఫలితంగా సూక్ష్మసేద్యంలో విరివిగా వినియోగించే వాటర్ సాల్యుబుల్ ఫెర్టిలైజర్స్ (ప్రత్యేక ఎరువుల) ధరలు 25నుంచి 50 శాతం మేర పెరిగాయి. 2023–24లో 50 కిలోల బస్తా రూ.1,250–1,450 మధ్య ఉన్న మిశ్రమ ఎరువుల ధరలు ప్రస్తుతం రూ.1,450 నుంచి రూ.1,950కు పెరిగాయి.

రబీ సీజన్‌లో రూ.250 కోట్ల భారం

సాధారణంగా రబీ సీజన్‌లో యూరియా, డీఏపీతో పాటు కాంప్లెక్స్ ఎరువుల వినియోగం ఎక్కువగా ఉంటుంది. యూరియా మినహా ఎన్‌పీకే ఎరువులపై పోషకాధారిత సబ్సిడీ పథకం కింద ఆరేళ్లకోసారి రాయితీ వాటాను కేంద్రం నిర్ణయిస్తుంది. కంపెనీలు ధరలు పెంచినప్పుడు ఆ మేరకు రాయితీ పెంచితే ఆ భారం రైతులపై పడదు. కానీ.. కొన్నేళ్లుగా కేంద్ర ప్రభుత్వం రాయితీలు పెంచకపోవడంతో కంపెనీలు పెంచే భారం పూర్తిగా రైతులపై పడుతోంది. మరోవైపు విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ముడిపదార్థాలపై 18 శాతంగా ఉన్న జీఎస్టీని ఇటీవలే 5 శాతానికి తగ్గించింది. ఆ మేరకు ఉత్పత్తి వ్యయం తగ్గింది. కానీ.. జీఎస్టీ ఫలాలను జేబుల్లో వేసుకుంటున్న కంపెనీలు అంతర్జాతీయ మార్కెట్లో ఎరువుల తయారీకి ఉపయోగించే ముడిసరకుల ధరలు పెరిగాయన్న సాకుతో ఏటా వీటి ధరలను పెంచేస్తుండటం రైతులకు పెనుభారంగా మారుతోంది. గతేడాది కాంప్లెక్స్ ఎరువులు 50 కేజీల బస్తాకు రూ.100–150 మేర పెరిగాయి. తాజాగా కంపెనీలు ఆ ధరలను మరోసారి పెంచేశాయి. ఫలితంగా ప్రస్తుత రబీ సీజన్‌లోనే ఎరువుల ధరల పెంపు భారం దాదాపు రూ.250 కోట్లకు పైగా రైతులపై పడుతుందని చెబుతున్నారు.

ప్రత్యేక ఎరువులూ భారమే

సూక్ష్మ సేద్యంలో ఉపయోగించే సూక్ష్మ (డ్రిప్) ఎరువులకు గడ్డుకాలం దాపురించింది. సూక్ష్మ సేద్యానికి ప్రధానంగా మోనో అమ్మోనియం ఫాస్పేట్ (ఎంఏపీ), మోనో పొటాషియం ఫాస్పేట్ (ఎంకేపీ), కాల్షియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్, మైక్రో న్యూట్రియెంట్స్ వంటివి వినియోగిస్తారు. వాటర్ సాల్యుబుల్ ఫెర్టిలైజర్స్‌గా పేర్కొనే వీటిని ప్రత్యేక ఎరువులని పిలుస్తారు. దేశీయంగా వీటి వినియోగం 2.5 లక్షల టన్నులు. వీటిలో 60–65 శాతం రబీలోనే వినియోగిస్తుంటారు. వీటిలో 80 శాతానికి పైగా చైనా నుంచే దిగుమతి అవుతాయి. ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించడంతో కంపెనీలు వీటి ధరలను 25 నుంచి 50 శాతం వరకు పెంచాయి. ప్రధానంగా కిలోకు ఎంఏపీ, ఎంకేపీ ఎరువుల ధరలు రూ.60–80, ఫె-ఈడీడీహెచ్ఏ (ఐరన్ చెలేట్) వంటి సూక్ష్మ ఎరువుల ధరలు రూ.220 నుంచి రూ.280కి, జెడ్ఎన్–ఏడీటీఏ అనే జింక్ ఎరువుల ధరలు రూ.130–170 మేర పెరిగాయి. ఏటా పెరుగుతున్న ఎరువుల భారం మోయలేక రైతులు గగ్గోలు పెడుతున్నారు.

పెరిగిన కాంప్లెక్స్ ఎరువుల ధరలు ఇలా.

ఎరువు రకం	2024-25	2025-26
10:26:26	1,450	1,920
20:20:0:13	1,350	1,450
24:24:0	1,800	1,900
14:35:14	1,850	1,950
16:16:0	1,550	1,650
28:28:0.2.18	1,800	1,900
15:15:15:09	1,450	1,650

వినియోగం ఇలా (లక్షల టన్నుల్లో)

సీజన్		
2024-25 సీజన్‌లో..	ఖరీఫ్	15.53
	రబీ	22.59
2025-26 సీజన్‌లో..	ఖరీఫ్	18.41
	రబీ	23.08 (అంచనా)

(యూరియా 9.38 లక్షల టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 9.50 లక్షల టన్నులు, డీఏపీ 2.20 లక్షల టన్నులు, లక్ష టన్నుల చొప్పున ఎంవోపీ, ఎస్ఎస్‌పీ ఎరువులు)

రైతుల ఆందోళన

దాచేపల్లి: యూరియా కోసం గంటల తరబడి పడిగాపులుపడ్డ రైతులకు అవి దక్కకపోవటంతో శనివారం ఆందోళనకు దిగారు. పల్నాడు జిల్లా నడికుడి వ్యవసాయ మార్కెట్ యార్డు వద్దకు యూరియా కోసం రైతులు భారీగా తరలిరావడంతో సిబ్బంది కూపన్లు పంపిణీ చేశారు. ఒక్కో రైతుకు రెండు బస్తాల యూరియాతో పాటు రూ.266 విలువచేసే నానో యూరియా డబ్బా కూడా తీసుకోవాలని సిబ్బంది మెలిక పెట్టారు. నానో యూరియా డబ్బా తీసుకునేందుకు రైతులు అంగీకరించలేదు. దీంతో సిబ్బంది రైతులకు చెప్పాపెట్టకుండా తాళాలు వేసి వెళ్లిపోయారు. రైతులు మండల వ్యవసాయ శాఖాధికారి కంచర్ల వెంకటేష్‌కి జరిగిన విషయాన్ని వివరించారు. ఆయన సిబ్బందితో మాట్లాడి యూరియా బస్తాలు రైతులకు ఇవ్వాలని సూచించినా సిబ్బంది యార్డుకు రాకపోవడంతో రైతులు ఆందోళనకు దిగారు. చివరకు.. ఏఓ సమక్షంలో యూరియా బస్తాలను రైతులకు పంపిణీ చేశారు.

నడికుడి వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద యూరియా కోసం ఆందోళన చేస్తున్న రైతులు

నెల్లూరు జిల్లాలోకి గూడూరు

నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్ డివిజన్

సాక్షి, అమరావతి: ప్రస్తుతం తిరుపతి జిల్లాలో ఉన్న గూడూరు నియోజకవర్గాన్ని తిరిగి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో కలపాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. జిల్లాల పునర్విభజనపై ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో శనివారం మంత్రులు, అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. గతంలో చేసిన ప్రతిపాదనలకు కొన్ని మార్పులు చేయాలని పేర్కొన్నారు. జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజన ప్రాథమిక నోటిఫికేషన్‌పై వచ్చిన సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశించారు. గత నెల 27న కొత్తగా మూడు జిల్లాలు, ఐదు రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు సహా వివిధ మార్పులపై ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేయగా... వాటిపై రాష్ట్రవ్యాప్తంగా 927 అభ్యంతరాలు వచ్చాయని అధికారులు సీఎంకు వివరించారు. కాగా, సమావేశంలో రైల్వే కోడూరును తిరుపతి జిల్లాలో, రాయచోటిని మదనపల్లి జిల్లాలో, రాజంపేట, సిద్ధవటం, ఒంటిమిట్టను కడప జిల్లాలో విలీనం చేయడంపై చర్చ జరిగింది. ప్రజల సూచనలకు అనుగుణంగా దీనిపై తుది నిర్ణయం తీసుకోవాలని సీఎం సూచించారు. విస్తీర్ణంలో పెద్దదైన ఆదోని మండలాన్ని రెండుగా విభజించాలనే అభిప్రాయానికి వచ్చారు. అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి డివిజన్ బదులు అడ్డరోడ్డు జంక్షన్ డివిజన్ ఏర్పాటు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. మునగపాకను అనకాపల్లి డివిజన్‌లో, అచ్యుతాపురంను అడ్డరోడ్డు జంక్షన్ డివిజన్‌లో చేర్చాలని నిర్ణయించారు. రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటుకానున్న పోలవరం జిల్లాను ప్రతిపాదించిన విధంగా మనుగడలోకి తీసుకురానున్నారు.

మరికొన్ని మార్పులు ఇలా..

శ్రీకాకుళం జిల్లాలోని నందిగం మండలాన్ని పలాస డివిజన్ నుంచి టెక్కలి డివిజన్‌కు, అనకాపల్లి జిల్లాలోని చీడికాడ మండలాన్ని నర్సీపట్నం డివిజన్ నుంచి అనకాపల్లి డివిజన్‌కు, కాకినాడ జిల్లాలోని సామర్లకోట మండలాన్ని కాకినాడ డివిజన్ నుంచి పెద్దాపురం డివిజన్‌కు, అద్దంకి డివిజన్‌లోని అద్దంకి, బల్లికురవ, సంతమాగులూరు, జె. పంగులూరు, కొరిశపాడు మండలాలను ప్రకాశం జిల్లాలోకి మార్పు.

- కనిగిరి రెవెన్యూ డివిజన్‌లోని మర్రిపూడి, పొన్నలూరు మండలాలను కందుకూరు రెవెన్యూ డివిజన్‌లోకి చేర్చి ప్రకాశం జిల్లాలో విలీనం చేయాలి.
- కందుకూరు డివిజన్‌లోని ఐదు మండలాలను ప్రకాశం జిల్లాకు మార్చాలి. కందుకూరు డివిజన్‌లోని మిగిలిన వరికుంటపాడు, కొండాపురం మండలాలను కావలి డివిజన్‌లో చేర్చాలి.
- చిత్తూరు జిల్లా పలమనేరు డివిజన్‌లోని బంగారుపాళ్యం మండలాన్ని చిత్తూరుకు, చౌడేపల్లి, పుంగనూరును మదనపల్లి రెవెన్యూ డివిజన్‌కు మార్చాలి. సదుం, సోమలను మదనపల్లి జిల్లాలోని పీలేరు రెవెన్యూ డివిజన్‌లో చేర్చాలి.
- శ్రీ సత్యసాయి జిల్లాలో కొత్తగా మడకశిర రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి. కదిరి డివిజన్‌లోని ఆమదగురు మండలం పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లో విలీనం. పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లోని గోరంట్ల పెనుకొండ డివిజన్‌లో చేర్పు. ఈ మార్పుచేర్పులతో ఈ నెల 31న తుది నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు.

జగన్‌ను తిట్టడానికే అనిత పదవిలో ఉన్నారా?

- టీడీపీ నేతల అరాచకాలను అడ్డుకోండి
- హోంమంత్రిగా అది మీ బాధ్యత
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ధ్వజం

సాక్షి,అమరావతి: మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిట్టడానికే వంగలపూడి అనిత పదవిలో ఉన్నట్టున్నారని, ఆమె ముందు టీడీపీ నేతల అరాచకాలను అడ్డుకోవాలని, అది హోంమంత్రిగా ఆమె బాధ్యతని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి విమర్శించారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం కళ్యాణి మీడియాతో మాట్లాడారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులు ఘనంగా చేసుకుంటే చూసి టీడీపీ నేతలు ఓర్వలేకపోతున్నారని, అందుకే జీవహింస అంటూ నానా యాగీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. హోంమంత్రి అనిత రాష్ట్రంలో శాంతిభద్రతలను గాలికొదిలేశారని మండిపడ్డారు. టీడీపీ సోషల్ మీడియా సైకోలా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. మహిళను వేధించిన మంత్రి సంధ్యారాణి పీఏ సతీష్‌ని ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు.

పోలీసు వ్యవస్థను దిగజార్చారు..

'చేతిలో అధికారం ఉందని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఇష్టానుసారంగా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపైన, నాయకులపైన అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. ప్రతిదీ మేము గుర్తు పెట్టుకుంటాం. అధికారంలోకి రాగానే రిటర్న్ గిఫ్టులు ఇస్తాం. హోంమంత్రి అనిత అసమర్థ మంత్రి. పోలీసు వ్యవస్థను దేశంలోనే 36వ స్థానానికి తీసుకెళ్లారు.' అని వరుదు కల్యాణి విమర్శించారు. చంద్రబాబు పాలనలో అన్నివర్గాలూ సతమతమవుతున్నాయని ధ్వజమెత్తారు. మతం, కులం పేరుతో విభజన రాజకీయాలు చేయాలనుకునే రాజకీయ నాయకుడు చంద్రబాబు అని విమర్శించారు.

ప్రతిపక్ష నేతపై ఈనాడు విషపు రాతలు

- రాజకీయ పార్టీగా మారిన ఈనాడును బహిష్కరిస్తున్నాం
- అబద్ధాలనే అచ్చోస్తున్న ఆ పత్రికను బహిష్కరించాలని ప్రజలందరికీ మరోసారి పిలుపునిస్తున్నాం
- ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుంటున్నందుకే అక్కసు
- చంద్రబాబు, బాలకృష్ణ పుట్టిన రోజులకు ఇచ్చిన బలుల సంగతేంటి?
- వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్‌బాబు

సాక్షి, అమరావతి: పచ్చ పత్రిక, విష పత్రిక అయిన ఈనాడు ఈరోజు నిస్సిగ్గుగా ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌పై విషం కక్కుతూ దారుణంగా ఎడిటోరియల్ రాసిందని.. ఆ పత్రికను ప్రజలంతా బహిష్కరించాలని వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్‌బాబు పిలుపునిచ్చారు. ఒక్క మాటలో చెప్పాలంటే, ఈనాడు జర్నలిజం విలువలను పూర్తిగా వదిలేసి, ఒక రాజకీయ పార్టీగా మారిందని.. అందుకే ఆ పత్రికను బహిష్కరించాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నామని ఆయన చెప్పారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే..

ఈనాడు స్వయంగా ఓ రాజకీయ పక్షంగా మారిపోయింది. అది చంద్రబాబునాయుడు జేబు సంస్థ. ఆయన మేలు కోసం పాతాళ స్థాయికి దిగజారి, జర్నలిజం విలువలకు పూర్తిగా పాతరేసి, నిస్సిగ్గుగా, నిర్లజ్జగా పచ్చి అబద్ధాలు రాస్తూ, చంద్రబాబును రోజూ జాకీలతో పైకి లేపడం, మరోవైపు జగన్‌పై విషం చిమ్మడం.. ఇదే పనిగా పెట్టుకుంది. అంత దారుణంగా రాస్తున్నందుకే మేం ఆ పచ్చ పత్రికను ఏనాడో బహిష్కరించాం. అయినా వాస్తవాలన్నీ దాచిపెట్టి, కేవలం అబద్ధాలు మాత్రమే రాస్తూ, కేవలం చంద్రబాబు పబ్లిసిటీ కోసమే పనిచేస్తున్న ఈనాడును బహిష్కరించాలని ప్రజలందరికీ మరోసారి పిలుపునిస్తున్నాం. ఎందుకంటే.. ఆ పత్రిక చదివితే, ప్రతి విషయంలోనూ మనం తప్పుదోవ పట్టినట్లే.

'కోటి సంతకాల'పై అక్కసుతోనే..

నిరుపేద విద్యార్థులకు కూడా వైద్య విద్యను చేరువ చేస్తూ, పేదలకు కూడా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలందించే మెడికల్ కాలేజీలను చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటుపరం చేస్తుంటే, దాన్ని వైఎస్ జగన్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీనికి మద్దతుగా కోటి మందికి పైగా సంతకాలు చేశారు. దీన్ని జీర్ణించుకోలేకే ఆ విషపత్రిక నిస్సిగ్గుగా జగన్‌ను నిందిస్తూ దారుణంగా ఎడిటోరియల్ రాసింది. ఎవరికీ లేనంత ప్రజాబలం వైఎస్ జగన్ సొంతం. ఆయన పుట్టిన రోజున తమ అభిమానాన్ని చాటిచెప్పడానికి ఆయన అభిమానులు ఎంచుకునే మార్గాల్లో రక్తాభిషేకం ఒకటి. దాన్ని చంద్రబాబు తప్పుపట్టారు. కానీ, చంద్రబాబు, బాలకృష్ణ పుట్టిరోజున వారి అభిమానులు ఇచ్చిన బలుల సంగతి ఏంటి మరి? (చంద్రబాబు, బాలకృష్ణ పుట్టినరోజుల సందర్భంగా రాష్ట్రంలో చేసిన రక్తతర్పణాల వీడియోలు ప్రదర్శించారు). మేం ఏనాడూ ఈ చర్యల్ని ఉన్మాదం కింద మాట్లాడలేదు. రక్తతర్పణాలపై చంద్రబాబు వ్యాఖ్యలను ఖండిస్తున్నాం.

చంద్రబాబువి విభజన రాజకీయాలు..

క్రిస్మస్ సందర్భంగా గతంలో జగన్ పాస్టర్లందరికీ ఆర్థిక సహాయం చేశారు. దాన్ని అప్పట్లో చంద్రబాబు తప్పుబట్టారు. ఇవాళ పరమత సహనం పాటించాల్సిన సీఎం చంద్రబాబు క్రైస్తవుల్ని అవమానించేలా కార్యక్రమాలు జరిపించారు. మతం పేరుతో, కులం పేరుతో విభజన రాజకీయాలు చేయాలనుకునే నాయకుడు చంద్రబాబు. అలాంటి వ్యక్తికి మా నాయకుడి గురించి మాట్లాడే హక్కులేదు. అంబేడ్కర్ రాజ్యాంగాన్ని అమలుచేసిన వ్యక్తి జగన్. కానీ, ఇవాళ రెడ్‌బుక్ రాజ్యాంగం తెచ్చిన ఘనులు మీరు. మీకు ఒంటరిగా పోటీచేసే దమ్ము లేదు. ఎప్పుడైనా ఎవరూ లేకుండా ఎన్నికల్లో పోటీచేసిన చరిత్ర ఉందా?

దివాలా అంచున రాష్ట్రం

- అప్పులతో చంద్రబాబు, లోకేశ్, పవన్ జల్సాలు
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్

సాక్షి, అమరావతి: లెక్కాపత్రం లేకుండా ఏడాదిన్నరలోనే రూ.2.80 లక్షల కోట్ల అప్పులుచేసి ఏపీని సీఎం చంద్రబాబునాయుడు దివాలా అంచున నిలబెట్టారని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ మండిపడ్డారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క సంక్షేమ పథకం అమలుచేయకపోయినా, రాష్ట్రంలో అభివృద్ధి ఆనవాళ్లు ఎక్కడా కనిపించకపోయినా అప్పులు మాత్రం రూ.2.80 లక్షల కోట్లకు చేరుకున్నాయన్నారు. చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న అప్పులన్నీ ఎలా ఖర్చు చేస్తున్నారో చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. చంద్రబాబు అప్పుల ద్వారా తెస్తున్న డబ్బంతా ఆయన బినామీల జేబుల్లోకే చేరుతోందని, అలాగే ఆ డబ్బుతో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, లోకేశ్ ప్రత్యేక విమానాల్లో తిరుగుతూ జల్సా చేస్తున్నారని ఆరోపించారు. ఇలా ఒకొక్కరు 70 సార్లకు పైగా హైదరాబాద్‌కి ప్రత్యేక విమానాల్లో తిరుగుతూ తెచ్చిన అప్పులతో జల్సాలు చేస్తున్నారన్నారు.

జగన్ సృష్టించిన సంపదను దోచుకుంటున్నారు..

మాజీ సీఎం వైఎస్ జగన్ తన ఐదేళ్ల పాలనలో రెండేళ్లు కరోనా సంక్షోభాన్ని ఎదుర్కొని కూడా కేవలం రూ.3.72 లక్షల కోట్లు అప్పులుచేశారని, అందులోనూ రూ.2.73 లక్షల కోట్లు డీబీటీ ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశారని పుత్తా శివశంకర్ గుర్తుచేశారు. వైఎస్ జగన్ సృష్టించిన సంపదను టీడీపీ కూటమి నాయకులు దోచుకుతింటున్నారని ఆయన మండిపడ్డారు. దోచుకోవడం తప్ప చంద్రబాబు సంపద సృష్టించింది ఏమీలేదని శివశంకర్ ఎద్దేవా చేశారు.

దుర్గ గుడికి కరెంట్ కట్

మూడున్నర గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేత

దేవదాయ, విద్యుత్ శాఖల మధ్య బకాయిల వివాదం

ఇంద్రకీలాద్రి (విజయవాడపశ్చిమ): సాక్షాత్తు బెజవాడ కనక దుర్గమ్మ ఆలయానికి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. విద్యుత్ బకాయిల విషయంలో నెలకొన్న సమస్య పరిష్కారంలో దేవాలయ–విద్యుత్ శాఖ (ఏపీసీపీడీసీఎల్) అధికారుల మధ్య సమన్వయలోపం, నిర్లక్ష్యం ఇందుకు కారణం. రాష్ట్రంలోని అతి పెద్ద దేవస్థానాల్లో రెండో స్థానంలో ఉన్న శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ఇటువంటి పరిస్థితి నెలకొనడంపై భక్తుల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ఉదయం 11 గంటల సమయంలో దేవస్థానం 11 కేవీ సబ్ స్టేషన్‌కు సరఫరాను విద్యుత్ శాఖ నిలిపివేసింది. అయితే దేవస్థానం సిబ్బంది సాధారణ పవర్ కట్‌గా భావించి మహా మండపం గ్రౌండ్‌ఫ్లోర్‌లోని జనరేటర్లను ఆన్ చేసి, అన్ని కీలక విభాగాలకు విద్యుత్ సరఫరా కావడానికి తగిన చర్యలు తీసుకున్నారు. అయితే కొద్ది సమయం తర్వాత సోషల్ మీడియాలో, న్యూస్ చానల్స్‌లో దుర్గగుడికి విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు వార్తలు రావడంతో ఆలయ ఎలక్ట్రికల్ విభాగం సిబ్బంది అప్రమత్తమయ్యారు. దీంతో ఈ విషయాన్ని ఆలయ అధికారులు విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చిన తరువాత దాదాపు మధ్యాహ్నం 2.30 గంటలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరిగింది.

రెండు నెలల్లో రెండోసారి..

ఈ వివాదం ఇప్పటిది కాదని దుర్గగుడి అధికారులు పేర్కొంటున్నారు. అక్టోబర్‌లో దసరా ఉత్సవాల అనంతరం దేవస్థానానికి చెందిన పది సర్వీసులకు విద్యుత్ సరఫరాను ఆ శాఖ నిలిపివేసింది. దీంతో ఆలయ అధికారులు విద్యుత్ శాఖ అధికారులతో చర్చలు జరిపారు. అనంతరం విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరిగింది.

వివాదం ఇదీ..

పాతపాడులో శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి ఉన్న పొలాల్లో సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్లాంట్ ద్వారా నిత్యం 15 నుంచి 24 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. ఈ విద్యుత్‌ను నేరుగా ఆలయానికి తీసుకొచ్చే అవకాశం లేకపోవడంతో విద్యుత్ సంస్థకు అందిస్తున్నారు. ఇందుకు గాను విద్యుత్ సంస్థ దేవస్థానానికి చెందిన 10 సర్వీసులకు ఉచితంగా కరెంట్ సరఫరా చేస్తోంది. అయితే ఇంకా దేవస్థానం రూ.3.08 కోట్ల బకాయిలు ఉన్నట్లు విద్యుత్ శాఖ పేర్కొంటూ దేవస్థానానికి పలు మార్లు నోటీసులు జారీ చేసింది. అయితే ఇటీవల దేవస్థానానికి విచ్చేసిన ఏపీసీపీడీసీఎల్ చైర్మన్‌కు ఆలయ అధికారులు ఈ బకాయిల విషయం, విద్యుత్ ఉత్పత్తి, వినియోగంలో వ్యత్యాసం గురించి వివరించి సమస్యను పరిష్కరించాలని కోరారు. నెట్ మీటరింగ్, సాంకేతిక పరమైన అంశాలతో సమస్య వస్తోందని విద్యుత్ శాఖ అధికారులు సైతం చైర్మన్‌కు వివరించారు. నిజానికి ఈ వ్యవహారంలో విద్యుత్ శాఖే దేవస్థానానికి ఇంకా డబ్బులు చెల్లించాల్సి ఉందని అధికారులు పేర్కొనడం గమనార్హం.

ఏ పుట్టలో ఏ పాము ఉందో...అన్నట్లు మహిళల భద్రతకు సంబంధించి ఎక్కడ ఏ ముప్పు పొంచి ఉంటుందో తెలియదు.
ఏ ప్రయాణంలో ఏ ప్రమాదం పొంచి ఉందో తెలియదు.
ఈ నేపథ్యంలో ఉమెన్ సేఫ్టీ యాప్స్‌కు ప్రాధాన్యత పెరిగింది.
రకరకాల మార్గాల ద్వారా మహిళలు ప్రమాదాల బారిన పడకుండా, ప్రమాదాల నుంచి రక్షించడానికి ఈ యాప్‌లు ఉపయోగపడుతున్నాయి.
2025 సంవత్సరం ట్రెండింగ్ ఉమెన్ సేఫ్టీ యాప్స్ గురించి...

మై సేఫ్టీపిన్

క్రౌడ్ సోర్స్ డేటాను ఉపయోగించి వివిధ ప్రాంతాలకు సంబంధించి భద్రతా స్కోర్‌లను అందిస్తుంది... మై సేఫ్టీపిన్ యాప్. సురక్షితమైన మార్గాలను సూచిస్తుంది. ఆపద సమయంలో పోలీసులు రంగంలోకి దిగేలా చేస్తుంది. షెల్టర్ గురించి చెబుతుంది. నగరాలను నావిగేట్ చేయడంలో సహాయపడడానికి లైవ్ ట్రాకింగ్‌ను అనుమతిస్తుంది. సేఫ్టీ స్కోర్, సేఫెస్ట్ రూట్, క్విక్ ఆడిట్, సపోర్ట్ నెట్‌వర్క్, లైవ్ ట్రాకింగ్, ఎమర్జెన్సీ కాంటాక్ట్స్‌లాంటి కీలకమైన ఫీచర్‌లు 'మై సేఫ్టీపిన్' యాప్‌లో ఉన్నాయి.

నూన్ లైట్

నూన్‌లైట్ అనేది మహిళలకు సంబంధించిన పర్సనల్ సేఫ్టీ యాప్. 24/7 అత్యవసర పర్యవేక్షణను అందిస్తుంది. బటన్‌ను ప్రెస్ చేయడం ద్వారా మనం ఉన్న స్థల వివరాలను పోలీసు, అంబులెన్స్ సిబ్బంది, వైద్యసిబ్బందికి పంపించి సర్టిఫైడ్ ఆపరేటర్‌లను మనకు కనెక్ట్ చేస్తుంది.

ఎలా పనిచేస్తుందంటే... 'సురక్షితంగా లేను' అని భావించినప్పుడు అసిస్టెన్స్ బటన్‌ను నొక్కాలి. సర్టిఫైడ్ ఆపరేటర్లు మనకు టెక్ట్స్ లేదా ఫోన్ కాల్ చేస్తారు. మనం ఉన్న లొకేషన్‌కి సంబంధించిన సమాచారాన్ని సమీపంలోని 911 కేంద్రానికి పంపుతారు. అలర్ట్, లొకేషన్ షేరింగ్, పీస్ ఆఫ్ మైండ్‌లాంటి కీలక ఫీచర్లు 'నూన్‌లైట్'లో ఉన్నాయి.

● ముగ్గు | ముచ్చట

జి. అంజలీదేవి
మధురానగర్
పాలమూరు జిల్లా

21 చుక్కలు
1 వచ్చేవరకు, సరిచుక్క



కె. మల్లేశ్వరి
తాడిపత్రి
అనంతపురం
జిల్లా

21 చుక్కలు
11 వచ్చేవరకు
(సందుచుక్క)

● రివైండ్ | 2025-ట్రెండింగ్ ఉమెన్ సేఫ్టీ యాప్స్

యాపద్బాంధవులు

112 ఇండియా యాప్

మహిళల భద్రతను దృష్టిలో పెట్టుకొని భారత ప్రభుత్వం ఆవిష్కరించిన యాప్...112 ఇండియా. ఇది కస్టమర్లను ఒకే నంబర్ (112) ద్వారా పోలీసు, అగ్నిమాపక, అంబులెన్స్ సిబ్బందికి అనుసంధానించి వారి సేవలు అందుబాటులోకి వచ్చేలా చేస్తుంది. కంట్రోల్ రూమ్ లేదా సమీపంలోని వాలంటీర్‌లకు ఇబ్బందుల్లో ఉన్న మహిళ లొకేషన్ పంపుతుంది. తక్షణ సహాయం కోసం ఇందులో 'షౌట్ ఫీచర్' ఉంది. అత్యవసర సమయాల్లో 'షౌట్' సమీపంలోని రిజిస్టర్డ్ వాలంటీర్‌లను అప్రమత్తం చేస్తుంది.

యూ ఆర్ సేఫ్

హ్యాండ్స్-ఫ్రీ ఎమర్జెన్సీ అలర్ట్స్‌కు ఉపయోగపడే పర్సనల్ సేఫ్టీ యాప్... యూఆర్ సేఫ్. ఇందులోని కీ ఫీచర్లు... హ్యాండ్స్-ఫ్రీ ఎస్‌వోఎస్: సింగిల్ ట్యాప్ లేదా వాయిస్ కమాండ్‌తో అలర్ట్స్‌ను యాక్టివేట్ చేస్తుంది. లైవ్ ట్రాకింగ్ అండ్ స్ట్రీమింగ్: అత్యవసర సమయాల్లో మహిళ లొకేషన్‌ను ఆడియో, వీడియో స్ట్రీమింగ్‌తో సేఫ్టీ స్క్వాడ్ (మన సన్నిహిత బృందం)కి షేర్ చేస్తుంది.

ఫాలోమీ: ప్రయాణాలలో మన లొకేషన్‌ను లేదా ఇటీఏను మన సన్నిహితులకు షేర్ చేస్తుంది. సేఫ్టీచెక్స్: లొకేషన్ బేస్డ్ సేఫ్టీ ట్రిగ్గర్స్‌తో మన భద్రతను పర్యవేక్షిస్తుంది. క్రాష్ అండ్ ఫాల్ డిటెక్షన్: ప్రమాదాలకు గురైనప్పుడు అలర్ట్స్ పంపుతుంది.

విత్ యూ

'ఐయామ్ ఇన్ డేంజర్'లాంటి మెసేజ్‌ల ద్వారా మన భద్రతకు రక్షణగా నిలిచే యాప్... 'విత్‌యు'. ఆపదలో ఉన్న వ్యక్తి స్పందించే వరకు ఈ మెసేజ్ పదేపదే రిపీట్ అవుతుంది. గూగుల్ మ్యాప్స్ ద్వారా యూజర్స్ మాటిమాటికీ ట్రాక్ చేస్తుంది. ఫోన్ పవర్ బటన్‌ను డబుల్ క్లిక్ చేయడం ద్వారా 'విత్‌యు' యాక్టివేట్ అవుతుంది. 'ఐయామ్ ఇన్ డేంజర్', 'ఐ నీడ్ హెల్ప్' 'ప్లీజ్ ఫాలో మై లొకేషన్'లాంటి మెసేజ్‌లను ఎమర్జెన్సీ కాంటాక్ట్స్‌కు పంపుతుంది.

షేక్ 2 సేఫ్టీ

మహిళా భద్రతకు సంబంధించిన ఆండ్రాయిడ్ యాప్... 'షేక్ 2 సేఫ్టీ'. ఫోన్‌ను షేక్ చేయడం ద్వారా లేదా పవర్‌బటన్‌ను నాలుగుసార్లు నొక్కడం ద్వారా హెచ్చరికలను(ఎస్‌ఎంఎస్/కాల్) పంపుతుంది. ఆఫ్‌లైన్, లాక్డ్ స్క్రీన్‌లోనూ పనిచేస్తుంది. యాప్ సెట్టింగ్స్‌లో ఎమర్జెన్సీ కాంటాక్ట్స్‌ను యాడ్ చేయాలి. ఎమర్జెన్సీ సమయాలలో ఎస్‌వోఎస్ మెసేజ్‌లకు సంబంధించి సైరన్ బట్ యాడ్ చేయవచ్చు.

సర్కిల్ ఆఫ్ 6

మహిళల భద్రతకు సంబంధించిన 'సర్కిల్ ఆఫ్ 6' యాప్‌ను కాలేజీ విద్యార్థులు ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఆరుగురు నమ్మకమైన స్నేహితులతో మన భద్రతకు సంబంధించిన నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తుంది సర్కిల్ ఆఫ్ 6. ఆపదలో ఉన్నప్పుడు,అత్యవసర సమయాల్లో మనం ఉన్న లొకేషన్ వివరాల ప్రీ-ప్రోగ్రామ్డ్ ఎస్‌ఎంఎస్‌ను మన సర్కిల్‌కు పంపిస్తుంది. హాట్‌లైన్‌కు వేగంగా యాక్సెస్ అయ్యేలా చేస్తుంది. సింపుల్ ఇంటర్‌ఫేస్, జీపీఎస్‌ని ఉపయోగించి 'సర్కిల్' ద్వారా మన భద్రతను పర్యవేక్షిస్తుంది. స్పీడ్ అండ్ సింప్లిసిటీతో ప్రైవసీ ప్రధానంగా, కమ్యూనిటీ ఫోకస్డ్‌గా రూపొందించిన ఫీచర్‌లు ఇందులో ఉన్నాయి.



వరల్డ్ ఎమర్జెన్సీ అసోషియేషన్... టాప్ 10 ఉమెన్ సేఫ్టీ యాప్స్

ఢిల్లీ పోలీసులు 'హిమ్మత్ ప్లస్' అనే ఉమెన్ సేఫ్టీ యాప్‌ను రూపొందించారు. ఫ్యామిలీ సేఫ్టీ కోసం రూపొందించిన పాపులర్ లొకేషన్-షేరింగ్ యాప్...లైఫ్ 360. లైవ్ లొకేషన్ షేరింగ్, ఎస్‌వోఎస్ అలర్ట్స్. ప్లేస్ అలార్ట్స్, రైడ్-షేర్ సేఫ్టీ, ఫ్యామిలీసేఫ్టీలాంటి కీ సేఫ్టీ ఫీచర్‌లు ఇందులో ఉన్నాయి. మహిళల భద్రతకు సంబంధించి 'ది వరల్డ్ ఎమర్జెన్సీ అసోసియేషన్' ప్రకటించిన టాప్ 10 సేఫ్టీ యాప్‌లలో...మై సేఫ్‌పిన్, నూన్‌లైట్, లైఫ్ 360, యూఆర్‌సేఫ్ యాప్‌లతో పాటు మై ఎస్‌వోఎస్ ఫ్యామిలీ, ఎమర్జెన్సీ యాప్ ఆగ్రా, అమెరికాలో పాపులర్ అయిన సిటిజన్, ఐయామ్ సేఫ్. గూగుల్ పర్సనల్ సేఫ్టీ, సేఫ్టీ యాప్‌లు ఉన్నాయి.

అక్కలాంటి... అమ్మలాంటి యాప్

ముంబైలోని ధారావి మహిళలకు స్వచ్ఛంద సంస్థ 'స్నేహాస్ లిటిల్‌సిస్టర్' వారి యాప్ అక్కలా, అమ్మలా ధైర్యాన్ని ఇస్తోంది. ఆపదలో, కష్టాల్లో ఉన్న మహిళలు సహాయం కోసం ఎక్కడికో వెళ్లకుండ 'స్నేహాస్ లిటిల్ సిస్టర్ యాప్'ను ఆశ్రయిస్తున్నారు. ఈ యాప్ వారికి తగిన భద్రతను, భరోసాను ఇస్తుంది. 'సేహెల్ప్' అనే యాప్ ద్వారా ఇటీవల ఢిల్లీ పోలీసులు కిడ్నాప్‌కు గురైన ఆరుగురు మహిళలను రక్షించారు...ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. 'ఒకప్పుడు ఒంటరిగా బయటికి వెళ్లాలంటే భయంగా ఉండేది. ఉమెన్ సేఫ్టీ యాప్‌ల వల్ల ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. ఈ యాప్‌లు ధైర్యాన్ని, రక్షణను ఇస్తున్నాయి' అంటుంది చెన్నైకి చెందిన 24 సంవత్సరాల రవళి.

కొల్హాపూర్ టు హిందుస్థాన్ యూనిలీవర్

ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన లగ్జరీ హౌజ్‌కు నాయకత్వం వహించడం అనేది అంత సులువైన విషయమేమీ కాదు. ఆ ఘనత సాధించి సత్తా చాటిన మహిళ...లీనా నాయర్. కొల్హాపూర్ నుండి లగ్జరీ హౌజ్ 'చానల్' నాయకత్వ బాధ్యతల వరకు లీనా నాయర్ ప్రయాణం స్ఫూర్తిదాయకమైనది. ఇంజినీర్ నుండి హెచ్‌ఆర్ ప్రొఫెషనల్‌గా మారింది. హిందుస్థాన్ యూనిలీవర్‌లో ఎన్నో అడ్డంకులు బద్దలు కొట్టి ఆ ప్రసిద్ధ సంస్థలో మొదటి మహిళా చీఫ్ హ్యూమన్ రిసోర్స్ ఆఫీసర్ అయింది. 'ఛానల్' గ్లోబల్ సీఈవోగా లీనా నాయర్ 36,000 మంది ఉద్యోగులకు మార్గనిర్దేశం చేస్తోంది. తన ప్రతిభాపాటవాలకు గుర్తింపుగా ఈ సంవత్సరం కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్(సిబిఇ) అవార్డ్ అందుకుంది.

కోట్లాది హృదయాలను గెలిచిన... హార్ట్ ల్యాంప్

తన కథల సంకలనం 'హార్ట్ ల్యాంప్'తో ఈ సంవత్సరానికి ఇంటర్నేషనల్ బుకర్ ప్రైజ్ గెలుచుకుంది బాను ముస్తాక్. ప్రతిష్ఠాత్మకమైన బుకర్ ప్రైజ్ గెలుచుకున్న తొలి కన్నడ రచయిత్రిగా చరిత్ర సృష్టించింది. 1990-2023 మధ్య ముస్తాక్ రాసిన ఈ కథలు దక్షిణ భారత ముస్లింల కష్టాలను హృద్యంగా ఆవిష్కరిస్తాయి. 'ప్రాంతీయ కథలకు విశ్వజనీనత ఉంటుంది' అనే ముస్తాక్ నమ్మకాన్ని 'హార్ట్ ల్యాంప్' నిజం చేసింది.ముస్తాక్ తండ్రి ప్రభుత్వ ఉద్యోగి. ఎనిమిదేళ్ల వయసులో ఆమెను ఒక కాన్వెంట్ స్కూల్‌లో చేర్పించాడు. అక్కడ బోధనా మాధ్యమం రాష్ట్ర అధికార భాష అయిన కన్నడ. కన్నడ భాషలో అనర్గళంగా మాట్లాడడానికి ముస్తాక్ చాలా కష్టపడింది. ఆ అపరిచిత భాషనే తన సాహిత్య వ్యక్తీకరణగా చేసుకుంది.

వైద్యరంగంలో ఏడాదికేడాదీ చాలా అభివృద్ధులను నమోదు చేస్తోంది. కొత్త కొత్త సాంకేతిక పరిణామాలను, సరికొత్త చికిత్స ప్రక్రియలను రూపొందించుకుంటోంది. కొన్ని పరిణామాలైతే మొత్తం హెల్త్ కేర్ రంగాన్ని విప్లవాత్మకంగా మార్చేస్తున్నాయి. ఉదాహరణకు ఒక జబ్బుకు అందరికీ ఒకే రకరమైన స్టాండర్డ్ చికిత్స నుంచి... మెల్లగా ఆయా వ్యక్తుల తాలూకు జన్యుస్వభావాలను బట్టి వ్యక్తిగతమైన (పర్సనలైజ్‌డ్) చికిత్స వరకు ఇలా రకరకాల మార్పులను నమోదు చేసుకుంటోంది. కొద్దిరోజుల్లోనే 2025 వెళ్లిపోయి... మనమంతా 2026లోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఈ ఏడాది హెల్త్ కేర్ రంగంలో నమోదైన కొన్ని మార్పులను పరిశీలిద్దాం...

● ఈ ఏడాది | హెల్త్ కేర్‌లో రంగంలోని ట్రెండ్స్ ఇవి..!

పర్సనల్ కేర్

డాక్టర్ ఎం.ఎస్.ఎస్. ముఖర్జీ
సీనియర్ కార్డియాలజిస్ట్

అత్యంత నిశితమైన వైద్య చికిత్సలు (ప్రెసిషన్ మెడిసిన్)...

ఒక జబ్బుకు అందరికీ టోకుగా ఒకేలాంటి చికిత్స అందించడానికి బదులుగా ఆయా వ్యక్తి భౌతిక, మానసిక, జన్యుపరమైన స్వరూప స్వభావాలను బట్టి అతడికి మాత్రమే ఉద్దేశించిన చికిత్స అందించడాన్ని పర్సనలైజ్‌డ్ మెడిసిన్‌గా చెప్పవచ్చు. అది ఆ వ్యక్తి జబ్బును బట్టి, దాని తీవ్రతను బట్టి అలాగే అతడి జెనెటిక్స్, అతడుండే వాతావరణం (ఎన్విరాన్‌మెంట్), అతడి జీవనశైలి... ఇలా అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుని ఆ వ్యక్తికే పూర్తిగా సరిపడేలా చికిత్స అందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీన్నే అత్యంత నిశితమైన వైద్య చికిత్స అంటూ ద రాయల్ సొసైటీ ఆఫ్ థాయిల్యాండ్ పేర్కొంటోంది. ఈ రంగంలో ఈ ఏడాది గణనీయమైన పురోగతి చోటుచేసుకుంది.

టెలీహెల్త్...

నిజానికి టెలీహెల్త్ అనే కాన్సెప్ట్ ఎప్పటి నుంచో ఉన్నదే. అయితే మునుపు దీని పరిధి చాలా తక్కువ. ఉదాహరణకు హైదరాబాద్‌లో అత్యంత నిపుణులైన, అనుభవజ్ఞులైన వైద్యులు ఉండవచ్చు. కానీ ఎక్కడో అనంతపురం జిల్లాలోని మారుమూల ప్రాంతంలోని ఓ పల్లెలో ఒక తీవ్రమైన జబ్బు ఉన్న వ్యక్తికి అతడి సేవలు అవసరం. కేవలం టెలీహెల్త్ అనే కాన్సెప్ట్‌లో మునుపు కేవలం బాధితులను టీవీ ద్వారా / తమ మొబైల్ ఫోన్ల ద్వారా లేదా పర్సనల్ కంప్యూటర్లకు అమర్చిన కెమెరాల ద్వారా చూడటం, వ్యాధి నిర్ధారణ, వైద్య చికిత్సకు అవసరమైన మందులను సూచించడం మాత్రమే జరిగేది. కోవిడ్-19 నేపథ్యంలో నేరుగా బాధితులను తాకడానికీ / లేదా వాళ్లను తరలించడానికి వీల్లేని పరిస్థితుల్లో ఈ తరహా టెలీమెడిసిన్ చికిత్సలు ఊపందుకున్నాయి. అటు తర్వాత ఇలా రిమోట్‌గా ఉన్నవారికి సర్జరీలు చేయాల్సి వచ్చినప్పుడు... పెద్ద పెద్ద నగరాల్లోని నిపుణులైన సర్జన్‌లు ఎక్కడో సుదూరంగా ఉన్న చిన్న పట్టణాల్లోని పేషెంట్లకు ప్రయోగాత్మకంగా నిర్వహించిన సర్జరీలు విజయవంతంగా చేయడం సాధ్యమైంది. అందునా ఇటీవల భారతదేశంలో రోబోటిక్ సర్జరీ సహాయాలతో ఇలాంటి సర్జరీలు చేయడం మొదలైంది. ఇదెంత వరప్రదయని అంటే... ఏవైనా కారణాల వల్ల ఒక చిన్న పట్టణంలోకి పేషెంట్‌ను సుదూరంలోని పెద్ద నగరానికి తరలించడానికి వీల్లేని పరిస్థితుల్లో నగరాల్లోని అత్యంత నిపుణులైన డాక్టర్లూ తమ శస్త్రచికిత్స నైపుణ్యాలను అంతదూరంలోని పేషెంట్లకు అందజేయడానికి ఇప్పుడు వీలవుతోంది.

ఉంగరాల్లాంటి ఉపకరణాలతో స్వీయ పరిశీలన...

స్మార్ట్ వాచీల సహాయంతో తమ గుండె స్పందనలూ, రక్తపోటూ, ఎంతసేపు నిద్రపోయామనే సమాచారం, తమ ఆరోగ్య పరిస్థితిని బట్టి ఏ మేరకు నిద్రలోపించిందీ లేదా ఎక్కువ సేపు నిద్రపోయారా అన్న విషయాలూ... ఇలాంటి స్వీయ ఆరోగ్య విషయాలను తెలుసుకునే 'ఫిట్‌నెస్ ట్రాకర్లు' వచ్చాయి. ఈ ఏడాది ఇది మరింత ముందుకు వెళ్లి... చిన్న ఉంగరంలాంటిది తొడగడం ద్వారా తమ రక్తంలోని చక్కెర మోతాదులు మొదలుకొని అనేక విషయాల్లో ఆరోగ్యసమాచారాలు తెలుసుకోవడం ఇప్పుడు సాధ్యపడుతోంది. ఇవి కొంత ఖరీదైనవే అయినప్పటికీ ఆరోగ్యస్పృహ బాగా పెరిగిన ఈ రోజుల్లో ట్రెండీగా ఉన్న ఈ ఉంగరాలను తొడగడం మామూలైంది. ఇవి... ఒకపక్క ఫ్యాషనబుల్‌గా ఉండటంతో పాటు ఇటు ఆరోగ్య సమాచారాలూ తెలుస్తుండటంతో పాటు ఇంచుమించూ బంగారు ఉంగరం ధరతో సమానంగా ఉండటంతో ఇటీవల వీటిని ధరించి తమ ఆరోగ్య సమాచారాన్ని తామే తెలుసుకోవడం, అవసరమైనప్పుడు వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం వంటి సౌకర్యం ఉండటంతో వీటికి ప్రాచుర్యమూ పెరుగుతోంది.

కృత్రిమ మేధ (ఏఐ), మెషిన్ లెర్నింగ్‌తో వ్యాధి నిర్ధారణలు, చికిత్సలు...

ఒక డాక్టర్ తన జీవితకాలంలో ఓ లక్ష కేసులు చూడగలడని అనుకుందాం. అంటే ఒక లక్షమంది పేషెంట్లను చూసిన చరిత్ర / దాఖలాను బట్టి అతడి అనుభవం ఆధారపడి ఉంటుంది. అయితే ఇలాంటి లక్షమంది అనుభవజ్ఞులైన డాక్టర్ల అనుభవాలన్నీ క్రోడీకరించి... ఆ అనుభవ సారాన్ని కృత్రిమమేధస్సుకు ఆపాదిస్తే? అలాగే ఆ అనుభవసారంతో విశ్లేషించాల్సిన విషయాలను ఓ యంత్రానికి (మెషిన్ లెర్నింగ్) నేర్పితే? ఇందువల్ల కోటాను కోట్ల కేసులను చూసిన అనుభవం ఒక యంత్రంలో నిక్షిప్తమై ఉంటుందనీ, దాని వల్ల చాలా సంక్లిష్టమైన కేసులనూ సులువుగా విశ్లేషించగలగడం వల్ల పేషెంట్లకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందంటూ కొన్ని ప్రయోగ ఫలితాలు చెబుతున్నాయి. అయితే దీనికి చాలా పరిమితులు ఉంటాయనీ, కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్ ఎప్పటికీ మానవ మేధస్సు తాలూకు విశ్లేషణలను సాధించలేదనేది చాలా మంది అనుభవజ్ఞులైన డాక్టర్ల మాట. అయినప్పటికీ చాలాకేసుల్లో ఇప్పుడు పేషెంట్ తాలూకు ఆరోగ్య చరిత్ర, రకరకాల రక్తపరీక్షలూ, మెడికల్ ఇమేజింగ్ పరిశీలనల ఆధారంగా రోగుల పరిస్థితిపై ఇప్పుడు ఏఐ, మెషిన్ లెర్నింగ్‌తో విశ్లేషణలు జరిపాక దాన్ని నిపుణులైన డాక్టర్లు తమ అనుభవంతో సరిపోల్చుకుని (కో రిలేట్ చేసుకుని) అత్యంత నిశితంగా వ్యాధి నిర్ధారణ, చికిత్స ప్రక్రియల నిర్ధారణ జరుపుతున్నారు.

హోలిస్టిక్ అండ్ ఇంటిగ్రేటెడ్ హెల్త్ అప్రోచ్...

ఒక వ్యక్తికి గుండె జబ్బు వచ్చిందనుకుందాం. అది కేవలం గుండెకు మాత్రమే పరిమితం కాకపోవచ్చు. ఇటు రక్తప్రసరణ వ్యవస్థలోనూ, అటు ఊపిరితిత్తుల విషయంలోనూ... ఈ రెండే కాకుండా బ్రెయిన్‌కు సరఫరా అయ్యే రక్తం కారణంగా మెదడును ఇలా రకరకాల వ్యవస్థలను ప్రభావితం చేయవచ్చు. అందుకే ఇటీవల వైద్య చికిత్సలు చేస్తున్న వివిధ ఆరోగ్య వ్యవస్థలకు సంబంధించిన నిపుణులు... అంటే కార్డియాలజీ, పల్మొనాలజీ, న్యూరాలజీ... ఇలాంటి నిపుణలంతా సంయుక్తంగా తాము నిర్వహించాల్సిన చికిత్సలను సమన్వయ పరచాల్సి ఉంటుంది. ఇలా వివిధ ఆరోగ్య వ్యవస్థలకే కాకుండా ఇటు శరీరక ఆరోగ్యం, అటు మానసిక ఆరోగ్యం, మరో వైపున ఆధ్యాత్మిక ఆరోగ్యం... ఇలా అన్ని రకాలుగా పూర్తిస్థాయి ఆరోగ్యంగా ఉంటేనే ఓ వ్యక్తి ఆరోగ్యంగా ఉన్నట్లు చెప్పాలనేది డబ్ల్యూహెచ్‌ఓ నిర్వచనం. అందువల్ల ఓ వ్యక్తి తాలూకు పూర్తి ఆరోగ్య పరిస్థితిని నిర్వహితమయ్యేలా చూడటమనే అంశం కూడా ఈ ఏడాది ప్రయత్నాల్లో ఒకటి.

అడ్వాన్స్‌డ్ జీనోమిక్ రీసెర్చ్...

ఒక వ్యక్తి తాలూకు జన్యుపరమైన అనారోగ్యాలకు అతడి జన్యువులు కూడా కారణమవుతాయి. కొందరిలో ఈ జన్యువుల్లో ఏదైనా తేడాలుంటే... చికిత్సకు సాధ్యం కాని సమస్యలూ, పుట్టుకతో వచ్చే అనారోగ్యాలూ (కంజెనిటల్ డిసీజెస్), వైకల్యాలూ రావచ్చు. కొన్ని ఆరోగ్య సమస్యలకు చెడిపోయిన ఓ జన్యువు కారణమైనప్పుడు... నేరుగా ఆ జన్యువుకే చికిత్స అందించడం ద్వారా ఆ వైకల్యాన్ని తప్పించడం / నివారించడమనే అంశంపైన చికిత్స అందించేలా పరిశోధనలు జరుగుతున్నాయి. ముందుగా పేర్కొన్న టోకు చికిత్స కాకుండా... వ్యక్తిగత (పర్సనలైజ్‌డ్) చికిత్సకూ ఈ అడ్వాన్స్‌డ్ జీనోమిక్ చికిత్సలు తోడ్పడతాయి. ఈ రంగంలో చాలా పరిశోధనలు జరుగుతున్నాయి.ఇవి విజయవంతమైతే గతంలో నిర్వహణ (మేనేజ్‌మెంట్) తప్ప చికిత్స లేని చాలా జబ్బులకు విజయవంతమైన పూర్తి చికిత్స అందే అవకాశాలున్నాయి. ఈ ఏడాది ఈ అంశంపై పెద్ద ఎత్తున పరిశోధనలు జరిగాయి. పురోగతి కూడా చాలావరకు కనిపించింది.



నైతికాంశాలు, సదస్సులు...

ఈ ఏడాది చోటు చేసుకున్న విప్లవాత్మకమైన పరిశోధనలూ, వైద్య చికిత్సల్లో, అందులోని పురోగతితో వాస్తవంగా పేషెంట్ ఎలాంటి చికిత్సలు ఎంతవరకు అవసరమో అంతే అందేలా, పేషెంట్ తాలూకు వ్యక్తిగత గోప్యతకు భంగం కలగకుండా... అలాగే అతడు సమాచార లోపానికీ, ఆర్థికంగా దోపిడికి గురికాకుండా చూసే నైతికాంశాలపై అనేక సదస్సులు, సమావేశాలు నిర్వహితమయ్యాయి. ఈ పురోగతి పేషెంట్‌కు భారం కాకుండా చూసేందుకు అవసరమైన చర్యలను ప్రస్తావిస్తూ... ఆ మేరకు తీసుకోవాల్సిన జాగ్రత్తల మీద కూడా నైతికవేత్తలు అనేకానేక ప్రస్తావనలూ, ప్రతిపాదనలూ తీసుకువస్తున్నారు.

స్థూలంగా... ఈ ఏడాది 2025లో వైద్యరంగంలో చోటుచేసుకున్న పురోగతి, ఇంకా ఓ అసిధారావ్రతంలా కొనసాగుతున్న పరిశోధనల , సంక్షిప్త వివరాలివి.

నిర్వహణ: **యాసీన్**

నేడు శ్రీలంకతో భారత మహిళల జట్టు నాలుగో టి20

సొంతగడ్డపై ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొడుతున్న భారత మహిళల క్రికెట్ జట్టు... తిరువనంతపురం వేదికగా ఆదివారం శ్రీలంకతో నాలుగో టి20 ఆడనుంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ నెగ్గి 3–0తో సిరీస్ చేజిక్కించుకున్న హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని టీమిండియా... అదే జోరు కొనసాగిస్తూ నాలుగో మ్యాచ్‌లోనూ నెగ్గాలని భావిస్తోంది. గత మ్యాచ్‌ల్లో భారత్ కట్టుదిట్టమైన బౌలింగ్ ముందు శ్రీలంక స్వల్ప స్కోర్లకే పరిమితమైంది. టాపార్డర్ ఫుల్ ఫామ్‌లో ఉండటంతో... టీమిండియా సునాయాసంగా లక్ష్యాలను ఛేదించింది. స్మృతి మంధాన, షఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్, రిచా ఘోష్, దీప్తి శర్మతో భారత బ్యాటింగ్ పటిష్టంగా ఉంది. బౌలింగ్‌లో ఏపీ అమ్మాయి శ్రీచరణి నిలకడ కొనసాగిస్తుండగా... రేణుక, క్రాంతి, దీప్తి, వైష్ణవి, అమన్‌జ్యోత్ సత్తా చాటుతున్నారు. ఇప్పటికే సిరీస్ దక్కడంతో ఈ మ్యాచ్‌లో రిజర్వ్ బెంచ్ బలాన్ని పరీక్షించే అవకాశం ఉంది.

రాత్రి గం. 7 నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్షప్రసారం

టెస్టుల్లో తడబాటు... పరిమిత ఓవర్లలో పైచేయి...

జగజ్జేతగా మన మహిళలు • 2025లో భారత క్రికెట్ జట్టు ప్రస్థానం

సాక్షి క్రీడా విభాగం

ఇంగ్లండ్‌లో యువ జట్టుతో ఓటమి లేకుండా తిరిగొచ్చామని సంబరం ఒకవైపు, సొంతగడ్డపై పాతికేళ్ల తర్వాత సఫారీలకు సిరీస్ కోల్పోయిన పరాభవం మరోవైపు.... వన్డేల్లో పుష్కర కాలం తర్వాత ఐసీసీ ట్రోఫీ ఆనందాన్ని పంచితే... టి20ల్లో అజేయ ఆటతో ఆసియా కప్ గెలుచుకొని ఈ ఫార్మాట్‌లో మన స్థాయి కనిపించింది. మొత్తంగా 2025లో భారత క్రికెట్ జట్టు మిశ్రమ ఫలితాలు సాధించింది. టెస్టుల్లో ప్రదర్శన కాస్త అసంతృప్తిని మిగల్చగా... పరిమిత ఓవర్ల క్రికెట్‌లో వరుస విజయాలతో ప్రత్యర్థులపై పైచేయి చూపించింది. మరోవైపు పురుషులకు ఏమాత్రం తగ్గని రీతిలో భారత మహిళల క్రికెట్ జట్టు వన్డే వరల్డ్ కప్ టైటిల్ సాధించడం అన్నింటికంటే చిరస్మరణీయ ఘట్టం.

కెప్టెన్ శుబ్‌మన్ గిల్ ముద్ర...

సిడ్నీలో ఆస్ట్రేలియాతో ఐదో టెస్టుతో ఈ ఏడాది మొదలైంది. ఈ మ్యాచ్‌లో ఓటమితో సిరీస్ 1–3తో చేజారింది. అయితే 32 వికెట్లతో బుమ్రా అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చి 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్'గా నిలిచాడు. పేలవ బ్యాటింగ్‌తో జట్టుకు భారం కాలేనంటూ రోహిత్ శర్మ స్వయంగా మ్యాచ్‌కు ముందు తప్పుకోవడం చర్చకు దారి తీసింది. చివరకు ఇదే అతని ఆఖరి టెస్టుగా మారగా, కొన్నాళ్ల తర్వాత సరిగ్గా ఇంగ్లండ్‌తో సిరీస్‌కు ముందు మరో స్టార్ కోహ్లి కూడా టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించాడు. కొత్త కెప్టెన్‌గా శుబ్‌మన్ గిల్ నాయకత్వంలో సీనియర్లు లేకుండా అంచనాలు లేకుండా ఇంగ్లండ్ గడ్డపై అడుగు పెట్టిన భారత జట్టు అద్భుతమే చేసింది. నాలుగు టెస్టుల తర్వాత 1–2తో వెనుకబడి సిరీస్ కోల్పోయే స్థితిలో పడిన జట్టు ఓవల్‌లో జరిగిన ఆఖరి టెస్టులో మొహమ్మద్ సిరాజ్ అసాధారణ బౌలింగ్‌తో అనూహ్యంగా 6 పరుగులతో నెగ్గి సంతృప్తిగా 2–2తో ముగించింది. బ్యాటర్‌గా 4 సెంచరీలు సహా ఏకంగా 754 పరుగులు చేసిన గిల్, ఇటు కెప్టెన్‌గా తొలి సిరీస్‌ను ఘనంగా ముగించాడు. ఆ తర్వాత స్వదేశంలో బలహీన వెస్టిండీస్‌పై 2–0 సిరీస్ గెలుచుకోవడం ఎవరినీ ఆశ్చర్యపర్చలేదు. అయితే ఇంగ్లండ్ గడ్డపై వచ్చిన పేరు కాస్తా సొంతగడ్డపై భారత జట్టు చేజార్చుకుంది. స్వదేశంలో దక్షిణాఫ్రికా చేతిలో 0–2తో టెస్టు సిరీస్‌ను కోల్పోవడం ఒక్కసారిగా షాక్‌కు గురి చేసింది. మన గడ్డపై సఫారీల చేతిలో పాతికేళ్ల తర్వాత జట్టు సిరీస్ ఓడింది. ఏడాది క్రితం న్యూజిలాండ్ చేతిలో ఎదురైన ఇదే తరహా 0–3 పరాజయాన్ని గుర్తుకు తెచ్చిన టీమ్ మేనేజ్‌మెంట్ తీవ్ర విమర్శలకు గురైంది. కోచ్ గౌతమ్ గంభీర్ జట్టును నడిపిస్తున్న శైలిపై చర్చకు దారి తీసింది. మొత్తంగా ఈ ఏడాది 4 టెస్టులు గెలిచిన జట్టు 5 ఓడింది.

రోహిత్ ఖాతాలో మరో ఐసీసీ టైటిల్...

వన్డేల్లో భారత్ గుర్తుంచుకోదగ్గ ఏడాదిగా 2025 నిలిచింది. ముందుగా స్వదేశంలో ఇంగ్లండ్‌పై 3–0తో సిరీస్ గెలుచుకున్న టీమిండియా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో సత్తా చాటింది. వరుసగా ఆడిన ఐదు మ్యాచ్‌లలోనూ (బంగ్లాదేశ్, పాకిస్తాన్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లపై) నెగ్గి విజేతగా నిలిచింది. 2013 తర్వాత భారత్ గెలుచుకున్న ఐసీసీ వన్డే టోర్నీ ఇదే కావడం విశేషం. 2024 టి20 వరల్డ్ కప్‌లో భారత్‌ను విజేతగా నిలిపిన రోహిత్ ఏడాది తిరిగేలోగా మరో ఐసీసీ ట్రోఫీని అందించి తన ఘనతను ప్రదర్శించాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియా గడ్డపై జరిగిన సిరీస్‌లో అనూహ్యంగా రోహిత్‌ను తప్పించిన సెలక్టర్లు గిల్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. ఈ సిరీస్‌ను జట్టు 1–2తో కోల్పోయింది. అయితే సరిగ్గా ఇక్కడి నుంచే రోహిత్, కోహ్లిల భవిష్యత్తుపై చర్చ మొదలైంది. కోహ్లి రెండు డకౌట్‌ల తర్వాత అర్ధసెంచరీ సాధించగా, రోహిత్ ఒక సెంచరీ, ఒక అర్ధ సెంచరీతో 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్'గా నిలిచి తన విలువను చూపించాడు. అనంతరం స్వదేశంలో దక్షిణాఫ్రికాతో జరిగి వన్డే సిరీస్‌ను జట్టు 2–1తో గెలుచుకుంది. అయితే ఈ సారి కోహ్లి వంతు వచ్చింది. 2 సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీలతో 302 పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్'గా నిలవడంతో కోహ్లి, రోహిత్‌ల గురించి చర్చకు ఫుల్‌స్టాప్ పడింది. మొత్తంగా 11 మ్యాచ్‌లు గెలిచిన టీమ్ 3 ఓడింది.

అభిషేక్ శర్మ అదరహో...

టి20 ఫార్మాట్‌లో 2024లో వరల్డ్ కప్ గెలుచుకున్న భారత జట్టు అదే జోరును ఈ ఏడాదీ కొనసాగించింది. సొంతగడ్డపై ఇంగ్లండ్‌పై 4–1తో సిరీస్, ఆస్ట్రేలియా గడ్డపై 2–1తో సిరీస్, మళ్లీ స్వదేశంలో దక్షిణాఫ్రికాతో 3–1 సిరీస్... ఇలా ఆడిన మూడు సిరీస్‌లూ జట్టు గెలుచుకుంది. వీటిలో రెండింటిలో వరుణ్ చక్రవర్తి, మరో దాంట్లో అభిషేక్ శర్మ 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్'లుగా నిలిచారు. అయితే 2025లో హైలైట్‌గా నిలిచిన అంశం భారత జట్టు ఆసియా కప్ గెలుచుకోవడం. ఆడిన 7 మ్యాచ్‌లలో ఓటమి లేకుండా (వరుసగా యూఏఈ, పాకిస్తాన్, ఒమన్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, పాకిస్తాన్‌లపై) అజేయంగా నిలిచి భారత్ టైటిల్ సాధించింది. 314 పరుగులతో అభిషేక్ శర్మ 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ'గా నిలిచాడు. ఫైనల్లో కీలక ఇన్నింగ్స్ ఆడిన హైదరాబాదీ బ్యాటర్ తిలక్ వర్మ 53 బంతుల్లో అజేయంగా 69 పరుగులతో జట్టును గెలిపించి హీరోగా అవతరించాడు. పహల్గాం దాడి తర్వాత జరిగిన ఈ టోర్నీలో పాక్ ఆటగాళ్లకు షేక్ హ్యాండ్ ఇచ్చేందుకు భారత క్రికెటర్లు నిరాకరించడం, చివరకు ఆసియా కప్ ట్రోఫీని మన జట్టుకు అందించకుండా ఏసీసీ చైర్మన్ మొహసిన్ నఖ్వీ తన వద్దే ఉంచుకోవడం టోర్నీని వివాదాస్పదంగా మార్చాయి. మొత్తంగా 16 మ్యాచ్‌లు గెలిచిన జట్టు 3 మాత్రమే ఓడింది. ఈ ఏడాది అభిషేక్ శర్మ ఓపెనర్‌గా చెలరేగి కొత్త స్టార్‌గా నిలిచాడు. 21 మ్యాచ్‌లు ఆడి 444 బంతులు ఎదుర్కొన్న అతను ఏకంగా 193.46 స్ట్రయిక్‌రేట్‌తో 859 పరుగులు చేసి తన విశ్వరూపాన్ని ప్రదర్శించాడు.

హర్మన్ బృందానికి హ్యాట్సాఫ్...

ప్రపంచ కప్‌లో పది ప్రయత్నాల తర్వాత రెండుసార్లు రన్నరప్‌కే పరిమితమై, ఒక్క ఐసీసీ టోర్నీ కూడా గెలవకుండా సుదీర్ఘ కాలం ఎదురు చూసిన భారత మహిళల క్రికెట్ జట్టు చిరకాల స్వప్నం 2025లో నెరవేరింది. ఈ ఏడాది స్వదేశంలో జరిగిన వన్డే వరల్డ్ కప్‌లో తొలిసారి చాంపియన్‌గా సగర్వంగా శిఖరాన నిలిచింది. లీగ్ దశలో ఆడిన 7 మ్యాచ్‌లలో 3 విజయాలు, 3 పరాజయాలతో శ్రమించి జట్టు సెమీస్ చేరింది. వరుసగా దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ చేతుల్లో పరాజయాల తర్వాత ఇక నిష్క్రమణ ఖాయమనిపించిన దశలో హర్మన్ బృందం కోలుకున్న తీరు స్ఫూర్తిదాయకం. ఆపై సెమీఫైనల్లో అసాధారణ ఆటతో ఆస్ట్రేలియాను చిత్తు చేయడంతోనే ట్రోఫీపై ఆశలు చిగురించగా... నవంబర్ 2న జరిగిన ఫైనల్లో దక్షిణాఫ్రికాపై 52 పరుగులతో గెలవడం భారత క్రికెట్ అభిమానులెవరూ మర్చిపోలేని ఘట్టం. హర్మన్, స్మృతి, జెమీమా, ప్రతీక, షఫాలీ, దీప్తి, శ్రీచరణి, క్రాంతి... ఇలా ప్రతీ ఒక్కరూ చేయి వేసి వరల్డ్ కప్‌ను భారత్‌కు అందించారు.

అండర్–19 వరల్డ్ కప్ కూడా మనదే...

ఈ ఏడాది జనవరి–ఫిబ్రవరిలో మలేసియా వేదికగా జరిగిన అండర్–19 మహిళల టి20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత జట్టు టైటిల్ నిలబెట్టుకుంది. ఈ ఫార్మాట్‌లో తమ ఆధిపత్యాన్ని చాటుకుంది. దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్లో షఫాలీ వర్మ సారథ్యంలోని భారత జట్టు 9 వికెట్లతో గెలిచింది. తెలంగాణకు చెందిన గొంగడి త్రిష 7 మ్యాచ్‌లు ఆడి 309 పరుగులతో 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డును గెల్చుకుంది. భారత్‌కే చెందిన వైష్ణవి శర్మ (17 వికెట్లు) టోర్నీలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచింది.

ఫైనల్లో సూర్య చరిష్మా

- సెమీస్‌లో ఓడిన తరుణ్
- జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ టోర్నీ

సాక్షి, విజయవాడ: స్థానిక ఫేవరెట్ షట్లర్ తమరి సూర్య చరిష్మా జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో టైటిల్ పోరుకు అర్హత సాధించింది. టోర్నీలో సంచలన ప్రదర్శన కొనసాగించిన ఆంధ్రప్రదేశ్ ప్లేయర్ చరిష్మా టైటిల్‌కు అడుగు దూరంలో నిలిచింది. పురుషుల విభాగంలో తెలంగాణ ఆటగాడు, రెండో సీడ్ తరుణ్ మన్నేపల్లి పోరాటం సెమీఫైనల్లో ముగిసింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీస్‌లో ఐదో సీడ్ సూర్య చరిష్మా 21–18, 18–21, 21–9తో తమిళనాడుకు చెందిన రక్షితశ్రీపై విజయం సాధించగా, ఒడిశా షట్లర్ తన్వీ పత్రి 18–21, 21–12, 21–15తో మహారాష్ట్ర ప్లేయర్ శ్రుతి ముందాడపై గెలుపొందింది. ఆదివారం జరిగే టైటిల్ పోరులో అన్ సీడెడ్ తన్వీతో ఏపీ అమ్మాయి చరిష్మా తలపడుతుంది. పురుషుల సింగిల్స్‌లో రెండో సీడ్‌గా బరిలోకి దిగిన తరుణ్‌ను 21–17, 11–21, 21–11తో హరియాణాకు చెందిన భరత్ రాఘవ్ కంగుతినిపించాడు. మరో సెమీస్‌లో టాప్ సీడ్ కిరణ్ జార్జ్‌కు అన్‌సీడెడ్ రిత్విక్ సంజీవి (తమిళనాడు) చేతిలో చుక్కెదురైంది. కిరణ్ (కేరళ) 16–21, 21–17, 20–22తో రిత్విక్ చేతిలో పరాభవం చవిచూశాడు. సాత్విక్ రెడ్డి (తెలంగాణ)–రాధిక శర్మ (పంజాబ్) ద్వయం మిక్స్‌డ్ డబుల్స్‌లో ఫైనల్లోకి దూసుకెళ్లింది. సెమీస్‌లో రెండో సీడ్ సాత్విక్–రాధిక 21–13, 21–14తో నితిన్ కుమార్–కనిక కన్వాల్ జంటపై వరుస గేముల్లో గెలిచింది. మరో సెమీస్‌లో టాప్ సీడ్ అశిత్ సూర్య–అమృత జోడీ 8–21, 21–18, 21–18తో దీప్ రంభియా–సోనాలి జంటపై నెగ్గింది.

మరిన్ని క్రీడా వార్తలు
సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

సాక్షి సినిమా

ఈ సినిమా చూశాక ప్రతి ప్రాణిని ప్రేమిస్తారు

– శివ రాజ్‌కుమార్

• అర్జున్, ఉపేంద్ర, శివ రాజ్‌కుమార్, రమేశ్ రెడ్డి, శశి

''అర్జున్ జన్య చెప్పిన '45' కథ నచ్చడంతో 'మీరే డైరెక్ట్ చేయండి' అని చెప్పాను. తనకు ఇచ్చిన అవకాశానికి పూర్తిగా న్యాయం చేశారు అర్జున్. ఈ మూవీ చూశాక ప్రతి ప్రాణిని ప్రేమిస్తారు... గౌరవిస్తారు. బతికినన్ని రోజులు హ్యాపీగా జీవించాలని మా చిత్రం చెబుతుంది'' అని శివ రాజ్‌కుమార్ తెలిపారు. సంగీత దర్శకుడు అర్జున్ జన్య దర్శకత్వంలో శివ రాజ్‌కుమార్, ఉపేంద్ర, రాజ్ బి. శెట్టి ప్రధాన పాత్రల్లో రూపొందిన చిత్రం '45'. ఉమా రమేశ్ రెడ్డి, ఎం. రమేశ్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం మైత్రీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా జనవరి 1న విడుదల కానుంది. ఈ మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఉపేంద్ర మాట్లాడుతూ– ''ఇప్పటివరకూ ఎవ్వరూ ఇవ్వని పాత్రను నాకు ఈ సినిమాలో అర్జున్ ఇచ్చారు. స్క్రీన్‌ప్లేని చాలా గ్రిప్పింగ్‌గా రాశారు అర్జున్. మంచి చిత్రాలను ఆదరించే తెలుగు ప్రేక్షకులు మా '45'ని కూడా సపోర్ట్ చేయాలి'' అని చెప్పారు. ''45'లో ఓ కొత్త ప్రపంచాన్ని చూడబోతున్నారు'' అన్నారు అర్జున్ జన్య ''గరుడ పురాణం గురించి చాలా గొప్పగా చెప్పే చిత్రమిది'' అని రమేశ్ రెడ్డి తెలిపారు. ''మంచి సందేశాన్ని ఇచ్చేలా ఈ చిత్రం ఉంటుంది'' అన్నారు మైత్రీ శశి.

భలే మంచి చాన్సులే!

• అల్లు అరవింద్, రోషన్

తెలుగు చిత్ర పరిశ్రమలోని అగ్ర నిర్మాణ సంస్థల్లో అల్లు అరవింద్ 'గీతా ఆర్ట్స్' ఒకటి. ఈ సంస్థలో ఒక యువ హీరోకి చాన్స్ అంటే... కచ్చితంగా 'భలే మంచి చాన్సులే' అనాల్సిందే. యంగ్ హీరో రోషన్ అలాంటి అవకాశమే దక్కించుకున్నారు. రోషన్ నటించిన 'చాంపియన్' సినిమా ఈ నెల 25న విడుదలైన విషయం తెలిసిందే. ఈ సినిమాలో రోషన్ నటన చూసి, అల్లు అరవింద్ ప్రత్యేకంగా ఈ హీరోని అభినందించారు. దాంతో పాటు గీతా ఆర్ట్స్‌లో రోషన్ హీరోగా ఓ సినిమా నిర్మించనున్నట్లు పేర్కొన్నారు.

ప్రేమ నిప్పులాంటిది

• వర్ధన్, శర్వానంద్

'ప్రేమ నిప్పులాంటిది. అది రెండు జీవితాలకు వెలుగు నిచ్చే దీపం అవ్వచ్చు... లేదా అడవిని దహించే కార్చిచ్చుగా మారొచ్చు' అనే డైలాగ్స్‌తో ప్రారంభమైంది 'కాగితం పడవలు' సినిమా టీజర్. వర్ధన్, కృష్ణప్రియ హీరో హీరోయిన్లుగా ఎంజీఆర్ తుకారాం దర్శకత్వం వహించిన చిత్రం ఇది. కీర్తనా నరేశ్, టీఆర్ ప్రసాద్ రెడ్డి, వెంకట్రాజుల, గాయిత్రమ్మ అంజనప్ప నిర్మించిన ఈ సినిమా త్వరలో విడుదల కానుంది. ఈ సినిమా టీజర్‌ను రిలీజ్ చేసిన హీరో శర్వానంద్ మాట్లాడుతూ– ''టీజర్ చూస్తుంటే ఈ సినిమా చూడాలనే ఆసక్తి ఏర్పడింది. ఎలాంటి ఇండస్ట్రీ బ్యాక్‌గ్రౌండ్ లేకుండా సినిమాపై ప్యాషన్‌తో వచ్చారు తుకారాం. ఈ యూనిట్‌కి ఈ సినిమా విజయాన్ని చేకూర్చాలి'' అని అన్నారు.

• రిద్ధీ కుమార్, మాళవికా మోహనన్, ప్రభాస్, నిధీ అగర్వాల్, మారుతి, టీజీ విశ్వప్రసాద్, కృతీ ప్రసాద్

సంక్రాంతి సినిమాలన్నీ బ్లాక్‌బస్టర్ అవ్వాలి – ప్రభాస్

''ది రాజా సాబ్' సినిమాలో మా నానమ్మగా జరీనా వాహబ్ గారు నటించారు. ఆమె డబ్బింగ్ చెబుతుంటే నా సీన్స్ మర్చిపోయి నానమ్మ సీన్స్ చూస్తుండిపోయా. ఈ సినిమాలో నాతో పాటు మా నానమ్మ కూడా ఒక హీరో. ఇది నానమ్మ–మనవడి కథ'' అని ప్రభాస్ తెలిపారు. ఆయన హీరోగా రూపొందిన చిత్రం 'ది రాజా సాబ్'. మారుతి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నిధీ అగర్వాల్, మాళవికా మోహనన్, రిద్ధీ కుమార్ హీరోయిన్లుగా నటించారు. టీజీ విశ్వప్రసాద్, కృతీ ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం జనవరి 9న రిలీజ్ కానుంది. శనివారం నిర్వహించిన ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో **ప్రభాస్ మాట్లాడుతూ–** ''నేను, మారుతి కలిసినప్పుడు అన్నీ యాక్షన్ సినిమాలు అయిపోతున్నాయి... ఫ్యాన్స్‌ని ఎంటర్‌టైన్ చేయాలన్నాను. ఫైనల్‌గా ఈ హారర్ కామెడీ సెట్ అయింది. నేనైతే మారుతిగారి రైటింగ్‌కి ఫ్యాన్ అయిపోయాను. క్లైమాక్స్‌ని పెన్‌తో రాశావా? గన్‌తో రాశావా? నిజం చెప్పు డార్లింగ్ (మారుతి). కొత్త పాయింట్ ఇది. ఈ సినిమాకి విశ్వప్రసాద్ గారు హీరో. మూడేళ్ల పాటు ఈ మూవీ తీసినప్పుడు.. అనుకున్న బడ్జెట్‌కంటే ఎక్కువ అవుతున్నా మేమైనా భయపడ్డాం కానీ ఆయన భయపడలేదు.. ఏంటి సార్ మీ ధైర్యం (నవ్వుతూ). ఈ మూవీ అనుకున్నప్పుడు తమన్ ఒక్కడే చేయగలడు... ఈ లెవల్ ఆర్ఆర్ చేయగలిగేవారు ఎవరున్నారు మనకి ఇండియాలో అనుకున్నాం. కెమెరామేన్ కార్తీక్‌గారు అద్భుతమైన వర్క్ చేశారు. రామ్–లక్ష్మణ్, సాల్మోన్ మాస్టర్స్ ఫైట్స్ ఇరగదీశారు. మనకి పదిహేనేళ్ల తర్వాత వినోదం అందిస్తున్నారు మారుతిగారు. మరి... చూసుకోండి. అందులోనూ సంక్రాంతికి వస్తున్నాం. సంక్రాంతి సినిమాలన్నీ బ్లాక్‌బస్టర్ అవ్వాలి... మా 'ది రాజా సాబ్' కూడా అయిపోతే ఇంకా హ్యాపీ. ఇక వెరీ ఇంపార్టెంట్. సీనియర్ సీనియరే (సంక్రాంతి పోటీలో ఉన్న సీనియర్స్). సీనియర్ దగ్గర నుంచి నేర్చుకున్నదే మేం... సీనియర్స్ తర్వాతే మేం'' అని చెప్పారు.

డైరెక్టర్ **మారుతి మాట్లాడుతూ–** ''రాజా సాబ్' వెనక బలంగా నిలబడింది ఇద్దరు. ఒకరు ప్రభాస్‌గారు, మరొకరు విశ్వప్రసాద్‌గారు. ఈ సినిమా ఎవర్నీ నిరాశపరచదు. 'బాహుబలి' తర్వాత ప్రభాస్‌గారు ప్రపంచమంతా గుర్తింపు తెచ్చుకున్నారు. మేము సౌతాఫ్రికాలో చిన్న ఊరిలో షూటింగ్ చేస్తుంటే, అక్కడి వారికి కూడా ప్రభాస్‌గారు తెలియడం మమ్మల్ని సర్‌ప్రైజ్ చేసింది. రాజమౌళిగారు కష్టపడి చేసిన పాన్ ఇండియా ప్రయత్నం మా అందరికీ ఉపయోగపడుతోంది'' అని చెప్పారు. **టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ–** ''మా పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో బిగ్గెస్ట్ స్టార్‌తో చేసిన బిగ్గెస్ట్ ఫిల్మ్ ఇది. మూడేళ్లు కష్టపడి నిర్మించాం'' అని పేర్కొన్నారు.

క్రియేటివ్ ప్రొడ్యూసర్ ఎస్‌కేఎన్, నిర్మాత వై. రవిశంకర్, మైత్రీ డిస్ట్రిబ్యూటర్ శశిధర్, నార్త్ డిస్ట్రిబ్యూటర్ అనిల్ తడాని తదితరులు పాల్గొన్నారు.

థ్రిల్ రెడీ

• ఇనయా

హర్ష గంగవరపు, ఇనయా సుల్తానా, అనురూప్, లతా రెడ్డి కీలక పాత్రలు పోషించిన చిత్రం 'మదం'. వంశీ మల్లా దర్శకత్వంలో ఏకైవా హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై సూర్యదేవర రవీంద్రనాథ్ (చినబాబు), రమేశ్ బాబు కోయ నిర్మించారు. ఈ సినిమా జనవరి 1న విడుదల కానుంది. ''బలమైన ఎమోషన్స్‌తో సాగే థ్రిల్లర్ మూవీ ఇది. రాజీ లేని కథనంతో, వాస్తవికతకు దగ్గరగా ఈ సినిమాను రూపొందించాం'' అని నిర్మాతలు తెలిపారు.

చేయని తప్పుకు...

• యష్న, మహేంద్రన్

మహేంద్రన్ హీరోగా నటించిన చిత్రం 'నీలకంఠ'. రాకేశ్ మాధవన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నేహా పఠాన్, యష్న ముతులూరి, స్నేహా ఉల్లాల్ హీరోయిన్లుగా నటించారు. ఎం. మమత, ఎం. రాజరాజేశ్వరి సమర్పణలో మర్లపల్లి శ్రీనివాసులు, వేణు గోపాల్ దీవి నిర్మించారు. ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో జనవరి 2న విడుదల కానుంది. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో రాకేశ్ మాధవన్ మాట్లాడుతూ– ''దర్శకుడిగా నా మొదటి సినిమా 'నీలకంఠ'. ఈ సినిమాలోని భావోద్వేగాలు, ఫైట్స్, పాటలు ఆకట్టుకుంటాయి'' అని తెలిపారు. ''ఐటీ బ్యాక్‌గ్రౌండ్‌లో ఉన్న నేను సినిమాపై ప్యాషన్‌తో నిర్మాణంలోకి అడుగుపెట్టాను'' అన్నారు మర్లపల్లి శ్రీనివాసులు. ''మా సినిమా అందర్నీ ఆకట్టుకునేలా ఉంటుంది'' అని వేణుగోపాల్ దీవి పేర్కొన్నారు. ''బాక్సాఫీస్ గేమ్‌లో ప్రేక్షకులు మమ్మల్ని గెలిపించాలి'' అని రాజరాజేశ్వరి కోరారు. ''చేయని తప్పుకు ఊరంతా తన మీద నింద మోపితే హీరో ఎలా ఎదుర్కొన్నాడు? అనే కథతో ఈ మూవీ సాగుతుంది'' అని మహేంద్రన్ తెలిపారు.

విద్య... వినోదంతో...

• గోకుల్ రాజ్, మీనా చాబ్రియా, శ్రీనిక, నారాయణన్, ధరణి

యానిమేషన్ నేపథ్యంలో రూపొందిన బాలల చిత్రం 'కీకీ అండ్ కోకో'. పి. నారాయణన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కోకో పాత్రలో బాలనటి శ్రీనిక నటించారు. ధరణి నిర్మించిన ఈ చిత్రానికి మీనా చాబ్రియా సీఈఓగా వ్యవహరించారు. ఈ చిత్రాన్ని ఇనికా స్టూడియోస్ త్వరలో థియేటర్స్‌తో పాటు 9 భాషల్లో ఓటీటీలో విడుదల చేయనుంది. ఈ మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్‌లో పి. నారాయణన్ మాట్లాడుతూ– ''మన జీవితాల్లోని వాస్తవాలను పిల్లలకు చూపించాలనే ప్రయత్నంతో 'కీకీ అండ్ కోకో' తీశాం. విద్య, వినోదం నేపథ్యంలో ఈ సినిమా ఉంటుంది'' అని తెలిపారు. ''ఈ సినిమా ద్వారా ఫ్యాంటసీని కాకుండా పిల్లలకు రియాలిటీని చూపించనున్నాం'' అని క్రియేటివ్ డైరెక్టర్ గోకుల్ రాజ్ భాస్కర్ చెప్పారు. ''కీకీ అండ్ కోకో' నుంచి నెలకొక మర్చండైజ్ తీసుకు రానున్నాం'' అన్నారు మీనా చాబ్రియా. ''మన భావోద్వేగాలు, విలువలను పిల్లలకు చెప్పాలనే ఈ సినిమా తీశాం'' అన్నారు ధరణి.

నిర్మాతలందరూ కలిసికట్టుగా ఉండాలి

– 'ప్రోగ్రెసివ్ ప్యానల్' కమిటీ

''చిన్న సినిమా, పెద్ద సినిమా అని ఉండదు. 'లిటిల్ హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి' వంటి చిత్రాలు బాగా ఆడితే అవి పెద్ద సినిమాలే. నిర్మాతలందరం కలిసికట్టుగా ఉందాం'' అని నిర్మాత వై. రవిశంకర్ పేర్కొన్నారు. తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి ఎన్నికలు నేడు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న 'ప్రోగ్రెసివ్ ప్యానల్' సభ్యులు శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వై. రవిశంకర్ మాట్లాడుతూ– ''సినిమా తీసిన నిర్మాత తన మూవీని థియేటర్లో ప్రదర్శించుకోవడం అనేది తన హక్కు. ఈ విషయంలో మేమందరం సపోర్ట్ చేసి, చిన్న సినిమాలను విడుదల చేస్తుంటాం. ఇక్కడ అందరూ సినిమా తీసే వాతావరణం క్రియేట్ చేసి, కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని భావిస్తున్నాం'' అని పేర్కొన్నారు. నిర్మాత రవికిశోర్ మాట్లాడుతూ– ''యాక్టివ్‌గా సినిమాలు తీసే నిర్మాతలు ఒకరికి ఒకరు తోడ్పాటుగా ఉంటూ ముందుకు సాగాలనే ఆలోచనతో ఏర్పాటు చేసిన ప్యానల్ ఇది. సినిమా చేసే ప్రతి వ్యక్తికి మా సేవలు అందుతాయి'' అని చెప్పారు. ''మేం ఒక్కో సమస్యను పరిష్కరించుకుంటూ వచ్చాం. కానీ కొందరు కావాలని సమస్యలు సృష్టిస్తున్నారు. వారి వెనుక ఎవరో ఉండి ఇదంతా చేయిస్తున్నారని తెలిసింది. ఈ ఇండస్ట్రీకి తండ్రిలాంటి వారు నిర్మాత. ప్రొడ్యూసర్ బతికితేనే ఇండస్ట్రీ రన్ అవుతుంది'' అని దామోదర ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో 'ప్రోగ్రెసివ్ ప్యానల్' కమిటీ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

• 'ప్రోగ్రెసివ్ ప్యానల్' కమిటీ...

వధువు కావలెను

పద్మశాలి (కుల ప్రసక్తి లేదు) డైవర్సీ/35/5'6'' V. ఫెయిర్, C.Govt. Job(రైల్వే, Hyd), వెల్ సెటిల్డ్ వరునికి తగిన 1వ, 2వ వధువు కావలెను. డైరెక్ట్. 6304001492, 9885075478 [H-801309]

కులపట్టింపు లేదు/హిందూ/34Y/6'ft/ M.Tech/ Software జాబ్ & బిజినెస్ 2.5 L(pm), 25Cr ప్రాపర్టీ గల వరునికి వధువు కావలెను. కట్న ప్రసక్తి లేదు (డైరెక్ట్) సంప్ర. 6304162893/9030832815 [H-983684]

గౌడ/2వ/42/5'4'' ఏ బాధర బంధీలేని ఆస్తిలేని వరునికి వధువు కావలెను. (Only ఇల్లరికం) పిల్లలున్న OK, కుల ప్రసక్తి లేదు, డైరెక్ట్ ఫోన్: 9391270328 [H-801309]

ఆర్యవైశ్య/కుల ప్రసక్తి లేదు/30/5'10"/ Software/ 45L.PA/ కోట్ల స్థిరాస్తి/ స్వల్ప దృష్టి సమస్య గల వరునికి పేద అమ్మాయి అయిన సాంప్రదాయ బద్ధమైన వధువు కావలెను. ఫోన్ 8555072557 [HA-15569]

SC మాల హిందూ/B.Tech, NIT/C.Govt. అకౌంటెంట్ ఆఫీసర్/ఇన్‌కమ్ ట్యాక్స్ Dept/ 60,000/- PM/5'11" ఎత్తు/28 సం.ల అందమైన వరునికి వధువు కావలెను. ఫోన్: 9908222406 [HA-15569]

యాదవ/కట్న ప్రసక్తి లేదు/ CA/ చార్టెడ్ అకౌంటెంట్/1.5 Lakh PM/ 6' ఎత్తు/ 29 సం.ల అందమైన వరునికి వధువు కావలెను. ఫోన్: 8297439565 [HA-15569]

రజక/ కట్న ప్రసక్తి లేదు/ M.Tech/Govt. మేనేజర్ లేబర్ Dept/ 90,000/- PM/ 6' ఎత్తు/ 29 సం.ల అందమైన వరునికి వధువు కావలెను. ఫోన్: 9550166072 [HA-15569]

యాదవ/కట్న ప్రసక్తి లేదు/ M.Tech/ C.Govt/ సివిల్ ఇంజినీర్ / రైల్వే/ 80,000/- PM/ 5'10" ఎత్తు/ 29 సం.ల వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7075953400 [HA-15569]

38 సం. గల బిజినెస్ చేసే వరునికి 1వ లేదా 2వ సంబంధం వధువు కావలెను. పిల్లలు ఉన్నా పర్వాలేదు. కుల ప్రసక్తి లేదు. నో డౌరి. ఫోన్: 8008440189, 6301943220 [HA-15569]

రెడ్డి 34/6'/CA in Australia in Auditor Practice, వెల్ సెటిల్డ్ వరునికి, వధువు (Prefer Doctors) ఆస్ట్రేలియాలోనే ఉండేటట్టుగా కావలెను. డైరెక్ట్ ఫోన్: 9652778110 [HA-563]

29/ M.S, Engineer, Works in Germany. Hei: 5'.10.6" employed. need a bride with good education backup. con: visweshpadala4@gmail.com [SCA25010557]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

D. V. Koti Reddy, 690, Road No : 3, Banjara Hills (TV - 9, Opp: Colony) (Near The Leela Hotel) Hyderabad. (Tuesday & Wednesday Holiday) Timings: 10 AM - 5 PM. www.avinashreddy.com + 91 98480 11818 , + 91 93933 11818

వధువు కావలెను

రెడ్డి Business, BE, 27, 6' 1", Very Rich Family, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 10", AI, 18 L P/A, Hyderabad, Rich. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 6', Engineer, 300 K, H1, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyderbad. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE, MBA (ISB), 26, 5' 3", 30 L P/A, Hyderabad, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 6", SWE, H1, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, BS, MS, 27, 5' 6", Engineer, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (BITS), MS, 28, 6', Engineer, 400 K, 20 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Australia, BE, MS, 28, 5' 6", Manager, 80K, 6 Crores. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MS, 29, 5' 10", Doctor, 70 Crores, Hyd, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce Citizen, BE, MS, MBA, 47, 5' 7", Manager, 20 Cr, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA (IIM), 29, 5' 7", 45 L P/A, Hyderabad, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (NIT), MS, 27, 5' 6", Amazon, SWE, H1, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd.9393311818, 9848011818.

రెడ్డి MBBS, MS, 31, 5'4", Doctor, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 33, 5' 3", Test Lead, 11L P/A, 5 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyderabad. 9393311818, 9848011818.

LETTER

Kamma/converted Christian/ 49Y/ 5'7"/ USA Citizen/ Widower/ Very Righ & Well Settled Working as Software Architect in USA. Seeking Bride, Caste No Bar. Whats App: +91-7032123063 [HA-801309]

PH.D., Professor (CSE), 44Y / 5'7ft, Hyderabad Settled, Kamma Caste. Divorced / Widow Preferred. 9440793154 (What's App) [SSP25000205]

★★

6వేల నియోగి బ్రాహ్మణ 36 సం॥ 5"7", MBA, ప్రైవేట్ జాబ్, 50వేలు PM, అనూరాధ 2వ పాదం, కౌశికస గోత్రం వరుడుకు వధువు కావలెను. శాఖ, కట్న ప్రసక్తి లేదు. 9885691115, 8125388109 [B-1190087]

వరుడు కావలెను



రెడ్డి/విడో/ A:45, Degree/ బిజినెస్ & స్థిరాస్తి గల వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం OK), కుల ఆస్తి పట్టింపు లేదు/అన్నీ వయస్సుల వారికి సంబంధాలు మా వద్ద కలవు. ఫోన్: 9063558878 [HA-801309]

రెడ్డి 2వ: (కుల-ఆస్తి) పట్టింపు లేదు. Age:31, Q: MBA/ Own Business & Property's గల వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) అన్నీ వయస్సుల వారికి 1వ,2వ సంబంధాలు కలవు. ఫోన్: 9100502526 [HA-801309]

2వ పెళ్లి/CNB:MS/Govt డాక్టర్/పిల్లలు లేరు/1.5L. PM/ సొంత ఇల్లు/3 Cr. ఆస్తి/45/5' "Govt. డాక్టర్/ఒక పాప/43/5'2"/ వధువులకు వరులు కావలెను. లేట్ OK అర్జెంట్. వాట్సాప్: 8187053655,6303293337 [HA-15569]

ముదిరాజ్/M. ఫార్మసి/ C.Govt. ఫార్మాసిస్ట్/ 48000/- PM./5'4" ఎత్తు/25 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్ 9618007652 [HA-15569]

క్రిస్టియన్ మాల/MBA/Govt. అకౌంటెంట్ ఆఫీసర్/ఎలక్ట్రికల్ Dept/ 80,000/- PM/ 5'5" ఎత్తు/26 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్ 9908222406 [HA-15569]

రజక/B.Tech/C.Govt మేనేజర్/ SBI/ 60,000/- PM/5'4" ఎత్తు/25 సం.ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్ : 7075953400 [HA-15569]

ఆచారులు, విశ్వబ్రాహ్మిన్స్, నాయిబ్రాహ్మిన్స్, 1st మ్యారేజ్, 27 సం॥లు. ఇంటర్, టైలరింగ్, సొంత ఇల్లు ఉన్న అమ్మాయికి సాంప్రదాయ కుటుంబ వరుడు కావలెను. సెల్ : 9154100276. [A-1722]

దేవాంగ, పద్మశాలి, పట్టుశాలి, ఇంటర్/5.3'/26 సం॥లు, సొంత ఇల్లు, ఫాదర్ కుల వృత్తి, టైలరింగ్ ఉన్న అమ్మాయికి A.P, T.Sలలో సాంప్రదాయ కుటుంబ వరుడు కావలెను. సెల్: 9154100276. [A-1722]

కాపు/కమ్మ/ 26 సం॥, డిగ్రీ, 5.4' సొంత ఇల్లు, టీచర్, ఫాదర్ వ్యవసాయం, 1 బ్రదర్ మ్యారీడ్, ఆంధ్ర, తెలంగాణాలో ఏదైన జాబ్/బిజినెస్ వరులు కావలెను. సెల్ : 9154100276. [A-1722]

రెడ్డి / 26 సం॥ /డిగ్రీ. 5.3' స్థిరాస్తి 2 ఎకరాల పొలం, ప్రైవేట్ టీచర్‌గా ఉన్న అమ్మాయికి ఆంధ్ర/తెలంగాణాల్లో తగిన వరుడు కావలెను. సెల్: 9154100276. [A-1722]

భట్రాజులు, వెలమ, 25 సం॥ to 32 సం॥ గల్గిన, 10th to డిగ్రీ వరకు. టైలరింగ్/టీచర్‌లుగా ఉన్న అమ్మాయిలకు, ఆంధ్ర, తెలంగాణలో జాబ్ / బిజినెస్ వరులు కావలెను. సెల్: 9154100276. [A-1722]

రెడ్డి:/విడో/కుల, ఆస్తి, ప్రసక్తి లేదు/ Age: 35/Qly: Degree. Job కలిగిన అందమైయిన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం ఒకే) 8074131208 [HA-15576]

OC/50y/5'3"/యూనివర్సిటీలో జాబ్/ 1L/- PM/ సొంత ఇల్లు/ ఆంధ్రాలో పొలాలు/ఎవరు లేని వధువుకి వరుడు కావలెను పిల్లలు లేరు. 9949541913 [H-821226]

కమ్మ/విడో/ 50Y/ RTO Job/Car Show Room/70 Acres Land/16 Lac Income/కోట్ల ప్రపర్టీ గల FC/BC వరుడు కావలెను. 9030505826 [H-821226]

అందమైన వధువుకి వరుడు కావలెను/50Y/ విడో/5'4"/ ఆస్తి, కుల పట్టింపు లేదు/డ్రై ఫ్రూట్స్ బిజినెస్/1 L/- PM, ఫైనాన్స్ బిజినెస్/పిల్లలు లేరు. ఇల్లరికం OK. 7331146405 [H-821226]

కమ్మ/విడో/తెల్లని ఛాయా/తక్కువ చదువు/చిన్న ఇల్లు/ప్రైవేట్ జాబ్ గల వధువుకి స్నేహ పూర్వకమైన వరుడు కావలెను. 7032169498 [H-821226]

రెండో పెళ్లి/విడో/55Y/కరీంనగర్/ Govt టీచర్/ Own House (Rents) పిల్లలు లేని ఏ బాధర బంధీలేని వధువుకు FC/BC వరుడు కావలెను. (సపోర్ట్ ఉండును) 8519803423 [H-821226]

వేదికలు

కమ్మ, కాపు & రెడ్డి పెళ్లి సంబంధాలకై సంప్ర. Verified Profiles & నమ్మకమైన సంస్థ. *Shyam. Ph: 9949233422/Blue Trend Matrimonial(P)/Ltd. [HA-15575]

USA,UK, Canada, AUS పెళ్లి సంబంధాలకై సంప్ర. Verified Profiles & నమ్మకమైన సంస్థ. *Srinivas, Ph: 8522047149/Blue Trend Matrimonial(P)/Ltd. [HA-15575]

Christian పెళ్లి సంబంధాలకై సంప్ర. Verified Profiles & నమ్మకమైన సంస్థ. *Shyam, Ph: 9949233422/Blue Trend Matrimonial(P)/Ltd. [HA-15575]

Divorcee & Widowed పెళ్లి సంబంధాలకై సంప్ర. Verified Profiles & నమ్మకమైన సంస్థ. *Srinivas, Ph: 8522047149/Blue Trend Matrimonial(P)/Ltd. [HA-15575]

మాదిగ–మాల పెళ్లి సంబంధాలకై సంప్ర. Verified Profiles & నమ్మకమైన సంస్థ. *Shyam. Ph: 9949233422/Blue Trend Matrimonial(P)/Ltd. [HA-15575]

Personal Service : సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్, లోకల్ అన్ని కులాలు, అన్ని ప్రాంతాల వారికి పెళ్లి సంబంధాలు చూడబడును. పూర్ణ మ్యాట్రిమోని, తిరుపతి, ✆ 70937 22724. [T-1434]

15రో॥ అన్ని కులముల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల పెద్ద సంస్థ రోహిణి. ✆ 94418 29644, 98490 58673, 94407 85888, 94936 61288 W. జిల్లాల వారీగా ఏజెంట్స్ కావలెను. [B-1096]

వాసవి విజయవాడ వారి ఆధ్వర్యంలో 26-01-26వ తేదీ ఉ॥ 10 గం॥లకు 68వ ఆర్యవైశ్య వధూవరుల ఉచిత వివాహ పరిచయ వేదిక మరియు మ॥ 2 గం॥లకు 23వ పునర్వివాహ పరిచయ వేదిక, విజయవాడ, KBN కాలేజీలో జరుగును. ✆ 99895 00130, 81064 54284 [B-1133]

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివా హవేదిక మాత్రమే. ప్రకటన దారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యా సాధ్యాలు, వధూవరుల వివరాల ను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

సాక్షి పెళ్ళిచూపులు ప్రకటనల కొరకు

3+2 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

గుంటూరు - 9912220356	కర్నూలు - 9010825556
తాడేపల్లిగూడెం-9912220558	తిరుపతి - 9912220586
విశాఖపట్నం - 9912220550	ఒంగోలు - 9912225431

* Color 25% Extra

రైళ్ల వేళల్లో స్వల్ప మార్పులు

సాక్షి, హైదరాబాద్: రైల్వే శాఖ కొన్ని రైళ్ల వేళలను స్వల్పంగా సవరించింది. జనవరి ఒకటో తేదీ నుంచి కొత్త వేళలు అందుబాటులోకి వస్తాయి. తెలంగాణకు సంబంధించి గుంటూరు–సికింద్రాబాద్(12705), కాచిగూడ–భగత్ కీ కోఠి(17605), కాచిగూడ–గుంటూరు(17652), కరీంనగర్–కాచిగూడ(77650), కాచిగూడ–మన్నార్(17064), కరీంనగర్–బోధన్ (67773), సికింద్రాబాద్–భద్రాచలం(17659), సికింద్రాబాద్–సిర్పూర్ కాగజ్‌నగర్ (12757), సికింద్రాబాద్–విశాఖపట్నం (20707), తిరుపతి–నిజామాబాద్(12793), తిరుపతి–ఆదిలాబాద్(17405), రాయచూరు–కాచిగూడ(67788) వేళలు స్వల్పంగా మారాయి. అయిదు నిమిషాల నుంచి 50 నిమిషాల వరకు ఈ తేడాలున్నాయి. కొత్త వేళల వివరాలను ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తున్నామని, వాటిని పరిశీలించి తదనుగుణంగా ప్రయాణికులు వ్యవహరించాలని రైల్వే అధికారులు సూచించారు.

68 గ్రామాల విలీనంతో
గ్రేటర్ తిరుపతి

- రాష్ట్ర మున్సిపల్ శాఖ నుంచి పంచాయతీ రాజ్‌కు ప్రతిపాదనలు
- పంచాయతీల్లో తీర్మానం చేసి పంపాలని డీపీఓకు ఆదేశాలు
- గ్రామ పంచాయతీల వర్గీకరణ షురూ
- కొత్త పంచాయతీల ఏర్పాటుకూ ప్రతిపాదనలు

సాక్షి, అమరావతి: తిరుపతి నగరానికి చుట్టుపక్కల ఉండే తిరుపతి రూరల్, రేణిగుంట, ఏర్పేడు, చంద్రగిరి, రామచంద్రాపురం మండలాల పరిధిలోని 68 గ్రామాలను విలీనం చేసి గ్రేటర్ తిరుపతి ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు మున్సిపల్ శాఖ నుంచి పంచాయతీ రాజ్ శాఖకు అందాయి. మున్సిపల్ శాఖ చేసిన ప్రతిపాదనలపై 68 గ్రామ పంచాయతీల అభిప్రాయాలను తీర్మానం రూపంలో పంపాలంటూ పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి జిల్లా పంచాయతీ అధికారికి ఆదేశాలు వెళ్లాయి. మరోవైపు రాష్ట్రంలో సర్పంచుల పదవీకాలం మరో మూడు నెలల్లో ముగుస్తున్న నేపథ్యంలో తిరిగి పంచాయతీ ఎన్నికలకు ముందు కొత్త పంచాయతీల ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తూ ప్రభుత్వం అనుమతించిన విషయం తెలిసిందే. ప్రస్తుత గ్రామ పంచాయతీలను వర్గీకరించి కొత్తగా మరికొన్ని పంచాయతీల ఏర్పాటుతో పాటు కొన్నింటిని విలీనం చేసి రెండు మూడింటిని ఒకే పంచాయతీగా చేయడానికి ఇప్పటికే దాదాపు సగం జిల్లాల నుంచి దాదాపు 170 వరకు పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కార్యాలయానికి ప్రతిపాదనలు అందినట్టు సమాచారం. అన్ని జిల్లాల నుంచి 400కి పైగా కొత్త పంచాయతీల ఏర్పాటుకు ప్రతిపాదనలు అందే అవకాశం ఉందని పంచాయతీరాజ్ శాఖ అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. సోమవారం నాటికి ఈ సంఖ్యపై స్పష్టత వస్తుందని తెలిపాయి.

జనాభా సర్వే పూర్తయిన తర్వాతే: మంత్రి నారాయణ

జనాభా సర్వే పూర్తయ్యే వరకు డీ లిమిటేషన్స్ చేయొద్దని నిబంధనలు ఉన్న నేపథ్యంలో సర్వే పూర్తయిన తర్వాత గ్రేటర్ తిరుపతితో పాటు గ్రేటర్ విజయవాడ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమవుతుందని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ చెప్పారు. గ్రేటర్ తిరుపతి, గ్రేటర్ విజయవాడ ఏర్పాటుకు సంబంధించి శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు వద్ద మున్సిపల్, పంచాయతీరాజ్‌శాఖ అధికారులతో జరగాల్సిన ప్రత్యేక సమావేశం వాయిదా పడింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు అధికారిక నివాసం వద్ద మంత్రి నారాయణ విలేకరులతో మాట్లాడారు. రాజధానిలో ప్లాట్లు ఇచ్చిన రైతులకు ఫోన్లు చేయించామని, 250 మందికి 42 మంది మాత్రమే మార్చుకోవడానికి నిర్ణయించుకున్నారని పేర్కొన్నారు. 42 మందిలో 16 మందికి ప్లాట్లు మార్చి లాటరీ తీశామని చెప్పారు. మిగిలిన వారిలో 8 మందిని మాత్రమే తీసుకుంటామని చెప్పారని, మిగతావారు వేచి చూస్తామని చెప్పారని పేర్కొన్నారు. కొన్ని నిబంధనలకు అనుగుణంగా జరీబ్–నాన్ జరీబ్ గుర్తించామని, కొంతమంది తమ భూములను కూడా జరీబ్‌గా గుర్తించాలని విజ్ఞప్తులు చేశారని చెప్పారు. దీంతో కలెక్టర్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ కమిటీని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఆ కమిటీ పరిశీలన చేసి చాలా వరకు రిజెక్ట్ చేసిందని, మరోసారి తమ భూములు పరిశీలించాలని రైతులు విజ్ఞప్తులు చేశారని తెలిపారు. దీనికి గాను రాష్ట్ర స్థాయిలో ఒక కమిటీ ఏర్పాటు చేశామని, ఈ కమిటీ 45 రోజుల్లో ప్రాసెస్ కంప్లీట్ చేయమని ఆదేశించామని తెలిపారు. గన్నవరం భూములపై మూడు ప్రతిపాదనలు వచ్చాయని, వీటిపై యజమానులతో మాట్లాడాలని ఆదేశించామని వివరించారు.

అడ్వొకేట్‌పై జనసేన నేతల అరాచకం

- వైజాగ్ ఎంవీపీ కాలనీలో జనసేన వార్డు కార్యదర్శి, అనుచరుల దారుణం
- పోలీసులపైరాజకీయ ఒత్తిళ్లు

కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న సాగర్

ఎంవీపీ కాలనీ (విశాఖ): విశాఖ నగరంలో జనసేన నాయకుల అరాచకాలు శృతిమించాయి. ఎంవీపీ కాలనీ 17వ వార్డు ఆదర్శ నగర్‌కు చెందిన అడ్వొకేట్ అప్పలనాయుడు అలియాస్ సాగర్ ఇంటికే వెళ్లి జనసేన వార్డు కార్యదర్శి, అతని అనుచరులు దారుణంగా కొట్టారు. ఈ ఘటనలో న్యాయవాది తీవ్రంగా గాయపడ్డారు. గతంలో ఓ ఫ్యామిలీ కేసుకు సంబంధించి అప్పలనాయుడు వారికి వ్యతిరేకంగా పని చేయడంతో కోర్టు నుంచి వస్తుండగా జనసేన 17వ వార్డు యువజన విభాగం కార్యదర్శి నక్కాని ఎర్రాజీ తదితరులు అడ్డగించి గొడవపడ్డారు. దీంతో అప్పలనాయుడు సిటీ పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో ఆయన సమక్షంలో ఇరువర్గాలు రాజీపడగా, ఎర్రాజీ తదితరులపై బైండోవర్ రాయించారు. కక్ష పెంచుకున్న ఎర్రాజీ ఈ నెల 23న రాత్రి నుచరులతో కలిసి అడ్వొకేట్ అప్పలనాయుడు ఇంటికి వెళ్లాడు. అప్పలనాయుడు వారిని వీడియో తీసే ప్రయత్నం చేయగా ఫోన్ లాక్కుని ముఖంపై పిడిగుద్దులు గుద్దడంతో తీవ్రగాయాలై పెద్దఎత్తున రక్తస్రావం జరిగింది. చుట్టుపక్కల వారు రావడంతో ఎర్రాజీ, అనుచరులు పరారయ్యారు. అనంతరం స్థానికులు బాధితుడిని కేజీహెచ్‌కు తరలించారు. జనసేన యువజన విభాగం కార్యదర్శి నక్కాని ఎర్రాజీతో పాటు కొర్రాయ్ ప్రసాద్, శివ, సాయి, కిరణ్ తనపై హత్యాయత్నానికి పాల్పడినట్టు అప్పలనాయుడు ఎంవీపీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేయకుండా టీడీపీ వార్డు నాయకుడు కాళ్ల శంకర్‌తో పాటు జనసేన నాయకుడు పట్నాయక్ తదితరులు ప్రజాప్రతినిధులతో ఫోన్లు చేయించి ఎంవీపీ పోలీసులపై ఒత్తిడి తేవడంతో నీరుగార్చే యత్నం చేసినట్టు సమాచారం. అయితే దాడికి సంబంధించి వారు చేసిన అరాచకం అంతా సీసీ టీవీ ఫుటేజీలో రికార్డు కావడంతో చేసేదేమీ లేక నామమాత్రపు కేసు నమోదు చేసినట్టు తెలిసింది.

బలవంతపు భూసేకరణపై కన్నెర్ర

కలికవాయ-కందుకూరు మధ్య రన్‌వే విస్తరణ నిర్ణయంపై జనాగ్రహం

- 'రన్‌వే మాకొద్దు.. భూసేకరణ వద్దు' అనే నినాదంతో ఉద్యమానికి తీర్మానం
- ఉద్యమబాట పట్టాలని ప్రకాశం జిల్లా మూలగుంటపాడు, కనుమళ్ల, కలికవాయ, సింగరాయకొండ ప్రజల నిర్ణయం

సమావేశానికి హాజరైన నాలుగు గ్రామాల ప్రజలు

సాక్షి ప్రతినిధి, ఒంగోలు: 'బలవంతపు భూసేకరణకు అంగీకరించం. రనే వే వద్దు.. భూసేకరణ వద్దు' అంటూ ప్రకాశం జిల్లా మూలగుంటపాడు, కనుమళ్ల, కలికవాయ, సింగరాయకొండ ప్రజలు ఉద్యమబాట పట్టారు. జాతీయ రహదారిపై అత్యవసర సమయాల్లో విమానాలు దిగేలా ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం కలికవాయ నుంచి కందుకూరు మధ్య సుమారు నాలుగు కిలోమీటర్ల మేర రన్‌వే ఏర్పాటు చేశారు. తాజాగా రన్‌వే విస్తరణకు భూసేకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కనీసం గ్రామసభలు కూడా నిర్వహించకుండా భూసేకరణ కోసం చర్యలు చేపట్టింది. బలవంతపు భూసేకరణపై నాలుగు గ్రామాల ప్రజలు కన్నెర్ర చేశారు. తమ అనుమతి లేకుండా భూముల్ని సేకరిస్తే అంగీకరించేది లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

భవిష్యత్ కార్యాచరణకు ఉద్యమ కమిటీ తీర్మానం

ఈ అంశంపై మూలగుంటపాడు, కనుమళ్ల, కలికవాయ, సింగరాయకొండ గ్రామాల ప్రజలు సింగరాయకొండలోని కాకతీయ కళ్యాణ మండపంలో శనివారం సమావేశమై ఉద్యమ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. తమ గ్రామాల్లోని భూముల్ని ఇచ్చేందుకు అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో చర్చించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రకాశం జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు జయంత్ బాబు మాట్లాడుతూ.. అభివృద్ధి పేరిట ప్రజలను తొక్కుకుంటూ వెళ్తామంటే ఉపేక్షించేది లేదన్నారు. జాతీయ రహదారిపై సుమారు 4 కిలోమీటర్ల దూరం రన్‌వే నిర్మించిన అధికారులు మధ్యలో అండర్‌పాస్ కానీ, సర్వీసు రోడ్డు కానీ నిర్మించలేదని ధ్వజమెత్తారు. అధికారుల చర్యలతో అప్పటి నుంచి ఇబ్బందులు పడుతూనే ఉన్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోబోమని, రన్‌వే నిర్మాణం అడ్డుకోవటానికి అండగా ఉంటామన్నారు. రైతు సంఘం నాయకుడు హనుమారెడ్డి మాట్లాడుతూ.. కరేడులో ఇండోసోల్ ప్రాజెక్టుకు వైఎస్సార్‌సీపీ హయాంలో 4 వేల ఎకరాల భూసేకరణ జరపాలని నిర్ణయించగా.. టీడీపీ నాయకులు ఆ ప్రాజెక్టు జగన్ బినామీ కంపెనీ అని ఆరోపించారని గుర్తు చేశారు. ఇప్పుడు చంద్రబాబు 8 వేల ఎకరాల భూసేకరణ లక్ష్యంగా పెట్టుకున్నారని, దీనిని బట్టి ఇది ఎవరి బినామీ కంపెనీ అని ప్రశ్నించారు. ఇది కేవలం అదానీ కంపెనీ అని, దానికి మద్దతుగా ప్రధాని మోదీ ఉన్నాడని ఆరోపించారు. సింగరాయకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సన్నెబోయిన శ్రీనివాసులు మాట్లాడుతూ.. జనావాసాలు గల ప్రాంతంలో రన్‌వే నిర్మాణం ఆమోదయోగ్యం కాదని, వేరే ప్రాంతంలో నిర్మించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలన్నారు. గ్రామసభ జరగకుండా, గ్రామస్తుల సలహా తీసుకోకుండా భూసేకరణకు నోటిఫికేషన్ జారీ చేయడం దారుణమన్నారు. గతంలో జాతీయ రహదారి నిర్మాణానికి భూసేకరణ జరిపారని, భూములిచ్చిన రైతులకు పూర్తిగా నగదు చెల్లించలేదని ఆరోపించారు. తిరిగి భూసేకరణ చేస్తామంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రన్‌వేకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సమావేశం తీర్మానించింది. సమావేశంలో నరాల సుధాకర్, దొడ్డ కరుణాకరరెడ్డి, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిగురుపాటి శేషగిరి, సీఎంఎం నాయకుడు రాము, రైతు సంఘాల నాయకులు, నాలుగు గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

పిన్నెల్లిని అక్రమంగా అరెస్ట్ చేయించి
పైశాచికానందం

సీఎం చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ నేతల ఆగ్రహం

పిన్నెల్లి సోదరులతో కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ములాఖత్

విలేకరులతో మాట్లాడుతున్న కాకాణి గోవర్ధన్ రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

వెంకటాచలం: పిన్నెల్లి సోదరులను అక్రమంగా కేసుల్లో ఇరికించి జైల్లో పెట్టించడం చంద్రబాబు ప్రభుత్వ దుర్మార్గానికి పరాకాష్ట అని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ధర్మవరం, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యేలు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి విమర్శించారు. నెల్లూరు సెంట్రల్ జైల్లో ఉన్న మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకటరామిరెడ్డితో వారు శనివారం ములాఖత్ అయ్యారు. అనంతరం గోవర్ధన్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ సంబంధం లేని, ఆధారాలు లేని కేసులో పిన్నెల్లి సోదరులను చంద్రబాబు ఇరికించారని విమర్శించారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక ఆయనకు నమ్మకంగా ఉండే నేతలతోపాటు కూటమి వైఫల్యాలను ప్రశ్నించే వారిపై చంద్రబాబు అక్రమ కేసులు బనాయించి భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. న్యాయ వ్యవస్థపై విశ్వాసం ఉంచి, ధైర్యంగా న్యాయపోరాటం చేసేందుకు పిన్నెల్లి సోదరులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

ఫ్యాక్షన్ రాజకీయాలకు ప్రోత్సాహం: పెద్దారెడ్డి

కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ కూటమి పాలనలో చంద్రబాబు, లోకేశ్ తిరిగి ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ నాయకులపై అక్రమంగా తప్పుడు కేసులు పెట్టడం.. జైళ్లకు పంపడం మినహా బాబు సర్కార్ చేస్తున్నది శూన్యమన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తప్పుడు విధానాలను అవలంభిస్తున్న కూటమి నేతలు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

వారికి శిక్ష తప్పదు: వెంకటరామిరెడ్డి

కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కక్ష సాధింపులకు పాల్పడేవాళ్లు, తప్పుడు కేసులు పెట్టేవారు భయపడే విధంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2.0 పాలన ఉంటుందని పేర్కొన్నారు. ఏ సంబంధం లేని కేసుల్లో వైఎస్సార్‌సీపీ నాయకులను నిందితులుగా చంద్రబాబు ప్రభుత్వం చిత్రీకరిస్తోందని విమర్శించారు. బాబు నిరంకుశ పాలన సాగిస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలపై ఎన్ని అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపినా భయపడకుండా, ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా బాబు సర్కార్‌పై పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

న్యాయానికి గంతలు కట్టొచ్చేమో..
న్యాయమూర్తులకు కాదు

- భీమవరం పూర్వ మునిసిపల్ కమిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం
- నివాస అనుమతుల ముసుగులో వాణిజ్య భవన నిర్మాణం నేపథ్యం
- కోర్టును తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించినందుకు రూ.2.50 లక్షలు ఖర్చుల విధింపు

సాక్షి, అమరావతి: నివాస భవన నిర్మాణానికి అనుమతులు తీసుకుని.. తరువాత వాణిజ్య సముదాయాన్ని నిర్మిస్తున్నా, అది నివాస భవనమేనంటూ కోర్టును తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించిన పురపాలక కమిషనర్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కేసు ఇది. న్యాయానికి గంతలు కట్టొచ్చేమో గానీ, న్యాయమూర్తులకు కాదని హైకోర్టు తేల్చి చెప్పింది. కోర్టును తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించినందుకు గాను పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం అప్పటి మునిసిపల్ కమిషనర్‌కు రూ.2.50 లక్షలను ఖర్చుల కింద విధించింది. ఈ ఖర్చులను సొంత జేబు నుంచి చెల్లించాలని ఆదేశించింది. అంతేకాక నివాస భవనం కోసం అనుమతి తీసుకుని వాణిజ్య భవనం నిర్మించిన ఆ భవన యజమానులు– మణి మంజరి, నరసింహారావుకి సైతం రూ.2.50 లక్షలు ఖర్చులు విధించింది. సింగిల్ జడ్జి విధించిన రూ.50 వేల ఖర్చులను ఈ మేరకు భారీగా పెంచింది. ఈ మొత్తాన్ని రెండు వారాల్లో హైకోర్టు రిజిస్ట్రార్ (జుడీషియల్) వద్ద జమ చేయాలని ఆదేశించింది. అనంతరం ఈ మొత్తాన్ని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ద్వారా మూగ, అంధుల సంక్షేమం కోసం వినియోగించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ చల్లా గుణరంజన్ ధర్మాసనం ఇటీవల ఒక అప్పీల్‌పై తీర్పును వెలువరించింది. కాగా, వాణిజ్య భవనం నిర్మించిన ప్రాంతం ఇప్పటికే వాణిజ్య ప్రాంతంగా అధికారికంగా మారడం, తమ భవనానికి యజమానులు వాణిజ్య అనుమతులు పొందడం వంటి కారణాల నేపథ్యంలో భవన అనుమతులను రద్దు చేయడం సాధ్యం కాదని ధర్మాసనం తేల్చిచెప్పింది.

నేడు పుల్లెంలలో
పాక హనుమంతు అంత్యక్రియలు

హనుమంతు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న పోలీసులు

చండూరు: ఒడిశాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు పాక హనుమంతు అలియాస్ గణేష్ అంత్యక్రియలు ఆదివారం ఆయన స్వగ్రామం నల్లగొండ జిల్లా చండూరు మండలం పుల్లెంలలో జరగనున్నాయి. హనుమంతు మృతదేహాన్ని పోలీసులు ఒడిశాలో ఆయన కుటుంబ సభ్యులకు శనివారం మధ్యాహ్నం అప్పగించారు. మృతదేహాన్ని ఆదివారం మధ్యాహ్నం పుల్లెంలకు తీసుకురానున్నారు. ప్రజల సందర్శనార్థం రెండు గంటల పాటు ఇంటి వద్ద ఉంచి గ్రామ స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహిస్తారు.

క్లుప్తంగా...

పలువురు ఐఏఎస్‌లకు పదోన్నతులు

సాక్షి, అమరావతి: పలువురు ఐఏఎస్‌లకు పదోన్నతులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. 1996 బ్యాచ్‌కు చెందిన ముద్దాడ రవిచంద్ర, లవ్ అగర్వాల్, శశిభూషణ్ కుమార్, కె.సునీతలకు ప్రధాన కార్యదర్శుల నుంచి ప్రత్యేక ప్రధాన కార్యదర్శులుగా పదోన్నతి లభించింది. పదోన్నతి జనవరి1, 2026 నుంచి అమల్లోకి వస్తుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పేర్కొన్నారు. ప్రస్తుతం డిప్యుటేషన్‌పై కేంద్ర సర్వీసుల్లో ఉన్న 2001 బ్యాచ్‌కు చెందిన సిద్ధార్థజైన్‌కు కార్యదర్శిగా పదోన్నతి కల్పించారు. 2010 బ్యాచ్‌కు చెందిన డా.నారాయణ్ భరత్‌గుప్తా, ఆమ్రపాలి కాట, జె.నివాస్, గంధం చంద్రుడు, సి.నాగరాణిలకు అదనపు కార్యదర్శులుగా పదోన్నతి కల్పించారు. 2013కి చెందిన 13 మంది ఐఏఎస్‌లకు లెవెల్ 13 పే మ్యాట్రిక్స్, 2017కు చెందిన 10 మందికి లెవెల్ 12, 2022కు చెందిన 8 మంది ఐఏఎస్‌లకు లెవెల్ 11కు ప్రమోట్ చేస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి: ఏటీజీ

సాక్షి, అమరావతి: ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేసింది. 1998 నుంచి మెడికల్ రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కల్పించలేదని, 2000 సంవత్సరం నుంచి కారుణ్య నియామకాలు నిలిపివేశారని గిల్డ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.చిట్టిబాబు, ఎల్.కె.చిన్నప్ప, ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. 2008 నుంచి ఆరోగ్య కార్డులు, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే పండిట్లు, పీఈటీలకు పదోన్నతి ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మళ్లీ బాంబు బెదిరింపు

శంషాబాద్ (హైదరాబాద్): శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు శనివారం మరోసారి బాంబు బెదిరింపు ఈ–మెయిల్ వచ్చింది. ఆర్‌జీఐఏ కస్టమర్ సపోర్ట్‌కు ఉదయం 10 గంటలకు వచ్చిన ఈ మెయిల్‌లో.. ఎయిర్‌పోర్టుకు బాంబుతో ముప్పు ఉందని పేర్కొన్నారు. మెయిల్‌లో గతంలో వచ్చిన సందేశాలనే మరోసారి పొందుపరిచారు. విచ్చి రాజేష్ అనే వ్యక్తి ఐడీ ద్వారా ఈ మెయిల్ పంపినట్లు ఉంది. ఈ మేరకు భద్రతాధికారులు బీటీఏసీ ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఆర్‌జీఐఏ పోలీస్ ఔట్‌పోస్టులో ఫిర్యాదు చేశారు.

భారతీయులను వెనక్కి పంపేస్తున్నాయ్..

2025లో 24,600 మందిని పంపిన ప్రపంచ దేశాలు

ఒక్క సౌదీ అరేబియా నుంచే 11,000 మంది, అమెరికా నుంచి 3,800 మంది రిటర్న్

వీసా ముగిసినా అక్కడే ఉండడం, సరైన అనుమతులు లేకపోవడమే ప్రధాన కారణాలు

తాజాగా రాజ్యసభకు తెలియజేసిన విదేశాంగ మంత్రిత్వ శాఖ

సాక్షి, అమరావతి: సరైన పత్రాలు లేకుండా విదేశాలకు వెళ్లిన అనేక మంది భారతీయులను పలు దేశాలు తిరిగి వెనక్కి పంపుతున్నాయి. 2025లో ప్రపంచవ్యాప్తంగా 24,600 మంది భారతీయులను ఇలా వెనక్కి వచ్చారు. భారతీయులను వెనక్కి పంపిన దేశాల్లో సౌదీ అరేబియా అగ్రస్థానంలో ఉంది. ఒక్క సౌదీ అరేబియానే 11,000 మంది భారతీయులను సరైన పత్రాలు లేకపోవడం, వీసా గడువు తీరినా ఆ దేశంలో ఉండడం, కార్మిక చట్టాలు ఉల్లంఘించడం వంటి కారణాలతో వెనక్కి పంపేసింది. ఆ తర్వాతి స్థానంలో అమెరికా ఉంది. ట్రంప్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అక్రమ వలసదారులను బయటకు పంపుతున్న సంగతి తెలిసిందే. దీంతో ఈ ఏడాది అమెరికా నుంచి 3,800 మంది ఇలా వెనక్కి వచ్చేయగా అందులో ఒక్క వాషింగ్టన్ నుంచే 3,414 మంది, హ్యూస్టన్ నుంచి 234 మంది ఉన్నట్లు కేంద్ర విదేశాంగమంత్రి తాజాగా రాజ్యసభకు ఇచ్చిన సమాచారంలో వెల్లడించింది.



ఏజెంట్ల చేతిలో మోసపోయిన వారే అత్యధికం..

విదేశాలకు భవన నిర్మాణ పనులు చేయడానికి వెళ్తున్న వారిలో అత్యధికమంది ఏజెంట్ల చేతిలో మోసపోయిన వారే. మయన్మార్ (1,591), మలేషియా (1,469), యూఏఈ (1,469), బహ్రెయిన్ (769) మంది ఉన్నారు. ఇందులో అత్యధికమంది సరైన పత్రాలు లేకుండా ఆయా దేశాల్లోకి అడుగు పెట్టారంటూ వెనక్కి పంపించేశాయి. కేవలం ఉపాధి కోసం వెళ్లిన వారే కాకుండా విద్యార్థులు కూడా మోసపోయిన వారి జాబితాలో ఉన్నారు. ఉన్నత చదువుల కోసం వెళ్లిన వారిలో అత్యధికంగా 170 మందిని బ్రిటన్ వెనక్కి పంపింది. ఆ తర్వాత ఆస్ట్రేలియా 114 మందిని, రష్యా 82, అమెరికా 45 మంది విద్యార్థులను వెనక్కి పంపాయి.

2025లో భారతీయులను వెనక్కి పంపిన ముఖ్య దేశాల వివరాలు

దేశం	వెనక్కి పంపిన వారి సంఖ్య
సౌదీ అరేబియా	11,000
అమెరికా	3,800
మయన్మార్	1,591
మలేషియా	1,485
యూఏఈ	1,469
బహ్రెయిన్	764
థాయ్‌లాండ్	481
కాంబోడియా	305

కొనసాగుతున్న కక్ష సాధింపు

‘పుష్ప–2’ తొక్కిసలాట కేసులో ఏ11గా అల్లు అర్జున్

- 23 మందిపై చార్జిషీట్ దాఖలు చేసిన పోలీసులు
- సంధ్య థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యంతోనే ఘటన అని తేలినా వదలని వైనం
- బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం చేసిన అల్లు అర్జున్
- అయినా కక్ష పూరితంగా వ్యవహరించడంపై సినీ వర్గాల విస్మయం
- ఇలాగైతే మరి ఏపీలో చంద్రబాబుపై ఎన్ని కేసులు పెట్టాలి?
- గోదావరి పుష్కరాలు, సభల్లో తొక్కిసలాటతో పదుల సంఖ్యలో జనం మృత్యువాత
- వీటన్నింటికీ చంద్రబాబే కారణమని ప్రత్యక్షంగా తేలినా కేసుల్లేవ్.. చార్జిషీట్లు లేవ్
- ఒక్కొక్కరికి ఒక్కో న్యాయమా అని మండిపడుతున్న మేధావులు, ప్రజా సంఘాల నేతలు

సాక్షి, అమరావతి/సాక్షి, హైదరాబాద్: అల్లు అర్జున్ కథా నాయకుడిగా నటించిన పుష్ప–2 సినిమా ప్రీ రిలీజ్ సందర్భంగా ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరగడానికి ఆ హాలు నిర్వాహకులే కారణమని హైదరాబాద్ పోలీసులు తేల్చినా, అల్లు అర్జున్‌ను కేసులో ఏ11గా కొనసాగించడంపై సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది. గత ఏడాది డిసెంబర్ 4న చోటుచేసుకున్న ఈ ఘటనలో రేవతి అనే మహిళ చనిపోగా, ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన పట్ల అల్లు అర్జున్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రేవతి మృతికి సంతాపం తెలిపారు. రేవతి భర్తకు ఆర్థిక సహాయం చేసి.. శ్రీతేజ చికిత్సకు అవసరమైన నిధులను సమకూర్చారు. ప్రజల్లో క్రేజ్ ఉన్న సినీ నటుడు సంధ్య థియేటర్‌కు వస్తున్న నేపథ్యంలో భద్రత కల్పించా

ల్సిన బాధ్యత పోలీసులది. వారు ముందుగానే తగిన భద్రత కల్పించి ఉంటే తొక్కిసలాటకు తావుండేదే కాదు. ఈ ఘటనలో అల్లు అర్జున్ బాధ్యతగా చేయాల్సిందంతా చేసినప్పటికీ, ఆయనపై చార్జ్‌షీట్ దాఖలు చేయడం సబబు కాదని, ఇది కక్ష పూరితమని సినీ వర్గాల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ కేసు దర్యాప్తు పూర్తి చేసిన చిక్కడపల్లి పోలీసులు రెండు రోజుల క్రితం నాంపల్లి కోర్టులో అభియోగపత్రాలు దాఖలు చేశారు. సంధ్య థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే తొక్కిసలాట జరిగినట్లు నిర్ధారిస్తూ మేనేజ్‌మెంట్‌తోపాటు మేనేజర్‌పైనా అభియోగాలు మోపారు. అల్లు అర్జున్, ఆయన బృందం, సంధ్య థియేటర్ యాజమాన్యంపై బీఎన్ఎస్ 105, 118 (1) రెడ్‌విత్ 3(5) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల జాబితాలో మొత్తం 23 మంది ఉండగా.. అల్లు అర్జున్ 11వ నిందితుడిగా ఉన్నారు. ఆయనతోపాటు ఆయన మేనేజర్, వ్యక్తిగత సిబ్బందితో సహా 8 మంది బౌన్సర్లపైనా చార్జిషీట్ దాఖలైంది. ఈ కేసులో అల్లు అర్జున్‌ను పోలీసులు గత ఏడాది డిసెంబర్ 13న అరెస్టు చేశారు. కింది కోర్టు రిమాండ్ విధించగా, అదే రోజు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే విడుదలకు సంబంధించిన లాంఛనాలు పూర్తి కాకపోవడంతో ఆయన ఆ రోజు రాత్రి రిమాండ్ ఖైదీగా చంచల్‌గూడ జైల్లో ఉండాల్సి వచ్చింది.

అక్కడొక న్యాయం.. ఇక్కడొక న్యాయం..

అల్లు అర్జున్‌ను ఏ–11గా చేర్చుతూ పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేసిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో తొక్కిసలాట ఘటనలకు బాధ్యుడైన ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఎన్ని కేసులు పెట్టాలని మేధావులు, సామాజిక వేత్తలు, ప్రజాస్వామ్యవాదులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనలో అల్లు అర్జున్ బాధ్యతగా చేయాల్సిందంతా చేసినప్పటికీ, ఆయనపై చార్జ్ షీట్ దాఖలు చేయడం ఎన్నో ప్రశ్నలను రేకెత్తిస్తోందని ప్రజా సంఘాల నేతలు చెబుతున్నారు. ‘ఆంధ్రప్రదేశ్‌లో 2015 జూలై 14న రాజమండ్రిలో గోదావరి పుష్కరాలను నాటి సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఆ సమయంలో తన ప్రచార కండూతితో ఒకేసారి భక్తులను ఘాట్‌లోకి వదలడంతో తొక్కిసలాట జరిగి 29 మంది మరణించారు. 2022 డిసెంబర్ 28న టీడీపీ అధ్యక్షుడిగా చంద్రబాబు కందుకూరులో ఇరుకు సందుల్లో నిర్వహించిన రోడ్ షోలో తొక్కిసలాట జరిగి ఎనిమిది మంది మరణించారు. 2023 జనవరి 1న గుంటూరులో చంద్రబాబు పాల్గొన్న సంక్రాంతి కానుక పంపిణీ సభలోనూ తొక్కిసలాట జరిగి ముగ్గురు మరణించారు. ఇలా పలు ఘటనల్లో తొక్కిసలాటతో పదుల సంఖ్యలో జనం చనిపోవడానికి చంద్రబాబే బాధ్యుడని స్పష్టంగా తెలుస్తోంది. ఇలాంటి బాబుపై ఎన్ని కేసులు నమోదు చేయాలి? ఎన్ని చార్జిషీట్లు నమోదు చేయాలి?’ అని మేధావులు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణలోని రేవంతరెడ్డి సర్కార్ తన తప్పును కప్పిపుచ్చుకోవడం కోసం అల్లు అర్జున్‌పై కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే కేసు నమోదు చేసిందని స్పష్టం చేస్తున్నారు. రెండు పక్క పక్క రాష్ట్రాల్లో జరిగిన ఘటనల్లో ఒక్కొక్కరికి ఒక్కో న్యాయం అంటూ విస్తుపోతున్నారు.

తెలంగాణ

ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిసలై.. ఇద్దరు యువకుల ఆత్మహత్య

సుభాష్‌నగర్ (హైదరాబాద్)/కమలాపూర్: ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనంతో అప్పులపాలయ్యారు. తిరిగి అప్పు తీర్చే మార్గం లేక ఇద్దరు యువకులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. మేడ్చల్ మల్కాజిగిరి, హనుమకొండ జిల్లాలో ఈ ఘటనలు చోటుచేసుకున్నాయి. నల్లగొండ జిల్లా కొడంగల్ ప్రాంతానికి చెందిన బాలరాజు, భారతి దంపతులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సూరారంలోని తెలుగుతల్లి నగర్‌కు వలస వచ్చి నివాసం ఉంటున్నారు. వీరి కుమారుడు రవీందర్ స్థానిక కాలేజీలోని గ్రంథాలయంలో పనిచేస్తున్నాడు. కొన్ని రోజులుగా ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడ్డాడు. ఈ క్రమంలో బెట్టింగ్‌లలో డబ్బులు కోల్పోయిన రవీందర్ అప్పులు చేయడంతో తల్లిదండ్రులు మందలించి రెండుసార్లు అప్పులు తీర్చారు. తీరుమార్చుకోని రవీందర్ మళ్లీ బెట్టింగ్‌లకు పాల్పడటంతో అప్పులు ఎక్కువయ్యాయి. దీంతో శుక్రవారం రాజీవ్ గృహకల్పలో ఉంటున్న బాబాయ్ ఇంటికి వచ్చాడు. ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అంతకు ముందు తాను చేసిన తప్పులను వాట్సాప్‌లో రికార్డు చేసి తనను క్షమించాలంటూ తల్లిదండ్రులకు మెసేజ్ పెట్టాడు. మరోఘటన హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని అంబాలలో శనివారం చోటుచేసుకుంది. అంబాలకు చెందిన బరుపాటి శ్రీకాంత్ (27) అనే యువకుడు కొంత కాలంగా ఆన్‌లైన్ బెట్టింగులు ఆడి సుమారు రూ.13 లక్షల వరకు అప్పు చేశాడు. ఆ అప్పులు తీర్చే దారిలేక తీవ్ర మనస్తాపానికి గురై ఈ నెల 25న రాత్రి గడ్డి మందు తాగాడు. కుటుంబ సభ్యులు శ్రీకాంత్‌ను వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించినప్పటికి పరిస్థితి విషమించి శనివారం మృతి చెందాడు.

ఇకపై మర్యాద పూర్వకంగా నడుచుకుంటా..

- మహిళలపై చేసిన వ్యాఖ్యలపై నటుడు శివాజీ వివరణ
- శివాజీని ప్రశ్నించిన తెలంగాణ మహిళా కమిషన్
- కమిషన్‌కు లిఖితపూర్వకంగా వివరాల సమర్పణ

సాక్షి, హైదరాబాద్: ఇకపై మహిళల గురించి మాట్లాడేటప్పుడు, ప్రవర్తించేటప్పుడు మర్యాద పూర్వకంగా నడుచుకుంటానని సినీ నటుడు శివాజీ రాష్ట్ర మహిళా కమిషన్‌కు వివరణ ఇచ్చారు. అదేవిధంగా సినిమాల్లో తనకి అవకాశం ఉన్న మేరకు మహిళా కమిషన్ సూచనలను అనుసరిస్తానని తెలిపారు. సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో మహిళల దుస్తులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన శివాజీ శనివారం మహిళా కమిషన్ ముందు హాజరయ్యారు. దీనికి సంబంధించి ప్రత్యక్షంగా కమిషన్ కార్యాలయానికి హాజరుకావాలని జారీచేసిన నోటీసుల మేరకు శివాజీ వ్యక్తిగతంగా కమిషన్ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద ఆయనను ప్రశ్నించారు. ‘మహిళలపై మీరు చేసిన వ్యాఖ్యలు వారి గౌరవం, వ్యక్తిగత జీవితంపై ప్రభావితం చూపుతాయని కమిషన్ భావిస్తోంది... మీరేమంటారు.? సినీ నటుడిగా మీ వ్యాఖ్యలు సమాజంపై ప్రభావం చూపుతాయి... ఇది తెలిసే మీరు ఇలాంటి మాటలు మాట్లాడారని కమిషన్ భావిస్తోంది. మహిళల వస్త్రధారణ ఆధారంగా వారి వ్యక్తిత్వాన్ని అంచనా వేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం.. చదువుకున్న వ్యక్తిగా ఇది మీకు తెలియదా? మీ వ్యాఖ్యలు మహిళలను కించపరిచినట్లు కానట్లయితే వాటికి సంబంధించిన ఆధారాలు ఇవ్వండి. మీ వ్యాఖ్యలు మహిళలపై దాడులు పెంచేలా ఉన్నాయని ఫిర్యాదులు వచ్చాయి. వీటికి మీ సమాధానం ఏంటి’ అని చైర్‌పర్సన్ శారద ప్రశ్నించారు. అయితే, వీటికి నేరుగా సమాధానం ఇవ్వలేకపోయిన శివాజీ.. తన వ్యాఖ్యలను పూర్తిగా వెనక్కి తీసుకుంటున్నట్లు చెప్పారు. నోటీసులో ప్రస్తావించిన అంశాలపై కమిషన్‌కు లిఖితపూర్వక వివరణ ఇచ్చారు.

మెడికల్ కాలేజీలు ప్రైవేట్‌పరమా?

- ప్రభుత్వాన్ని నడిపేవాడు అమ్ముడుపోయాడు
- పీపీపీ పేరిట కట్టబెట్టడం ఏపీ ప్రజలకు నష్టం
- సినీ నటుడు ప్రకాష్‌రాజ్ వ్యాఖ్యలు
- కళ్లముందే విశాఖ స్టీల్‌ప్లాంట్ వ్యాపారం
- ప్రజలు ఎవరిని బలపరచాలో నేర్చుకోవాలి
- సినీ నటుడు ప్రకాష్‌రాజ్ వ్యాఖ్యలు
- నటుడు శివాజీ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు వెల్లడి

డాబా గార్డెన్స్: ‘‘ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీలను పబ్లిక్–ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) పేరిట అమ్మడం ప్రజలకు నష్టం చేకూరుస్తుంది. ప్రభుత్వాన్ని నడిపేవాడు అమ్ముడుపోయాడు. కళ్లముందే విశాఖ స్టీల్‌ప్లాంట్ వ్యాపారం (ప్రైవేటీకరణ) జరుగుతోంది. అమ్మేవాడు ఒకడు. కొనేవాడు ఒకడు’’ అని ప్రముఖ సినీ నటుడు ప్రకాష్‌రాజ్ తీవ్రంగా వ్యాఖ్యానించారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో గతంలో 1,007 ఎకరాల వ్యవసాయ భూమిని ప్రైవేట్‌కు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయిస్తే ప్రజలంతా ఏకమై పోరాడి అడ్డుకున్నారని తెలిపారు. ఎన్నికల్లో ఎవరిని బలపరచాలో వారు నేర్చుకోవాలని సూచించారు. విశాఖపట్నంలో సీఐటీయూ అఖిల భారత మహాసభల్లో భాగంగా శ్రామిక ఉత్సవ్ ప్రారంభానికి హాజరైన ఆయన శనివారం ఓ హోటల్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిదానంగా ప్రైవేట్‌పరం చేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్లుగా విమానయాన రంగం పెద్దోళ్ల చేతుల్లో ఉందని, ప్రభుత్వాలు అమ్ముడుపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకులు ప్రజలు, కార్మికుల ఓపికను పరీక్షిస్తున్నారని అన్నారు. ప్రశ్నించే గొంతు నొక్కుతున్నారని, ఇలాంటి పరిస్థితులపై నిరంతరం పోరాటం చేయడమే మార్గమని సూచించారు. ప్రశ్నించేవారు ఉండకూడదని పాలకులు కోరుకుంటారని, ప్రశ్నిస్తే పోలీసు కేసులు పెడుతున్నారని అన్నారు.

వందేళ్ల ఉత్సవాలు చేసుకుంటున్న ఆర్ఎస్ఎస్ నుంచి దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నవారు ఒక్కరూ లేరని, వారు చడ్డీల నుంచి ప్యాంట్‌లకు వచ్చారు తప్ప సాధించిందేమీ లేదని ప్రకాష్‌రాజ్ ఎద్దేవా చేశారు. భారత దేశం సరోవరమైతే అందులో బ్రహ్మ రాక్షసుడు ఆర్ఎస్ఎస్ అని అన్నారు.

శివాజీ వ్యాఖ్యలు అహంకార పూరితం

సినీ నటుడు శివాజీ మహిళలపై మాటలు అహంకారంతో కూడినవని ప్రముఖ సినీ నటుడు ప్రకాష్‌రాజ్ అన్నారు. విశాఖ విచ్చేసిన ఆయన ఓ హోటల్లో మీడియా సమావేశంలో మాట్లాడారు. వేదికలపై అభిప్రాయాలు వ్యక్తపరిచేటప్పుడు ఒళ్లు, భాష జాగ్రత్తగా పెట్టుకోవాలన్నారు. శివాజీ చెత్తగా మాట్లాడారు.. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. ఆడవాళ్లకు మగవాళ్ల నుంచే తరతరాలుగా అన్యాయం జరుగుతుందని.. మహిళలను కుసంస్కారంతో చూసేవాళ్లకు ఆడవాళ్ల అవయవాలు మాత్రమే కనిపిస్తాయన్నారు. నటి అనసూయపై గతంలో శివాజీ చేసిన వ్యాఖ్యల పట్ల ప్రకాష్‌రాజ్ తీవ్రంగా స్పందించారు. శివాజీ మాటలను తాను పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని.. తన మద్దతు ఎప్పుడూ అనసూయకే ఉంటుందన్నారు. శివాజీ మాటలు చూస్తుంటే.. ఒక మహిళలో ఆయనకు కేవలం అవయవాలు మాత్రమే కనిపిస్తున్నట్లు ఉన్నాయని ఘాటుగా విమర్శించారు.

అటెండర్లకూ సర్కారు అన్యాయం!

- సాంకేతిక విద్యలో రెగ్యులరైజేషన్ వర్తింపులో ముప్పుతిప్పలు
- జీవో ఇచ్చిన తేదీ నుంచి కాకుండా 6 నెలల సర్వీసు కోత
- కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ జగన్ ప్రభుత్వం జీవో

సాక్షి, అమరావతి: రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖలోని వర్క్‌షాప్ అటెండర్లకు చంద్రబాబు సర్కారు అన్యాయం చేస్తోంది. వైఎస్ జగన్ ప్రభుత్వం ఇచ్చిన జీవో అమల్లోనూ అడ్డంకులు సృష్టించి.. 6 నెలల కాలాన్ని తగ్గించడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. గత ప్రభుత్వంలో ఇచ్చిన ఉత్తర్వుల్లోని నిబంధనలను పక్కనబెట్టి, తమకు నష్టం చేసిందని బాధితులు వాపోతున్నారు. 6 నెలల కాలాన్ని తగ్గించడంతో తాము రిటైర్మెంట్ సదుపాయాలు కోల్పోతున్నామని, తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసినా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్న వివిధ కేడర్ల సిబ్బందిలో నిర్ణీత కాలం సర్వీసు ఉన్నవారిని క్రమబద్ధీకరించేందుకు వైఎస్ జగన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 2014 జూన్‌కు ముందు విధుల్లో చేరిన దాదాపు 10,117 మందిని అర్హులుగా గుర్తించారు. వీరిలో 3,320 మందిని గత ప్రభుత్వంలోనే క్రమబద్ధీకరించారు. దీంతో వారంతా రెగ్యులర్ ఉద్యోగులుగా మారారు. అలాగే, సాంకేతిక విద్యాశాఖలో కూడా 24 మందిని రెగ్యులర్ చేస్తూ 2024 మార్చిలోనే (జీవో–8) ఉత్తర్వులిచ్చారు. వీరిందరికీ అదే ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి సర్వీసు నిబంధనలు వర్తిస్తాయని పేర్కొన్నారు. ఇంతలో ఎన్నికలు రావడంతో క్రమబద్ధీకరణ ప్రక్రియ నిలిచిపోయింది. అయితే, అర్హులుగా గుర్తించిన 24 మందిలో ఇద్దరికి సరైన అర్హతలు లేవని తొలగించారు. మిగిలిన 22 మందిని రెగ్యులర్ సర్వీసులోకి తీసుకున్నారు. వాస్తవానికి వీరికి 2024 ఏప్రిల్ 1 నుంచి సర్వీసు నిబంధనలు వర్తించాలని నిబంధన ఉన్నా 2024 అక్టోబర్ 1 నుంచి అమలు చేస్తున్నారు. క్రమబద్ధీకరణ పొందిన 3,320 మందిలో 22 మంది వర్క్‌షాప్ అటెండర్లు మినహా మిగిలిన వారికీ గతేడాది ఏప్రిల్ 1నుంచే సర్వీసు నిబంధనలు అమలు చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన జీవోను సరిగా వర్తింపజేయకుండా అటెండర్ల సర్వీసును తగ్గించడం ఎందుకో అర్థం కావడం లేదు. 6 నెలల సర్వీసు తగ్గింపుతో తాము రిటైర్‌మెంట్ సదుపాయాలు కోల్పోతున్నామని అటెండర్లు ఆవేదన చెందుతున్నారు.

కర్ణాటకలో మైనారిటీ ఇళ్లపైకి బుల్డోజరా?

- బెంగళూరులో బుల్డోజర్‌తో ముస్లింల ఇళ్లు నేలమట్టం !
- కర్ణాటక సర్కారుపై కేరళ సీఎం పినరయి విమర్శలు
- రాజకీయ జిమ్మిక్కులు వద్దు: కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే



బనశంకరి: కర్ణాటక, కేరళ మధ్య తాజాగా చిచ్చు రేగింది. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజరుతో ముస్లింల ఇళ్లను నేలమట్టం చేశారని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆరోపించడమే కారణం. బెంగళూరు యలహంకలోని కోగిలు లేఅవుట్ వద్ద ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా నిర్మించిన ఇళ్లను గ్రేటర్ బెంగళూరు అథారిటీ అధికారులు నాలుగు రోజుల క్రితం కూల్చివేశారు. ఈ విషయమై విజయన్ శుక్రవారం సోషల్ మీడియాలో పోస్టు చేశారు. బెంగళూరు ఫకీర్ కాలనీ, వసీం లేఅవుట్‌లో కొన్నేళ్లుగా నివాసం ఉంటున్న ముస్లింల ఇళ్లను బుల్డోజర్‌తో ధ్వంసం చేయడం దిగ్భ్రాంతికరమన్నారు. ఉత్తరప్రదేశ్‌లో సంఘపరివార్ సర్కారు అనుసరిస్తున్న మైనారిటీ వ్యతిరేక ధోరణి కర్ణాటకలో కూడా కనిపిస్తోందన్నారు. కాంగ్రెస్ కపట ప్రవృత్తిని సెక్యులర్ ప్రజాస్వామ్య శక్తులు ఏకమై ఎండగట్టాలన్నారు.

రాజకీయ జిమ్మిక్కులు వద్దు: డిప్యూటీ సీఎం డీకే



కేరళలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పినరయి విజయన్ రాజకీయ జిమ్మిక్కులు చేయవద్దని కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ధ్వజమెత్తారు. శనివారం ఆయన స్పందిస్తూ.. ‘‘సీనియర్ నేత పినరయి విజయన్ వాస్తవాలను తెలుసుకోకుండా మాట్లాడారు. కొందరు ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నివాసం ఉండడంతో మా ఎమ్మెల్యేలు, అధికారులు వాటిని తొలగించామని చెప్పారు. మాకు బెంగళూరు గురించి బాగా తెలుసు.. ఎవరు ఇళ్లు కోల్పోయినా వారికి రాజీవ్‌గాంధీ వసతి గృహమండలి ద్వారా ఇళ్లు కేటాయిస్తాం. మేము బుల్డోజర్ పద్ధతిని ఉపయోగించలేదు’’ అని తెలిపారు. విజయన్ ఇక్కడి పరిస్థితిని అర్థం చేసుకోకుండా మాట్లాడడం సరికాదని, ఎవరైనా ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే వదిలేది లేదని డీకే స్పష్టం చేశారు.

అమన్‌ప్రీత్ సింగ్ మారలేదు!

- మరోసారి తెరపైకి రకుల్‌ప్రీత్ సింగ్ సోదరుడు
- ఈసారి మాసబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసులో నిందితుడిగా..
- ముమ్మరంగా గాలిస్తున్న పోలీసులు

సాక్షి, హైదరాబాద్: టాలీవుడ్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం రేగింది. ఈగిల్, మాసబ్‌ట్యాంక్ పోలీసులు పట్టుకున్న ముఠాకు ప్రముఖ నటి రకుల్‌ప్రీత్ సింగ్ సోదరుడు, టాలీవుడ్ నటుడు అమన్‌ప్రీత్ సింగ్ కస్టమర్‌గా ఉన్నట్లు తేలింది. ఆయనతో సహా మొత్తం నలుగురు వినియోగదారులు పరారీలో ఉండటంతో వారి కోసం గాలిస్తున్నామని హైదరాబాద్ వెస్ట్‌జోన్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ శనివారం ప్రకటించారు. గత ఏడాది జూలైలో రాజేంద్రనగర్ పోలీసుస్టేషన్‌లో నమోదైన డ్రగ్స్ కేసులోనూ అమన్‌ప్రీత్ సింగ్ అరెస్టయ్యాడు. ఈగిల్ అధికారులు, మాసబ్‌ట్యాంక్ పోలీసులు ఈనెల 19న చాచా నెహ్రూ పార్క్ వద్ద మలక్‌పేటకు చెందిన ఇద్దరు వ్యాపా



రులు నితిన్ సింఘానియా, ధనిక్ సింఘానియాలను అరెస్టుచేశారు. వరుసకు సోదరులయ్యే వీరి వద్ద నుంచి మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. దీనికి కొనసాగింపుగా ఆపరేషన్ నిర్వహించిన పోలీసులు బుధవారం డ్రగ్ పెడ్లర్స్‌గా వ్యవహరిస్తున్న ఆఫ్రికన్లు ఎలీనా, ములెండాలను పట్టుకున్నారు. ఈ నేపథ్యంలో అమన్‌ప్రీత్ సింగ్‌తో పాటు సోమాజీగూడకు చెందిన వేదాంత్, జూబ్లీహిల్స్‌కు చెందిన యష్, బంజారాహిల్స్‌కు చెందిన చింతపల్లి ధర్మతేజ పేర్లు వెలుగులోకి వచ్చాయి. వీళ్లు సింఘానియా బ్రదర్స్ నుంచి డ్రగ్స్ ఖరీదు చేస్తున్నట్లు తేల్చారు. ఆర్థిక లావాదేవీలను పరిశీలించిన పోలీసులు సింఘానియాలకు అమన్‌ప్రీత్ సింగ్ ఈ ఏడాది మే నుంచి డిసెంబర్ మధ్యలో పలుమార్లు నగదు బదిలీ చేసినట్లు గుర్తించారు. అప్పటికే పెడ్లర్స్ అరెస్టుల విషయం తెలుసుకున్న అమన్‌ప్రీత్ సింగ్ సహా నలుగురు వినియోగదారులు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.

మెడికల్, ఇంజినీరింగ్ సీట్ల పేరిట రూ.30 కోట్ల చీటింగ్!

- తక్కువ ధరకే బంగారం, కార్లు ఇప్పిస్తానని కొందరికి టోకరా
- కరడుగట్టిన మోసగాడు విజయవాడలో అరెస్టు

బంజారాహిల్స్ (హైదరాబాద్): కన్సల్టెన్సీ పేరుతో ఇంజినీరింగ్, మెడికల్ సీట్లు ఇప్పిస్తానని వందలాది మంది విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసి, కోట్లాది రూపాయలు వసూలుచేసి పరారైన ఘరానా మోసగాడిని బంజారాహిల్స్ పోలీసులు వల పన్ని విజయవాడలో అరెస్టు చేసి హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. విజయవాడకు చెందిన పువ్వాల హేమ రోహిత్ హైదరాబాద్ శ్రీనగర్ కాలనీలో చెక్‌మేట్ అనే కన్సల్టెన్సీ సంస్థను ఏర్పాటు చేశాడు. మెడికల్, ఇంజినీరింగ్ సీట్లు ఇప్పిస్తానంటూ దాదాపు 80 మంది విద్యార్థుల వద్ద ఒక్కొక్కరి నుంచి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల పైగా వసూలు చేసి వారి భవిష్యత్తుతో ఆడుకున్నాడు. గత అక్టోబర్‌లో బాధితులు జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, నిందితుడు హేమ రోహిత్‌పై చీటింగ్ కేసు నమోదైంది. అయితే ముందస్తు బెయిల్ తెచ్చుకున్న రోహిత్.. శ్రీనగర్‌కాలనీలోని ఆఫీసును మూసేసి సమీపంలోని అరోరా కాలనీలో నాలెడ్జ్ నెస్ట్ పేరుతో మరో కన్సల్టెన్సీ ప్రారంభించాడు. ఇక్కడ కూడా ఇంజనీరింగ్, మెడికల్ సీట్లు ఇప్పిస్తానంటూ మరో 30 మంది వద్ద లక్షలాది రూపాయలు వసూలు చేసి మోసగించాడు. బాధితులంతా సీసీఎస్‌లో ఫిర్యాదు చేయగా, ఒక్క సీసీఎస్‌లోనే నిందితుడిపై 34 కేసులు నమోదయ్యాయి. నిందితుడు పోలీసుల కళ్లు గప్పి గోవా పారిపోయాడు. పోలీసులు ఇటీవల గోవాకు వెళ్లగా త్రుటిలో తప్పించుకున్నాడు. దీంతో బంజారాహిల్స్ పోలీసులు నిందితుడి కదలికలపై పక్కాగా నిఘా పెట్టారు. కొద్ది నెలలుగా తప్పించుకు తిరుగుతున్న హేమ రోహిత్‌ను ఎట్టకేలకు శనివారం విజయవాడలో అరెస్టు చేసి బంజారాహిల్స్ ఠాణాకు తీసుకువచ్చారు. తక్కువ ధరకే బంగారం, కార్లు ఇప్పిస్తానని నిందితుడు చాలామందిని మోసగించినట్లు తెలుస్తోంది. వివిధ స్టేషన్లలో అతనిపై మొత్తం 54 కేసులు నమోదైనట్లు తెలుస్తోంది.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP).,
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

కనుమరుగైన గ్రీటింగ్ కార్డులు

వాట్సాప్, ఫేస్‌బుక్ ఛాటింగ్‌లతోనే శుభాకాంక్షలు

ధర్మవరం అర్బన్: నూతన సంవత్సరానికి స్వాగతించే వేళ ఒకప్పుడు గ్రీటింగ్ కార్డుల సందడి అంతాఇంతా కాదు. అందాల సినీ తారలు, రమణీయమైన ప్రకృతి దృశ్యాలు, ప్రసిద్ధి చెందిన నగరాలు, ప్రపంచ వింతలు ఇలా రకరకాల చిత్రాలతో కూడిన గ్రీటింగ్ కార్డులు ఆలోచింపజేసే కొటేషన్లతో ఎంతో ముచ్చట గొలిపేవి. ఈ గ్రీటింగ్ కార్డులను అందిపుచ్చుకున్న పిల్లలు, యువత ఎంతో పదిలంగా పదికాలాలపాటు దాచుకునేవారు. అందులో తమ అభిమాన సినీహీరో, హీరోయిన్ల చిత్రాలు ఉంటే పిల్లల ఆనందం రెట్టింపయ్యేది. అలాంటి గ్రీటింగ్ కార్డులకు సామాజిక మాధ్యమాల పుణ్యమా ఆదరణ తగ్గింది. ఒకప్పుడు నూతన సంవత్సరమంటే గ్రీటింగ్ కార్డులు పంచుకునే ఆత్మీయులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, బంధువులు సైతం వాట్సాప్, టెలిగ్రామ్, ఈ–మెయిల్, ట్విట్టర్, ఫేస్‌బుక్ ద్వారా శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు. చద్దన్నం కన్నా ఊరగాయల ఖర్చు అధికం అన్నట్లు గ్రీటింగ్ కార్డుల ఖర్చు కన్నా వాటిని పంపేందుకు అయ్యే తపాలా ఖర్చులు తడిసి మోపెడు కావడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది.

సర్వం కల్తీమయం

బయట దొరకని నాణ్యమైన ఆహారం

■ అపరిశుభ్ర వాతావరణంలో తయారీ ■ రంగు, రుచి కోసం ప్రమాదకర రసాయనాల వినియోగం ■ పొంచి ఉన్న రోగాలు ■ హోటళ్లలో అధికారుల నామమాత్ర తనిఖీలు

ప్రస్తుత ఉరుకులు.. పరుగుల జీవనంలో అధిక శాతం మంది బయట లభించే ఆహారంపైనే ఆధారపడాల్సి వస్తోంది. నగరాల్లో ఇబ్బడిముబ్బడిగా వెలుస్తున్న రెస్టారెంట్లు సైతం ప్రజలను ఇట్టే ఆకర్షిస్తున్నాయి. అయితే ఏదో ఒకట్రెండు మినహా మిగిలిన అన్ని చోట్ల లభిస్తున్న ఫుడ్ క్వాలిటీపై ప్రశ్నలు తలెత్తు తున్నాయి. అపరిశుభ్ర వాతావరణంలో వంటల తయారీ.. ప్రమాదకర రసాయనాల వినియోగం ప్రజల ఆరో గ్యాన్ని ప్రమాదంలో పడేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా, తూతూమంత్రపు తనిఖీలకే అధికారులు పరిమితమవుతున్నారు.

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: కొన్నేళ్ల క్రితం వరకు బయట ఆహారాన్ని ఎక్కువ మంది పెద్దగా తీసుకునేవారు కారు. సంపాదనలో తక్కువ ఖర్చు చేసి ఎక్కువ మొత్తాన్ని దాచుకునేవారు. ఇది ఆర్థికంగా, ఆరోగ్యపరంగానూ మంచి లక్షణంగా ఉండేది. అయితే ప్రస్తుతం పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. నగరాలు, పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ పార్టీ కల్చర్ వచ్చింది. పుట్టిన రోజు, వివాహ మహోత్సవం.. ఇలా సందర్భమేదైనా పార్టీలివ్వడం పరిపాటిగా మారింది. ఇంటి భోజనం కంటే రెస్టారెంట్లకు వెళ్లేందుకు ఎక్కువ మంది ప్రాధాన్యమిస్తున్నారు. ఖరీదైన ఆహారాన్ని తింటున్నామనే భ్రమలో ఉంటున్నారే గానీ, ఇవి ఆరోగ్యకరమాననే అంశాన్ని తెలుసుకోలేకపోతున్నారు. నిల్వ ఉంచిన.. ప్రమాదకర రసాయనాలు కలిపిన ఫుడ్‌ను తింటున్నారు. వీటితో అప్పటికప్పుడు ఎలాంటి నష్టం లేకపోయినా, దీర్ఘకాలంలో ప్రాణాంతక వ్యాధుల బారిన పడే ప్రమాదం పొంచి ఉంది. కేన్సర్ రోగుల్లో 53 శాతం మంది కల్తీ ఆహారంతోనే సమస్య తెచ్చుకున్నారని పలు సర్వేలు వెల్లడించడం ప్రమాద తీవ్రతను తెలియజేస్తోంది.

నిబంధనలు బేఖాతర్

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో చిన్నా, పెద్ద రెస్టారెంట్లు, ధాబాలు, చాట్, నూడిల్స్ షాపులు దాదాపు ఐదు వేలకుపైగా ఉంటాయి. ఒక్క నెల్లూరు నగరంలోనే వీటి సంఖ్య దాదాపు మూడు వేలు ఉంటుందని అంచనా. వీటి ద్వారా ఏటా రూ.కోట్లల్లో వ్యాపారం జరుగుతోంది. వాస్తవానికి ఆహార పరిరక్షణ, నాణ్యత ప్రమాణాల సంస్థ నుంచి లైసెన్స్‌లను పొంది, నిబంధనల మేరకు ఫుడ్‌ను తయారు చేయాల్సి ఉంది. ఈ రూల్ 2006 నుంచి అమల్లో ఉంది. ఆ శాఖ పరిధిలో జిల్లా స్థాయి అధికారితో పాటు ఓ గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్, మరో ఇద్దరు ఫుడ్ ఇన్‌స్పెక్టర్లున్నారు. వీరు నెలకు 12 శాంపిళ్లను సేకరించాల్సి ఉంది. ఆపై వీటిని ప్రయోగశాలకు పంపి, పరిశీలన తర్వాత తేడా ఉంటే కేసులు నమోదు చేయాలి. కల్తీని బట్టి క్రిమినల్ లేదా సివిల్ కేసులు నమోదు చేసి జరిమానాలు విధించాలి. అయితే ఇంత పెద్ద జిల్లాలో కేవలం 12 శాంపిళ్లనే సేకరిస్తే, మిగిలిన వాటి పరిస్థితి ఏమిటనే ప్రశ్న తలెత్తుతోంది. దీన్ని ఆసరాగా చేసుకున్న వ్యాపారులు చెలరేగిపోతున్నారు. ఫలితంగా విచ్చలవిడిగా కల్తీ చేస్తున్నారు.

జరుగుతోందిలా..

- ➡ మున్సిపల్ కుళాయిలు, బోరు నీటిని పాలల్లో కలుపుతున్నారు. చిక్కదనం కోసం నాసిరక పౌడర్లు, యూరియా, పిండి, నూనెను కలిపి విక్రయిస్తున్నారు.
- ➡ టీ పొడిలో ఇనుప పొడి, రంపపు పొట్టును మిశ్రమంగా చేస్తున్నారు. దీని వల్ల ఊపిరి తిత్తులు పాడైపోయే ప్రమాదం ఉంది.
- ➡ పశువుల ఎముకలను సేకరించి వాటిని బట్టీల్లో అధిక ఉష్ణోగ్రతపై మరిగించి ద్రావణాన్ని తీస్తున్నారు. ఆపై సాధారణ నూనెల్లో కలిపి విక్రయిస్తున్నారు. వీటితో జీర్ణకోశ వ్యాధులొచ్చే అవకాశం ఉంది.
- ➡ చికెన్, మటన్ బిర్యానీలు, తందూరి చికెన్‌లో ఆకట్టుకునేందుకు గాను హానికరమైన రంగులను వాడుతున్నారు. ప్రమాదాల్లో చనిపోయిన గొర్రెలు, పొట్టేళ్లు, మేకలతో పాటు అనారోగ్యానికి గురైన వాటిని వధించి వినియోగదారులకు విక్రయిస్తున్నారు.
- ➡ నిషేధిత క్యాట్ ఫిష్‌లను సైతం చేపల విక్రయదారులు అమ్ముతున్నా, అడిగే నాథుడే లేరు. వీటిని చికెన్, మటన్ వ్యర్థాలతో చెరువుల్లో పెంచి పోషిస్తున్నారు.
- ➡ మిరపకాయల్లో ఎరుపు రంగు రావడానికి సూడాన్ రంగులను వినియోగిస్తున్నారు. పసుపులో మెటానిల్ ఎల్లో అనే పదార్థాన్ని కలుపుతారు. వీటిని వంటలో వినియోగిస్తే కేన్సర్ సంబంధిత వ్యాధులొచ్చే ప్రమాదం ఉంది.
- ➡ నూనెను మళ్లీ.. మళ్లీ కాస్తున్నారు. వీటి ద్వారా కేన్సర్, అల్సర్లొచ్చే ప్రమాదమున్నా, ఎవరూ పట్టించుకోవడం లేదు.
- ➡ చిన్న హోటళ్లు, కర్రీ పాయింట్లలో వేడి కూరలు, పప్పు, సాంబారు తదితర ఆహార పదార్థాలను పల్చటి పాలిథిన్ కవర్లలో వేసిస్తున్నారు. వేడికి కరిగి వీటిని తినే వారు అనారోగ్యానికి గురవుతున్నారు.
- ➡ అల్లం, వెల్లుల్లి పేస్టులను సైతం అక్రమార్కులు కల్తీ చేస్తున్నారు.

అనుమతుల్లేకుండానే..

జిల్లాలో అనుమతి తీసుకొని వ్యాపారం చేసే సంస్థలు 25 శాతం కూడా ఉండవని తెలుస్తోంది. పెద్ద హోటళ్లు, రెస్టారెంట్ల మినహా మిగిలిన చోట్ల పరిశుభ్రతను ఏ మాత్రం పట్టించుకోవడంలేదు. నాసిరక ఆహార పదార్థాల వినియోగం.. రోజుల తరబడి ఫ్రిజ్‌లో నిల్వ ఉంచడం.. ఆపై వీటిని వేడి చేసి అంటగడుతున్నారు. పట్టణాల్లో మురుగు కాలువలు, చెత్త కుప్పల పక్కన ఫాస్ట్‌ఫుడ్స్ సెంటర్లు దర్శనమి స్తున్నా, ప్రశ్నించే వారే కరువవుతున్నారు.

నిత్యం తనిఖీలు చేస్తున్నాం

హోటళ్లు, ఐస్‌క్రీమ్ పార్లర్లు, రెస్టారెంట్లు తదితరాల్లో తనిఖీలను నిత్యం చేస్తూనే ఉన్నాం. పలు హోటళ్లలో వంటల తయారీకి ఉపయోగిస్తున్న పదార్థాల్లో నాణ్యత లేకపోగా.. చాలా వరకు కాలం చెల్లినవి, పాడైపోయినవి ఉంటున్నాయి. ఆహార పదార్థాలు ఆకర్షణీయంగా ఉండేందుకు రంగులు కలుపుతున్నారనే అంశాన్ని గుర్తించాం. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 307 శాంపిళ్లను సేకరించి.. ఆరు కేసులపై కోర్టుకు నివేదించాం. జేసీ వద్ద 22 కేసులపై విచారణ జరిపి రూ.మూడు లక్షలు జరిమానాను విధించాం. కల్తీ ఆహారాన్ని విక్రయిస్తే చర్యలు తప్పవు. – వెంకటేశ్వరరావు, జిల్లా సహాయ ఆహార నియంత్రణాధికారి

విద్యుత్ ఉగ్యోగుల సంక్షేమానికి కృషి

కొమ్మాది: విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. విశాఖలోని బీచ్ రోడ్డు సాగర్‌నగర్‌లో గల ఏపీఈపీడీసీఎల్ సీవోఈఈటీ భవనంలో శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం 34 మంది లబ్ధిదారులకు కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల కుటుంబాలకు జీవనోపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. సౌర శక్తిని ప్రోత్సహిస్తూ గతంలో విద్యుత్ లేని గ్రామాలు, గిరిజన ఆవాసాలకు వెలుగులు నింపుతున్నామని తెలిపారు.

ఆర్ఏ ఆర్ఎస్... సర్కారు కేర్‌లెస్

- ఆర్ఏఆర్ఎస్‌లో మూలకు చేరిన ఇంక్యుబేషన్ సెంటర్
- గత ప్రభుత్వంలో రైతుల కోసం రూ.3.7 కోట్లతో ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు
- రూ.1.50 కోట్లతో భవన నిర్మాణం కూడా పూర్తి
- ఈ కేంద్రం ఫుడ్ ప్రాసెసింగ్ ఉత్పత్తులకు ఉపయుక్తం
- చిరుధాన్యాలు, బెల్లం, పనస ఆధారిత ఉత్పత్తుల తయారీ, ఎగుమతులే లక్ష్యం
- ప్రస్తుతం నిధులున్నా.. ఆవైపే చూడని ప్రభుత్వం

చెరకు, చిరుధాన్యాల రైతుల ఆర్థికాభివృద్ధికి దోహదపడేలా గత ప్రభుత్వం ఎంతో ముందుచూపుతో ఆర్ఏఆర్ఎస్‌లో పీఎంఎఫ్ఎంఈ (ప్రైమ్‌మినిస్టర్స్ ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్) పథకం కింద రూ.3.7 కోట్లతో అనకాపల్లిలో ఏర్పాటు చేసిన ఇంక్యుబేషన్ సెంటర్‌ను చంద్రబాబు ప్రభుత్వం మూలన పడేసింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం నుంచి పూర్తిగా నిధులు విడుదలైనా..నేటి వరకూ అందులో మెషినరీకి టెండర్ ప్రక్రియను కూడా ప్రభుత్వం పూర్తి చేయలేదు.

అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం (ఆర్ఏఆర్ఎస్)

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఇంక్యుబేషన్ భవనాన్ని ప్రారంభించిన అప్పటి మంత్రి గుడివాడ అమర్‌నాథ్, అనకాపల్లి ఎంపీ భీశెట్టి వెంకట సత్యవతి (ఫైల్)

సాక్షి, అనకాపల్లి :

చెరకుపై ఆధారపడి జీవించే రైతులు..ఏజెన్సీ ప్రాంతం, ఆ ప్రాంత సమీపంలో ఉన్న రైతులు పండించే మిల్లెట్స్, పనస పంటల ద్వారా అధిక లాభార్జించే విధంగా అనకాపల్లిలోని ఆర్ఏఆర్ఎస్‌లో ఇంక్యుబేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. గత వైఎస్సార్‌సీపీ ఎంపీ భీశెట్టి వెంకట సత్యవతి ప్రోత్సాహంతో పీఎంఎఫ్ఎంఈ (ప్రైమ్‌మినిస్టర్స్ ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్) పథకంలో భాగంగా రూ.3.7 కోట్లతో ఈ మోడల్ ప్రాజెక్టును తీసుకొచ్చారు. వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసి వాటిని ఎగుమతి చేసేందుకు, రైతులకు ప్రయోజనం చేకూర్చి, అధిక లాభార్జించేందుకు ఆర్ఏఆర్ఎస్‌లో ఇంక్యుబేషన్ సెంటర్ ఉపయోగపడుతుంది. 2023లో అప్పటిఅనకాపల్లి ఎంపీ భీశెట్టి వెంకట సత్యవతి, మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎన్‌జీరంగా అగ్రి యూనివర్శిటీ వీసీ విష్ణువర్ధన్‌రెడ్డి ఈ ఇంక్యుబేషన్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. ఏడాదిలోనే ఇంక్యుబేషన్ భవనం నిర్మాణం పూర్తయింది. అలాగే ప్రారంభించడం కూడా జరిగింది. అయితే ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం నుంచి పూర్తిగా నిధులు విడుదలైనా.. ఆనాటి నుంచి నేటి వరకూ కనీసం అందులో మెషినరీకు టెండర్ ప్రక్రియను కూడా చంద్రబాబు ప్రభుత్వం పూర్తి చేయలేదు. నిధులున్నా నిర్మాణం జరగకుండా మూలన పడేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఆ ప్రాజెక్టును కాలయాపన చేస్తూ వచ్చారు. ఇంక్యుబేషన్ కేంద్రంలో యంత్రాలు కొనుగోలు చేసి..ఒక థర్డ్‌పార్టీ ఏజెన్సీకి మార్కెటింగ్ ప్రక్రియను అప్పగిస్తే ఇప్పటికే రైతులకు మేలు చేకూరి ఉండేది. చెరకు, చిరుధాన్యాలు, పనస పండించే రైతులకు అండగా నిలవడంతో పాటు అధిక లాభాలు చేకూరుతాయి. ప్రధానంగా చెరకు ఆధారిత రైతులందరికీ ఇదో మంచి శుభవార్తగానే చెప్పుకోవచ్చు. వీరితో పాటు పనస, మిల్లెట్స్ పండించే గిరిజన రైతులు కూడా అధిక లాభాలు ఆర్జించవచ్చు.. ఇంక్యుబేషన్ సెంటర్ పూర్తయితే రైతులే అతితక్కువ ధరతో ఉత్పత్తులను తయారు చేసి మార్కెటింగ్ చేసుకోవచ్చు. లేదంటే ఆర్ఏఆర్ఎస్ ద్వారానే ఎగుమతి చేసి లాభాలు ఆర్జించవచ్చు.

చెరకు, చిరుధాన్యాలు, పనస ఉత్పత్తుల తయారీ..

మూడు రకాల చెరకు, చిరుధాన్యాలు, పనస ఉత్పత్తులను తయారు చేసి వాటిని నేరుగా రైతులకు ఇవ్వడం, లేదా ఎగుమతి చేయడానికి ఇంక్యుబేషన్ సెంటర్లు ఏర్పాటు చేశారు. నాణ్యమైన బెల్లం తయారీతో పాటు బెల్లం ఆధారిత ఉత్పత్తులు, చిరు ధాన్యాలు, పనస ఉత్పత్తులను ఇక్కడ నుంచే దేశం నలుమూలల ఎగుమతులు చేయవచ్చు. దీంతో చెరకు, చిరుధాన్యాలు, పనస పండించే రైతులకు ప్రయోజనం చేకూరనుంది. అధిక లాభాల ఆర్జించేందుకు దోహదపడనున్నాయి. నాణ్యమైన బెల్లం తయారీకి బెల్లం పొయ్యి నమూనా, రూ.3.5 కోట్లతో చెరకు, చిరు ధాన్యాలు, పనసల ఇంక్యుబేషన్ కేంద్రం ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తే..వాటిలో రూ.1.37 కోట్లతో చెరకు ప్రాసెసింగ్ లైన్లు, రూ.66 లక్షలతో చిరు ధాన్యాల ప్రోసెసింగ్ లైన్లు, రూ.21 లక్షల పనస ప్రోసెసింగ్ లైన్లు, రూ.25 లక్షలతో ఆహార ప్రయోగశాల ఏర్పాటు చేశారు.



రైతులకు లాభసాటిగా..

ఇంక్యుబేషన్ సెంటర్‌లో ఏర్పాటు చేసే సౌకర్యాలను ఎప్పటికప్పుడు రైతులకు వివరించడం, చిన్నపాటి సంస్థలకు వాటి వ్యాపార సరళిలో మెలుకువలు చెబుతారు. బెల్లం ఉత్పత్తులు, బెల్లం పొడి, జొన్న బిస్కెట్లు, ఓట్స్‌బిస్కెట్లు, జెల్లీలు,చాక్లెట్‌లు, పల్లిచెక్కీలు, పనస జామ్, పనస విత్తన పిండి, పనస పట్టు వంటి ఉత్పత్తులను తయారుచేసి ఎగుమతులు చేస్తారు.

- వీటిలో చెరకు ప్రాసెసింగ్ యూనిట్ నుంచి ఘన బెల్లం, పొడి బెల్లం, బెల్లం విలువ ఆధారిత ఉత్పత్తులు, బెల్లం జొన్న బిస్కెట్లు, బెల్లం ఓట్సు బిస్కెట్లు, బెల్లం జెల్లీలు, బెల్లం చాక్లెట్లు, బెల్లం పల్లి చెక్కీలను తయారు చేస్తారు.
- చిరు ధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్ నుంచి చిరు ధాన్యాల పిండి, చిరుధాన్యాల మాల్ట్, చిరు ధాన్యాల పోషక బార్, మల్టీ మిల్లెట్ దోశ మిక్స్, మల్టీ మిల్లెట్ రొట్టె, పఫ్డ్ చిరుధాన్యాలు, చిరుధాన్యాల అటుకులు తయారు చేస్తారు.
- పనస ప్రాసెసింగ్ యూనిట్ నుంచి పనస జామ్, పనస విత్తన పిండి, ఉడికించడానికి సిద్ధంగా ఉన్న లేత పనసపొట్టు తయారు చేస్తారు.

వైఎస్సార్‌సీపీ హయాంలో రైతుకు నేస్తంగా...

వైఎస్సార్‌సీపీ హయాంలో రైతుకు నేస్తంగా నిలిచిన ఆర్ఏఆర్ఎస్ ఏటా కిసాన్ మేళాతో పాటు సేంద్రియ పంటలకు సరికొత్త విధానాలు తీసుకురావడం, బెల్లం నుంచి ఉత్పత్తులను తయారుచేసి విదేశాలకు ఎగుమతులు చేయడం వంటి వినూత్న విధానాలను అవలంబించేది. వరి, చెరకులో నూతన వంగడాలను రూపొందించి ఆర్ఏఆర్ఎస్ జాతీయ స్థాయిలో ప్రముఖంగా నిలిచింది. 2021లో హైడ్రోస్‌ను వాడకుండా సేంద్రియ బెల్లం తయారు చేసేలా 'నవీన బెల్లం ప్లాంటు'ను ఆవిష్కరించారు. ఈ పద్ధతిలో బెల్లం పొడిని తయారుచేసి ఎగుమతులు పెంచింది. గత ఐదేళ్లలో ఆర్ఏఆర్ఎస్ పనితీరుకు 2020–21, 2023–24లో జాతీయస్థాయిలో ఆర్ఏఆర్ఎస్‌కు ఉత్తమ అవార్డు వచ్చాయి. అఖిల భారత్ జీవ నియంత్రణ విభాగంలో 2019–20లో 'ఏ' గ్రేడ్ సెంటర్‌గా గుర్తింపు తెచ్చుకుంది. అంతేకాకుండా ఆర్ఏఆర్ఎస్‌లో పలువురు శాస్త్రవేత్తలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు చేసినందుకు అవార్డులు అందుకున్నారు. గత ఏడాదిన్నరగా ఆర్ఏఆర్ఎస్‌లో ప్రాజెక్టులకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం కరువైంది. దీంతో రైతులకు ఆ సంస్థ సేవలు పూర్తిగా అందడం లేదనే చెప్పుకోవచ్చు.

నిధులున్నా మూలన పడేశారు..

రైతులకు ప్రయోజనం చేకూరాలనే ముందు చూపుతో ఆర్ఏఆర్ఎస్‌కు రూ.3.7 కోట్లతో ఇంక్యుబేషన్ సెంటర్‌ను తీసుకొచ్చాం. మా హయాంలో భవనం నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించాం. నాలుగు సార్లు కేంద్ర బృందం వచ్చింది. అప్పుడు గ్రాంట్ ఇచ్చారు. ఫుడ్ ప్రాసెసింగ్ వారు వాస్తవ పరిస్థితులు తెలుసుకునే నిధులు మంజూరు చేస్తారు.రైతులకు శిక్షణ ఇచ్చేందుకు కూడా ఉపయోగపడుతుంది. బెల్లం, చిరుధా న్యాలు, పనస ఉత్పత్తులను తయారు చేసి ఎగుమతులు చేయడం, రైతులే మార్కెటింగ్ చేసుకుంటారంటే వారికే తక్కువ ధరకే ఉత్పత్తులను తయారుచేసి మార్కెటింగ్ చేసుకునే సదుపా యం కల్పిస్తారు. ఇది అతిపెద్ద మోడల్ ప్రాజె క్టు. ఎంఎస్ఎంఈతో అనుసంధానం చేసిన ప్రాజెక్టు ఇది. ఏడాదిన్నరగా నిధులున్నా.. ప్రభుత్వం మూలన పడేసింది. అందులో మెషనరీ కి టెండర్ కూడా వేయకపోవడం విచారకరం.

– భీశెట్టి వెంకట సత్యవతి, మాజీ ఎంపీ, అనకాపల్లి

జీజీహెచ్ ఓపీ విభాగానికి చికిత్స కోసం వచ్చిన రోగులు

బెడ్ సైడ్ బోధనకు మంగళం

- రోగుల పడకల వద్ద వైద్య విద్యార్థులకు బోధన చేయటం లేదు
- ఉదయం ఓపీ వేళల్లోనే అంతా మమ అనిపించేస్తున్నారు
- మధ్యాహ్నం నుంచి ఇళ్లకు, సొంత క్లినిక్‌లకు సీనియర్ వైద్యుల పరుగులు
- పట్టించుకోని కాలేజ్ ప్రిన్సిపాల్, జీజీహెచ్ సూపరింటెండెంట్

గుంటూరు మెడికల్: రెండు తెలుగు రాష్ట్రాల్లో గుంటూరు పెద్దాసుపత్రి(జీజీహెచ్)కి ప్రత్యేక గుర్తింపు ఉంది. అనుబంధంగా ఉన్న మెడికల్ కాలేజీలో నిపుణులైన అధ్యాపకులు ఉండటంతో రాష్ట్రవ్యాప్తంగా ఎందరో విద్యార్థులు ఇక్కడ చేరుతుంటారు. అయితే, కొంత మంది వైద్య విభాగాధిపతులు, ప్రొఫెసర్లు బాధ్యతలు మరుస్తున్నారు. ఎంబీబీఎస్, పీజీ విద్యార్థులకు బెడ్ సైడ్ బోధన తప్పనిసరి. అయితే, సీనియర్ వైద్యులు నిబంధనలకు విరుద్ధంగా ఓపీలోనే వైద్య విద్యార్థులకు బోధన చేస్తున్నారు. ఇందుకు అసిస్టెంట్ ప్రొఫెసర్లను ఓపీ వైద్యసేవలకు పురమాయిస్తున్నారు. వార్డుల్లో రోగి పడక వద్దకు వైద్య విద్యార్థులను తీసుకెళ్లకుండా బోధన చేయడంతో పాఠాలు అంతంత మాత్రంగానే వంట బడుతున్నాయనే విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.

బెడ్‌సైడ్ టీచింగ్ తప్పనిసరి

ప్రభుత్వ నిబంధనల ప్రకారం జీజీహెచ్‌లో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సీనియర్ వైద్యులు అందుబాటులో ఉండి అవుట్ పేషెంట్ విభాగం (ఓపీ) రోగులకు సేవలు అందించాల్సి ఉంటుంది. అయితే, దీన్ని ఎవరూ పాటించడం లేదు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఓపీ సేవలు అందించి, గంట సేపు భోజన విరామం తీసుకున్న తరువాత మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు వార్డుల్లో బెడ్ సైడ్ టీచింగ్ చేస్తూ రోగులను చూడాల్సి ఉంటుంది. కాని కొంత మంది సీనియర్ వైద్యులు ఓపీలోనే జూనియర్ వైద్యులకు పాఠాలు చెబుతూ వేచి ఉండేలా చేస్తున్నారు. మరికొంత మంది విభాగాధిపతులు ఓపీలకు రాకుండా వార్డుల్లో ఉంటూ సొంత పనులు చక్కబెట్టుకుంటున్నారు. నిబంధనల ప్రకారం విభాగాధిపతులు కూడా ఓపీలకు హాజరై రోగులను పరీక్షించాల్సి ఉంటుంది. కొంత మంది సీనియర్ వైద్యులు, విభాగాధిపతులు హాజరు కాకపోవడంతో జూనియర్లు తమకు తోచిన వైద్యంతో నెట్టుకొస్తున్నారు. సకాలంలో వ్యాధి నిర్ధారణ, చికిత్సలు, అందక రోగులు పలుమార్లు ఆసుపత్రికి రావాల్సి వస్తోంది.

పర్యవేక్షణ నిల్

అడిషనల్ డీఎంఈ హోదాలో పని చేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. వి.సుందరాచారి, సూపరింటెండెంట్ డాక్టర్ యశస్వి రమణలు వైద్య విద్యార్థులకు ఎంతో మేలు చేకూర్చే బెడ్‌సైడ్ టీచింగ్ గురించి పట్టించుకోవడం లేదు. రోగులకు ఓపీ వేళల్లో సకాలంలో, సక్రమంగా వైద్యసేవలు అందకపోతున్నా నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

బెడ్‌సైడ్ టీచింగ్ అంటే ?

ఆస్పత్రిలోని రోగి బెడ్ (పడక) వద్దకు వైద్య విద్యార్థులను, జూనియర్ వైద్యు లను తీసుకెళ్లాలి. వారికి రోగికి వచ్చిన జబ్బు.. వైద్య పరీక్షలు.. చికిత్స గురించి వివరించాలి. ఇలా ప్రతి విషయాన్ని కేస్ షీట్‌లో చూపించి ప్రొఫెసర్లు, విభాగాధిపతులు బోధన చేయడాన్ని బెడ్ సైడ్ టీచింగ్ అంటారు. పెద్దాసుపత్రిలో కొందరు సీనియర్ డాక్టర్స్ ఓపీ విభాగంలో రోగులకు చికిత్స అందించాల్సిన సమయంలోనే మెడికల్ స్టూడెంట్స్‌ను పిలించి పాఠాలు చెప్పేస్తున్నారు. ఉదయం ఓపీ సమయంలోనే తమ డ్యూటీ అంతా మమ అనిపించేస్తున్నారు. మధ్యాహ్నం నుంచి ప్రైవేటు ఆస్పత్రుల సేవల్లో తరిస్తున్నారు. దీంతో జూనియర్ వైద్యులు వ్యాధిని గుర్తించేందుకే పలు రకాల వైద్య పరీక్షలు చేసి ఎక్కువ రోజులు రోగుల్ని ఆస్పత్రిలో ఉంచేస్తున్నారు.ఫలితంగా చిన్నపాటి రోగానికి కూడా రోగులు ఎక్కువ రోజులు ఆస్పత్రిలోనే గడపాల్సి వస్తుంది.

కొత్త సంవత్సరం... జోరుగా హుషారుగా...

● జనవరిలో సినిమాల జాతర

క్యాలెండర్‌లో కొత్త సంవత్సరం కనిపించే సమయం ఆసన్నమైంది. అలాగే టాలీవుడ్ వెండితెర కూడా ప్రేక్షకులకు జోరుగా హుషారుగా సినిమాలు అందించేందుకు సిద్ధమైంది. ఆడియన్స్‌కు మస్త్ మజానిచ్చే సినిమాలు రిలీజ్‌కు రెడీ అయ్యాయి. సో... జనవరిలో సినిమాల జాతర అనొచ్చు. మరి... న్యూ ఇయర్ రోజు ఏయే సినిమాలు రెడీ అవుతున్నాయి... సంక్రాంతి బరిలో నిలిచిన స్టార్స్ సినిమాలు, వాటి ఫైనల్ రిలీజ్ డేట్‌లపై ఓ లుక్ వేయండి.

● నయనతార, చిరంజీవి

మీలాంటి యువకుడి కథ

శ్రీనందు, యామినీ భాస్కర్ లీడ్ రోల్స్‌లో నటించిన తాజా చిత్రం 'సైక్ సిద్ధార్థ్'. 'మీలాంటి యువకుడి కథ' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. శ్రీనందు, శ్యామ్ సుందర్ రెడ్డిలతో కలిసి సురేష్ ప్రొడక్షన్స్, రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సంస్థలు నిర్మించిన ఈ చిత్రాన్ని తొలుత డిసెంబరు 12న రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ డిసెంబరు 12న 'అఖండ 2' వంటి భారీ బడ్జెట్ సినిమా విడుదల కావడంతో 'సైక్ సిద్ధార్థ్'ను జనవరి 1కి వాయిదా వేశారు. ఓ కుర్రాడి ప్రేమ, వ్యాపారం, వ్యాపారంలో అతని ఫెయిల్యూర్, అతని కెరీర్ వంటి అంశాల నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కింది. నరసింహా, ప్రియాంకా, రెబెకా శ్రీనివాస్, సుకేష్, వాడేకర్ నర్సింగ్, బాబీ, సాక్షి ఆత్రీ చతుర్వేది ఈ చిత్రంలో ప్రధాన పాత్రల్లో నటించారు.

వన వీర

అవినాష్ తిరువీధుల హీరోగా నటించి, దర్శకత్వం వహించిన తొలి సినిమా 'వన వీర'. శంతను పత్తి సమర్పణలో అవినాష్ బుయానీ, ఆలపాటి రాజా, సి. అంకిత్ రెడ్డి ఈ సినిమాను నిర్మించారు. ఈ సినిమాను తొలుత డిసెంబరు 26న రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ క్రిస్మస్ ఫెస్టివల్‌కు ఆరేడు సినిమాలు విడుదలైన నేపథ్యంలో ఈ సినిమా రిలీజ్‌ను జనవరి 1కి వాయిదా వేశారు. అలాగే ఈ సినిమాకు తొలుత 'వానర' అనే టైటిల్‌ను అనుకున్నారు. కానీ సెన్సార్ ఇబ్బందులు తలెత్తడం వల్ల 'వన వీర' అనే టైటిల్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. సిమ్రాన్ చౌదరి హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాలో నందు విలన్ రోల్ చేశారు. కోన వెంకట్, సత్య, ఆమని, 'ఖడ్గం' పృథ్వీ ఇతర ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు వివేక్ సాగర్ మ్యూజిక్ ఇచ్చారు. ఓ కుర్రాడి ప్రేమ, ఆ కుర్రాడి బైక్ దొంగతనం జరగడం వంటి అంశాల నేపథ్యంలో ఈ సినిమా కథ సాగుతుందని తెలిసింది.

సీఐడీ ఆఫీసర్

సన్నీ లియోన్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'త్రిముఖ'. ఈ సినిమాకు రాజేశ్ నాయుడు దర్శకత్వం వహించారు. శ్రీదేవి మద్దాలి, రమేశ్ మద్దాలి నిర్మించిన ఈ సినిమా జనవరి 2న రిలీజ్ కానుంది. యోగేష్ కల్లె, అకృతి అగర్వాల్, సీఐడీ ఆదిత్య శ్రీనివాస్, రాజేంద్రన్, అషు రెడ్డి ఈ చిత్రంలోని ఇతర ప్రధాన పాత్రల్లో నటించారు. వరుస మిస్సింగ్ కేసులను సీఐడీ శివానీ రాథోడ్ ఎలా సాల్వ్ చేసింది? అన్నదే ఈ సినిమా ప్రధాన కథాంశం అని తెలుస్తోంది. ఈ చిత్రంలో శివానీగా సన్నీ లియోన్ నటించారు.

● ప్రభాస్

చేయని తప్పుకు నిందిస్తే...

బాలనటుడిగా మెప్పించిన మాస్టర్ మహేంద్రన్ హీరోగా నటించిన తాజా చిత్రం 'నీలకంఠ'. నేహా పఠాన్, యష్న ముతులూరి, స్నేహా ఉల్లాల్ ఈ సినిమాలో హీరోయిన్స్‌గా నటించారు. తాను తప్పు చేయకపోయినా ఊరు ఊరంతా హీరోని నిందిస్తే, ఆ హీరో తనపై పడిన నిందను ఎలా తుడిచేసుకున్నాడు? అనే కోణంలో ఈ సినిమా కథ సాగుతుంది. ఎమ్. మమత, ఎమ్. రాజరాజేశ్వరిల సమర్పణలో మర్లపల్లి శ్రీనివాసులు, వేణుగోపాల్ దీవి ఈ సినిమాను నిర్మించారు. రాకేశ్ మాధవన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు.

ది రాజా సాబ్ రెడీ

జనవరి నెల అంటే సంక్రాంతి సీజన్. సంక్రాంతి సీజన్ అంటే తెలుగు సినిమా పండగ. వెండితెరపై ఎంటర్‌టైన్‌మెంట్ ఫెస్టివల్ అనే చెప్పవచ్చు. ఈ సంక్రాంతి ఫెస్టివల్ సమయంలో ముందుగా రాజా సాబ్‌గా ప్రభాస్ థియేటర్స్‌లోకి వస్తున్నారు. ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందిన ఫ్యాంటసీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్'. ఈ చిత్రం జనవరి 9న విడుదల కానుంది. ఇందులో నిధీ అగర్వాల్, మాళవికా మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటించగా, సంజయ్ దత్, బొమన్ ఇరానీ కీలక పాత్రల్లో నటించారు. టీజీ విశ్వ ప్రసాద్, కృతీప్రసాద్ నిర్మించారు. ఈ హారర్ కామెడీ సినిమా ప్రధానంగా తాతా-మనవడి ఎమోషన్ నేపథ్యంలో సాగుతుందని తెలిసింది. ఇందులో తాతగా సంజయ్ దత్, మనవడిగా ప్రభాస్ నటించారని తెలిసింది. అలాగే వారసత్వపు ఆస్తి అనేది కూడా ఈ సినిమాలోని ప్రధాన కథాంశమని సమాచారం. ఈ సినిమాలో ప్రభాస్ క్యారెక్టరైజేషన్‌లో డిఫరెంట్ షేడ్స్ ఉంటాయని ఇటీవల విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ ద్వారా స్పష్టమౌతోంది.

● మీనాక్షీ చౌదరి, నవీన్ పొలిశెట్టి

● అవినాష్

● యామినీ భాస్కర్, శ్రీనందు

మన శంకర వరప్రసాద్ గారు వస్తున్నారు

చిరంజీవి హీరోగా నటించిన తాజా చిత్రం 'మన శంకర వరప్రసాద్‌గారు'. 'పండక్కి వస్తున్నారు' అనేది ట్యాగ్‌లైన్. ఈ చిత్రం జనవరి 12న రిలీజ్ కానుంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన సినిమా ఇది. ఈ చిత్రంలో శంకర వరప్రసాద్‌గా చిరంజీవి టైటిల్ రోల్ చేయగా, శశిరేఖ పాత్రలో నయనతార నటించారు. ఈ సినిమాలో చిరంజీవి, నయనతారలు భార్యాభర్తలుగా కనిపిస్తారు. హీరో వెంకటేశ్ కీలక పాత్రలో నటించగా, క్యాథరీన్, వీటీవీ గణేశ్ ఇతర పాత్రల్లో నటించారు. ఫ్యామిలీ ఎమోషన్స్, కామెడీ, ఇన్వెస్టిగేషన్ డ్రామా ప్రధానాంశాలుగా ఈ సినిమా కథనం సాగుతుందని తెలిసింది. ఈ చిత్రంలో చిరంజీవి, వెంకటేశ్ తొలి సారిగా సిల్వర్‌స్క్రీన్ షేర్ చేసుకున్నారు. వీరి కాంబినేషన్‌లో 'మెగా విక్టరీ మాస్ సాంగ్' కూడా ఉంది. ఈ పాట అభిమానులకు వెండితెరపై ఓ ఫీస్ట్ అనే చెప్పవచ్చు. అలాగే చిరంజీవి, వెంకటేశ్ కలిసి ఈ సినిమాలో విలన్స్‌పై చేసే ఫైట్ కూడా హైలైట్‌గా ఉండనుందని సమాచారం. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల ఈ చిత్రాన్ని నిర్మించారు.

● తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా

భర్త మహాశయులకు విజ్ఞప్తి

ఈ సంక్రాంతి పండక్కి 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' చేస్తున్నారు రవితేజ. ఆ విజ్ఞప్తి ఏంటి? అనేది తెలియాలంటే థియేటర్స్‌కు వెళ్లాల్సిందే. రవితేజ హీరోగా నటించిన లేటెస్ట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'భర్తమహాశయులకు విజ్ఞప్తి'. ఈ చిత్రంలో డింపుల్ హయతి, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటించారు. హాస్యనటుడు సత్య, వెన్నెల కిశోర్, సునీల్ ఇతర కీలక పాత్రలో నటించారు. కిశోర్ తిరుమల డైరెక్షన్‌లో సుధాకర్ చెరుకూరి ఈ సినిమాను నిర్మించారు. ఈ చిత్రంలో రామసత్యనారాయణ అనే పాత్రలో రవితేజ కనిపిస్తారు. రవితేజ, డింపుల్ హయతి భార్యా భర్తలుగా కనిపిస్తారు. ఆల్రెడీ వివాహం చేసుకున్న రామసత్యానారాయణ స్పెయిన్ వెళ్లడం, అక్కడ ఓ అమ్మాయి పరిచయం కావడం, అలా పరిచయమైన అమ్మాయి రామసత్యనారాయణ వైవాహిక జీవితాన్ని ప్రభావితం చేయడం వంటి ఆసక్తికర, వినోదాత్మక సన్నివేశాలతో ఈ సినిమా కథనం సాగుతుందని తెలిసింది.

● డింపుల్, రవితేజ, ఆషికా

నారీ నారీ నడుమ మురారి!

ఒకే ఆఫీసులో మాజీ ప్రేమికురాలు, ప్రజెంట్ లవర్ ఉంటే ఆ అబ్బాయి పరిస్థితి ఏంటో 'నారీ నారీ నడుమ మురారి' సినిమాలో చూడొచ్చంటున్నారు శర్వానంద్. ఆయన హీరోగా నటించిన ఈ వినోదాత్మక చిత్రం జనవరి 14 సాయంత్రం నుంచి ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలో సంయుక్త, సాక్షీ వైద్య హీరోయిన్లుగా నటించారు. రామ్ అబ్బరాజు దర్శకత్వంలో అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర ఈ చిత్రాన్ని నిర్మించారు.

● సంయుక్త, శర్వానంద్, సాక్షీ వైద్య

రాజుగారి కథ ఏంటో!

'అనగనగా ఒక రాజు' అంటూ ఆడియన్స్‌కు థియేటర్స్‌లో వినోదాల విందు పంచబోతున్నాం అంటున్నారు నవీన్ పొలిశెట్టి. ఈ హీరో నటించిన ఈ యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ జనవరి 14న రిలీజ్ కానుంది. మీనాక్షీ చౌదరి హీరోయిన్‌గా నటించారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ప్రేమ, పెళ్లి, హాస్యం, కుటుంబ భావోద్వేగాల మేళవింపుతో ఈ సినిమా తెరకెక్కింది. పెళ్లి నేపథ్యంలో వచ్చే సీన్స్, సాంగ్స్ ప్రధాన ఆకర్షణగా నిలుసాయని తెలిసింది.

ఓం శాంతి శాంతి శాంతిః

భార్యాభర్తల అనుబంధం, కుటుంబ విలువలు... వంటి అంశాలతో రూపొందిన చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః' ఈ చిత్రంలో తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా హీరో హీరోయిన్లుగా నటించారు. ఏఆర్ సజీవ్ దర్శకత్వం వహించారు. సృజన్ ఎర్రబోలు, వివేక్ కృష్ణని, అనూప్ చంద్రశేఖరన్, సాధిక్ షేక్, నవీన్, కిశోర్, బాల సౌమిత్రి నిర్మించిన ఈ చిత్రం జనవరి 23న విడుదల కానుంది.

ఇలా జనవరి నెలలో రిలీజ్ కానున్న సినిమాలు మరికొన్ని ఉన్నాయి.

- ముసిమి శివాంజనేయులు

2025లో రీ రిలీజ్‌ల హవా జోరుగా సాగింది. చిరంజీవి 'జగదేకవీరుడు అతిలోకసుందరి, కొదమసింహం', నాగార్జున 'శివ', మహేశ్‌బాబు 'ఖలేజా', ప్రభాస్ 'వర్షం' వంటి టాప్ హీరోల సినిమాల రీ-రిలీజ్‌లు బాగానే జరిగాయి. ఇక 2026 ఏడాది ప్రారంభంలోనే రీ-రిలీజ్‌ల హవా మొదలైపోయింది. వెంకటేశ్, ఆర్తీ అగర్వాల్ హీరో హీరోయిన్లుగా నటించిన బ్లాక్‌బస్టర్ సినిమా 'నువ్వు నాకు నచ్చావ్'. కె. విజయభాస్కర్ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని స్రవంతి మూవీస్ పతాకంపై స్రవంతి రవికిశోర్ నిర్మించారు. ఈ సినిమా 2026 జనవరి 1న రీ రిలీజ్ కానుంది. అలాగే మహేశ్‌బాబు హీరోగా నటించిన బ్లాక్‌బస్టర్ మూవీ 'మురారి' 4కే వెర్షన్‌ను న్యూ ఇయర్ కానుకగా ఒక రోజు ముందుగానే... అంటే ఈ డిసెంబరు 31న రీ రిలీజ్ కానుంది. అంటే... జనవరి 1న కూడా 'మురారి' సినిమా థియేటర్స్‌లో ఉంటుంది. కృష్ణవంశీ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా, సోనాలీ బ్రిందే హీరోయిన్‌గా నటించారు. ఎన్. దేవీ ప్రసాద్, రామలింగేశ్వరరావు, గోపీ నందిగం ఈ సినిమాను నిర్మించారు.

● వెంకటేశ్, ఆర్తీ అగర్వాల్

ఆల్కహాల్ వాయిదా?

'అల్లరి' నరేశ్ హీరోగా నటించిన తాజా చిత్రం 'ఆల్కహాల్'. ఈ కామెడీ సస్పెన్స్ అండ్ థ్రిల్లర్ సినిమాకు మెహర్ తేజ్ దర్శకుడు. ఓ వ్యక్తి జీవితం ఆల్కహాల్ వల్ల ఏ విధంగా ప్రభావితమైంది? అతను ఆల్కహాల్ తీసుకోవడానికి ముందు ఎలా ఉండేవాడు? ఆ తర్వాత అతని ప్రవర్తన ఏ విధంగా మారింది? అన్న అంశాల నేపథ్యంలో ఈ సినిమా కథనం సాగుతుందని సమాచారం. రుహానీ శర్మ, నిహారిక ఎన్.ఎమ్, సత్య, గిరీష్ కులకర్ణి ఈ చిత్రంలోని ప్రధాన పాత్రల్లో నటించారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించిన ఈ సినిమాను జనవరి 1న రిలీజ్ చేయనున్నట్లుగా మేకర్స్ ఆల్రెడీ ప్రకటించారు. అయితే ఈ సినిమా రిలీజ్ డేట్ విషయంలో మార్పు ఉండొచ్చని తెలుస్తోంది. మరి... జనవరి 1న ఈ సినిమా రిలీజ్ కాకపోతే అదే నెలలోనే మరో రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటిస్తారా? లేక వేరే నెలలో డేట్ ఫిక్స్ అవుతుందా? అనే విషయంపై మేకర్స్ నుంచి స్పష్టత రావాల్సి ఉంది.

● సన్నీ లియోన్...

అనువాదాలూ రెడీ

అనువాద సినిమాలు కూడా ఈ జనవరి నెలలో బాగానే ఉన్నాయి. తమిళ స్టార్ హీరో విజయ్ నటించిన 'జన నాయగన్' సినిమా తెలుగులో 'జన నాయకుడు' పేరుతో విడుదల కానుంది. హెచ్. వినోద్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించగా, మమితా బైజు, బాబీ డియోల్, ప్రకాశ్‌రాజ్, ప్రియమణి ప్రధాన పాత్రల్లో నటించారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రం జనవరి 9న రిలీజ్ కానుంది. అలాగే శివ కార్తికేయన్ హీరోగా సుధ కొంగర దర్శకత్వం వహించిన 'పరాశక్తి' సినిమా జనవరి 10న విడుదలకు సిద్ధమైంది. ఈ చిత్రంలో శ్రీలీల, అథర్వ, 'జయం' రవి ప్రధాన పాత్రల్లో నటించారు. సన్ పిక్చర్స్ సంస్థ ఈ సినిమాను నిర్మించింది. ఎస్ఎస్ దుష్యంత్, ఆషికా రంగనాథ్ లీడ్ ర్స్‌లో నటించిన 'గత వైభవం' సినిమా కన్నడ, తెలుగు భాషల్లో రూపొందింది. ఈ సినిమా కన్నడ వెర్షన్ ఆల్రెడీ రిలీజ్ కాగా, తెలుగు వెర్షన్‌ను జనవరి 1న రిలీజ్ తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ప్రేమ, పునర్జన్మ వంటి అంశాల నేపథ్యంలో పొందిన ఈ సినిమాకు సునీ దర్శకత్వం వహించారు. నిర్మాతలు కె. నిరంజన్ రెడ్డి, చైతన్యా రెడ్డి ఈ సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. మరికొన్ని అనువాద చిత్రాలు కూడా ఈ జనవరి నెలలో ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.

డ్రీమ్ థియేటర్‌లో...

ప్రముఖ నటుడు శివ రాజ్ కుమార్, ధనంజయ, ప్రియాంకా మోహన్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న చిత్రం '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్'. హేమంత్ ఎం. రావు దర్శకత్వంలో వైశాక్ జె. గౌడ నిర్మిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణలో ప్రియాంకా మోహన్ పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్స్‌ని విడుదల చేశారు. ''వైవిధ్యమైన, ప్రత్యేకమైన కథా ప్రపంచం నేపథ్యంలో ఈ సినిమా ఉంటుంది. ఈ చిత్రాన్ని తెలుగు, కన్నడ భాషల్లో విడుదల చేస్తాం'' అని మేకర్స్ తెలిపారు.

అంత భారమా?

రాధికా ఆప్టే

హీరోయిన్లు ఏ కాస్త బరువు పెరిగినా... ట్రోలింగ్ మొదలవుతుంది. మీమ్స్ చుట్టుముట్టి వారికి కంటి మీద కునుకు లేకుండా చేస్తాయి. మరోవైపు 'బరువు పెరగడం' అనేది నటీమణుల కెరీర్‌కు కూడా బ్రేక్‌లు వేస్తుంది. 'ఇంత బరువు మాత్రమే ఉండాలి... ఈ రంగులో ఉంటేనే అందంగా ఉన్నట్లు... ఇలా నడిస్తేనే నడక... ఇలా నవ్వితేనే నవ్వు' ఇలాంటి కృత్రిమ కొలమానాలు చిత్రపరిశ్రమలో బలంగా ఉన్నాయి. ఇలాంటి కొలమానాలు వినడానికి ఇబ్బందిగా ఉండడం మాత్రమే కాదు కెరీర్ పరంగా ఆర్టిస్టులకు నష్టం కలిగిస్తాయి. ఇందుకు తాజా ఉదాహరణ నటి రాధికా ఆప్టే. 'అద్భుత నటి'గా పేరు తెచ్చుకున్న రాధిక ఒక మెగా హిట్ సినిమాలో నటించే అవకాశాన్ని కోల్పోయింది. **ఇంతకీ ఏం జరిగింది? ఆమె మాటల్లోనే తెలుసుకుందాం...**

'ఒక పెద్ద ప్రాజెక్ట్‌లో భాగమయ్యే అవకాశం వచ్చింది. నన్ను దృష్టిలో పెట్టుకునే స్క్రిప్ట్‌లో నా పాత్రను తీర్చిదిద్దారు. ఒక టూర్‌కు వెళ్లి వచ్చిన తరువాత నేను కాస్త బరువు పెరిగాను. అయితే అది నాకు ఇబ్బందికరమైన, అనారోగ్యకరమైన బరువేమీ కాదు. ఫొటోషూట్ తరువాత నా ఫొటోగ్రాఫ్స్ చూస్తూ.... దిస్ ఈజ్ సో ఫ్యాట్ అన్నారు. ఆ ప్రాజెక్ట్ నుంచి నన్ను తప్పించారు. ఆ సినిమా భారీ విజయాన్ని సాధించింది. మూడు, నాలుగు కిలోల బరువు మంచి అవకాశాన్ని కోల్పోయేలా చేసింది. **లొంగిపోను..** బరువు పెరిగినప్పుడు బాధ పడతాను. బరువు తగ్గించుకోవాలనుకుంటాను. బరువు గురించి అతిగా ఆలోచించడం కూడా ఒక సమస్యే. ఈ సమస్య నాకు గతంలో లేదు. ఎందుకంటే నేను సహజ సౌందర్యాన్ని నమ్ముతాను. సహజ సౌందర్యం అనే భావనకు ఎప్పుడూ కట్టుబడి ఉంటాను. ఈ సంఘటన నన్ను మరింత దృఢంగా మార్చింది'. ఒక వైపు కెరీర్, మరోవైపు తాను నమ్ముకున్న విలువలు... ఈ అంతర్గత సంఘర్షణ చివరికి ఆప్టేను థెరపీ వరకు తీసుకువెళ్లింది. 'నేను నమ్ముకున్న విలువలకు కట్టుబడి ఉంటాను. అందానికి సంబంధించి మీ ఆలోచనలు, అభిప్రాయాలకు నేను లొంగిపోను' అంటున్న రాధికా ఆప్టే వయసుకు సంబంధించి స్త్రీ, పురుషుల విషయంలో అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను ప్రశ్నించింది.

మొత్తానికైతే... 'ఇండస్ట్రీ ఎక్స్‌పెక్టేషన్స్' అనే భావన, హానికరమైన సౌందర్య ప్రమాణాలు నటీమణులపై ఎంత మానసిక ఒత్తిడి పెంచుతాయో చెప్పడానికి రాధికా ఆప్టే మాటలే సాక్ష్యం.

బిజినెస్ రీల్

కొలొరాడో స్కూల్ ఆఫ్ మైన్స్‌తో ఎన్‌ఎండీసీ జట్టు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: అమెరికాకు చెందిన కొలొరాడో స్కూల్ ఆఫ్ మైన్స్ (సీఎస్ఎం)తో దీర్ఘకాలిక అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకున్నట్లు ఎన్‌ఎండీసీ తెలిపింది. అదునాతన మైనింగ్ టెక్నాలజీల అభివృద్ధి, ఖనిజాల ప్రాసెసింగ్, మైనింగ్ వ్యర్థాలు.. సంక్లిష్ట ముడి వనరుల నుంచి కీలక ఖనిజాల వెలికితీత మొదలైన వాటికి ఇది ఉపయోగపడుతుందని పేర్కొంది. అంతర్జాతీయ ఉత్తమ విధానాలను, అధునాతన పరిశోధన, టెక్నాలజీలతో దేశీ మైనింగ్ వ్యవస్థను పటిష్టం చేయాలన్న తమ లక్ష్య సాకార దిశగా ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని ఎన్‌ఎండీసీ సీఎండీ అమితవ ముఖర్జీ వివరించారు.

ఎల్‌వీఎం3 మిషన్‌కి ఎంటార్ ఇంజిన్లు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: బ్లూబర్డ్ బ్లాక్–2 కమ్యూనికేషన్ ఉపగ్రహానికి సంబంధించి ఎల్‌వీఎం3–ఎం6 మిషన్‌కి అవసరమైన కీలక ప్రొపల్షన్ సిస్టమ్‌లు, సబ్–సిస్టమ్‌లను సరఫరా చేసినట్లు ఎంటార్ టెక్నాలజీస్ ఎండీ పర్వత్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వీటిలో వికాస్ ఇంజిన్లు, అప్పర్ స్టేజ్ అసెంబ్లీలు, ఇతరత్రా కీలక పరికరాలు ఉన్నట్లు వివరించారు. మిషన్‌లో భాగంగా శాటిలైట్‌ను నిర్దిష్ట కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు ఎల్‌వీఎం3 లాంచ్ వెహికల్‌ను ఉపయోగించారు. 'లో ఎర్త్ ఆర్బిట్లో' ఇది అతి పెద్ద కమ్యూనికేషన్ శాటిలైట్ అని శ్రీనివాస్ రెడ్డి చెప్పారు.

టైటాన్ నుంచి ల్యాబ్ డైమండ్లు

బియాన్ బ్రాండ్ పేరిట విక్రయాలు

న్యూఢిల్లీ: ఆభరణాల దిగ్గజం టైటాన్ తాజాగా ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ (ఎల్‌జీడీ) విభాగంలోకి ప్రవేశించింది. 'బియాన్' బ్రాండ్ పేరిట ఎల్‌జీడీ ఆభరణాలను విక్రయించనుంది. డిసెంబర్ 29న ముంబైలో రిటైల్ స్టోర్ ప్రారంభించనున్నట్లు సంస్థ వెల్లడించింది. వాచీలు, పెర్ఫ్యూమ్స్, చీరలు, హ్యాండ్‌బ్యాగ్‌లు మొదలైన వాటితో పాటు మహిళలకు ఇతరత్రా లైఫ్‌స్టయిల్ ఉత్పత్తులను అందించేందుకు బియాన్ ఉపయోగపడుతుందని టైటాన్ తెలిపింది. ఖరీదైన సహజసిద్ధ వజ్రాలకు ప్రత్యామ్నాయంగా అందుబాటు ధరలో లభిస్తుండటంతో గత 2–3 ఏళ్లుగా దేశీయంగా ల్యాబ్ గ్రోన్ డైమండ్ల మార్కెట్ వేగంగా వృద్ధి చెందింది. కన్సల్టింగ్ సంస్థ వజీర్ అడ్వైజర్స్ ప్రకారం దేశీ డైమండ్ జ్యుయలరీ మార్కెట్ 6.2 బిలియన్ డాలర్లు.

జీఆర్‌టీ జ్యువెలర్స్‌కు రెండు అవార్డులు

హైదరాబాద్: జీఆర్‌టీ జ్యువెలర్స్ అరుదైన ఘనత సాధించింది. ముంబైలోని జియో కన్వెన్షన్‌లో జరిగిన నేషనల్ జ్యువెల్లరీ అవార్డ్స్(ఎన్‌జేఏ) 14వ ఎడిషన్‌లో రెండు ప్రతిష్టాత్మక అవార్డులు గెలుచుకుంది. ఇయరింగ్ ఆఫ్ ది ఇయర్(రత్నాలు), ఇయరింగ్ ఆఫ్ ది ఇయర్(వజ్రం) విభాగాల్లో అవార్డులు దక్కించుకుంది. ఈ సందర్భంగా జీఆర్‌టీ ఎండీ ఆనంద్ అనంత పద్మనాభన్ మాట్లాడుతూ... ''జీఆర్‌టీ నైపుణ్యం, సృజనాత్మకత, విశిష్టతకు ప్రతీకగా నిలిచే మరో గర్వకారణమైన ఘట్టం ఇది. ప్రభావంతులైన కళాకారులకు, విశ్వసనీయ కస్టమర్లకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నాము'' అన్నారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ గోల్డ్ ఎక్సలెన్స్ అండ్ స్టాండర్డ్స్(ఐఏజీఈఎస్), వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో 'నేషనల్ జ్యువెల్లరీ అవార్డ్స్' జ్యువెల్లరీ రంగంలో ప్రతిభకనబరిచిన, రాణించిన కంపెనీలను గుర్తిస్తూ అవార్డులను ప్రదానం చేసింది.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

28-12-2025

విశాఖ	660-00
చిత్తూరు	703-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	665-00
విజయవాడ	680-00
రిటైల్ ధర (డజను)	72.00
హైదరాబాద్	650-00
వరంగల్	652-00
రిటైల్ ధర	7.10

కొత్త ఏడాదిలో..
ఫిన్‌టెక్ ఐపీవోల జోరు

- జాబితాలో 10 పైగా అంకురాలు
- లిస్టింగ్ బాటలో ఫోన్‌పే, రేజర్‌పే, పేయూ
- రూ. 1,450 కోట్ల సమీకరణలో అయ్ ఫైనాన్స్
- భారీ ఇష్యూగా నిలవనున్న ఫోన్‌పే

వచ్చే ఏడాది కూడా పబ్లిక్ ఇష్యూల జోరు కొనసాగనుంది. కొత్త సంవత్సరంలో సుమారు పది దిగ్గజ ఫిన్‌టెక్ కంపెనీలు సైతం లిస్టింగ్‌పై కసరత్తు చేస్తున్నాయి. ఫోన్‌పే, రేజర్‌పే, పేయూ, అయ్ ఫైనాన్స్, ఇన్‌క్రెడ్ హోల్డింగ్స్, ఇన్నోవిటీ, పేనియర్‌బై తదితర సంస్థలు ఈ జాబితాలో ఉన్నాయి. వీటితో పాటు ఇన్సూరెన్స్ ప్లాట్‌ఫాంలు ఎకో, టర్టిల్‌మింట్, ట్రావెల్ బ్యాంకింగ్ సంస్థ నియోలాంటివి కూడా ఐపీవో సన్నాహాల్లో ఉన్నాయి. వీటిలో కొన్ని కంపెనీలు ఇప్పటికే ముసాయిదా ప్రాస్పెక్టస్‌లను మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించగా, మరికొన్ని సంస్థలు బ్యాంకర్లను నియమించుకునే పనిలో ఉన్నాయి. ఇంకొన్ని తమ లిస్టింగ్ ప్రణాళికలను ప్రకటించాయి. అయ్ ఫైనాన్స్, టర్టిల్‌మింట్ సంస్థలకు నియంత్రణ సంస్థ అనుమతి కూడా లభించింది. అయ్ ఫైనాన్స్ దాదాపు రూ. 1,450 కోట్లు సమీకరించనుంది. ఇందులో రూ. 885 కోట్ల విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, ఆఫర్ ఫర్ సేల్ విధానంలో మరిన్ని షేర్లను కంపెనీ విక్రయించనుంది. ఇక రుణాలు, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ కార్యకలాపాలు సాగించే ఇన్‌క్రెడ్ హోల్డింగ్స్ కూడా తమ ఐపీవో పత్రాలను సెబీకి సమర్పించింది. వీటి ప్రకారం కంపెనీ దాదాపు రూ. 3,000–4,000 కోట్లు సమీకరించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

ఫోన్‌పే కూడా ముసాయిదా పత్రాలను నియంత్రణ సంస్థకు సమర్పించినట్లు సెప్టెంబర్‌లో ప్రకటించింది. డీల్ వివరాలను వెల్లడించనప్పటికీ, దాదాపు రూ. 12,000 కోట్లు సమీకరించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ ఇష్యూ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ విధానంలో ఉంటుందని సమాచారం. వచ్చే ఏడాది రాబోయే అతి పెద్ద ఐపీవోల్లో ఇది కూడా ఒకటి కానుంది. దీనితో టైగర్ గ్లోబల్, జనరల్ అట్లాంటిక్, రిబిట్ క్యాపిటల్, టీవీఎస్ క్యాపిటల్‌లాంటి ప్రారంభ దశ ఇన్వెస్టర్లు నిష్క్రమించేందుకు అవకాశం లభిస్తుంది. అటు ఇన్నోవిటి, పేయూ, పేనియర్‌బై, నియో సంస్థల మేనేజ్‌మెంట్లు కూడా తమ లిస్టింగ్ ప్రణాళికలను ధృవీకరించాయి. అయితే, ఇంకా ముసాయిదా పత్రాలను సమర్పించాల్సి ఉంది. ఎకో సంస్థ 2026–27లో లిస్టింగ్ ద్వారా 300–400 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 2,700 కోట్లు – రూ. 3,600 కోట్ల వరకు) సమీకరించే దిశగా బ్యాంకర్లతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

స్టార్టప్‌లలో పెట్టుబడుల వెల్లువ ..

గత రెండేళ్లుగా అంకుర సంస్థల్లోకి స్థిరంగా పెట్టుబడులు వస్తున్నాయ. అత్యధికంగా పెట్టుబడులను ఆకర్షిస్తున్న సంస్థల్లో ఈ–కామర్స్ తర్వాత ఫిన్‌టెక్ కంపెనీలు రెండో స్థానంలో ఉన్నాయ. పరిశ్రమ డేటా ప్రకారం 2025లో ఫిన్‌టెక్ కంపెనీలు 120 డీల్స్ ద్వారా 1.87 బిలియన్ డాలర్ల పైగా నిధులను సమీకరించాయి. 2024లో 140 డీల్స్ ద్వారా 1.61 బిలియన్ డాలర్లు సేకరించాయి. వ్యాపారాన్ని విస్తరిస్తూ, నష్టాలను తగ్గించుకుంటూ ఉండటం ద్వారా పలు ఫిన్‌టెక్ కంపెనీలు క్రమంగా లాభాల బాట పడుతున్నాయి. దీర్ఘకాలిక వృద్ధి ప్రణాళికలు వేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో గ్రో, పైన్ ల్యాబ్స్, మొబిక్విక్‌లాంటి కంపెనీల పబ్లిక్ ఇష్యూలకు ఇన్వెస్టర్ల నుంచి సానుకూల స్పందన లభించింది. దీంతో మరిన్ని కంపెనీలు కూడా లిస్టింగ్ బాట పడుతున్నాయి. ఇక ఫిన్‌టెక్‌లే కాకుండా 2026లో వివిధ విభాగాలకు చెందిన అంకురాలు కూడా పబ్లిక్ ఇష్యూకి రానున్నాయి. ఫ్లిప్‌కార్ట్, ఓయో, రెంటోమోజో, బోట్, క్యూర్‌ఫుడ్స్, జెట్‌వెర్క్, షిప్‌రాకెట్, షాడోఫ్యాక్స్ మొదలైనవి ఈ లిస్టులో ఉన్నాయి.

జెప్టో ఐపీవో @ రూ. 11,000 కోట్లు

సెబీకి పత్రాలు దాఖలు

క్విక్ కామర్స్ దిగ్గజం జెప్టో ప్రతిపాదిత పబ్లిక్ ఇష్యూకి సంబంధించిన ముసాయిదా పత్రాలను కాన్ఫిడెన్షియల్ విధానంలో మార్కెట్ల నియంత్రణ సంస్థకు సమర్పించింది. దీని ప్రకారం కంపెనీ సుమారు రూ. 11,000 కోట్లు సమీకరించాలని యోచిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. వచ్చే ఏడాదిలో కంపెనీ లిస్టయ్యే అవకాశం ఉంది. ఒకవేళ ఈ ఐపీవో సజావుగా సాగితే కార్యకలాపాలు ప్రారంభించిన అత్యంత తక్కువ వ్యవధిలోనే లిస్టయిన యువ అంకుర సంస్థగా జెప్టో నిలుస్తుంది. అలాగే పోటీ సంస్థలు జొమాటో, స్విగ్గీ సరసన కూడా చోటు దక్కించుకుంటుంది. 10 నిమిషాల్లో డెలివరీ సర్వీసుల పేరిట ప్రారంభమైన జెప్టో 7 బిలియన్ డాలర్ల వేల్యుయేషన్‌తో ఇప్పటివరకు ఇన్వెస్టర్ల నుంచి రూ. 16,000 కోట్లు సమీకరించింది. 2023 ఆగస్టులో 200 మిలియన్ డాలర్ల సమీకరణ ద్వారా యూనికార్న్ (బిలియన్ డాలర్ల కంపెనీ) హోదా దక్కించుకుంది. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ డ్రాప్‌అవుట్స్ అయిన ఆదిత్ పలిచా, కైవల్య వోహ్రా కలిసి దీన్ని నెలకొల్పారు. 2025 సెప్టెంబర్ నాటికి కంపెనీకి 900 డార్క్ స్టోర్స్ ఉన్నాయి.

ఎకానమీకి దేశీ డిమాండ్ దన్ను

- సమన్వయంతో కూడిన చర్యలు
- పటిష్టంగా భారత ఆర్థిక వ్యవస్థ
- ఆర్‌బీఐ బులెటిన్ వెల్లడి



ముంబై: సమన్వయంతో కూడిన ద్రవ్య, పరపతి–నియంత్రణ విధానాలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక వ్యవస్థ పనితీరు బలంగా కొనసాగడానికి సాయపడినట్టు ఆర్‌బీఐ తాజా బులెటిన్ పేర్కొంది. అయితే వెలుపలి రిస్కుల నుంచి దేశ ఆర్థిక వ్యవస్థకు పూర్తి రక్షణ లేకపోవడాన్ని గుర్తు చేసింది. స్థూల ఆర్థిక మూలాలు, ఆర్థిక సంస్కరణలపై ప్రత్యేక దృష్టి కొనసాగించడం సామర్థ్యాలు, ఉత్పాదకత పెంపునకు సాయం చేస్తుందని.. వేగంగా మారిపోతున్న అంతర్జాతీయ పరిస్థితుల్లోనూ భారత ఆర్థిక వ్యవస్థ బలంగా నిలబడేందుకు దారితీస్తుందని పేర్కొంది. 2025లో అంతర్జాతీయ వాణిజ్య విధానాల్లో టారిఫ్‌లతో నెలకొన్న అసాధారణ మార్పును ప్రస్తావించింది. అంతర్జాతీయ సరఫరా వ్యవస్థ, వాణిజ్యంపై ఈ ప్రభావం ఎంతమేర ఉంటుందన్న దానిపై స్పష్టత లేదంటూ.. అంతర్జాతీయ వృద్ధి అవకాశాలపై మాత్రం ప్రభావం ఉంటుందని పేర్కొంది.

పటిష్టంగా దేశీ డిమాండ్

దేశీయంగా బలమైన డిమాండ్ మద్దతుతో 2025–26లో క్యూ2లో (సెప్టెంబర్ త్రైమాసికం) భారత ఆర్థిక వ్యవస్థ వేగవంతమైన వృద్ధిని నమోదు చేసినట్టు ఆర్‌బీఐ బులెటిన్ తెలిపింది. నవంబర్ నెలకు సంబంధించి కీలక సంకేతాలు సైతం డిమాండ్ బలంగా ఉండడాన్ని సూచిస్తున్నట్టు పేర్కొంది. ద్రవ్యోల్బణం ఇప్పటికీ కనిష్ట స్థాయిలోనే కొనసాగుతుండడాన్ని గుర్తు చేసింది. 2025 ఏప్రిల్–అక్టోబర్ మధ్య విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) గతేడాది ఇదే కాలంతో పోల్చితే అధికంగా ఉన్నట్టు తెలిపింది. విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు (ఎఫ్‌పీఐ) మాత్రం ప్రతికూలంగా ఉన్నట్టు తెలిపింది. భారత్–యూఎస్ మధ్య వాణిజ్య ఒప్పందంపై అనిశ్చితులు, అధిక వ్యాల్యుయేషన్ల వద్ద ఎఫ్‌పీఐల అమ్మకాలు చేస్తున్నట్టు పేర్కొంది. ఇది రూపాయి విలువను సైతం ప్రభావితం చేస్తున్నట్టు తెలిపింది. రూపాయి పతనాన్ని అడ్డుకునేందుకు ఆర్‌బీఐ అక్టోబర్‌లో 11.87 బిలియన్ డాలర్లు వెచ్చించినట్టు వెల్లడించింది.

జనవరి నుంచి రెనో ఇండియా కార్ల ధరలు పెంపు

న్యూఢిల్లీ: రెనో ఇండియా తన వాహన ధరలు పెంచుతున్నట్లు తెలిపింది. జనవరి నుంచి కార్ల ధరలను 2% మేర పెంచుతున్నట్లు ప్రకటించింది. మోడల్, వేరియంట్‌ను బట్టి ఈ పెంపు వర్తిస్తుందని పేర్కొంది. ''పెరిగిపోతున్న ముడి సరుకు వ్యయ భారాన్ని తగ్గించుకునేందుకు ధరలు పెంచక తప్పలేదు. ధరలు పెంచినప్పటికీ.., కస్టమర్లకు నాణ్యమైన ఉత్పత్తులు, అత్యున్నత సేవలు అందించేందుకు కట్టుబడి ఉంటాము'' అని వివరణ ఇచ్చింది. ఇప్పటికే యూరో మారకంలో రూపాయి క్షీణత కారణంగా మెర్సిడెస్–బెంజ్, బీఎండబ్ల్యూ, ఆడి సంస్థలు సైతం వచ్చే నెల నుంచి వాహన ధరలు పెంచుతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే.

అగర్‌బత్తీలకు కొత్త ప్రమాణాలు

- వినియోగదారుల భద్రతకు ప్రాధాన్యం
- క్రిమిసంహారకాల వినియోగంపై నిషేధం

న్యూఢిల్లీ: అగర్‌బత్తీలకు సంబంధించి కేంద్రం కొత్త భద్రతా ప్రమాణాలను ప్రకటించింది. కొన్ని రకాల క్రిమి సంహారకాలను వీటి తయారీలో వినియోగించడంపై నిషేధం విధించింది. 'ఐఎస్ 19412:2025' పేరుతో అగర్‌బత్తీల కోసం భారతీయ ప్రమాణాన్ని తీసుకొచ్చింది. అంతర్జాతీయంగా అమల్లో ఉన్న కొన్ని రకాల పరిమళాలు, రసాయనాల నిషేధాన్ని పరిగణనలోకి తీసుకుంది. కొత్త ప్రమాణానికి అనుగుణంగా ఉండే ఉత్పత్తులపై బీఐఎస్ స్టాండర్డ్ మార్క్‌ను ముద్రించాలని, తద్వారా వినియోగదారులు సరైన నిర్ణయం తీసుకోగలరని కేంద్ర వినియోగ వ్యవహారాల శాఖ పేర్కొంది. అలెత్రిన్, పెర్మెత్రిన్, సైపర్‌మెత్రిన్, డెల్టామెత్రిన్, ఫిప్రోనిల్, సింథటిక్ పరిమళాలు అయిన బెంజిల్ సైనేడ్, ఎథిల్ అక్రిలేట్, డైఫెనిలమైన్‌లను అగర్‌బత్తీల తయారీలో వినియోగించడాన్ని నిషేధించింది. మనుషుల ఆరోగ్యం, ఇంట్లో వాయు నాణ్యత, పర్యావరణ సుస్థిరతకు హాని కలిగిస్తాయన్న ఉద్దేశ్యంతో వీటిపై అంతర్జాతీయంగా నిషేధం ఉన్నట్టు వినియోగదారుల వ్యవహారాల శాఖ తెలిపింది. మెషిన్ తయారీ, చేతితో తయారీ, సంప్రదాయ మసాలా అగర్‌బత్తీల పేరుతో అగర్‌బత్తీలను వర్గీకరిస్తూ.. వీటికి సంబంధించి ముడి సరుకుల అవసరాలను నిర్దేశించింది. కొత్త ప్రమాణాలు నైతిక, సుస్థిర తయారీ విధానాలను, సంప్రదాయ కళాకారులను ప్రోత్సహిస్తాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

రూ.8,000 కోట్ల మార్కెట్

దేశ అగర్‌బత్తీ పరిశ్రమ విలువ రూ.8,000 కోట్ల స్థాయిలో ఉంటుందన్నది అంచనా. ఇందులో రూ.1,200 కోట్ల విలువ మేర అగర్‌బత్తీలు ఏటా 150కి పైగా దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. యూఎస్, మలేషియా, నైజీరియా, బ్రెజిల్, మెక్సికో ప్రధాన మార్కెట్లుగా ఉన్నాయి.

డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫాంలో వెయ్యి సంస్థలు

- 6 నెలల్లో రూ. 660 కోట్ల మోసాల నివారణ
- టెలికం శాఖ వెల్లడి

న్యూఢిల్లీ: ఆన్‌లైన్ ఆర్థిక మోసాలను అరికట్టేందుకు ఉద్దేశించిన డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫాంలో 1,000కి పైగా బ్యాంకులు, థర్డ్ పార్టీ యాప్‌లు, పేమెంట్ టెక్నాలజీ సంస్థలు చేరినట్లు టెలికం శాఖ (డాట్) వెల్లడించింది.

అవి అమలు చేస్తున్న ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్లతో (ఎఫ్‌ఆర్‌ఐ) బ్యాంకింగ్ వ్యవస్థలో కేవలం ఆరు నెలల వ్యవధిలోనే ఏకంగా రూ. 660 కోట్ల ఆర్థిక నష్టాలను నివారించడం సాధ్యపడిందని పేర్కొంది. ఎఫ్‌ఆర్‌ఐ అమలుపై అవగాహన పెంచేందుకు సంబంధిత వర్గాల కోసం ప్రత్యేక సెషన్లను నిర్వహిస్తున్నట్లు వివరించింది. ఇప్పటివరకు 16 సెషన్లను నిర్వహించినట్లు డాట్ తెలిపింది. దేశీయంగా సైబర్‌నేరాల తీరుతెన్నులు నాటకీయంగా మారిపోయాయని పేర్కొంది. మోసగాళ్లు చట్టబద్ధమైన టెలికం మార్గాల కళ్లు గప్పి, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌ల్లాంటి అధునాతన నేరాలకు పాల్పడుతున్నారని వివరించింది. ఇలాంటి నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు సంచార్ సాథీ ప్లాట్‌ఫాం ద్వారా ప్రజల భాగస్వామ్యం కూడా పెరగడం తోడ్పడుతోందని డాట్ తెలిపింది. ఈ పోర్టల్, మొబైల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించింది.

కోల్ గ్యాసిఫికేషన్ బిడ్డింగ్‌లో యాక్సిస్ ఎనర్జీ, రిలయన్స్ టాప్

17 బ్లాక్‌లకు బిడ్డింగ్



న్యూఢిల్లీ: దేశీయంగా బొగ్గు గ్యాసిఫికేషన్‌ను, స్వచ్ఛ ఇంధనాల ఉత్పత్తిని పెంచే దిశగా నిర్వహించిన బొగ్గు బ్లాక్‌ల వేలంలో యాక్సిస్ ఎనర్జీ, రిలయన్స్ ఇండస్ట్రీస్ సంస్థలు టాప్ బిడ్డర్లుగా నిల్చాయి. హైదరాబాద్‌కి చెందిన పునరుత్పాదక విద్యుత్ సంస్థ యాక్సిస్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా, వ్యాపార దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ సంయుక్తంగా 17 బ్లాక్‌లకు బిడ్ చేసినట్లు సాంకేతిక బిడ్స్‌ను తెరిచిన మీదట వెల్లడైంది. ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ఈ బ్లాక్‌లు ఉన్నాయి. ఇతరత్రా బిడ్డర్లలో పెన్నా ఎంటర్‌ప్రైజెస్ సంస్థ ఒరిస్సాలో ఒక బ్లాక్‌కి, ఎస్‌ఆర్‌ఎస్‌కే మైన్స్ అండ్ మినరల్స్, క్యాలిబర్ మైనింగ్ అండ్ లాజిస్టిక్స్ చెరి రెండు బ్లాక్‌లకు బిడ్ చేశాయి. సింగరేణి కాలరీస్–తెలంగాణ పవర్ జెనరేషన్ కార్పొరేషన్, సాయి సూర్యా ప్రొఫెషనల్ సర్వీసెస్, ఎంఎంపీఎల్ కమర్షియల్ మైన్స్, మోహిత్ మినరల్స్ మొదలైనవి బిడ్డింగ్‌లో పాల్గొన్నాయి.

బొగ్గును ఉద్గారాలు తక్కువగా ఉండే సింథసిస్ గ్యాస్ (సిన్‌గ్యాస్) ఇంధనం రూపంలోకి మార్చడాన్ని కోల్ గ్యాసిఫికేషన్‌గా వ్యవహరిస్తారు. పర్యావరణహిత సిన్‌గ్యాస్, హైడ్రోజన్, మిథనాల్‌లాంటివి దేశీయంగా ఉత్పత్తి చేయడం ద్వారా సహజ వాయువు, ముడిచమురు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకునే ఉద్దేశంతో ప్రభుత్వం దీన్ని తలపెట్టింది. 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గును గ్యాసిఫై చేయాలని నిర్దేశించుకుంది. ఇందులో భాగంగా అక్టోబర్‌లో నిర్వహించిన 14వ విడత వేలం కోసం 41 గనులను ఎంపిక చేసింది. వీటిలో 24 బ్లాక్‌లకు 49 బిడ్లు వచ్చాయి. రెండు, అంతకు మించిన సంఖ్యలో బిడ్డర్లు ఉన్న బ్లాక్‌ల బిడ్లను మాత్రమే తెరిచారు. యాక్సిస్ ఎనర్జీ, రిలయన్స్ లాంటి దిగ్గజాలు ఇందులో పాల్గొడమనేది కోల్ గ్యాసిఫికేషన్ పాలసీపై ప్రైవేట్ రంగానికి గల నమ్మకానికి నిదర్శనమని పరిశ్రమ వర్గాలు తెలిపాయి.

ప్రైవేట్ క్రెడిట్ వృద్ధి ఆందోళనకరం

సెబీ మాజీ చీఫ్ యూకే సిన్హా

ముంబై: ప్రయివేట్ క్రెడిట్ వృద్ధి చెందడంపట్ల సెబీ మాజీ చైర్మన్ యూకే సిన్హా ఆందోళన వ్యక్తం చేశారు. సాధారణంగా ప్రయివేట్ క్రెడిట్ అందిస్తున్న సంస్థలు కొన్ని కారణాలరీత్యా బ్యాంకుల నుంచి రుణాలు పొందలేని వ్యక్తులకు ఫైనాన్స్ సమకూర్చుతుంటాయని తెలియజేశారు. ఇదేవిధంగా బ్యాంకు రుణాలు పొందేందుకు అర్హతలేని మరికొంతమందికి సైతం రుణ సౌకర్యాలు కల్పిస్తుంటాయని పేర్కొన్నారు. దీంతో త్వరితగతిన, అధిక రిటర్నులకు వీలున్నట్లు తెలియజేశారు. అయితే ప్రత్యామ్నాయ రంగం(ప్రయివేట్ క్రెడిట్) విస్తరిస్తుండటంపై అప్రమత్తంగా ఉండాల్సిందిగా నియంత్రణ సంస్థలకు సూచించారు. ఈ రంగం భారీగా విస్తరిస్తే వ్యవస్థాగత రిస్కులు పెరుగుతాయని తెలియజేశారు. వెరసి నియంత్రణ సంస్థలు, ప్రభుత్వం ఒకస్థాయికి మించి ఈ రంగం వృద్ధి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్‌పై పరిశ్రమల సమాఖ్య సీఐఐ నిర్వహించిన సదస్సులో సిన్హా ప్రసంగించారు. స్టార్టప్ వ్యవస్థ వృద్ధికి వీలుగా వెంచర్ క్యాపిటల్ ఫండ్స్‌కు మరింత మద్దతు ఇవ్వవలసి ఉన్నట్లు ఈ సందర్భంగా సిన్హా తెలియజేశారు.

నగరాల్లో రిటైల్ స్పేస్‌కు డిమాండ్

- 2025లో 15 శాతం అధికం
- 9 మిలియన్ ఎస్‌ఎఫ్‌టీ లీజింగ్
- కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్ అంచనా

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా టాప్–8 నగరాల్లోని షాపింగ్ మాల్స్‌లో రిటైల్ దుకాణ వసతులకు, ప్రధాన వీధుల్లోని రిటైల్ వసతులకు డిమాండ్ పెరుగుతున్నట్టు రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్ సంస్థ తెలిపింది. ఈ ఏడాది డిమాండ్ 15 శాతం పెరిగి 9 మిలియన్ చదరపు అడుగులకు (ఎస్‌ఎఫ్‌టీ) లీజింగ్ చేరుకోవచ్చని అంచనా వెల్లడించింది. రిటైలర్ల నుంచి పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా పెరగనున్నట్టు తెలిపింది. 2024లో ఇవే నగరాల్లో రిటైల్ వసతుల లీజింగ్ 7.8 మిలియన్ ఎస్‌ఎఫ్‌టీగా ఉన్నట్టు పేర్కొంది. ఈ మేరకు ఒక నివేదికను విడుదల చేసింది. హైదరాబాద్‌తోపాటు చెన్నై, బెంగళూరు, పుణె, ముంబై, ఢిల్లీ–ఎన్‌సీఆర్, కోల్‌కతా, అహ్మదాబాద్ నగరాల డేటా ఇందులో ఉంది.

ప్రముఖ ప్రాంతాల్లో ఇలా..

టాప్–8 నగరాల్లోని ప్రముఖ వాణిజ్య ప్రాంతాల్లో (హై స్ట్రీట్ లొకేషన్లు) ఈ ఏడాది రిటైల్ వసతుల లీజింగ్ 5.4 మిలియన్ ఎస్‌ఎఫ్‌టీగా ఉండొచ్చన్నది కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్ అంచనా. 2024లో ఇది 5.3 మిలియన్ ఎస్‌ఎఫ్‌టీగా ఉంది. ఇక షాపింగ్ మాల్స్‌లోని రిటైల్ దుకాణాల లీజింగ్ పరిమాణం 3.8 మిలియన్ ఎస్‌ఎఫ్‌టీకి చేరుకోవచ్చని తెలిపింది. 2023లో ఇది 2.5 మిలియన్ ఎస్‌ఎఫ్‌టీగా ఉంది. 2020లో కరోనా విపత్తు అనంతరం ఒక ఏడాదిలో రిటైల్ వసతుల అధిక లీజింగ్ ఈ ఏడాదే నమోదు కానున్నట్టు, క్యూ4లో (అక్టోబర్–డిసెంబర్) కొత్త మాల్స్ అందుబాటులోకి రానున్నట్టు కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్ ఈడీ గౌతమ్ సరాఫ్ తెలిపారు. వచ్చే ఏడాది కూడా రిటైల్ వసతుల సరఫరా (కొత్తవి ప్రారంభం) మెరుగ్గా ఉంటుందని చెప్పారు. కస్టమర్లు భౌతికంగా చూసి, కొనుగోలుకు ప్రాధాన్యం ఇస్తుండడంతో, ప్రీమియమైజేషన్‌కు అనుగుణంగా రిటైల్ వసతుల విస్తరణ చోటుచేసుకుంటున్నట్టు తెలిపారు. ఈ ఏడాది కొత్త గ్రేడ్–ఏ మాల్స్ పూర్తి 0.9 మిలియన్ ఎస్‌ఎఫ్‌టీకి పరిమితం కావొచ్చని, 2025లో కొత్త డెలివరీలు 4.3 మిలియన్ ఎస్‌ఎఫ్‌టీగా ఉండొచ్చని ఈ నివేదిక వెల్లడించింది. మారుతున్న జీవనశైలులు, వినియోగదారుల ప్రాధాన్యతలతో రిటైల్ వసతులకు డిమాండ్ బలంగా కొనసాగుతున్నట్టు భారతి రియల్ ఎస్టేట్ ఎండీ, సీఈవో ఎస్‌కే సన్యాల్ తెలిపారు. పట్టణాల్లో అనుసంధానత రిటైల్ వసతుల డిమాండ్‌లో కీలక పాత్ర పోషిస్తున్నట్టు చెప్పారు.

సంయుక్త ఆధిక్యంలో హంపి

దోహా: 'ఫిడే' ప్రపంచ ర్యాపిడ్ చెస్‌లో డిఫెండింగ్ చాంపియన్, ఆంధ్రప్రదేశ్ అగ్రశ్రేణి గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి అజేయంగా దూసుకెళుతోంది. దీంతో ఉమ్మడిగా అగ్ర స్థానంలో కొనసాగుతోంది. మహిళల విభాగంలో 8 రౌండ్లు ముగిసే సరికి ఆమె 6.5 పాయింట్లతో ఉంది. ఈ ఎనిమిది రౌండ్లలో ఐదు గేముల్లో గెలిచిన వెటరన్ గ్రాండ్‌మాస్టర్‌కు మూడు గేముల్లో డ్రా ఫలితం ఎదురైంది. ఒక్క రౌండ్‌లోనూ ఓటమి ఎరుగని ఆమె... చైనీస్ గ్రాండ్‌మాస్టర్ జు జినెర్ (6.5)తో కలిసి సంయుక్తంగా అగ్రస్థానంలో ఉంది. మరో మేటి గ్రాండ్ మాస్టర్ ద్రోణవల్లి హారిక కూడా అజేయంగా కొనసాగుతున్నప్పటికీ ఎనిమిదింట నాలుగు రౌండ్లు గెలిచి మరో నాలుగు గేముల్ని డ్రా చేసుకుంది. 6 పాయింట్లతో ఆమె ఆరో స్థానంలో ఉంది. దివ్య దేశ్‌ముఖ్ (5.5) టాప్–20లో 13వ స్థానంలో ఉంది. ఓపెన్ కేటగిరీలో తెలంగాణ గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఇరిగేశికి రెండో రోజు ఫలితాలు నిరాశపరిచాయి. మొదటి రోజు అతను 4 గెలిచి ఒక్క గేమ్‌ను డ్రా చేసుకున్నాడు. కానీ శనివారం జరిగిన నాలుగు గేముల్లో ఒక్కటే గెలిచాడు. మరొక గేమ్ ఓడి, రెండింట డ్రా చేసుకున్నాడు. దీంతో అర్జున్, గుకేశ్‌లిద్దరు 6.5 పాయింట్లతో కొనసాగుతున్నారు.

తిలోత్తమకు స్వర్ణం

భోపాల్: కర్ణాటక టీనేజ్ షూటర్ తిలోత్తమ సేన్ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో సత్తా చాటుకుంది. ఈ బెంగళూరు షూటర్ మహిళల 50 మీటర్ల రైఫిల్ త్రి పొజిషన్‌లో బంగారు పతకం సాధించింది. తాజా పోటీల్లో ఆమె క్వాలిఫయింగ్‌లో 591 పాయింట్లతో అగ్ర స్థానంలో నిలిచి పతకం పోరుకు అర్హత సాధించింది. ఫైనల్లో కూడా రాణించి... 466.9 స్కోరుతో స్వర్ణం గెలిచింది. కేరళ అమ్మాయి విదర్శా వినోద్ (462.9) రజతం, రైల్వేస్ షూటర్ అయోనిక పాల్ (451.8) కాంస్య పతకం సాధించారు. జూనియర్ మహిళల 50 మీటర్ల రైఫిల్ త్రి పొజిషన్‌లో ఆర్మీ షూటర్ రీతుపర్ణ దేశ్‌ముఖ్ బంగారు పతకం సాధించింది. నిశ్చల్ (458.1 స్కోరు) రజతం, కర్ణాటకకు చెందిన అనుష్క ఠాకూర్ (447.6 స్కోరు)తో కాంస్యం గెలుచుకున్నారు.

18 టెస్టుల తర్వాత...

5468 రోజుల తర్వాత ఆస్ట్రేలియా గడ్డపై ఇంగ్లండ్ జట్టు టెస్టు మ్యాచ్ గెలిచింది. చివరగా 2011లో ఆసీస్‌లో టెస్టు నెగ్గిన ఇంగ్లండ్ జట్టు ఆ తర్వాత ఆడిన 18 టెస్టుల్లో 16 మ్యాచ్‌ల్లో ఓడి, రెండింటిని 'డ్రా' చేసుకుంది.

479 ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఎదుర్కొన్న బంతులు. 1928 బ్రిస్బేన్ టెస్టు (457 బంతులు) తర్వాత ఇదే అత్యల్పం.

ఆస్ట్రేలియా గడ్డపై ఇంగ్లండ్ టెస్టు విజయం

- రెండు రోజుల్లోనే ముగిసిన నాలుగో టెస్టు
- 4 వికెట్ల తేడాతో ఆసీస్ ఓటమి
- ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ 132 ఆలౌట్
- ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ 178/6
- జనవరి 4 నుంచి చివరి టెస్టు



బెన్ స్టోక్స్

జేమీ స్మిత్, బ్రూక్ విజయానందం

మెల్‌బోర్న్: సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ ఇంగ్లండ్ జట్టు అద్భుతం చేసింది. ఆస్ట్రేలియా గడ్డపై గత పదిహేనేళ్లుగా ఒక్క టెస్టు మ్యాచ్ కూడా నెగ్గలేకపోయిన ఇంగ్లండ్ జట్టు... ఎట్టకేలకు గెలుపు రుచి చూసింది. 'యాషెస్' సిరీస్‌లో భాగంగా రెండు రోజుల్లోనే ముగిసిన నాలుగో టెస్టులో ఇంగ్లండ్ జట్టు 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి మూడు టెస్టులు గెలిచిన ఆతిథ్య ఆస్ట్రేలియా సిరీస్ హస్తగతం చేసుకోగా... ఈ విజయంతో ఇంగ్లండ్ 1–3తో నిలిచింది. 'యాషెస్' సిరీస్‌లో భాగంగా సొంతగడ్డపై వరుసగా 18 టెస్టుల్లో పరాజయం ఎరగని ఆస్ట్రేలియా జట్టు... మెల్‌బోర్న్ టెస్టులో ఓటమి చవిచూసింది. ఈ సిరీస్‌లో భాగంగా పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఆస్ట్రేలియా జట్టు రెండు రోజుల్లోనే విజయం సాధించగా... ఇప్పుడు అశేష అభిమానుల మధ్య సాగిన పోరులో ఇంగ్లండ్ కూడా రెండు రోజుల్లోనే గెలుపొందింది. ఒకే సిరీస్‌లో ఇలా రెండు మ్యాచ్‌లు రెండు రోజుల్లోనే ముగియడం 129 ఏళ్లలో ఇదే తొలిసారి. ఓవర్‌నైట్ స్కోరు 4/0తో శనివారం రెండో రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియా చివరకు 34.3 ఓవర్లలో 132 పరుగులకు ఆలౌటైంది. ట్రావిస్ హెడ్ (67 బంతుల్లో 46; 4 ఫోర్లు) టాప్ స్కోరర్ కాగా... కెప్టెన్ స్టీవ్ స్మిత్ (39 బంతుల్లో 24 నాటౌట్; 1 ఫోర్) కాస్త పోరాడాడు. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్ 4, బెన్ స్టోక్స్ 3, జోష్ టంగ్ 2 వికెట్లు పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కలుపుకొని ఇంగ్లండ్ ముందు 175 పరుగుల లక్ష్యం నిలవగా... చక్కటి పోరాటం కనబర్చిన పర్యాటక ఇంగ్లండ్ జట్టు 32.2 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 178 పరుగులు చేసింది. జాకబ్ బెథెల్ (46 బంతుల్లో 40; 5 ఫోర్లు), జాక్ క్రాలీ (48 బంతుల్లో 37; 3 ఫోర్లు, 1 సిక్స్), బెన్ డకెట్ (26 బంతుల్లో 34; 4 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. బ్రూక్ (18 నాటౌట్), జేమీ స్మిత్ (3 నాటౌట్) అజేయంగా నిలిచారు. ఆసీస్ బౌలర్లలో స్టార్క్, జే రిచర్డ్‌సన్, స్కాట్ బోలాండ్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. ఇంగ్లండ్ పేసర్ జోష్ టంగ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు దక్కింది. ఇరు జట్ల మధ్య చివరిదైన ఐదో టెస్టు జనవరి 4 నుంచి ప్రారంభం కానుంది.

మళ్లీ అదే తంతు...

పేసర్లు పండగ చేసుకున్న ఈ పోరులో... తొలి ఇన్నింగ్స్‌లో ఆకట్టుకోలేకపోయిన ఆస్ట్రేలియా... రెండో ఇన్నింగ్స్‌లోనూ అదే వైఫల్యం కొనసాగించింది. హెడ్, స్మిత్‌తో పాటు కామెరాన్ గ్రీన్ (19) మాత్రమే రెండంకెల స్కోరు చేయగా... తక్కినవాళ్లంతా విఫలమయ్యారు. నైట్ వాచ్‌మన్ స్కాట్ బోలాండ్ (6) ఏడో ఓవర్‌లో అవుట్ కాగా... కాసేపటికే వెదరాల్డ్ (5) అతడిని అనుసరించాడు. లబుషేన్ (8) విఫలం కాగా... ఉస్మాన్ ఖ్వాజా (0), అలెక్స్ కేరీ (4) ఇలా వచ్చి అలా వెళ్లారు. దీంతో వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయిన ఆసీస్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. ఇంగ్లండ్ ముందు 175 పరుగుల లక్ష్యమే ఉన్నా... పచ్చికతో కూడిన పిచ్‌పై కంగారూ పేసర్లను ఎదుర్కొంటూ ఆ మాత్రం స్కోరు చేయడం కూడా కష్టమే అనిపించింది. అయితే ఇప్పటికే సిరీస్ కోల్పోయిన ఇంగ్లండ్ జట్టు 'పోరాడితే పోయేదేముంది' అన్న తరహాలో చెలరేగింది. ఓపెనర్లు క్రాలీ, డకెట్ తొలి వికెట్‌కు 51 పరుగులు జోడించి జట్టుకు శుభారంభం అందించగా... బ్రైడన్ కార్స్ (6), జో రూట్ (15), కెప్టెన్ బెన్ స్టోక్స్ (2) ఎక్కువసేపు నిలవలేకపోయినా... బెథెల్ చక్కటి షాట్‌లతో జట్టును విజయం దిశగా తీసుకెళ్లాడు. 'ఈ విజయానికి ముందు వరకు ఈ పర్యటన చాలా కష్టంగా సాగింది. అయినా ఏమాత్రం వెనక్కి తగ్గకుండా జట్టుగా పోరాడం. ప్లేయర్లు చూపిన తెగింపు ఆకట్టుకుంది. అందుకు తగ్గ ఫలితం దక్కింది. 'బాక్సింగ్ డే' టెస్టు రెండు రోజుల్లో ముగియాలని ఎవరూ కోరుకోరు' అని ఇంగ్లండ్ కెప్టెన్ స్టోక్స్ అన్నాడు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 152 పరుగులు చేయగా... ఇంగ్లండ్ 110 పరుగులకే ఆలౌటైంది. ఈ మ్యాచ్ నాలుగు ఇన్నింగ్స్‌ల్లో కలిపి ఒక్క ఆటగాడు కూడా హాఫ్ సెంచరీ నమోదు చేయలేదు. రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్ ఓపెనర్ హెడ్ చేసిన 46 పరుగులే అత్యధికం. 'రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ 50–60 పరుగులు తక్కువ చేశాం. అవి ఉంటే ఫలితం మరోలా ఉండేది' అని ఆస్ట్రేలియా కెప్టెన్ స్మిత్ అన్నాడు.

17 మ్యాచ్‌ల తర్వాత ఆస్ట్రేలియా గడ్డపై రూట్ తొలి టెస్టు విజయం రుచి చూశాడు. న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ డానియల్ వెటోరీ 1997 నుంచి 2011 మధ్య ఆస్ట్రేలియాలో 12 మ్యాచ్‌లాడి ఒక్క విజయం కూడా నమోదు చేయలేదు.

92,045 బాక్సింగ్ డే టెస్టు రెండో రోజు ఆటను ప్రత్యక్షంగా తిలకించేందుకు మెల్‌బోర్న్ క్రికెట్ మైదానానికి వచ్చిన అభిమానుల సంఖ్య.

స్విమ్మింగ్ చాంప్స్ శివాని, ఇషాన్

సౌత్‌జోన్ అక్వాటిక్ చాంపియన్‌షిప్

ఇషాన్

శివాని

సాక్షి, హైదరాబాద్: సౌత్‌జోన్ ఆక్వాటిక్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ స్విమ్మర్లు కర్రా శివాని, ఇషాన్ దాస్ విజేతలుగా నిలిచారు. తెలంగాణ స్విమ్మింగ్ సంఘం ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో జరుగుతున్న ఈ టోర్నీలో శివాని బ్యాక్‌స్ట్రోక్, ఫ్రీస్టయిల్ ఈవెంట్లలో విజయం సాధించింది. బాలికల అండర్–13, 14 విభాగం 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో శివాని పోటీని 1 నిమిషం 10.82 సెకన్లలో పూర్తి చేసి విజేతగా నిలిచింది. కేరళకు చెందిన శ్రేయ బినిల్ (1:11.24 సె.) రజతం, కర్ణాటక అమ్మాయి దీత్య బొపన్న (1:12.12 సె.) కాంస్యం నెగ్గారు. 200 మీటర్ల ఫ్రీస్టయిల్‌లో శివాని (2ని.17.93 సె.) మరో స్వర్ణం గెలిచింది. బాలుర అండర్–15 విభాగంలో ఇషాన్ దాస్ గెలుపొందాడు. 50 మీటర్ల బటర్ ఫ్లయ్ ఈవెంట్‌లో ఇషాన్ పోటీని అందరికంటే ముందుగా 26. 44 సెకన్లలో పూర్తి చేశాడు. అతని సహచరుడు గౌతమ్ నాయుడు (26.88 సెకన్లు) మూడో స్థానంలో నిలువగా, కర్ణాటక కుర్రాడు అనిశ్ అనిరుధ (26.66 సె.) రజతం నెగ్గాడు. బాలికల అండర్–15, 17 విభాగంలో నిర్వహించిన 200 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్‌లో తెలంగాణ స్విమ్మర్ దాక్షిణ్య హరిణి (2 ని.55.42 సె.) స్వర్ణం సాధించింది. ఆంధ్ర ప్రదేశ్ అమ్మాయి పావని సరయు (2 ని.55.65 సె.) రజతం గెలుచుకుంది. సమన్వి (3 ని.02.50 సె.; కర్ణాటక) కాంస్యం అందుకుంది. బాలుర అండర్ 11, 12 విభాగాలకు సంబంధించిన 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ పోటీల్లో తెలంగాణ స్విమ్మర్ అర్జున్ సందీప్ కాశ్యాప్ (1 ని.11.03 సె.) రజత పతకం గెలిచాడు. ఇందులో తమిళనాడు కుర్రాడు రోహిత్ (1 ని.09.13 సె.) బంగారం, కర్ణాటక స్విమ్మర్ లోహితశ్వ నగేశ్ (1 ని.12.55 సె.) కాంస్యం అందుకున్నారు.

ఇతర బాలికల పోటీల ఫలితాలు

అండర్–13,14 వయో విభాగంలో జరిగిన 400 మీటర్ల ఫ్రీస్టయిల్ ఈవెంట్‌లో రాష్ట్రానికి చెందిన జొనా శిజు (5 ని.02.87 సె.) కాంస్యం నెగ్గింది. కర్ణాటక స్విమ్మర్లు తన్వీ గౌరవ్ (4 ని.57.66 సె.), ఇదిక భట్ (5 ని.00.49 సె.) వరుసగా స్వర్ణ, రజతాలు గెలిచారు. అండర్–15, 17లో జరిగిన 1500 మీటర్ల ఫ్రీస్టయిల్‌లో తెలంగాణ అమ్మాయి మెరుపుల లిఖితకు కాంస్యం దక్కింది. ఆమె 20 నిమిషాల 26.11 సెకన్లలో పోటీని పూర్తి చేసి మూడో స్థానం పొందింది. ఇందులో కర్ణాటక స్విమ్మర్లు అదితి (19 ని.09.58 సె.) బంగారం, ప్రతీక్ష గౌడ (19 ని.41.95 సె.) రజతం నెగ్గారు. అండర్–11, 12లో 100 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్‌లో సంయుక్త (1 ని.30.06 సె.) రజతం, ఏపీ అమ్మాయి కొంగర సింధూర (1 ని.30.13 సె) కాంస్యం గెలుపొందారు. ఇందులో ధ్రుతి అభిలాష్ (1 ని.26.75 సె.; కర్ణాటక) బంగారు పతకం గెలిచింది. అండర్–13,14లో 50 మీటర్ల బటర్ ఫ్లయ్‌లో వేములపల్లి దిత్య చౌదరి (32.11 సె.) కాంస్యం లభించింది. కర్ణాటకకు చెందిన మాన్య వాధ్వా (31.06 సె.), ఆద్య భరద్వాజ్ (31.10 సె.) వరుసగా స్వర్ణ, రజతాలు గెలిచారు.

యువ సైన్యమిదే...

అండర్–19 ప్రపంచకప్‌నకు భారత జట్టు ప్రకటన • కెప్టెన్‌గా ఆయుశ్ మాత్రే
దక్షిణాఫ్రికాతో సిరీస్‌కు సారథిగా వైభవ్ సూర్యవంశీ

వైభవ్ సూర్యవంశీ

ఆయుశ్ మాత్రే

ముంబై: వచ్చే ఏడాది ఆరంభంలో జరగనున్న అండర్–19 ప్రపంచకప్ కోసం యువ భారత జట్టును ప్రకటించారు. 15 మందితో కూడిన ఈ జట్టుకు ఆయుశ్ మాత్రే సారథ్యం వహించనుండగా... విహాన్ మల్హోత్రా వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. జనవరి 15 నుంచి ఫిబ్రవరి 6 వరకు జింబాబ్వే, నమీబియా వేదికగా ఈ టోర్నీ జరగనుంది. వరల్డ్‌కప్‌తో పాటు అంతకుముందు దక్షిణాఫ్రికాతో జరగనున్న వన్డే సిరీస్‌కు కూడా శనివారం జట్లను ప్రకటించారు. ఆయుశ్ మాత్రే, విహాన్ మల్హోత్రా గాయాలతో ఇబ్బంది పడుతుండటంతో దక్షిణాఫ్రికాతో సిరీస్‌కు ఈ ఇద్దరినీ ఎంపిక చేయలేదు. వీరిద్దరూ ప్రస్తుతం బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో చికిత్స పొందుతున్నారు. దీంతో సఫారీ సిరీస్‌కు 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ జట్టుకు సారథ్యం వహించనుండగా... హైదరాబాద్ ప్లేయర్ ఆరోన్ జార్జ్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ వన్డే సిరీస్‌లోని మూడు మ్యాచ్‌లు వరుసగా జనవరి 3, 5, 7న జరగనున్నాయి. 'ఆయుశ్ మాత్రే, విహాన్ మల్హోత్రా మణికట్టు గాయాలతో ఇబ్బంది పడుతున్నారు. అందుకే ఈ ఇద్దరినీ దక్షిణాఫ్రికా పర్యటనకు ఎంపిక చేయలేదు. వాళ్లు బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కోలుకున్న అనంతరం వరల్డ్‌కప్‌లో ఆడనున్న జట్టుతో చేరతారు' అని బోర్డు ఒక ప్రకటనలో తెలిపింది. అండర్–19 వరల్డ్‌కప్‌లో మొత్తం 16 జట్లు పాల్గొంటుండగా... వాటిని నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్ దశలో మెరుగైన ప్రదర్శన చేసిన జట్టు సూపర్ సిక్స్‌కు అర్హత సాధించనుంది. అందులో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్‌కు చేరుతాయి. అక్కడ రాణించిన జట్టు ఫైనల్ ఆడుతుంది. ఇప్పటి వరకు ఐదుసార్లు (2000, 2008, 2012, 2018, 2022) ప్రపంచ కప్ గెలిచిన భారత జట్టు... న్యూజిలాండ్, అమెరికా, బంగ్లాదేశ్‌తో కలిసి గ్రూప్ 'బి' నుంచి పోటీ పడనుంది. ప్రపంచకప్‌లో భాగంగా జనవరి 15న తొలి పోరులో అమెరికాతో యువ భారత్ ఆడనుంది. ఆ తర్వాత 17న బంగ్లాదేశ్‌తో, 24న న్యూజిలాండ్‌తో తలపడనుంది.

అండర్–19 వరల్డ్‌కప్‌నకు భారత జట్టు: ఆయుశ్ మాత్రే (కెప్టెన్), విహాన్ మల్హోత్రా (వైస్ కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, ఆరోన్ జార్జ్, వేదాంత్ త్రివేది, అభిజ్ఞాన్ కుందు, హర్‌వన్ష్ సింగ్, అంబ్రిష్, కనిష్క్ చౌహాన్, ఖిలాన్ పటేల్, హెనిల్ పటేల్, మొహమ్మద్ ఇనాన్, దీపేశ్, కిషన్ కుమార్ సింగ్, ఉధవ్ మోహన్.

దక్షిణాఫ్రికా సిరీస్‌కు భారత అండర్–19 జట్టు: వైభవ్ సూర్యవంశీ (కెప్టెన్), ఆరోన్ జార్జ్ (వైస్ కెప్టెన్), వేదాంత్ త్రివేది, అభిజ్ఞాన్ కుందు, హర్‌వన్ష్ సింగ్, అంబ్రిష్, కనిష్క్ చౌహాన్, ఖిలాన్ పటేల్, హెనిల్ పటేల్, మొహమ్మద్ ఇనాన్, దీపేశ్, కిషన్ కుమార్ సింగ్, ఉధవ్ మోహన్, యువరాజ్ గోహిల్, రాహుల్ కుమార్.

అమెరికా దేశంగా అవతరించి 250 ఏళ్లవుతున్న సందర్భంగా ప్రారంభమయ్యే ఉత్సవాలను పురస్కరించుకుని న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ వద్ద ఏర్పాటైన న్యూఇయర్ ఈవ్ బాల్

రష్యా రాజధాని మాస్కోలోని వోరోబియోవీ హిల్స్ అబ్జర్వేషన్ పాయింట్ వద్ద ఏర్పాటైన నూతన సంవత్సరాదిని తెలిపేలా ఏర్పాటు చేసిన 2026 సంఖ్య

హిమాచల్‌లో వైద్యుల నిరవధిక సమ్మె

- తొలగించిన వైద్యుడిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్
- నిలిచిన వైద్య సేవలు..రోగులకు తప్పని ఇక్కట్లు

సిమ్లా: రెసిడెంట్ డాక్టర్ల నిరవధిక సమ్మె కారణంగా శనివారం హిమాచల్‌ప్రదేశ్‌వ్యాప్తంగా ఆస్పత్రుల్లో అత్యవసర సేవలు మినహా వైద్య సేవలు నిలిచిపోయాయి. రోగిపై చేయిచేసుకున్నాడనే కారణంతో వైద్యుడిని 48 గంటల్లోనే విధుల నుంచి తొలగించడం అన్యాయమని వైద్యులు వాదిస్తున్నారు. ఆయన్ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలనే డిమాండ్‌తో సమ్మెకు దిగారు. ఇందిరాగాంధీ మెడికల్ కాలేజీతోపాటు ఇతర ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు శుక్రవారం మూకుమ్మడి సెలవుపై వెళ్లారు. దీంతో, ఆస్పత్రుల్లో సాధారణ వైద్య సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా దూరప్రాంతాల నుంచి సిమ్లాలోని ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చిన రోగులు, వారి సంబంధీకులు వైద్యులు అందుబాటులో లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. సిమ్లాతోపాటు ధర్మశాల, నహాన్, హమీర్‌పూర్, ఉనా తదితర జిల్లాల్లో సమ్మె ప్రభావం కనిపించింది. శనివారం నుంచి జరుగుతున్న నిరవధిక సమ్మె సందర్భంగా ఎమర్జెన్సీ సేవలు మాత్రమే పనిచేస్తాయని రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ తెలిపింది. 'వైద్యుడు అవ్వాలంటే ఎంతో కృషి చేయాల్సి ఉంటుంది. పరీక్షలు రాయాల్సి ఉంటుంది. వైద్యుడూ మానవమాత్రుడే. ఘటనలో అనుచిత ప్రవర్తనను మేమూ అంగీకరిస్తున్నాం. ఆరు గంటల్లో సస్పెండ్ చేశారు సరే. క్రమ శిక్షణ కమిటీ నివేదిక ఆధారంగా బాధ్యుడైన వైద్యుడిని 48 గంటల్లోనే విధుల నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఆదేశాలివ్వడం సరికాదు. ఆ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలన్నదే మా ఏకైక డిమాండ్'అని వివరించింది. 'ప్రభుత్వ చర్య వైద్య వర్గాల్లో తీవ్ర వ్యతిరేక ప్రభావం కలిగించింది. ఏమాత్రం భద్రత లేదని వైద్యులు భావించే పరిస్థితికి వైద్యులు చేరుకున్నారు'అని తెలిపింది. ఇందిరాగాంధీ మెడికల్ కాలేజీ పల్మనరీ వార్డులో సోమవారం అర్జున్ సింగ్ అనే రోగి, రాఘవ్ నరులా అనే వైద్యుడిని నువ్వు అని సంబోధించడంతో మొదలైన గొడవ, ఇద్దరి మధ్య కొట్లాటకు దారితీసింది. డాక్టర్ రాఘవ్ నరులా రోగిపై ముష్టిఘాతాలు కురిపిస్తున్నట్లుగా ఉన్న వీడియో ఒకటి సామాజిక మాధ్యమాల్లో ప్రత్యక్షమైంది. దీనిపై దర్యాప్తు చేపట్టిన అధికారుల కమిటీ..ఇద్దరిదీ తప్పేనని తేల్చింది. వైద్యుడు నరులా ప్రవర్తన ప్రజా సేవకుడి హోదాకు తగినట్లుగా లేదని పేర్కొనడంతో ప్రభుత్వం ఆయన్ను వెంటనే విధుల నుంచి తొలగించింది. అయితే, హిమాచల్ మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్, సిమ్లా అసోసియేషన్ ఆఫ్ మెడికల్ అండ్ డెంటల్ కాలేజ్ టీచర్స్, సిమ్లా ప్రైవేట్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్, ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్లు డాక్టర్ నరులాకు మద్దతు ప్రకటించాయి. ఆయన్ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు శుక్రవారం సీఎం సుఖ్‌వీందర్ సింగ్‌కు వినతిపత్రం సమర్పించాయి.

రాళ్లు, ఇటుకలు విసిరేసి..

- స్కూల్‌లో రాక్ కచేరీపై ఇస్లామిక్ వాదుల దాడి
- 20 మంది వరకు విద్యార్థులకు గాయాలు
- కార్యక్రమాన్ని రద్దు చేసిన నిర్వాహకులు
- బంగ్లాదేశ్‌లోని ఫరీద్‌పూర్‌లో ఘటన

ఢాకా: బంగ్లాదేశ్‌లో ఇస్లామిక్ వాదులు మరోసారి రెచ్చిపోయారు. ఘన చరిత్ర కలిగిన ఫరీద్‌పూర్ జిల్లా స్కూల్ 185వ వార్షికోత్సవాల సందర్భంగా తలపెట్టిన రాక్ స్టార్ సంగీత కార్యక్రమాన్ని అడ్డుకుని, బీభత్సం సృష్టించారు. కార్యక్రమ వేదికపై రాళ్లు, ఇటుకలతో దాడి చేయగా పదుల సంఖ్యలో విద్యార్థులు గాయపడ్డారు. పెద్ద సంఖ్యలో హాజరైన జనం వీరి ఆకస్మిక ప్రవేశంతో హడలిపోయారు. భయంతో పరుగులు తీశారు. యంత్రాంగం ఆదేశాల మేరకు నిర్వాహకులు ఆ కార్యక్రమాన్ని రద్దు చేసుకోవాల్సి వచ్చింది. బ్రిటిష్ పాలనలో 1940లో స్థాపించిన ఫరీద్‌పూర్ స్కూల్ వార్షికోత్సవాలు గురువారం నుంచి జరుగుతున్నాయి. శుక్రవారం రాత్రి 9.30 గంటలకు బంగ్లాదేశ్ రాక్‌స్టార్ జేమ్స్‌తో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి విద్యార్థులతోపాటు మాజీ విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మరికొద్ది సేపట్లో కార్యక్రమం ప్రారంభం కానుండగా కొందరు వ్యక్తులు బలవంతంగా లోపలికి చొచ్చుకువచ్చారు. అడ్డుకోబోయిన భద్రతాసిబ్బంది, నిర్వాహకులపై దాడికి దిగారు. వచ్చీ రావడంతోనే రాళ్లు, ఇటుకలను వేదికపైకి, హాజరైన వారి మీదకు విసిరేశారు. స్టేజీని ఆక్రమించేందుకు ప్రయత్నించారు. నిర్వాహకులపై వాగ్వాదానికి దిగారు. వీరి రాళ్ల దాడిలో కార్యక్రమం కోసం వేదిక వద్ద చేరిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో గాయపడ్డారు. ఈ అనూహ్య పరిణామంతో అక్కడి వారంతా బిత్తరపోయారు. కొందరు భయంతో పరుగులు తీశారు. నిర్వాహకులు ఆగంతకులను అక్కడి నుంచి వెనక్కి నెట్టి వేశారు. ఈ పరిణామాలతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. శాంతి భద్రతల దృష్ట్యా యంత్రాంగం ఆదేశాల మేరకు సంగీత కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు రాత్రి పది గంటల ప్రాంతంలో నిర్వాహకులు ప్రకటించారు. గాయకుడు జేమ్స్‌ను భద్రతా సిబ్బంది అక్కడి నుంచి తీసుకెళ్లారు. ఆయనకు గానీ, ఆయన బృందానికి గానీ ఎటువంటి అపాయం వాటిల్లలేదని నిర్వాహకులు చెప్పారు. రాళ్లు, ఇటుకల దాడిలో 15 నుంచి 25 మంది వరకు విద్యార్థులు గాయపడ్డారన్నారు. ఈ దాడి ఎవరు, ఎందుకు పాల్పడ్డారో తమకు తెలియడం లేదని వాపోయారు. మరింత హింసాత్మకంగా మారకూడదనే కార్యక్రమాన్ని బలవంతంగా రద్దు చేసుకోవాల్సిందని వివరించారు. సంగీత, సాంస్కృతిక వేడుకలను రద్దు చేయాలంటూ దాడికి పాల్పడిన వారు డిమాండ్ చేశారని స్థానికులు తెలిపారు. ఈ దాడికి కారకులెవరనే విషయంపై అధికారులు కూడా నోరుమెదపడం లేదు. అయితే, సాంస్కృతిక కార్యక్రమాలపై దేశంలో పెరుగుతున్న అసహనంపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఘటన నేపథ్యంలో ఆ ప్రాంతంలో భద్రతను మరింతగా పెంచారు.

ఆపరేషన్ ఆఘాత్ 3.0

- ఢిల్లీలో పట్టుబడిన ఆయుధాలు, డ్రగ్స్, మద్యం
- 966 మంది అరెస్టు

న్యూఢిల్లీ: నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ ఢిల్లీ పోలీసులు నేరగాళ్లపై ఉక్కుపాదం మోపారు. శుక్రవారం వాయవ్య ఢిల్లీలో 'ఆపరేషన్ ఆఘాత్ 3.0'పేరుతో చేపట్టిన దాడుల్లో భారీ సంఖ్యలో ఆయుధాలు, మాదకద్రవ్యాలు, మద్యంతోపాటు వాహనాలు పట్టుబడ్డాయి. ఈ సందర్భంగా పలు నేరారోపణలపై 966 మందిని అదుపులోకి తీసుకున్నారు. కొత్త సంవత్సర వేడుకల సమయంలో నివాస ప్రాంతాలు, మురికివాడల్లో నేరాలకు పాల్పడే వారిని, వీధి ఘర్షణలను అదుపు చేసేందుకే ఈ ఆపరేషన్ చేపట్టామన్నారు. ఆపరేషన్ ఆఘాత్ 3.0 సమయంలో 21 దేశవాళీ పిస్టళ్లు, 20 తూటాలు, 27 కత్తులను ఆయుధాల చట్టం కింద స్వాధీనం చేసుకున్నామని వివరించారు. 12,258 క్వార్టర్ల అక్రమ మద్యం, 6కిలోల గంజాయితోపాటు రూ.2.36 లక్షల నగదును గ్యాంబ్లర్స్ నుంచి సీజ్ చేసినట్లు చెప్పారు. మొత్తం 310 సెల్‌ఫోన్లు, 6 ద్విచక్ర వాహనాలు, ఒక కారును పట్టుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో 600 మందికి పైగా పోలీసులు పాల్గొన్నారన్నారు. నేరాలకు పాల్పడినట్లు తేలితే భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్లు 11, 112 కింద కేసులు నమోదు చేసి బహిష్కరణ దండన వంటి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

తొలగించిన ఓటర్ల జాబితాను ఈసీని కోరుతాం

- ఇవ్వకుంటే ఈసీ కార్యాలయం వద్ద నిరసనకు దిగుతాం
- టీఎంసీ సీనియర్ నేత అభిషేక్ బెనర్జీ హెచ్చరిక

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) సర్వే సమయంలో తొలగించిన 1.31 కోట్ల ఓటర్లకు సంబంధించిన జాబితా ఇవ్వాలని ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్‌ను కోరుతామని టీఎంసీ సీనియర్ నేత అభిషేక్ బెనర్జీ చెప్పారు. ఈ నెల 31వ తేదీన జ్ఞానేశ్‌ను కలుస్తామని తెలిపారు. నిర్ణీత సమయంలోగా ఆ జాబితా ఇవ్వాలని అడుగుతామని, తమ డిమాండ్ నెరవేరని పక్షంలో ఢిల్లీలోని ఈసీ కార్యాలయం ఎదుట ఘెరావ్ చేపడతామని హెచ్చరించారు. అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించినట్లు తేలితే ఢిల్లీలోనే నిరసనలను కొనసాగిస్తామన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో తొలగించిన ఓటర్ల జాబితాను ఈసీ వెల్లడించక పోవడానికి కారణాలేమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ సమయంలో కోటిన్నర మంది ఓటర్ల పేర్ల తొలగింపు బీజేపీ టార్గెట్ అని దీనర్థమా అని బెనర్జీ వ్యాఖ్యానించారు. ముసాయిదా జాబితా నుంచి తొలగింపునకు గురైన 58.20 లక్షల ఓటర్లలో రోహింగ్యాలు, బంగ్లాదేశీ వలసదారులు ఎందరున్నారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ అనంతరం రాష్ట్రంలోని మొత్తం 10.05 కోట్ల జనాభాలో 5.79 శాతం జనాభా పేర్లను మాత్రమే తొలగించడంపై అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఎస్ఐఆర్ చేపట్టిన రాష్ట్రాల్లో ఇదే అత్యంత తక్కువని ఎత్తి చూపారు. పశ్చిమబెంగాల్‌లో 50 శాతం వరకు ఓటర్లను గుర్తించలేకపోయినట్లు ప్రకటించిన ఈసీ..89 శాతం మేర ఓటర్ల వివరాలను ఎలా ప్రచురించిందని నిలదీశారు. దీనిపై ఈసీ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ముఖ్యమైన వ్యక్తులను సైతం చనిపోయిన జాబితాలో ఈసీ చేర్చిందన్నారు. ఇటువంటి ఉదాహరణలెన్నో ఉన్నాయని, వీటిపై ఈసీపై కేసు ఎందుకు నమోదు చేయకూడదు? అంటూ బెనర్జీ నిలదీశారు. మీరు ఎస్ఐఆర్‌తో గెలవాలనుకుంటే, ప్రజలు ఎఫ్ఐఆర్‌తో బదులిస్తారని ఆయన ఈసీనుద్దేశించి వ్యాఖ్యానించారు. బంగ్లాదేశ్‌తో సరిహద్దులు కలిగిన త్రిపుర, మేఘాలయ వంటి ఈశాన్య రాష్ట్రాల్లోనూ ఎస్ఐఆర్ ఎందుకు చేపట్టడం లేదని ఈసీని అడిగారు.

కెనడాలో భారత్ హెల్ప్‌సెంటర్

టొరంటో: కెనడాలో కుంగుబాటు తదితర మానసిక సమస్యలతో బాధపడుతున్న భారతీయ మహిళల కోసం టొరంటోలోని కాన్సులేట్ జనరల్ కార్యాలయం ప్రత్యేకమైన హెల్ప్ డెస్క్ ప్రారంభించింది. ఇన్ స్టాప్ సెంటర్ ఫర్ విమెన్ (ఓఎస్సీడబ్ల్యూ)గా పిలిచే ఈ కేంద్రం నిరంతరం పనిచేస్తుంది. గృహ హింస , కుటుంబ సమస్యలు, అణచివేత, లైంగిక, ఇతరత్ర దోపిడీ, న్యాయ సవాళ్లు తదితరాలు ఎదుర్కొంటున్న మహిళలకు సకాలంలో సాయం అందించడమే దీని లక్ష్యమని కార్యాలయం తెలిపింది.

57 'ఇండిగో'లు రద్దు

ముంబై: దేశవ్యాప్తంగా వివిధ విమానాశ్రయాల్లో అననుకూల వాతావరణం కారణంగా శనివారం 57 విమానాలను రద్దు చేసినట్లు దేశీయ విమానయాన సంస్థ ఇండిగో తెలిపింది. అదేవిధంగా, ఆదివారం నడిపే మరో 13 విమానాలను సైతం రద్దు చేసింది. వీటిలో రెండు నిర్వహణ పరమైన కారణాలు, మిగతావి ప్రతికూల వాతావరణం నెలకొనవచ్చనే అంచనాతో రద్దు చేశామని వెల్లడించింది. ఈ నెలారంభంలో నిర్వహణ పరమైన కారణాలు చూపుతూ వేలాదిగా విమానాలను ఇండిగో రద్దు చేయడంతో తీవ్ర సంక్షోభం తలెత్తడం తెల్సిందే. అదేవిధంగా, గత వారం, పది రోజులుగా ఈ సంస్థ వాతావరణం సరిగా లేదనే కారణంతో పదుల సంఖ్యలో విమాన సర్వీసులను రద్దు చేస్తోంది. శనివారం రద్దయిన వాటిలో చండీగఢ్, అహ్మదాబాద్, హైదరాబాద్, అమృత్‌సర్, బెంగళూరు, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, పుణె మొదలైన చోట్ల నుంచి రాకపోకలు సాగించాల్సినవి ఉన్నాయి.

బొగ్గు గని ప్లాంట్ వద్ద నిరసన సెగ

- ఘర్షణ ఘటనలో పలువురు పోలీసులకు గాయాలు

రాయ్‌గఢ్: ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌గఢ్ జిల్లాలో జిందాల్ పవర్ లిమిటెడ్‌కు సంబంధించిన బొగ్గు గని ప్లాంట్ వద్ద స్థానికులు చేపట్టిన ఆందోళన శనివారం హింసాత్మకంగా మారింది. తమనార్ పరిధిలోని లిబ్రా గ్రామంలో ఉన్న కోల్ హ్యాండింగ్ ప్లాంట్ నుంచి బొగ్గు తరలించే వాహనాలను అడ్డుకుంటూ స్థానికులు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. దీంతో వాహనాల రాకపోకలు స్తంభించడంతో పోలీసులు రంగంలోకి దిగి ఉద్యమ నాయకుడు రాధేశ్యామ్ శర్మ, మరో 40 మందిని అరెస్ట్‌చేసి ఆందోళనకారులను చెదరగొట్టే ప్రయత్నంచేశారు. అయితే సైకిల్‌పై వెళ్తున్న స్థానికుడిని మరో బొగ్గు ట్రక్కు ఢీకొట్టిందన్న వార్తతో ఆందోళనకారులు మరింత రెచ్చిపోయి పోలీసులపైకి రాళ్లు రువ్వారు. తర్వాత ప్లాంట్‌లోకి దూసుకెళ్లి బీభత్సం సృష్టించారు. కోల్ ప్లాంట్‌లోని కన్వేయర్ బెల్ట్, ట్రాక్టర్లు, పోలీస్ బస్సు, జీప్‌కు నిప్పుపెట్టారు. ఈ ఘర్షణలో పలువురు పోలీసులు గాయపడ్డారు. సెక్టార్–1 కోల్‌బ్లాక్ పరిధిలోని 14 గ్రామాలకు చెందిన వేయి మందికిపైగా గ్రామస్తులు ఈ విధ్వంసకాండలో పాల్గొన్నారు. అయినాసరే పరిస్థితి అదుపులోనే ఉందని జిల్లా ఎస్పీ శనివారం వెల్లడించారు.

మా 'సిక్స్త్ సెన్స్' ముందే చెప్పింది

- విబేధాలు మరచి పెళ్లాడతారని ముందే ఊహించాం
- రేప్ కేసు దోషికి శిక్షను రద్దుచేస్తూ సుప్రీంకోర్టు ఆసక్తికర వ్యాఖ్య

న్యూఢిల్లీ: విబేధాలతో వ్యక్తిపై అత్యాచార కేసు నమోదుచేసిన బాధితురాలు తన మనసు మార్చుకుని అతడినే పెళ్లాడవచ్చని తాము ముందే ఊహించామని, తమ 'సిక్స్త్ సెన్స్' అదే చెప్పిందని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఓ కేసు విచారణ సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలుచేశారు. మహిళను రేప్ చేశాడన్న కేసులో దోషిగా తేలి మధ్యప్రదేశ్ హైకోర్టులో పదేళ్ల శిక్ష పడిన వ్యక్తి సుప్రీంకోర్టును ఆశ్రయించగా సంబంధిత కేసును జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మల సుప్రీంకోర్టు ధర్మాసనం ఇటీవల విచారించింది. బాధితురాలు, దోషి వివాహంచేసుకుని గత ఆరునెలలుగా సంతోషంగా జీవిస్తున్న నేపథ్యంలో దోషికి గతంలో హైకోర్టు విధించిన శిక్షను రద్దుచేస్తూ సుప్రీంకోర్టు తీర్పుచెప్పింది. ఈ సందర్భంగా న్యాయమూర్తులు పలు ఆసక్తికర వ్యాఖ్యలుచేశారు. డిసెంబర్ ఐదున వెలువడిన ఈ కేసు తీర్పు వివరాలు ఆలస్యంగా శనివారం వెలుగుచూశాయి. ''శిక్షను రద్దుచేయాలంటూ అప్పీల్ చేసుకున్న వ్యక్తిని బాధితురాలు ఒకవేళ వివాహం చేసుకునేందుకు సుముఖత చూపితే ఇద్దరూ మళ్లీ కలిసిపోతారని మేం ముందే ఊహించాం. మా సిక్స్త్ సెన్స్ ఇదే చెప్పింది. ముందుచూపుతో ముందే ఊహించాం. ఇలాంటి కేసు నిజంగా అరుదైంది. బాధితురాలిని పెళ్లిచేసుకోవడం ద్వారా దోషిపై ఉన్న నేరారోపణలను, శిక్షను రద్దుచేస్తున్నాం'' అని న్యాయమూర్తులు తీర్పు చెప్పారు. 2015లో సామాజిక మాధ్యమాల ద్వారా పరిచయమైన వ్యక్తిని మధ్యప్రదేశ్‌కు చెందిన ఒక యువతి ఇష్టపడింది. తర్వాత కొన్నాళ్లపాటు ఇద్దరూ సహజీవనంచేశారు. తర్వాత మనస్పర్థలొచ్చాయి. దీంతో పెళ్లాడతానని మాయమాటలు చెప్పి తనను పలుమార్లు అత్యాచారంచేశాడని మహిళ ఫిర్యాదుచేయడంతో 2021 నవంబర్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. గత ఏడాది ఏప్రిల్‌లో ట్రయల్ కోర్టు ఆ వ్యక్తిని దోషిగా తేల్చింది. తీర్పును అతను మధ్యప్రదేశ్ హైకోర్టులో సవాల్‌చేయగా అక్కడా అతనికి చుక్కెదురైంది. పైగా పదేళ్ల కఠిన కారాగార శిక్షను, రూ.55,000 జరిమానా విధిస్తూ హైకోర్టు తీర్పుచెప్పింది. దీంతో అతను సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. దీంతో ఇద్దరినీ, వాళ్ల తల్లిదండ్రులను సుప్రీంకోర్టు ధర్మాసనం పిలిపించింది. వివాహంచేసుకునేందుకు ఇరువైపులా సమ్మతి తెలపడంతో పెళ్లాడేందుకు వీలుగా అతనికి సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరుచేసింది. ఆ తర్వాత వాళ్లు పెళ్లాడారు. ఈ విషయంతెల్సి ధర్మాసనం ఈ కేసును విచారించింది. ''ఇద్దరి మధ్య చిన్నపాటి బేధాభిప్రాయాలు ఉన్నట్లు మాకు అర్థమైంది. అనివార్య కారణాలతో వివాహం వాయిదావేద్దామని కలిసున్నకాలంలో అబ్బాయి చెప్పడంతో ఆగ్రహించిన అమ్మాయి నేరపూరిత రంగు పులిమి విషయాన్ని పెద్దదిచేసింది. వాస్తవానికి పెళ్లిచేసుకోవాలన్న ఉద్దేశం ఇద్దరికీ ఉందని మా సిక్స్త్ సెన్స్ ఎప్పుడో చెప్పింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ద్వారా మాకు సంక్రమించిన అసాధారణ అధికారాలతో ఎఫ్ఐఆర్‌ను, ట్రయల్ కోర్టులో తీర్పును రద్దుచేస్తున్నాం. తద్వారా హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న సంబంధిత కేసు నిర్వీర్యమైపోయినట్లే''అని ధర్మాసనం స్పష్టంచేసింది.

'వాణిజ్యం'లో మధ్యవర్తిగా కింగ్ ఛార్లెస్!

- ట్రంప్‌తో బ్రిటన్ యువరాజు విలియం భేటీ అయ్యే ఛాన్స్
- వచ్చే ఏడాది ప్రథమార్ధంలో అమెరికాలో చర్చలు!

లండన్: అమెరికా, బ్రిటన్ చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందంలో స్వయంగా బ్రిటన్ రాజు కింగ్ ఛార్లెస్–3 మధ్యవర్తిత్వం వహించనున్నట్లు అంతర్జాతీయ మీడియాలో వార్తలొచ్చాయి. తండ్రి ఛార్లెస్‌తోపాట బ్రిటన్ యువరాజు విలియం సైతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అయి బ్రిటన్ తరఫున మంతనాలు జరిపే అవకాశముంది. బ్రిటన్–అమెరికా వాణిజ్య ఒప్పందం ఖరారే లక్ష్యంగా వచ్చే ఏడాది ప్రథమార్ధంలో ఛార్లెస్ అమెరికాలో పర్యటించనున్నారు. అదే నిజమైతే గత 20 ఏళ్లలో అమెరికాలో అడుగుపెడుతున్న తొలి బ్రిటన్ రాజపాలకుడిగా చార్లెస్ రికార్డ్‌సృష్టించనున్నారు. వాణిజ్య చర్చల్లో ఛార్లెస్, విలియం ప్రమేయాన్ని ఉటంకిస్తూ 'ది టైమ్స్' ఒక కథనం ప్రచురించింది. వచ్చే ఏడాది జులైలో కెనడా, మెక్సికోలతో సంయుక్తంగా అమెరికా ప్రపంచ ఫుట్‌బాల్ కప్ మ్యాచ్‌లను నిర్వహించనుంది. వాటిని తిలకించేందుకు విలియం అమెరికాలో పర్యటించనున్నారు. అమెరికా 250వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఛార్లెస్, విలియం పాల్గొనబోతున్నారని తెలుస్తోంది. వాణిజ్య ఒప్పందానికి తుది రూపునిచ్చేందకు జరిగే కీలక చర్చల్లో తండ్రీకొడుకులు భాగస్వాములుగా మారతారని సమాచారం . అయితే విలియం, ఛార్లెస్‌లకు ఇంకా అమెరికా నుంచి ఎలాంటి అధికారిక ఆహ్వానాలు అందలేదు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బ్రిటన్‌లో ట్రంప్ పర్యటించినప్పుడే బ్రిటన్‌లోకి 31 బిలియన్ పౌండ్ల పెట్టుబడిపై ఆశలు చిగురించాయి. కానీ బ్రిటన్‌లో కఠినతర ఆన్‌లైన్ భద్రతా నిబంధనలు, డిజిటల్ సేవా పన్ను, ఆహార భద్రతలో కఠిన నిబంధనలతో బ్రిటన్ సాంకేతిక రంగంలో ప్రతిపాదిత బిలియన్ డాలర్ల పెట్టుబడులపై ఈ నెలలోనే అమెరికా ప్రభుత్వం మోకాలడ్డింది. మా రైతుల ప్రయోజనాలే తమకు ముఖ్యమని బ్రిటన్ చెబుతుండగా అమెరికా రైతులకూ అవకాశం ఇవ్వాలని ట్రంప్ సర్కార్ అభ్యర్థిస్తోంది.

దర్యాప్తు అధికారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి

సీబీఐకి 'ఉన్నావ్' బాధితురాలి ఫిర్యాదు

న్యూఢిల్లీ: ఉత్తరప్రదేశ్‌లో 2017 నాటి ఉన్నావ్ అత్యాచారం ఘటనలో బాధితురాలు సీబీఐ అధికారులను ఆశ్రయించారు. ఈ కేసులో అప్పట్లో దర్యాప్తు చేపట్టిన అధికారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరారు. దోషిగా తేలిన బీజేపీ మాజీ ఎమ్మెల్యే కులదీప్‌సింగ్ సెంగార్‌తో దర్యాప్తు అధికారి కుమ్మక్కు అయ్యారని ఆమె ఆరోపించారు. వేర్వేరు వ్యక్తుల నుంచి తనకు, తన కుటుంబ సభ్యులకు బెదిరింపులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. కులదీప్‌సింగ్ సెంగార్‌కు ఢిల్లీ హైకోర్టు ఇటీవల షరతులతో కూడిన బెయిల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. అలాగే అతడికి విధించిన యావజ్జీవ కారాగార శిక్షను రద్దు చేసింది. కోర్టు తీర్పు పట్ల మానవ హక్కుల సంఘాల ప్రతినిధులు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. దర్యాప్తు అధికారి సక్రమంగా దర్యాప్తు చేయలేదని, దురుద్దేశంతో వ్యవహరించారని బాధితురాలు సీబీఐకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. నిందితులకు లబ్ధి చేకూర్చాలని దర్యాప్తు సాగించారని, చార్జిషీట్ తప్పులతడకగా రూపొందించారని విమర్శించారు.

క్షిపణులు, డ్రోన్ల దాడితో దద్దరిల్లిన కీవ్

ఒకరు మృతి, 27 మందికి గాయాలు

కీవ్: ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లోని ఇంధన వనరులు, సైనిక మౌలిక వసతులే లక్ష్యంగా రష్యా శనివారం వేకువజాము నుంచి మరోమారు భారీ దాడులకు తెరతీసింది. కింఝాల్ హైపర్‌సోనిక్ క్షిపణులు, డ్రోన్లను పెద్ద సంఖ్యలో ప్రయోగించింది. బాంబు మోతలతో కీవ్ కొన్ని గంటలపాటు ప్రతిధ్వనించింది. వివిధ ఘటనల్లో కనీసం ఒకరు చనిపోయారు. 27 మంది గాయపడ్డారు. భూమి, వాయు, సముద్ర మార్గాల్లో కీవ్‌పై లాంగ్ రేంజ్ ప్రెసిషన్ గైడెడ్ ఆయుధాలతో భారీ దాడి చేపట్టినట్లు రష్యా రక్షణ శాఖ పేర్కొంది. మొత్తం 519 డ్రోన్లు, 40 వరకు క్షిపణులను రష్యా ప్రయోగించిందని ఉక్రెయిన్ వైమానిక దళం తెలిపింది. దాడుల ఫలితంగా కీవ్‌లోని చాలా ప్రాంతాలకు విద్యుత్ సరఫరా బంద్ అయినట్లు వెల్లడించింది. దాడుల్లో పది వరకు బహుళ అంతస్తుల నివాస భవనాలు దెబ్బతిన్నాయని, కొన్ని చోట్ల అగ్ని ప్రమాదాలు సంభవించాయని వివరించింది.

జపాన్‌లో ఢీకొన్న 67 వాహనాలు

ఇద్దరు మృతి, 26 మందికి గాయాలు

టోక్యో: జపాన్‌లో భారీగా మంచు కురుస్తున్న వేళ పెద్ద సంఖ్యలో వాహనాలు ఒకదానినొకటి ఢీకొన్నాయి. శుక్రవారం రాత్రి మినకామి పట్టణ సమీపంలోని కాన్–ఎట్సు ఎక్స్‌ప్రెస్‌వేపై ఈ గొలుసుకట్టు రోడ్డు ప్రమాదం జరిగింది. రహదారిపై రెండు భారీ ట్రక్కులు ఢీకొని అడ్డంగా పడిపోయాయి. అదే సమయంలో, మంచు కారణంగా వేగంగా వెనుక నుంచి వస్తున్న వాహనాలు ఒకదానినొకటి ఢీకొట్టాయి. రోడ్డుపై చెల్లాచెదురుగా నిలిచిపోయాయి. మంచు కారణంగా వాహనాలకు బ్రేకులు సరిగ్గా పడకపోవడమే దీనికి కారణమని అధికారులు తెలిపారు. అదే సమయంలో, ఓ వాహనంలో మంటలు చెలరేగాయి. అవి వ్యాపించి 20 వరకు కార్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. మొత్తం 67 వాహనాలు ఈ ప్రమాదంలో చిక్కుకున్నట్లు అధికారులు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తుండటంతో ఎక్స్‌ప్రెస్‌వేపై వాహనాల రద్దీ పెరిగిన కారణంగా ప్రమాదం తీవ్రంగా ఉందని వివరించారు. ఘటన నేపథ్యంలో ఎక్స్‌ప్రెస్‌వేను ఆ ప్రాంతంలో మూసివేసి, వాహనాల తొలగింపు చేపట్టామని, ఈ సందర్భంగా కార్లలో పూర్తిగా కాలిపోయిన స్థితిలో రెండు మృతదేహాలు కనిపించాయన్నారు. గాయపడిన 26 మందిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది.

బలూచిస్తాన్‌లో 17 మంది ఉగ్రవాదులు హతం

కరాచీ: కల్లోలిత బలూచిస్తాన్‌లో నిషేధిత సంస్థలకు చెందిన 17 మంది ఉగ్రవాదులను చంపివేసినట్లు పాకిస్తాన్ ఆర్మీ తెలిపింది. ఈ నెల 24–26వ తేదీల మధ్యన బలూచిస్తాన్ ప్రావిన్స్‌లోని కొహ్లు, కలట్, పంజ్‌గుర్ ప్రాంతాల్లో చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్లలో వీరిని మట్టుపెట్టామంది. నిఘా వర్గాల నుంచి అందిన సమాచారం మేరకు శుక్రవారం పంజ్‌గుర్ జిల్లాలో గాలింపు సందర్భంగా చోటుచేసుకున్న ఎదురుకాల్పుల్లో నలుగురు ఉగ్రవాదులు హతమయ్యారంది. అదేవిధంగా, గురువారం కొహ్లులో ఐదుగురు, బుధవారం కలట్‌లో 8 మంది మృతి చెందారని వివరించింది. ఈ సందర్భంగా భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఆర్మీ తెలిపింది.

గురు గోవింద్ సింగ్ కరుణాస్వరూపుడు

రాష్ట్రపతి ముర్ము సందేశం

న్యూఢిల్లీ: సిక్కుల పదో గురువు గురు గోవింద్ సింగ్ కరుణా స్వరూపుడని, ప్రజలను ధర్మబద్ధమైన మార్గంలో జీవించేలా ఆయన ప్రేరేపించారని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. గురు గోవింద్ సింగ్ జయంతిని పురస్కరించుకుని శనివారం రాష్ట్రపతి ఈ మేరకు ఎక్స్‌లో పేర్కొన్నారు. నమ్మిన సిద్ధాంతాల కోసం ప్రాణత్యాగం చేయడానికైనా వెనుకాడలేదన్నారు. ఐక్యత, కరుణ, అందరి పట్ల గౌరవం ఆధారంగా సామరస్య పూర్వక సమాజాన్ని నిర్మించడం కోసం ఆయన అందించిన బోధనలు మానవాళికి ఎప్పటికీ మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయన్నారు.

త్యాగానికి ప్రతీక గురు గోవింద్ సింగ్: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: సిక్కుల గురువు గురు గోవింద్ సింగ్ ధైర్యానికి, త్యాగానికి నిదర్శనమని ప్రధాని మోదీ తెలిపారు. గురు గోవింద్ సింగ్ జయంతి ప్రకాశ్ ఉత్సవ్ సందర్భంగా ఆయన శనివారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'శ్రీ గురు గోవింద్ సింగ్ జీ పవిత్ర ప్రకాశ్ ఉత్సవ్ సందర్భంగా, మనం ఆయనకు భక్తిశ్రద్ధలతో ప్రణామం చేద్దాం. ధైర్యం, కరుణ, త్యాగానికి నిలువెత్తు రూపం. సత్యం, న్యాయం, ధర్మం కోసం నిలబడాలని ఆయన బోధించారు. తోటి వారి గౌరవాన్ని కాపాడాలని ఆయన జీవితం, బోధనలు మనల్ని నిరంతరం ప్రేరేపిస్తూనే ఉంటాయి' అని ఆయన పేర్కొన్నారు.

థాయ్-కాంబోడియా మధ్య మరోసారి కాల్పుల విరమణ ఒప్పందం

బ్యాంకాక్: సరిహద్దు వివాదంపై కొన్ని రోజులుగా కొనసాగుతున్న పోరాటానికి ముగింపు పలికేందుకు థాయ్‌లాండ్, కాంబోడియా మరోసారి కాల్పుల విరమణ ఒప్పందంపై సంతకాలు చేశాయి. సైనిక ప్రయోజనాల కోసం గగనతల ఉల్లంఘనలు, సైనిక కార్యకలాపాలను నిలిపివేసేందుకు ఉద్దేశించిన ఈ ఒప్పందం శనివారం మధ్యాహ్నం నుంచి అమల్లోకి వచ్చిందని ప్రకటించాయి. జూలైలో జరిగిన ఘర్షణల సమయంలో బందీలుగా పట్టుకున్న 18 మంది కాంబోడియా సైనికులను విడిచిపెట్టేందుకు థాయ్‌లాండ్ అంగీకరించింది. ఇరుదేశాల రక్షణ శాఖ మంత్రులు శనివారం సరిహద్దు చెక్ పాయింట్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం కుదిరిన కొద్ది గంటల్లోపే..కాంబోడియా బలగాలు అమర్చిన మందుపాతర పేలి తమ సైనికుడొకరు శాశ్వత వికలాంగుడయ్యాడంటూ థాయ్‌లాండ్ ఆరోపించడం గమనార్హం.

ముందు మీ సంగతి చూసుకోండి

కేరళ సీఎం విజయన్‌కు కర్ణాటక కాంగ్రెస్ నేతల సూచన

న్యూఢిల్లీ: బెంగళూరులో నివాసం ఉంటున్న మైనార్టీలపై బుల్డోజర్ ప్రయోగించారంటూ కర్ణాటక ప్రభుత్వంపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ చేసిన విమర్శలను కాంగ్రెస్ నేతలు తిప్పికొట్టారు. కర్ణాటక సంగతి పక్కనపెట్టి సొంత రాష్ట్రం గురించి ఆలోచించుకోవాలని హితవు పలికారు. బెంగళూరులో అక్రమ నిర్మాణాలను కూల్చివేయడాన్ని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సమర్థించుకున్నారు. ప్రభుత్వ భూమిలో వెలసిన అక్రమ నిర్మాణాలను తొలగిస్తే తప్పేమిటని ప్రశ్నించారు. బాధితులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మాట్లాడుతూ.. కర్ణాటక వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం మానుకోవాలని పినరయి విజయన్‌కు సూచించారు.

ప్రాథమిక హక్కుల పరిరక్షణ కర్త సుప్రీంకోర్టు

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ పాలిటీ

వ్యక్తిగత స్వేచ్ఛలు, హక్కులు

ప్రకరణ–28

విద్యాలయాల్లో మత బోధన నిషేధం

ప్రకరణ 28(1): ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నడిచే ప్రైవేట్ విద్యాసంస్థల్లో ప్రత్యేక మత బోధన నిషేధం. **ప్రకరణ 28(2):** పై నిబంధనకు కొన్ని మినహాయింపులిచ్చారు. ప్రభుత్వం నిర్వహించే దేవాదాయ, ధర్మాదాయ సంస్థల్లో ప్రత్యేక మత బోధన చేయవచ్చు. **ప్రకరణ 28(3):** ప్రభుత్వ గుర్తింపు ఉన్న, ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందే విద్యాసంస్థల్లో ఒక వ్యక్తి ఐచ్ఛికంగా మత ప్రార్థనలు /బోధనల్లో పాల్గొనవచ్చు. అయితే పాల్గొనమని ఒత్తిడి చేయరాదు. ఆ వ్యక్తి మైనర్ అయితే తల్లిదండ్రులు లేదా సంరక్షకుడి అనుమతి తీసుకోవాలి.

ప్రకరణలు–29, 30

విద్యా, సాంస్కృతిక పరమైన హక్కులు

ప్రకరణ 29(1): భారతదేశంలో నివసిస్తున్న ప్రజలకు ప్రత్యేక భాష, లిపి, సంస్కృతి ఉంటే.. వాటిని పరిరక్షించుకుని, పెంపొందించుకునే స్వేచ్ఛ వారికి ఉంటుంది.

ప్రకరణ 29(2): ప్రభుత్వం నిర్వహిస్తోన్న లేదా ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందుతున్న సంస్థల్లో ప్రవేశానికి మతం, జాతి, కులం, భాషా ప్రాతిపదికన వివక్ష చూపరాదు.

ప్రకరణ 30(1): మైనారిటీ వర్గాలవారు, ప్రత్యేక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకొని, నిర్వహించుకోవచ్చు.

ప్రకరణ 30(1)(ఎ): మైనారిటీలు నిర్వహిస్తున్న విద్యాసంస్థలు, వాటి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే, వారికి ప్రత్యేక నష్టపరిహారం చెల్లించాలి. 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ క్లాజును చేర్చారు.

ప్రకరణ 30(2): ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించే సమయంలో విద్యాసంస్థల పట్ల వివక్ష చూపరాదు. అల్ప సంఖ్యాక వర్గాల వారు నడిపే సంస్థలు, అధిక సంఖ్యాక వర్గాల వారు నడిపే సంస్థలను సమ దృష్టితో చూడాలి.

వివరణ:

- ఆర్టికల్ 29, 30లలో 'మైనారిటీ' పదాన్ని ప్రస్తావించారు. కానీ ఈ పదాన్ని రాజ్యాంగంలో ఎక్కడా నిర్వచించలేదు.
- మైనారిటీల వర్గీకరణకు రాష్ట్రాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. దేశంలో రెండు రకాల మైనారిటీ వర్గాలున్నాయి. అవి మతపరమైన, భాషాపరమైన మైనారిటీ వర్గాలు.
- హిందువులు మినహా మిగతా వారంతా మతపరమైన మైనారిటీలే. భాషాపరమైన మైనారిటీలు రాష్ట్రాల వారీగా మారుతుంటారు. ఉదాహరణకు.. తెలంగాణలో కన్నడిగులు, గుజరాతీలు, మరాఠీలు భాషాపరంగా మైనారిటీలు.

సుప్రీంకోర్టు తీర్పులు

కేరళ విద్య పాఠ్యాంశాల సవరణ బిల్లు (1958) కేసు: కేరళ ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవ, కమ్యూనిస్టు భావాలున్న పాఠ్యాంశాలను చేర్చారు. దీంతో ఈ బిల్లును సుప్రీంకోర్టు సలహా పరిధికి నివేదించారు. పాఠ్యాంశాల్లో తీవ్రవాద భావజాలాన్ని చేర్చడం చెల్లదని సుప్రీంకోర్టు తెలిపింది.

డి.ఎ.వి. కాలేజ్ v/s స్టేట్ ఆఫ్ పంజాబ్ (1971) కేసు: విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ కళాశాలల్లో పంజాబీ మాత్రమే బోధన భాషగా ఉండాలని నిర్ణయించారు. అయితే ఇది చెల్లుబాటు కాదని సుప్రీంకోర్టు తీర్పుచెప్పింది.

ఆల్‌సెయింట్స్ v/s గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (1980) కేసు: మైనారిటీ విద్యాసంస్థల నిర్వహణలో ప్రభుత్వం జోక్యం చేసుకోరాదని ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

టి.ఎం.ఎ.పాయ్ v/s స్టేట్ ఆఫ్ కర్ణాటక (2003) కేసు: మైనారిటీ విద్యా సంస్థల విషయంలో ప్రభుత్వం ఏ సందర్భంలో జోక్యం చేసుకోవచ్చో, జోక్యం చేసుకోరాదో వివరణ ఇస్తూ కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. అవి..

- మైనారిటీ స్థాయిని నిర్ణయించడానికి రాష్ట్రాన్ని మాత్రమే యూనిట్‌గా తీసుకోవాలి.
- మైనారిటీ అనే పదంలో భాషాపరమైన, మతపరమైన మైనారిటీలు ఉండవచ్చు.
- బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలు, వారిపై పాలనా నియంత్రణ సంబంధిత హక్కులు మేనేజ్‌మెంట్‌కే ఉంటాయి. ప్రభుత్వ ధనసహాయం పొందని మైనారిటీ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించే అధికారం ప్రభుత్వానికి లేదు. అయితే క్యాపిటేషన్ ఫీజులను ప్రభుత్వం నియంత్రించవచ్చు.

ప్రకరణ – 31

ఆస్తిహక్కు

పార్లమెంటు ఆస్తి హక్కుకు సంబంధించి అనేక సవరణలు, చట్టాలు చేసింది. 1951లో మొదటి రాజ్యాంగ సవరణ,1964లో 17వ రాజ్యాంగ సవరణ, 1971లో 24వ రాజ్యాంగ సవరణ చేశారు. 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు. దాన్ని 12వ భాగంలో ప్రకరణ 300–ఎలో రాజ్యాంగ పరమైన హక్కుగా (Constitutional Rights) చేర్చారు. 1979 జూన్ 20 నుంచి ఇది అమల్లోకి వచ్చింది. అలాగే ఆస్తి హక్కుకు సంబంధించి నూతన నిబంధనలను కూడా చేర్చారు.

ప్రకరణ 31(ఎ): ప్రభుత్వం ఆస్తిని స్వాధీనం చేసుకున్నప్పుడు వర్తించే కొన్ని మినహాయింపులను ఈ ప్రకరణలో పేర్కొన్నారు. భూ సంస్కరణల అమలు కోసం చట్టాలు చేసినప్పుడు.. అవి 14, 19 ప్రకరణలకు వ్యతిరేకమనే కారణంతో న్యాయస్థానాల్లో ప్రశ్నించరాదు.

ప్రకరణ 31(బి): కొన్ని చట్టాల వర్తింపునకు మినహాయింపులు. వీటిని 9వ షెడ్యూల్డ్‌లో ప్రస్తావించారు. ప్రాథమిక హక్కులకు వ్యతిరేకంగా ఉన్నాయన్న కారణంతో ఇలాంటి చట్టాలను న్యాయస్థానాల్లో ప్రశ్నించరాదు. 9వ షెడ్యూల్డ్‌లో పేర్కొన్న అంశాలు సాధారణంగా న్యాయ సమీక్షకు గురికావు. కానీ 'రాజ్యాంగ మౌలిక నిర్మాణంలో న్యాయ సమీక్ష అంతర్భాగం. దాన్ని పరిమితం చేసే అధికారం పార్లమెంటుకు లేదు' అని కేశవానంద భారతి కేసు(1973)లో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

2007లో ఐ.ఆర్. కొహెల్హో v/s తమిళనాడు కేసులో 'న్యాయ సమీక్ష రాజ్యాంగ మౌలిక నిర్మాణంలోకి వస్తుంది. కాబట్టి 1973 తర్వాత 9వ షెడ్యూల్డ్‌లో చేర్చిన అంశాలు న్యాయ సమీక్షకు గురవుతాయి' అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

ప్రకరణ 31(సి): ఆదేశిక సూత్రాల అమలు కోసం ప్రాథమిక హక్కులపై, ముఖ్యంగా ఆస్తి హక్కుపై కొన్ని పరిమితులు విధించవచ్చు. ఈ పరిమితులు రాజ్యాంగ విరుద్ధమంటూ న్యాయస్థానాల్లో ప్రశ్నించడానికి వీల్లేదు.

ఆదేశిక సూత్రాల్లోని ప్రకరణ 39లో ఉన్న క్లాజు బి, సిలో సామ్యవాద తరహా సమాజ స్థాపన గురించి పేర్కొన్నారు. ఈ విషయమై రాజ్యాంగ సవరణ ద్వారా పార్లమెంటు కొన్ని పరిమితులు విధిస్తే, అవి ప్రాథమిక హక్కులకు వ్యతిరేకమని న్యాయస్థానంలో ప్రశ్నించలేం.

వివరణ: ప్రకరణ 31(ఎ),31(బి),31(సి)లు ఆస్తిహక్కుపై పరిమితికి సంబంధించినవి. ఇవి ఎలాంటి ప్రాథమిక హక్కులను ప్రసాదించవు. 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆస్తి హక్కు ప్రకరణ 31ను తొలగించారు. కానీ వీటిని మాత్రం కొనసాగించారు.

ప్రకరణ – 32

రాజ్యాంగ పరిహార హక్కు (Right to Constitutional Remedies)

ప్రాథమిక హక్కుల్లో ఇది అత్యంత ముఖ్యమైంది. మూడో భాగంలో పొందుపరచిన ప్రాథమిక హక్కులకు భంగం కలిగినా/ఆ హక్కులను పరిమితం చేసినా/అమలు చేయకపోయినా, బాధితులు నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించి తగిన రాజ్యాంగ పరిహారాలను పొందవచ్చు. మొదటి ఆరు ప్రాథమిక హక్కుల అమలు ఈ నిబంధన పైనే ఆధారపడి ఉంటుంది. హక్కులను గుర్తించడంతో పాటు, వాటి అమలుకు హామీ ఉన్నప్పుడే వాటికి విలువ ఉంటుంది. అమలు కాని హక్కులు వ్యర్థం.

ప్రాథమిక హక్కుల పరిరక్షణకు నిబంధన 32 (4) హామీ ఇస్తోంది. అందుకే అంబేద్కర్ రాజ్యాంగ పరిహార హక్కును రాజ్యాంగ ఆత్మగా, హృదయంగా వర్ణించారు.

ప్రకరణ 32(1): ఒక వ్యక్తి ప్రాథమిక హక్కులకు భంగం కలిగినప్పుడు లేదా అవి అమలు కానప్పుడు ఆ వ్యక్తి నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించి తగిన పరిహారం పొందవచ్చు.

ప్రకరణ 32(2): హక్కులను కాపాడటానికి ప్రత్యేక ఆదేశాలైన హెబియస్ కార్పస్, మాండమస్, ప్రొహిబిషన్, కో–వారెంటో, సెర్షియరీ లాంటి రిట్లను సుప్రీంకోర్టు జారీ చేసేందుకు ఈ భాగం వీలు కల్పిస్తుంది.

ప్రకరణ 32(3): సుప్రీంకోర్టు అధికారాలకు విఘాతం కలగకుండా, ఇతర న్యాయస్థానాల(స్థానిక కోర్టులు, జిల్లా కోర్టులు)కు కూడా రిట్లు జారీ చేసే అధికారాన్ని పార్లమెంటు చట్టం ద్వారా కల్పించవచ్చు.

ప్రకరణ 32(4): రాజ్యాంగంలో ఇతరత్రా అనుమతించిన విధంగా తప్ప ఈ ప్రకరణ ద్వారా గుర్తించిన హక్కులు రద్దు కావు.

వివరణ: రాజ్యాంగ మౌలిక నిర్మాణంలో రాజ్యాంగ పరిహార హక్కు అంతర్భాగమని 1981లో ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

> **మత స్వేచ్ఛ - సుప్రీంకోర్టు తీర్పులు**
>
> **బిజో ఇమాన్యువల్ v/s స్టేట్ ఆఫ్ కేరళ (1986) కేసు:** జాతీయ గీతాన్ని ఆలపించడం తమ మత విశ్వాసాలకు విరుద్ధమని నిరూపించగలిగితే.. జాతీయ గీతం పాడాలని ఏ వ్యక్తిని ఒత్తిడి చేయరాదని సుప్రీంకోర్టు పేర్కొంది. కేరళ పాఠశాలల్లో జాతీయ గీతం ఆలపించడం తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీన్ని ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టులో ఈ కేసు దాఖలైంది.
>
> **సెయింట్ జేవియర్స్ కాలేజీ v/s స్టేట్ ఆఫ్ గుజరాత్ (1974) కేసు:** 'లౌకికతత్వం' పదానికి ఈ కేసులో సుప్రీంకోర్టు వివరణ ఇచ్చింది. మతానికి, దేవుడికి అతీతంగా వ్యవహరించడమే లౌకికతత్వం. దేవుడి పట్ల ప్రత్యేక ద్వేషం, వ్యతిరేకత చూపకూడదు. దేవుణ్ని నమ్మేవారిని, నమ్మని వారిని ప్రభుత్వం ఒకే విధంగా చూడాలి.

రిట్లు-పరిధి-పరిమితులు

ప్రాథమిక హక్కుల పరిరక్షణకు జారీచేసే ప్రత్యేక ఆదేశాలను న్యాయశాస్త్ర పరిభాషలో రిట్లు (Writs) అంటారు. రిట్లు జారీ చేసే పద్ధతిని బ్రిటన్ రాజ్యాంగం నుంచి గ్రహించారు. నిబంధన 32 ప్రకారం సుప్రీంకోర్టుకు, నిబంధన 226 ప్రకారం రాష్ట్ర హైకోర్టులకు రిట్లు జారీ చేసే అధికారాన్ని కల్పించారు. పార్లమెంటు ప్రత్యేక చట్టం ద్వారా ఈ అధికారాన్ని జిల్లా న్యాయస్థానాలకు కల్పించవచ్చు. ఇప్పటి దాకా పార్లమెంటు అలాంటి చట్టాలను రూపొందించలేదు. కాబట్టి సుప్రీంకోర్టు, హైకోర్టులకు మాత్రమే రిట్లు జారీ చేసే అధికారం ఉంది. రిట్ల జారీ విషయంలో సుప్రీంకోర్టు, హైకోర్టు మధ్య వ్యత్యాసాలు ఉన్నాయి. హైకోర్టులు జారీ చేసే రిట్ అత్యవసర పరిస్థితుల్లో రద్దవుతుంది. ప్రకరణ 226 విషయ పరిధి తక్కువ. కానీ సుప్రీంకోర్టు జారీ చేసే రిట్ అత్యవసర పరిస్థితుల్లో రద్దు కాదు. ప్రకరణ 32 విషయ పరిధి విస్తృతమైంది.

ప్రాథమిక హక్కుల పరిరక్షణలో సుప్రీం కోర్టుకు ప్రత్యేకమైన, ప్రాథమిక విచారణ పరిధి ఉంటుంది (Primary and Original). అందుకే సుప్రీం కోర్టును ప్రాథమిక హక్కుల పరిరక్షణ కర్త అంటారు.

ప్రాథమిక హక్కుల పరిరక్షణలో సుప్రీంకోర్టు, హైకోర్టులకు ఉమ్మడి పరిధి ఉంటుంది. అంటే పౌరులు ప్రాథమిక హక్కుల పరిరక్షణకు ప్రకరణ 32 ప్రకారం నేరుగా సుప్రీంకోర్టును లేదా ప్రకరణ 226 ప్రకారం హైకోర్టును ఆశ్రయించవచ్చు.

సాధారణంగా హైకోర్టు ద్వారా తగిన రక్షణ, ఉపశమనం లభిస్తుందని పౌరులు భావిస్తే, మొదట హైకోర్టును ఆశ్రయించాలని కనుభాయ్ బ్రహ్మ భట్ v/s గుజరాత్ (1972) కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

వివిధ రిట్లు-అర్థం-పరిధి-ప్రాముఖ్యత

హెబియస్ కార్పస్ (Hebeas Corpus)

ఈ పదం లాటిన్ భాష నుంచి వచ్చింది. హెబియస్ అంటే 'Have', కార్పస్ అంటే 'Body' అని అర్థం. ఒక వ్యక్తిని భౌతికంగా కోర్టు ముందు హాజరుపర్చడమని దీనికి అర్థం. ఇది పురాతన రిట్. నిబంధన 19–22 వరకు పొందుపరచిన వ్యక్తిగత స్వేచ్ఛలకు భంగం కలిగినప్పుడు ఈ రిట్ జారీ చేస్తారు. అరెస్టయిన వ్యక్తిని 24 గంటల్లోగా సమీప న్యాయస్థానంలో హాజరుపరచాలి. లేని పక్షంలో ఈ రిట్ దాఖలు చేస్తే వెంటనే ఆ వ్యక్తిని న్యాయస్థానం ముందు హాజరుపరచాలని కోర్టు ఆదేశిస్తుంది.

వ్యక్తిగత స్వేచ్ఛల పరిరక్షణతోపాటు చట్టబద్ధత లేకుండా ఏ వ్యక్తిని నిర్బంధించకుండా, శిక్షించకుండా కాపాడటం ఈ రిట్ ప్రధాన ఉద్దేశం. ఈ రిట్‌ను ప్రభుత్వ సంస్థలకు, ప్రైవేట్ వ్యక్తులకు కూడా జారీ చేయవచ్చు. మూడో వ్యక్తికి కూడా ఇందులో జోక్యం చేసుకునే హక్కు(లోకస్ స్టాండై)ఉంటుంది.బాధితుల తరఫున సామాజిక స్పృహ ఉన్న సంస్థ/వ్యక్తి ఈ రిట్ దాఖలు చేయవచ్చు. అందుకే దీన్ని ఉదారమైన రిట్ అని,వ్యక్తిగత స్వేచ్ఛల పరిరక్షణ సాధనమని అంటారు.

మినహాయింపులు:

పార్లమెంటు స్వాధికారాలకు భంగం కలిగించిన కారణంతో వ్యక్తిని నిర్బంధించినప్పుడు, కోర్టు ద్వారా నేరారోపణ నిరూపితమై జైలు శిక్ష అనుభవిస్తున్నప్పుడు ఇది వర్తించదు.

మాండమస్ (Mandamus)

భాషాపరంగా మాండమస్ అంటే ఆదేశం అని అర్థం.సుప్రీం కోర్టు లేదా హైకోర్టు జారీచేసే అత్యున్నత ఆదేశంగా దీన్ని చెప్పవచ్చు. ప్రభుత్వాధికారి/సంస్థ తమ చట్టబద్ధమైన విధులను నిర్వర్తించనప్పుడు వాటిని నిర్వర్తించమని న్యాయస్థానం ఇచ్చే ఆదేశం.

ప్రభుత్వాధికారులు, సంస్థలు తమ విధులను చట్టబద్ధంగా నిర్వర్తించనప్పుడు ప్రజల హక్కులకు భంగం వాటిల్లుతుంది.అలాంటి సందర్భాల్లో వారు సక్రమంగా విధులు నిర్వర్తించడానికి ఈ రిట్ జారీ చేస్తారు. పబ్లిక్ సంస్థలు, క్వాజి పబ్లిక్ (Quasi-Public),జ్యుడీషియల్ సంస్థలు,క్వాజి జ్యుడీషియల్ సంస్థలకు వ్యతిరేకంగా ఈ రిట్ జారీ చేయవచ్చు.

మినహాయింపులు:

రాష్ట్రపతి, గవర్నర్లకు ఈ రిట్ వర్తించదు. వీరు తమ అధికారాలు, విధులను నిర్వర్తించనప్పుడు వాటిని నిర్వర్తించమని ఏ కోర్టు ఆదేశించలేదు.

ప్రైవేట్ వ్యక్తులు, ప్రైవేటు సంస్థలకు వ్యతిరేకంగా ఈ రిట్ జారీచేయడానికి వీల్లేదు. మాండమస్ రిట్‌ను అంతిమ ప్రత్యామ్నాయంగా మాత్రమే జారీ చేస్తారు.అంటే పరిపాలనాపరమైన ప్రత్యామ్నాయాల ద్వారా పౌరులు న్యాయాన్ని పొందలేనప్పుడు ఈ రిట్ ద్వారా ఉపశమనం పొందవచ్చు. ఈ రిట్ జారీ అనేది కోర్టు విచక్షణపై ఆధారపడి ఉంటుంది. అధికారులు తప్పనిసరిగా నిర్వర్తించాల్సిన విధులకే ఇది వర్తిస్తుంది. విచక్షణ(Discretion) పూర్వకమైన విధులకు వర్తించదు.

కాలుష్య ప్రభావానికి గురయ్యే మాధ్యమం?

టెట్/డీఎస్సీ - ప్రత్యేకం

రసాయన శాస్త్రం

వాయు కాలుష్యం

మానవ మనుగడకు గాలి, నీరు, నేల అత్యంత ప్రధానమైనవి. శాస్త్ర సాంకేతిక అభివృద్ధితో మనకు అనేక సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయి. కానీ మానవ కార్యకలాపాల వల్ల గాలి, నీరు, నేల వాటి సహజత్వాన్ని కోల్పోతున్నాయి. ఈ సహజ వనరులపై మనకెంత అధికారం ఉందో, వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత కూడా అంతే ఉంది.

గాలి - వాతావరణం

భూఉపరితలం నుంచి సుమారు 1000 కి.మీ. ఎత్తు వరకు వ్యాపించి ఉన్న వాయు మండలాన్ని వాతావరణం అంటారు. గాలి వివిధ వాయువుల మిశ్రమం. ఇందులో ప్రధాన అనుఘటకం నైట్రోజన్. తర్వాతి స్థానంలో ఆక్సిజన్, కార్బన్ డై ఆక్సైడ్, నీటిఆవిరి ఉన్నాయి. వీటితోపాటు ఆర్గాన్, హీలియం, నియాన్ అనే జడవాయువులు ఉన్నాయి.

గాలి సంఘటనం

గాలిలోని వాయువు	సంఘటనం
నైట్రోజన్	78%
ఆక్సిజన్	21%
ఆర్గాన్	0.9%
నీటిఆవిరి	0.04%
కార్బన్ డై ఆక్సైడ్	0.03%

గాలిలోని ఈ వాయువులు వాటి సహజ ధర్మాన్ని కోల్పోకుండా ఉంటాయి. అయితే ఈ సంఘటనం అన్ని వేళలా, అన్ని ప్రదేశాల్లో స్థిరంగా ఉండకపోవచ్చు. పారిశ్రామిక వాడల్లో శిలాజ ఇంధనాలైన బొగ్గు, పెట్రోలియం తదితర పదార్థాలను ఎక్కువగా మండిస్తారు. అందువల్ల కార్బన్ డై ఆక్సైడ్ పరిమాణం పెరుగుతుంది. శ్వాసక్రియలో భాగంగా మానవులు, ఇతర జంతుజాలం ఆక్సిజన్‌ను గ్రహించి కార్బన్ డై ఆక్సైడ్‌ను విడుదల చేస్తాయి. వెంటిలేషన్ సరిగా లేని తరగతి గదిలో శ్వాసించేందుకు సరిపడా ఆక్సిజన్ లభించదు. దీంతో ఆవలింతలు వస్తాయి. మొక్కలు కిరణజన్య సంయోగక్రియ ద్వారా పిండి పదార్థాలను తయారు చేసుకుంటాయి. ఈ ప్రక్రియలో భాగంగా వాతావరణంలోని కార్బన్ డై ఆక్సైడ్‌ను వినియోగించుకుని ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి. అందుకే వృక్ష సంపద అధికంగా ఉన్న ప్రాంతాల్లోని గాలిలో కార్బన్ డై ఆక్సైడ్ సమతుల్యంగా ఉంటుంది. 'లెగ్యుమినేసి' మొక్కలు ఉన్న ప్రాంతాల్లోని గాలిలో నైట్రోజన్ పరిమాణం సాధారణం కంటే తక్కువగా ఉంటుంది. ఈ మొక్కల వేర్ల బుడిపెల్లో బ్యాక్టీరియా ఉంటుంది. ఇది గాలిలోని నైట్రోజన్‌ను గ్రహించి మొక్కలకు ఉపయోగకరమైన నైట్రేట్ ఎరువుల రూపంలోకి మారుస్తుంది.

జంతు, వృక్ష సంబంధ పదార్థాలు బ్యాక్టీరియా వల్ల కుళ్లిపోయి, వాటి ప్రొటీన్ సంబంధిత సంయోగ పదార్థాలు వియోగం చెంది నైట్రోజన్ విడుదలవుతుంది. ఇలా విడుదలైన నైట్రోజన్ గాలిలోకి చేరుతుంది.

గాలిలోని నీటిఆవిరి కూడా అన్ని ప్రదేశాల్లో ఒకేలా ఉండదు. ఉష్ణోగ్రత పెరిగినప్పుడు, సముద్ర తీర ప్రాంతాల్లో గాలిలో నీటిఆవిరి ఎక్కువగా ఉంటుంది. పీఠభూమి ప్రాంతాల్లో తేమ(నీటిఆవిరి) తక్కువగా ఉంటుంది. శీతాకాలంలో ఉదయం, సాయంత్రం వేళల్లో నీటిఆవిరి అధికంగా ఉండటం వల్ల నీటిమంచు, పొగమంచు ఏర్పడతాయి.

మనం పీల్చే గాలి సహజ సంఘటనంలో ఉండటం లేదు. వాహనాలు, పరిశ్రమలు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు విష వాయువులను వెలువరిస్తున్నాయి. బొగ్గును మండించటం, వంటచెరకు కాల్చడం తదితర చర్యల వల్ల కూడా అనేక విష వాయువులు గాలిలో చేరుతున్నాయి. ఇలా వాతావరణంలో చేరే వాటిలో కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డై ఆక్సైడ్, సల్ఫర్ డై ఆక్సైడ్, నైట్రస్ ఆక్సైడ్, నైట్రిక్ ఆక్సైడ్, నైట్రోజన్ డై ఆక్సైడ్, ఫ్రియాన్, ఓజోన్, మీథేన్ లాంటి వాయువులు; ఫ్లైయాష్, మెర్క్యురీ, జింక్, క్రోమియం, కాడ్మియం తదితర లోహాలు ముఖ్యమైనవి.

వాతావరణ కాలుష్యం - పదాల వివరణ

కాలుష్యం: మానవ లేదా ప్రకృతి కార్యకలాపాల వల్ల విడుదలై, పరిసరాల మీద దుష్ప్రభావం చూపే పదార్థాన్ని కాలుష్యం అంటారు.

ఉదాహరణ: సల్ఫర్ డై ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డై ఆక్సైడ్ లాంటి వాయువులు. లెడ్, మెర్క్యురీ తదితర లోహాలు. పుప్పొడి రేణువులు, దుమ్ము, ధూళి, రేడియోధార్మిక పదార్థాలు, పురుగు మందులు మొదలైనవి.

మలినం: ప్రకృతిలో సహజంగా లభించని, మానవ లేదా ప్రకృతి కార్యకలాపాల ద్వారా పరిసరాల్లోకి విడుదలైన పదార్థాన్నే మలినం అంటారు.

ఉదాహరణ: భోపాల్ దుర్ఘటనకు కారణమైన మిథైల్ ఐసోసయనేట్. ఢిల్లీ దుర్ఘటనకు కారణమైన పైరో సల్ఫ్యూరిక్ ఆమ్లం. హరిత గృహ ప్రభావానికి, ఓజోన్ పొర క్షీణతకు కారణమైన క్లోరో ఫ్లోరో కార్బన్లు (ఫ్రియాన్‌లు). ఈ వాయువులు ప్రకృతిలో సహజసిద్ధంగా లభించవు. మానవ కార్యకలాపాల ద్వారా గాలిలో చేరాయి.

గ్రాహకం: కాలుష్య ప్రభావానికి గురయ్యే మాధ్యమాన్ని గ్రాహకం అంటారు. **ఉదా:** ఆటో మొబైల్ గ్యారేజిలో, రోడ్లపై వాహనాల నుంచి వెలువడే పొగ ద్వారా మన కళ్లు ఎర్రబారి మండుతాయి. ఈ సందర్భంలో కళ్లను గ్రాహకాలు అనవచ్చు.

సింక్: కాలుష్యాలతో చర్య జరిపే మాధ్యమాన్ని సింక్ అంటారు. ఉదాహరణకు అడవులు, సముద్రాలు కార్బన్ డై ఆక్సైడ్‌ను పీల్చుకుని సింక్‌లుగా పనిచేస్తాయి.

వాతావరణ విభాగాలు

భూమిపై సుమారు 500 కి.మీ. వరకు వ్యాప్తి చెంది ఉన్న వాతావరణాన్ని నాలుగు భాగాలుగా విభజించవచ్చు. భూమి ఉపరితలం నుంచి పైకి పోయే కొద్దీ గాలి సాంద్రత, పీడనం, ఉష్ణోగ్రత తగ్గుతాయి. అందుకే ఎత్తయిన కొండ ప్రాంతాల్లో త్వరగా వంట చేయలేం. పర్వతారోహకులకు ఆక్సిజన్ సరిగా అందదు.

ట్రోపో ఆవరణం (0–11 కి.మీ), స్ట్రాటో ఆవరణం (11–50 కి.మీ.), మీసో ఆవరణం (50–85 కి.మీ.), థర్మో ఆవరణం (85–500 కి.మీ.) అనేవి వాతావరణంలోని పొరలు.

స్ట్రాటోస్ఫియర్‌లో ఓజోన్ పొర ఉంటుంది. ఇది సూర్యరశ్మిలోని చర్మ క్యాన్సర్‌ను కలిగించే అతినీలలోహిత కిరణాలను భూమికి చేరకుండా అడ్డుకుంటుంది. కానీ ఫ్రియాన్లు ఓజోన్ పొర క్షీణతకు కారణమవుతున్నాయి. స్ట్రాటో స్పియర్‌లోనే విమానాలు ప్రయాణిస్తాయి. అంతరిక్షం నుంచి భూమివైపు వేగంగా దూసుకొచ్చే ఉల్కలు మీసో ఆవరణంలో మండిపోతాయి. భూమి నుంచి ఉద్గారమైన రేడియో తరంగాలు థర్మోస్పియర్ ద్వారా తిరిగి భూమికి పరావర్తనం చెందుతాయి.

ప్రధాన వాయు కాలుష్యాలు

కార్బన్ మోనాక్సైడ్ (CO): ఇది విషపూరితమైంది. పెట్రోల్ లాంటి శిలాజ ఇంధనాలు తక్కువ గాలి(ఆక్సిజన్) సమక్షంలో అసంపూర్తిగా మండటం వల్ల ఇది వాతావరణంలోకి విడుదలవుతుంది. వాహనాలు, ఐరన్, స్టీల్ పరిశ్రమలు, ఘన వ్యర్థాల నుంచి కూడా ఇది విడుదలవుతుంది. కార్బన్ మోనాక్సైడ్‌ను పీల్చడం ప్రమాదకరం. ఇది హిమోగ్లోబిన్‌తో కార్బాక్సీ హీమోగ్లోబిన్‌ను ఏర్పర్చి రక్తంలో ఆక్సిజన్ సరఫరా కాకుండా చేస్తుంది. హిమోగ్లోబిన్‌తో ఆక్సిజన్ ఏర్పరిచే బంధం కంటే CO బలమైన బంధాన్ని ఏర్పరుస్తుంది. వాతావరణంలో ఆమోదింపదగిన CO స్థాయి 7 పీపీఎం. దీని పరిమాణం ఎక్కువైతే దృష్టి కోల్పోవడం (10 పీపీఎం), తలనొప్పి (100 పీపీఎం), స్పృహ కోల్పోవడం (250 పీపీఎం), కోమాలోకి వెళ్లడం (750 పీపీఎం), తక్షణ మరణం (1000 పీపీఎం) లాంటి దుష్ప్రభావాలు తలెత్తుతాయి. కార్బన్ మోనాక్సైడ్‌కు నేల ప్రధానమైన సింక్. నేలలోని కొన్ని రకాల సూక్ష్మజీవులు వాతావరణంలోని COను తొలగిస్తాయి.

కార్బన్ డై ఆక్సైడ్ (CO_2): ఇది విషపూరితం కాని కాలుష్యకారకం. శ్వాసక్రియ, శిలాజ ఇంధనాల దహనం, సిమెంట్ పరిశ్రమలు (సున్నపురాయిని కాల్చడం ద్వారా), మొక్కలు కుళ్లిపోవడం, అగ్నిపర్వతాల విస్ఫోటనం తదితర కారణాల వల్ల CO_2 వాతావరణంలో కలుస్తుంది. అడవులను ప్రధాన కార్బన్ డై ఆక్సైడ్ సింక్‌లుగా పేర్కొనవచ్చు. సముద్రాలు కూడా కార్బన్ డై ఆక్సైడ్‌ను కరిగించుకొని కార్బొనేట్లు, బైకార్బొనేట్లను ఏర్పరుస్తూ మరో ప్రధాన సింక్‌లుగా పనిచేస్తాయి. సూర్యరశ్మి సమక్షంలో క్లోరోఫిల్ ఉన్న మొక్కలు కార్బన్ డై ఆక్సైడ్‌ను గ్రహించి పిండిపదార్థాలను తయారుచేసుకుంటాయి. ఇవి CO_2 స్థాయిని తగ్గిస్తాయి. హరిత గృహ ప్రభావం (భూగోళ తాపం) కలిగించే వాయువుల్లో కార్బన్ డై ఆక్సైడ్ ప్రధానమైంది.

ఇతరవాయువులు: నీటి ఆవిరి, ఫ్రియాన్లు, ఓజోన్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్.

సల్ఫర్ డై ఆక్సైడ్: ఇది ఘాటైన వాసన ఉన్న, రంగు లేని వాయువు. నేలబొగ్గును మండించటం (ఉదా: థర్మల్ పవర్ ప్లాంట్లు), పెట్రోలియం రిఫైనరీలు, అగ్నిపర్వతాలు, పైరైటిస్ ఖనిజాల (ఐరన్, కాపర్, జింక్ సల్ఫైడ్‌లు) భర్జనం, కుళ్లిన పదార్థాల నుంచి విడుదలైన హైడ్రోజన్ సల్ఫైడ్ ఆక్సీకరణం తదితర కారణాల వల్ల ఇది వాతావరణంలోకి చేరుతుంది. ఇది నైట్రోజన్ ఆక్సైడ్‌తో కలిసి ఆమ్ల వర్షానికి కారణమవుతుంది. ఆమ్ల వర్షాల వల్ల నేల pH తగ్గుతుంది. ఫలితంగా నేల నిస్సారమవుతుంది. పాలరాయి లేదా చలువరాయి/సున్నపురాయితో నిర్మించిన కట్టడాలకు సల్ఫర్ డై ఆక్సైడ్ వల్ల నష్టం వాటిల్లుతుంది.

పాలరాతి కట్టడమైన తాజ్‌మహల్ పసుపు రంగులోకి మారడానికి మదురలోని చమురు శుద్ధి కర్మాగారం విడుదల చేసే సల్ఫర్ డై ఆక్సైడే కారణం. ఈ వాయువు ఊపిరితిత్తుల వ్యాధిని కలిగిస్తుంది. మొక్కల పెరుగుదలను క్షీణింపజేస్తుంది.

నైట్రోజన్ ఆక్సైడ్‌లు: నైట్రస్ ఆక్సైడ్, నైట్రిక్ ఆక్సైడ్, నైట్రోజన్ డై ఆక్సైడ్‌లు కాలుష్యాన్ని కలిగించే ప్రధాన నైట్రోజన్ ఆక్సైడ్‌లు. ఇవి గ్రీన్‌హౌస్ వాయువులు. నైట్రోజన్ ఆక్సైడ్ స్ట్రాటోస్పియర్‌లో కాంతి రసాయన చర్యల్లో పాల్గొని ఓజోన్ పొర క్షీణతకు కారణమవుతుంది. ఇది నేలలోని సూక్ష్మజీవుల వల్ల కూడా ఉత్పత్తి అవుతుంది. సాధారణంగా గాలిలోని నైట్రోజన్, ఆక్సిజన్ ఒకదానితో మరొకటి చర్య జరపవు. కానీ మెరుపులు ఏర్పడినప్పుడు అధిక ఉష్ణోగ్రతల (1483 K కంటే అధికం) వద్ద ఈ రెండు వాయువులు చర్య జరపుతాయి. ఫలితంగా నైట్రోజన్ ఆక్సైడ్‌లు వాతావరణంలోకి విడుదలవుతాయి. నైట్రోజన్ డై ఆక్సైడ్ సూర్యరశ్మి సమక్షంలో విఘటనం చెంది చర్యాశీలత ఉన్న ఆక్సిజన్ పరమాణువును ఏర్పరుస్తుంది. ఇది బాష్పశీల హైడ్రోకార్బన్లు, పెరాక్సీ ఎసిటైల్ నైట్రేట్ లాంటి సమ్మేళనాలతో కలిసి 'కాంతి రసాయన స్మాగ్'కు కారణమవుతుంది.

మాదిరి ప్రశ్నలు

1. వాతావరణంలోకి కార్బన్ డై ఆక్సైడ్‌ను విడుదల చేసే ప్రక్రియలేవి?
   ఎ. అగ్ని పర్వతాల విస్ఫోటనం
   బి. జంతు శ్వాసక్రియ
   సి. కిరణజన్య సంయోగక్రియ
   డి. మొక్కలు కుళ్లిపోవడం
   1) ఎ,బి మాత్రమే
   2) ఎ, సి, డి మాత్రమే
   3) ఎ, బి, డి మాత్రమే 4) పైవన్నీ
2. స్టీల్ పరిశ్రమ వాతావరణంలోకి విడుదల చేసే కాలుష్య కారక వాయువులేవి?
   1) సల్ఫర్ డై ఆక్సైడ్
   2) కార్బన్ డై ఆక్సైడ్
   3) కార్బన్ మోనాక్సైడ్ 4) పైవన్నీ
3. మెరుపులు ఏర్పడినప్పుడు విడుదలయ్యే వాయువు ఏది?
   1) నైట్రస్ ఆక్సైడ్ 2) కార్బన్ డై ఆక్సైడ్
   3) సల్ఫర్ డై ఆక్సైడ్
   4) నైట్రోజన్ డై ఆక్సైడ్
4. కాంతి రసాయన పొగమంచుకు కారణమైన పదార్థాలేవి?
   1) నైట్రస్ ఆక్సైడ్ 2) పొగ
   3) పెరాక్సీ ఎసిటైల్ నైట్రేట్
   4) పైవన్నీ
5. వాతావరణంలో అనుమతించదగ్గ కార్బన్ మోనాక్సైడ్ స్థాయి?
   1) 10 పీపీఎం 2) 7 పీపీఎం
   3) 50 పీపీఎం 4) 100 పీపీఎం
6. కింద ఇచ్చిన వాటిలో గాలిని కలుషితం చేయనిది?
   1) ఫ్లై యాష్ 2) ఫ్రియాన్
   3) హైడ్రోజన్ సల్ఫైడ్ 4) ఫ్లోరైడ్
7. అంటార్కిటికాలో ఓజోన్ క్షీణతకు కారణమైన పదార్థం?
   1) ఎక్రోలిన్ 2) PAN
   3) CO, CO_2 4) క్లోరిన్ నైట్రేట్
8. కార్బన్ మోనాక్సైడ్ (CO) విడుదలకు ప్రధాన కారణం?
   1) పరిశ్రమలు 2) వాహనాలు
   3) అడవులు 4) అగ్నిపర్వతాలు
9. రేడియో తరంగాలను పరావర్తనం చేసే వాతావరణ పొర?
   1) స్ట్రాటో ఆవరణం
   2) మీసో ఆవరణం
   3) ట్రోపో ఆవరణం
   4) థర్మో ఆవరణం
10. వాతావరణం పై పొరల్లో ఓజోన్ పొర క్షీణతకు కారణమైన వాయువులేవి?
    1) ఫుల్లరీన్లు 2) ఫ్రియాన్లు
    3) పాలిహాలోజన్లు
    4) ఫెర్రోసీన్

సమాధానాలు

1) 3; 2) 4; 3) 1; 4) 4; 5) 2;
6) 4; 7) 4; 8) 2; 9) 4; 10) 2.

తప్పించుకునే విధానాల నుంచి తప్పనిసరైన తరుణం!

మలిదశ ఉద్యమ నిర్మాణంలో టీఆర్ఎస్ పార్టీకి ఎంత ప్రాముఖ్యం ఉందో.. రాష్ట్ర ఏర్పాటు విషయంలో పార్లమెంట్‌లో నిర్వహించిన పాత్ర దృష్ట్యా బీజేపీకి అంతే ప్రాధాన్యం ఉందని చెప్పవచ్చు. 2014 ఫిబ్రవరి 18న లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లుకు బీజేపీ సంపూర్ణ మద్దతు తెలిపింది. దీంతో బిల్లు సునాయాసంగా సభ ఆమోదం పొందింది. రాజ్యసభలో ఫిబ్రవరి 20న ప్రవేశపెట్టిన రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లుకు బీజేపీ పక్షనేత అరుణ్‌జైట్లీ మద్దతు ప్రకటించారు. దీంతో ఈ సభలోనూ బిల్లు ఆమోదం పొంది దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించడానికి మార్గం సుగమమైంది.

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ ఉద్యమం

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో వివిధ రాజకీయ పార్టీల పాత్ర

భారతీయ జనతా పార్టీ

చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు అనుకూలమని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 90వ దశకంలోనే ప్రకటించింది. పరిపాలనా సౌలభ్యం కోసం చిన్న రాష్ట్రాల ఏర్పాటును సమర్థించింది. వాజ్‌పేయి నేతృత్వంలో బీజేపీ 1996లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కానీ ఇది కేవలం 13 రోజులే కొనసాగింది. ఆ తర్వాత 1998లో పార్లమెంటు ఎన్నికలు వచ్చాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ.. ఉత్తర ప్రదేశ్‌లో ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్‌లో ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ, మహారాష్ట్రలో విదర్భ రాష్ట్రాల ఏర్పాటుకు సిద్ధమేనని ప్రకటించింది.

- 1998లో కాకినాడలో బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణకు అనుకూలంగా తీర్మానం చేశారు. 1998 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా బీజేపీ 'ఒక ఓటు – రెండు రాష్ట్రాలు' అనే అంశాన్ని ప్రచారం చేసింది.
- 1999 పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ విజయం సాధించింది. వాజ్‌పేయి ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ పోటీచేసిన 8 లోక్‌సభ సీట్లలో ఏడింటిని గెలుచుకుంది. ఎన్డీఏలో భాగస్వామ్య పార్టీ అయిన టీడీపీ (తెలుగు దేశం పార్టీ) 29 లోక్‌సభ స్థానాల్లో విజయం సాధించింది. అసెంబ్లీకి నిర్వహించిన ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను గెలుచుకొని టీడీపీ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.
- ఎన్డీఏ ప్రభుత్వం 2000లో ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఉత్తరాంచల్ రాష్ట్రాలను ఏర్పాటు చేసింది. నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలంగాణ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించారు.
- తెలంగాణ అంశాన్ని బీజేపీ పక్కన పెట్టడంతో ఆగ్రహించిన ఎంపీ ఆలె నరేంద్ర పార్టీ నుంచి బయటకు వచ్చి 'తెలంగాణ సాధన సమితి'ని స్థాపించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించారు. తర్వాత ఈ పార్టీని 2002 ఆగస్టు 11న టీఆర్ఎస్‌లో విలీనం చేశారు.
- 2004లో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ముందస్తు ఎన్నికలకు వెళ్లాయి. ఈ రెండింటికీ ఎదురుదెబ్బ తగిలింది.
- బీజేపీ నాయకురాలు సుష్మాస్వరాజ్ 2007 ఆగస్టు 5న పార్లమెంటులో 'కాలింగ్ అటెన్షన్ మోషన్ ద్వారా' తెలంగాణ అంశాన్ని చర్చకు తీసుకువచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన బిల్లు ప్రవేశపెడితే తమ పార్టీ తక్షణమే సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని చెప్పి కేంద్ర హోంమంత్రిని ఇరకాటంలో పడేశారు.
- బీజేపీ 2008 నవంబర్ 13న సికింద్రాబాద్‌లో 'సంకల్ప యాత్ర' పేరుతో బహిరంగ సభ నిర్వహించింది. ఇందులో బీజేపీ అగ్రనేత ఎల్.కె.అద్వానీ తమ పార్టీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో తెలంగాణ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రోశయ్య 2009 డిసెంబర్ 7న ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బహిరంగంగా మద్దతు ప్రకటించింది.
- టీ–జేఏసీలోనూ బీజేపీ కీలకంగా వ్యవహరించింది. జేఏసీ నేతృత్వంలో చేపట్టిన కార్యక్రమాల్లో పార్టీ నేతలు చురుగ్గా పాల్గొన్నారు.
- 2010 జనవరి 5న కేంద్రం నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి బీజేపీ తరఫున తెలంగాణ ప్రాంతం నుంచి దత్తాత్రేయ, ఆంధ్రా ప్రాంతం నుంచి హరిబాబు హాజరయ్యారు. ఈ సమావేశంలో బీజేపీ తెలంగాణ ఏర్పాటుకు మద్దతు ప్రకటించింది.
- 2010 జనవరి 23న నిజాం కాలేజీలో నిర్వహించిన రణభేరి సభకు బీజేపీ నాయకురాలు సుష్మాస్వరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ యువకులు బలిదానం చేసుకోవద్దని పిలుపునిచ్చారు.
- తెలంగాణ ఏర్పాటుపై జాప్యాన్ని నిరసిస్తూ 10 మంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో పాటు బీజేపీకి చెందిన యెండల లక్ష్మీనారాయణ పదవులకు రాజీనామా చేశారు. 2010 జూలై 31న ప్రకటించిన ఉప ఎన్నికల ఫలితాల్లో వీరందరూ ఘన విజయం సాధించారు.
- 2011 మే 31న కరీంనగర్‌లో బీజేపీ పోరుసభ నిర్వహించింది. ఈ సభలో సుష్మాస్వరాజ్ 'తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఇవ్వకపోతే మా పార్టీ ఇస్తుంది' అని ప్రకటించారు.
- నాగం జనార్దన్ రెడ్డి 'తెలంగాణ నగారా సమితిని' 2013 జూన్ 3న బీజేపీ అగ్రనేత రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలో బీజేపీలో విలీనం చేశారు.
- 2014 ఫిబ్రవరిలో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించడం ద్వారా తెలంగాణ.. దేశంలో 29వ రాష్ట్రంగా అవతరించడంలో బీజేపీ కీలక పాత్ర పోషించింది.

తెలుగుదేశం పార్టీ (టీడీపీ)

1983లో నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) హయాంలో కోస్తాంధ్ర నుంచి హైదరాబాద్‌కు వలసల పర్వం ఊపందుకుంది. 1975లో వచ్చిన రాష్ట్రపతి ఉత్తర్వులను సక్రమంగా అమలు చేయాలని తెలంగాణ ఎన్జీవో సంఘం ఎన్టీఆర్‌ను కోరింది. దీంతో ఆయన 'జయభారత్ రెడ్డి' నేతృత్వంలో ఈ అంశంపై ఒక కమిటీ వేశారు. ఈ కమిటీ 1975–1980 వరకు జరిగిన నియామకాల్లో అక్రమాలు జరిగాయని నివేదిక ఇచ్చింది. దీన్ని పరిశీలించడానికి సుందరేశన్ ఆధ్వర్యంలో మరో కమిటీ వేశారు. ఇది కూడా జయభారత్ రెడ్డి కమిటీ మాదిరిగానే సిఫారసు చేసింది. దీంతో 1985 డిసెంబర్ 30న 610 జీవోను విడుదల చేశారు. 1986 మార్చి 31 నాటికి ఈ జీవో అమల్లోకి రావాలని ప్రభుత్వం ఆదేశించింది. కానీ అమల్లోకి రాలేదు. రామారావు హయాంలో అన్ని రంగాల్లో కోస్తాంధ్రుల ఆధిపత్యం ప్రారంభమైంది. సచివాలయం ముఖ్య శాఖాధిపతుల కార్యాలయాల్లో ఆంధ్రా ప్రాంతంవారి సంఖ్య బాగా పెరిగింది. స్థానికులకు తీవ్ర అన్యాయం జరిగింది.

- 1995లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. ఎన్డీఏ హయాంలోని కేంద్ర ప్రభుత్వం 2000లో మూడు రాష్ట్రాలను ఏర్పాటు చేసింది. ఇదే సమయంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును చంద్రబాబే అడ్డుకున్నారనే విషయం ప్రజల్లోకి బలంగా వెళ్లింది.
- చంద్రబాబు ప్రభుత్వంలో డిప్యూటీ స్పీకర్‌గా పనిచేస్తున్న కె.చంద్రశేఖర్‌రావు తన పదవికి రాజీనామా చేసి 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పార్టీని స్థాపించారు. ఇదే సమయంలో 610 జీవో అమలు ఆలస్యం కావడంతో ఉద్యోగుల్లో అసంతృప్తి రగిలింది.
- 2008లో సాధారణ ఎన్నికలకు ముందు టీడీపీ సీనియర్ నేత దేవేందర్ గౌడ్ ఆ పార్టీ నుంచి బయటకు వచ్చి 'నవ తెలంగాణ పార్టీ' స్థాపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రక్రియను వేగవంతం చేయాలంటూ ఆందోళనకు చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, వాహనాలకు తెలంగాణ స్టిక్కర్లు అంటించడం లాంటి కార్యక్రమాలు చేపట్టారు.
- తెలుగుదేశం పార్టీ అధ్యక్ష హోదాలో చంద్రబాబు నాయుడు 2008 అక్టోబర్ 10న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా ప్రణబ్ ముఖర్జీ కమిటీకి లేఖ ఇచ్చారు.
- హైదరాబాద్‌లో 2009 డిసెంబర్ 7న తెలంగాణ అంశానికి సంబంధించి నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో 'తెలంగాణపై మీరు బిల్లు పెట్టండి, మేం మద్దతు ఇస్తాం' అని టీడీపీ ప్రకటించింది.
- 2009 డిసెంబర్ 8న రాష్ట్ర అసెంబ్లీలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు 'తెలంగాణకు అనుకూలంగా మీరు అసెంబ్లీలో తీర్మానం చేస్తే మద్దతిస్తాం' అంటూ ప్రభుత్వానికి సవాలు విసిరారు.
- 2009 మార్చిలో దేవేందర్ గౌడ్ తన పార్టీని ప్రజారాజ్యం పార్టీలో విలీనం చేశారు. 2009 ఆగస్టు 6న ప్రజారాజ్యం నుంచి బయటకు వచ్చి మళ్లీ టీడీపీలో చేరారు.
- 2009 డిసెంబర్ 24 ఉస్మానియా వర్సిటీ విద్యార్థుల దీక్షకు మద్దతు తెలపడానికి వెళ్లిన టీడీపీ నేత నాగం జనార్దన్‌రెడ్డిపై దాడి చేశారు.
- 2010 జనవరి 5న ఢిల్లీలో కేంద్రం నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి టీడీపీ తరఫున తెలంగాణ నుంచి రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఆంధ్రా ప్రాంతం నుంచి యనమల రామకృష్ణుడు హాజరయ్యారు. తెలంగాణపై కాంగ్రెస్ తన అభిప్రాయం చెప్పకుండా టీడీపీని ఇరకాటంలో పెట్టడానికే ఈ ఎత్తుగడ వేసిందని రేవూరి అఖిల పక్షంలో ఆరోపణలు గుప్పించారు.
- నాగం జనార్దన్ రెడ్డి టీడీపీకి రాజీనామా చేసి 2011 సెప్టెంబర్ 10న 'తెలంగాణ నగారా సమితి' ఏర్పాటు చేశారు.
- తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమం ఊపందుకోవడంతో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుపై చంద్రబాబు రెండు కళ్ల వ్యూహాన్ని అమలు చేశారు.
- 2008 అక్టోబర్‌లో రాసిన లేఖను ప్రస్తావిస్తూ 2012 సెప్టెంబర్ 26న ప్రధాని మన్మోహన్ సింగ్‌కు చంద్రబాబు మరోసారి ఉత్తరం రాశారు.
- '2008లో ఇచ్చిన లేఖకు కట్టుబడి ఉన్నాం. మీరు నిర్ణయం తీసుకొని అస్థిరతను దూరం చేయండి' అంటూ 2012 డిసెంబర్ 27న నాటి హోంమంత్రి సుశీల్ కుమార్ షిండేకు చంద్రబాబు నాయుడు లేఖ రాశారు.
- 2014 జనవరి 25న చంద్రబాబు అసెంబ్లీలో మాట్లాడుతూ విభజన బిల్లు తప్పుల తడక అని, దాన్ని తిప్పి పంపాలని కోరారు. డ్రాఫ్ట్ బిల్లు కాకుండా ఒరిజినల్ బిల్లు పంపాలని కోరారు.
- కేంద్రం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసే విధానం సరిగా లేదంటూ 2014లో ఢిల్లీలో చంద్రబాబు నాయుడు దీక్ష చేశారు.

వామపక్షాలు

సీపీఐ

తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించిన నేపథ్యం ఉండటం వల్ల భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)కి ఇక్కడి పరిస్థితులపై పూర్తి అవగాహన ఉంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సీపీఐ బహిరంగంగా మద్దతు ప్రకటించింది.

- 2007 ఆగస్టు 5న సీపీఐ అగ్రనేత గురుదాస్ గుప్తా లోక్‌సభలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పూర్తి మద్దతు ప్రకటించారు.
- 2010 జనవరి 5న ఢిల్లీలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో సీపీఐ తరఫున తెలంగాణ ప్రాంతం నుంచి గుండా మల్లేష్, ఆంధ్రా ప్రాంతం నుంచి నారాయణ హాజరయ్యారు. వీరిద్దరూ తెలంగాణ ఏర్పాటుకు తమ పార్టీ అనుకూలమేనని స్పష్టం చేశారు.
- టీ–జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన సకల జనుల సమ్మె, సడక్ బంద్, మిలియన్ మార్చ్ తదితర కార్యక్రమాల్లో సీపీఐ చురుగ్గా పాల్గొంది. ఈ పార్టీ విద్యార్థి సంఘాలు,కార్మిక అనుబంధ సంఘాలు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నాయి.

సీపీఎం

ఈ పార్టీ తాము చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు వ్యతిరేకమని ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ విభజన తమకు సమ్మతం కాదని పేర్కొంది.

- ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడి ఉన్న, అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలైన తెలంగాణ, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటించాలని, 610 జీవోను కచ్చితంగా అమలు చేయాలని సీపీఎం ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కారత్ ప్రణబ్ ముఖర్జీ కమిటీకి లేఖ రాశారు.

- 2010 జనవరి 5న ఢిల్లీలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి సీపీఎం తరఫున తెలంగాణ నుంచి జూలకంటి రంగారెడ్డి, ఆంధ్రా ప్రాంతం నుంచి రాఘవులు వెళ్లారు. వీరు తెలంగాణకు తాము వ్యతిరేకమని, ఇది పార్టీ నిర్ణయమని చెప్పారు.

What is core inflation?

BANK EXAMS

BANKING AWARENESS

Model Questions

1. Insurance Repository is formed and registered under:
a) Companies Act 1956
b) IRDA Act 1999
c) Partnership Act 1932
d) Shops and Establishments Act of respective States
e) None of these
2. Which type of banking that shuns the very idea of interest rates and is founded on the principles of profit sharing:
a) Islamic Banking
b) Land Development Banking
c) Consumer Banking
d) Exchange Banking
e) Personal Banking
3. Which of the following banks has issued Multi Currency World Travel Card?
a) Karur Vysya Bank
b) Union Bank of India
c) Kotak Mahindra Bank
d) Bank of Baroda
e) State Bank of India
4. The Gold Monetisation Scheme, 20-15 will replace the existing ________. However, the deposits outstanding under the Gold Deposit Scheme will be allowed to run till maturity unless the depositors prematurely withdraw them.
a) Gold Deposit Scheme, 1995
b) Gold Deposit Scheme, 1999
c) Sovereign Gold Bond Scheme.
d) Gold Deposit Scheme, 1991
e) None of the above
5. Which of the following is not correct regarding the Rajiv Gandhi Equity Savings Scheme.
a) Those investors whose annual taxable income is below Rs. 10 lacs are eligible under the scheme.
b) The maximum investment permissible under the scheme is Rs.50,000.
c) It is a tax savings scheme which gives tax benefit for new investors.
d) The scheme aims to promote debt culture in India.
e) None of the above
6. Which of the following banking system is generally referred to involvement of financial intermediaries in aiding credit creation without regulatory oversight.
a) Tiered Banking
b) Shadow Banking
c) Multiple Banking
d) Universal Banking
e) Night Banking
7. Which one of the following entity is not authorised to open insurance accounts?
a) Central Insurance Repository Limited
b) SHCIL Projects Limited
c) NSDL Database Management Limited
d) Kotak Insurance Repository Limited e) None of the above
8. The scheme "Aapka paisa aapke haath", refers to the
a) Direct Transfer Scheme
b) Direct Benefit Transfer Scheme
c) Direct Bank Transfer Scheme
d) Direct Bank Transfer Mode
e) Direct handing over of cash benefit by hand through postal services
9. Interest rate payable on saving bank account is:
a) Regulated by RBI
b) Regulated by State Govt
c)Regulated by Finance Ministry
d) Deregulated e) None
10. Which of the following are eligible to make deposits under Gold Monetisation Scheme?
a) Resident Indians & HUF
b) Trusts including Mutual Funds / Exchange Traded Funds
c) Registered under SEBI (Mutual Fund) Regulations
d) Companies
e) All of these
11. The Union Finance Minister has launched the IRDA's Insurance Repository System (IRS). Which of the following is not correct about IRS service record of all insurance policies?
a) Insurance Repository is authorised only to maintain the policies in physical form
b) Insurance Repository provide a Insurance
c) The Repository acts as a single stop for several policy service requirements.
d) The Repository will issue a unique code number to all policy holders
e) None of the above
12. The drawee of a cheque can be:
a) One person b) Two person
c) Any legal or juristic person
d) A Bank e) None of these
13. Which of the following organization was established as a subsidiary of the Reserve Bank of India with the purpose of providing long term industrial finance and later took over business of Refinance Corporation of India in September, 1964?
a) ICICI Ltd b) IDBI Ltd
c) IFCI Ltd
d) Development Credit Bank of India(DCB)
e) None of these
14. Which of the following is/are called Bretton Woods institution?
a) International Monetary Fund
b) World Trade Organization
c) United Nations
d) Asian Development Bank
e) Multilateral Development Bank
15. The minimum deposit at any one time shall be raw gold (bars, coins, jewellery excluding stones and other metals) equivalent to ____ grams of gold of 995 fineness.
a) 10 gm b) 20 gm
c) 30 gm d) 40 gm e) 50 gm
16. The new RTGS System operationalised is based on which standard messaging formats?
a) ISO 2002 b) ISO 20022
c) ISO 2022 d) ISO 22200
e) ISO 22220
17. The forensic audit of which bank ordered by the Reserve Bank of India is a first in the country's banking history?
a) United Bank of India
b) Allahabad Bank
c) State Bank of India
d) Union Bank of India
e) Dena Bank
18. RBI has mandated that the banks intending to enter insurance broking:
a) NPAs should not exceed 3% of their loans.
b) Should have a minimum net worth of Rs. 500 crore
c) Should have capital adequacy ratio of 10%
d) Only a & b e) All a, b, and c
19. Which State Govt. in India will introduce a cash compensation policy for housewives with less than Rs. 3 laks annual income:
a) Karnataka b) Goa
c) Maharashtra d) Delhi
e) Andhra Pradesh
20. The maximum limit for deposit under the Gold Monetisation Scheme is _______:
a) Rs. 1 lak b) Rs. 5 lak
c) Rs. 10 lak d) Rs 20 lak
e) No limit
21. No margin is required to bought in by the borrower for the education loans to special courses up to ____:
a) Rs. 2 lak b) Rs. 4 lak
c) Rs. 3 lak d) Rs. 5 lak
e) None of the above
22. What is core inflation?
a) It is the inflation rate of a particular basket of commodities
b) It is the sudden increase in prices of certain amount of food grains
c) It is caused by supply shocks in certain essential commodities.
d) It is the sudden decrease in supply of all goods and services.
e) Only a & b
23. Which of the following regulatory authority has been introduced by the Central Govt. with wide powers to recommend, enforce and monitor the compliance of accounting and auditing standards?
a) Financial Reporting Authority of India
b) National Financial Reporting Authority
c) National Financial Stabilization Authority
d) Audit Departments of Respective States
e) None of the above
24. Japan will promote ________, a theory which asserts that the advancement of women in the society is directly correlated with its growth rate.
a) womenomics
b) womenpowerment
c) women Empowerment
d) women Employment
e) None of the above.
25. The Reserve Bank is issuing Banknotes in Mahatma Gandhi Series 2005 with a new numbering pattern and special features for the visually impaired in ____, ____ and ____ denominations.
a) Rs.10, Rs. 50, Rs.100
b) Rs.100, Rs.500 and Rs.1000
c) Rs.50, Rs.100 and Rs.500
d) Rs.10, Rs.500 and Rs.1000
e) Rs.5, Rs.10, and Rs.20
26. To provide better security for debit card holders, payment services provider, National Payment Corporation of India has introduced a chip based card that provide protection to banks and their customers against card skimming and counterfeiting frauds. Such cards falls under which brand?
a) Rupay Brand
b) Rupaiya Brand
c) Rupee Brand
d) Rupiah Brand
e) Rupai Branch
27. As per Govt. guidelines, banks having total business of Rs. 300000 cr are to have how many EDs?
a) Minimum 2 b) 2
c) 3 d) Maximum 3
e) Only one irrespective of total business
28. According to Pension Fund Regulatory and Development Authority which Bank has been appointed as the new National Pension System Trustee Bank ?
a) State Bank of India
b) Axis Bank c) ICICI Bank
d) Punjab National Bank
e) Bank of India
29. Which of the following banks is the first Indian bank to introduce Display Debit cards?
a) HDFC Bank b) Axis Bank
c) ICICI Bank
d) State Bank of India
e) HSBC Bank
30. The Reserve Bank has reviewed and enhanced the limit or cash withdrawal at Point of Sale (POS - for debit cards and open system prepaid cards issued by banks in India) from Rs.1000 to ________ per day in Tier III to VI centres.
a) Rs. 1500 b) Rs. 2000
c) Rs. 2,500 d) Rs.3000
e) Rs. 3,500

KEY

1) a	2) a	3) c	4) b	5) d
6) b	7) d	8) b	9) d	10) e
11) a	12) d	13) b	14) a	15) c
16) b	17) a	18) e	19) b	20) e
21) b	22) a	23) b	24) a	25) b
26) a	27) c	28) b	29) b	30) e

ప్రాథమిక హక్కుల పరిరక్షణ కర్త సుప్రీంకోర్టు

వ్యక్తిగత స్వేచ్ఛలు, హక్కులు

ప్రకరణ–28

విద్యాలయాల్లో మత బోధన నిషేధం

ప్రకరణ 28(1): ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నడిచే ప్రైవేట్ విద్యాసంస్థల్లో ప్రత్యేక మత బోధన నిషేధం. **ప్రకరణ 28(2):** పై నిబంధనకు కొన్ని మినహాయింపులిచ్చారు. ప్రభుత్వం నిర్వహించే దేవాదాయ, ధర్మాదాయ సంస్థల్లో ప్రత్యేక మత బోధన చేయవచ్చు. **ప్రకరణ 28(3):** ప్రభుత్వ గుర్తింపు ఉన్న, ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందే విద్యాసంస్థల్లో ఒక వ్యక్తి ఐచ్ఛికంగా మత ప్రార్థనలు /బోధనల్లో పాల్గొనవచ్చు. అయితే పాల్గొనమని ఒత్తిడి చేయరాదు. ఆ వ్యక్తి మైనర్ అయితే తల్లిదండ్రులు లేదా సంరక్షకుడి అనుమతి తీసుకోవాలి.

ప్రకరణలు–29, 30

విద్యా, సాంస్కృతిక పరమైన హక్కులు

ప్రకరణ 29(1): భారతదేశంలో నివసిస్తున్న ప్రజలకు ప్రత్యేక భాష, లిపి, సంస్కృతి ఉంటే.. వాటిని పరిరక్షించుకుని, పెంపొందించుకునే స్వేచ్ఛ వారికి ఉంటుంది.

ప్రకరణ 29(2): ప్రభుత్వం నిర్వహిస్తోన్న లేదా ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందుతున్న సంస్థల్లో ప్రవేశానికి మతం, జాతి, కులం, భాషా ప్రాతిపదికన వివక్ష చూపరాదు.

ప్రకరణ 30(1): మైనారిటీ వర్గాలవారు, ప్రత్యేక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకొని, నిర్వహించుకోవచ్చు.

ప్రకరణ 30(1)(ఎ): మైనారిటీలు నిర్వహిస్తున్న విద్యాసంస్థలు, వాటి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే, వారికి ప్రత్యేక నష్టపరిహారం చెల్లించాలి. 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ క్లాజును చేర్చారు.

ప్రకరణ 30(2): ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించే సమయంలో విద్యాసంస్థల పట్ల వివక్ష చూపరాదు. అల్ప సంఖ్యాక వర్గాల వారు నడిపే సంస్థలు, అధిక సంఖ్యాక వర్గాల వారు నడిపే సంస్థలను సమ దృష్టితో చూడాలి.

వివరణ:

- ఆర్టికల్ 29, 30లలో 'మైనారిటీ' పదాన్ని ప్రస్తావించారు. కానీ ఈ పదాన్ని రాజ్యాంగంలో ఎక్కడా నిర్వచించలేదు.
- మైనారిటీల వర్గీకరణకు రాష్ట్రాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. దేశంలో రెండు రకాల మైనారిటీ వర్గాలున్నాయి. అవి మతపరమైన, భాషాపరమైన మైనారిటీ వర్గాలు.
- హిందువులు మినహా మిగతా వారంతా మతపరమైన మైనారిటీలే. భాషాపరమైన మైనారిటీలు రాష్ట్రాల వారీగా మారుతుంటారు. ఉదాహరణకు.. తెలంగాణలో కన్నడిగులు, గుజరాతీలు, మరాఠీలు భాషాపరంగా మైనారిటీలు.

సుప్రీంకోర్టు తీర్పులు

కేరళ విద్య పాఠ్యాంశాల సవరణ బిల్లు (1958) కేసు: కేరళ ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవ, కమ్యూనిస్టు భావాలున్న పాఠ్యాంశాలను చేర్చారు. దీంతో ఈ బిల్లును సుప్రీంకోర్టు సలహా పరిధికి నివేదించారు. పాఠ్యాంశాల్లో తీవ్రవాద భావజాలాన్ని చేర్చడం చెల్లదని సుప్రీంకోర్టు తెలిపింది.

డి.ఎ.వి. కాలేజ్ v/s స్టేట్ ఆఫ్ పంజాబ్ (1971) కేసు: విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ కళాశాలల్లో పంజాబీ మాత్రమే బోధన భాషగా ఉండాలని నిర్ణయించారు. అయితే ఇది చెల్లుబాటు కాదని సుప్రీంకోర్టు తీర్పుచెప్పింది.

ఆల్‌సెయింట్స్ v/s గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (1980) కేసు: మైనారిటీ విద్యాసంస్థల నిర్వహణలో ప్రభుత్వం జోక్యం చేసుకోరాదని ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

టి.ఎం.ఎ.పాయ్ v/s స్టేట్ ఆఫ్ కర్ణాటక (2003) కేసు: మైనారిటీ విద్యా సంస్థల విషయంలో ప్రభుత్వం ఏ సందర్భంలో జోక్యం చేసుకోవచ్చో, జోక్యం చేసుకోరాదో వివరణ ఇస్తూ కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. అవి..

- మైనారిటీ స్థాయిని నిర్ణయించడానికి రాష్ట్రాన్ని మాత్రమే యూనిట్‌గా తీసుకోవాలి.
- మైనారిటీ అనే పదంలో భాషాపరమైన, మతపరమైన మైనారిటీలు ఉండవచ్చు.
- బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలు, వారిపై పాలనా నియంత్రణ సంబంధిత హక్కులు మేనేజ్‌మెంట్‌కే ఉంటాయి. ప్రభుత్వ ధనసహాయం పొందని మైనారిటీ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించే అధికారం ప్రభుత్వానికి లేదు. అయితే క్యాపిటేషన్ ఫీజులను ప్రభుత్వం నియంత్రించవచ్చు.

ప్రకరణ – 31

ఆస్తిహక్కు

పార్లమెంటు ఆస్తి హక్కుకు సంబంధించి అనేక సవరణలు, చట్టాలు చేసింది. 1951లో మొదటి రాజ్యాంగ సవరణ,1964లో 17వ రాజ్యాంగ సవరణ, 1971లో 24వ రాజ్యాంగ సవరణ చేశారు. 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు. దాన్ని 12వ భాగంలో ప్రకరణ 300–ఎలో రాజ్యాంగ పరమైన హక్కుగా (Constitutional Rights) చేర్చారు. 1979 జూన్ 20 నుంచి ఇది అమల్లోకి వచ్చింది. అలాగే ఆస్తి హక్కుకు సంబంధించి నూతన నిబంధనలను కూడా చేర్చారు.

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ పాలిటీ

ప్రకరణ 31(ఎ): ప్రభుత్వం ఆస్తిని స్వాధీనం చేసుకున్నప్పుడు వర్తించే కొన్ని మినహాయింపులను ఈ ప్రకరణలో పేర్కొన్నారు. భూ సంస్కరణల అమలు కోసం చట్టాలు చేసినప్పుడు.. అవి 14, 19 ప్రకరణలకు వ్యతిరేకమనే కారణంతో న్యాయస్థానాల్లో ప్రశ్నించరాదు.

ప్రకరణ 31(బి): కొన్ని చట్టాల వర్తింపునకు మినహాయింపులు. వీటిని 9వ షెడ్యూల్డ్‌లో ప్రస్తావించారు. ప్రాథమిక హక్కులకు వ్యతిరేకంగా ఉన్నాయన్న కారణంతో ఇలాంటి చట్టాలను న్యాయస్థానాల్లో ప్రశ్నించరాదు. 9వ షెడ్యూల్డ్‌లో పేర్కొన్న అంశాలు సాధారణంగా న్యాయ సమీక్షకు గురికావు. కానీ 'రాజ్యాంగ మౌలిక నిర్మాణంలో న్యాయ సమీక్ష అంతర్భాగం. దాన్ని పరిమితం చేసే అధికారం పార్లమెంటుకు లేదు' అని కేశవానంద భారతి కేసు(1973)లో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

2007లో ఐ.ఆర్. కొహెల్హో v/s తమిళనాడు కేసులో 'న్యాయ సమీక్ష రాజ్యాంగ మౌలిక నిర్మాణంలోకి వస్తుంది. కాబట్టి 1973 తర్వాత 9వ షెడ్యూల్డ్‌లో చేర్చిన అంశాలు న్యాయ సమీక్షకు గురవుతాయి' అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

ప్రకరణ 31(సి): ఆదేశిక సూత్రాల అమలు కోసం ప్రాథమిక హక్కులపై, ముఖ్యంగా ఆస్తి హక్కుపై కొన్ని పరిమితులు విధించవచ్చు. ఈ పరిమితులు రాజ్యాంగ విరుద్ధమంటూ న్యాయస్థానాల్లో ప్రశ్నించడానికి వీల్లేదు.

ఆదేశిక సూత్రాల్లోని ప్రకరణ 39లో ఉన్న క్లాజు బి, సిలో సామ్యవాద తరహా సమాజ స్థాపన గురించి పేర్కొన్నారు. ఈ విషయమై రాజ్యాంగ సవరణ ద్వారా పార్లమెంటు కొన్ని పరిమితులు విధిస్తే, అవి ప్రాథమిక హక్కులకు వ్యతిరేకమని న్యాయస్థానంలో ప్రశ్నించలేం.

వివరణ: ప్రకరణ 31(ఎ),31(బి),31(సి)లు ఆస్తిహక్కుపై పరిమితికి సంబంధించినవి. ఇవి ఎలాంటి ప్రాథమిక హక్కులను ప్రసాదించవు. 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆస్తి హక్కు ప్రకరణ 31ను తొలగించారు. కానీ వీటిని మాత్రం కొనసాగించారు.

ప్రకరణ – 32

రాజ్యాంగ పరిహార హక్కు (Right to Constitutional Remedies)

ప్రాథమిక హక్కుల్లో ఇది అత్యంత ముఖ్యమైంది. మూడో భాగంలో పొందుపరచిన ప్రాథమిక హక్కులకు భంగం కలిగినా/ఆ హక్కులను పరిమితం చేసినా/అమలు చేయకపోయినా, బాధితులు నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించి తగిన రాజ్యాంగ పరిహారాలను పొందవచ్చు. మొదటి ఆరు ప్రాథమిక హక్కుల అమలు ఈ నిబంధన పైనే ఆధారపడి ఉంటుంది. హక్కులను గుర్తించడంతో పాటు, వాటి అమలుకు హామీ ఉన్నప్పుడే వాటికి విలువ ఉంటుంది. అమలు కాని హక్కులు వ్యర్థం.

ప్రాథమిక హక్కుల పరిరక్షణకు నిబంధన 32 (4) హామీ ఇస్తోంది. అందుకే అంబేద్కర్ రాజ్యాంగ పరిహార హక్కును రాజ్యాంగ ఆత్మగా, హృదయంగా వర్ణించారు.

ప్రకరణ 32(1): ఒక వ్యక్తి ప్రాథమిక హక్కులకు భంగం కలిగినప్పుడు లేదా అవి అమలు కానప్పుడు ఆ వ్యక్తి నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించి తగిన పరిహారం పొందవచ్చు.

ప్రకరణ 32(2): హక్కులను కాపాడటానికి ప్రత్యేక ఆదేశాలైన హెబియస్ కార్పస్, మాండమస్, ప్రొహిబిషన్, కో–వారెంటో, సెర్షియరీ లాంటి రిట్లను సుప్రీంకోర్టు జారీ చేసేందుకు ఈ భాగం వీలు కల్పిస్తుంది.

ప్రకరణ 32(3): సుప్రీంకోర్టు అధికారాలకు విఘాతం కలగకుండా, ఇతర న్యాయస్థానాల(స్థానిక కోర్టులు, జిల్లా కోర్టులు)కు కూడా రిట్లు జారీ చేసే అధికారాన్ని పార్లమెంటు చట్టం ద్వారా కల్పించవచ్చు.

ప్రకరణ 32(4): రాజ్యాంగంలో ఇతరత్రా అనుమతించిన విధంగా తప్ప ఈ ప్రకరణ ద్వారా గుర్తించిన హక్కులు రద్దు కావు.

వివరణ: రాజ్యాంగ మౌలిక నిర్మాణంలో రాజ్యాంగ పరిహార హక్కు అంతర్భాగమని 1981లో ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

రిట్లు-పరిధి-పరిమితులు

ప్రాథమిక హక్కుల పరిరక్షణకు జారీచేసే ప్రత్యేక ఆదేశాలను న్యాయశాస్త్ర పరిభాషలో రిట్లు (Writs) అంటారు. రిట్లు జారీ చేసే పద్ధతిని బ్రిటన్ రాజ్యాంగం నుంచి గ్రహించారు. నిబంధన 32 ప్రకారం సుప్రీంకోర్టుకు, నిబంధన 226 ప్రకారం రాష్ట్ర హైకోర్టులకు రిట్లు జారీ చేసే అధికారాన్ని కల్పించారు. పార్లమెంటు ప్రత్యేక చట్టం ద్వారా ఈ అధికారాన్ని జిల్లా న్యాయస్థానాలకు కల్పించవచ్చు. ఇప్పటి దాకా పార్లమెంటు అలాంటి చట్టాలను రూపొందించలేదు. కాబట్టి సుప్రీంకోర్టు, హైకోర్టులకు మాత్రమే రిట్లు జారీ చేసే అధికారం ఉంది. రిట్ల జారీ విషయంలో సుప్రీంకోర్టు, హైకోర్టు మధ్య వ్యత్యాసాలు ఉన్నాయి. హైకోర్టులు జారీ చేసే రిట్ అత్యవసర పరిస్థితుల్లో రద్దవుతుంది. ప్రకరణ 226 విషయ పరిధి తక్కువ. కానీ సుప్రీంకోర్టు జారీ చేసే రిట్ అత్యవసర పరిస్థితుల్లో రద్దు కాదు. ప్రకరణ 32 విషయ పరిధి విస్తృతమైంది.

ప్రాథమిక హక్కుల పరిరక్షణలో సుప్రీం కోర్టుకు ప్రత్యేకమైన, ప్రాథమిక విచారణ పరిధి ఉంటుంది (Primary and Original). అందుకే సుప్రీం కోర్టును ప్రాథమిక హక్కుల పరిరక్షణ కర్త అంటారు.

ప్రాథమిక హక్కుల పరిరక్షణలో సుప్రీంకోర్టు, హైకోర్టులకు ఉమ్మడి పరిధి ఉంటుంది. అంటే పౌరులు ప్రాథమిక హక్కుల పరిరక్షణకు ప్రకరణ 32 ప్రకారం నేరుగా సుప్రీంకోర్టును లేదా ప్రకరణ 226 ప్రకారం హైకోర్టును ఆశ్రయించవచ్చు.

సాధారణంగా హైకోర్టు ద్వారా తగిన రక్షణ, ఉపశమనం లభిస్తుందని పౌరులు భావిస్తే, మొదట హైకోర్టును ఆశ్రయించాలని కనుభాయ్ బ్రహ్మ భట్ v/s గుజరాత్ (1972) కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

మత స్వేచ్ఛ - సుప్రీంకోర్టు తీర్పులు

బిజో ఇమాన్యువల్ v/s స్టేట్ ఆఫ్ కేరళ (1986) కేసు:

జాతీయ గీతాన్ని ఆలపించడం తమ మత విశ్వాసాలకు విరుద్ధమని నిరూపించగలిగితే.. జాతీయ గీతం పాడాలని ఏ వ్యక్తిని ఒత్తిడి చేయరాదని సుప్రీంకోర్టు పేర్కొంది. కేరళ పాఠశాలల్లో జాతీయ గీతం ఆలపించడం తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీన్ని ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టులో ఈ కేసు దాఖలైంది.

సెయింట్ జేవియర్స్ కాలేజీ v/s స్టేట్ ఆఫ్ గుజరాత్ (1974) కేసు:

'లౌకికతత్వం' పదానికి ఈ కేసులో సుప్రీంకోర్టు వివరణ ఇచ్చింది. మతానికి, దేవుడికి అతీతంగా వ్యవహరించడమే లౌకికతత్వం. దేవుడి పట్ల ప్రత్యేక ద్వేషం, వ్యతిరేకత చూపకూడదు. దేవుణ్ని నమ్మేవారిని, నమ్మని వారిని ప్రభుత్వం ఒకే విధంగా చూడాలి.

వివిధ రిట్లు-అర్థం-పరిధి-ప్రాముఖ్యత

హెబియస్ కార్పస్ (Hebeas Corpus)

ఈ పదం లాటిన్ భాష నుంచి వచ్చింది. హెబియస్ అంటే 'Have', కార్పస్ అంటే 'Body' అని అర్థం. ఒక వ్యక్తిని భౌతికంగా కోర్టు ముందు హాజరుపర్చడమని దీనికి అర్థం. ఇది పురాతన రిట్. నిబంధన 19–22 వరకు పొందుపరచిన వ్యక్తిగత స్వేచ్ఛలకు భంగం కలిగినప్పుడు ఈ రిట్ జారీ చేస్తారు. అరెస్టయిన వ్యక్తిని 24 గంటల్లోగా సమీప న్యాయస్థానంలో హాజరుపరచాలి. లేని పక్షంలో ఈ రిట్ దాఖలు చేస్తే వెంటనే ఆ వ్యక్తిని న్యాయస్థానం ముందు హాజరుపరచాలని కోర్టు ఆదేశిస్తుంది.

వ్యక్తిగత స్వేచ్ఛల పరిరక్షణతోపాటు చట్టబద్ధత లేకుండా ఏ వ్యక్తిని నిర్బంధించకుండా, శిక్షించకుండా కాపాడటం ఈ రిట్ ప్రధాన ఉద్దేశం. ఈ రిట్‌ను ప్రభుత్వ సంస్థలకు, ప్రైవేట్ వ్యక్తులకు కూడా జారీ చేయవచ్చు. మూడో వ్యక్తికి కూడా ఇందులో జోక్యం చేసుకునే హక్కు(లోకస్ స్టాండై)ఉంటుంది.బాధితుల తరఫున సామాజిక స్పృహ ఉన్న సంస్థ/వ్యక్తి ఈ రిట్ దాఖలు చేయవచ్చు. అందుకే దీన్ని ఉదారమైన రిట్ అని,వ్యక్తిగత స్వేచ్ఛల పరిరక్షణ సాధనమని అంటారు.

మినహాయింపులు:

పార్లమెంటు స్వాధికారాలకు భంగం కలిగించిన కారణంతో వ్యక్తిని నిర్బంధించినప్పుడు, కోర్టు ద్వారా నేరారోపణ నిరూపితమై జైలు శిక్ష అనుభవిస్తున్నప్పుడు ఇది వర్తించదు.

మాండమస్ (Mandamus)

భాషాపరంగా మాండమస్ అంటే ఆదేశం అని అర్థం.సుప్రీం కోర్టు లేదా హైకోర్టు జారీచేసే అత్యున్నత ఆదేశంగా దీన్ని చెప్పవచ్చు. ప్రభుత్వాధికారి/సంస్థ తమ చట్టబద్ధమైన విధులను నిర్వర్తించనప్పుడు వాటిని నిర్వర్తించమని న్యాయస్థానం ఇచ్చే ఆదేశం.

ప్రభుత్వాధికారులు, సంస్థలు తమ విధులను చట్టబద్ధంగా నిర్వర్తించనప్పుడు ప్రజల హక్కులకు భంగం వాటిల్లుతుంది.అలాంటి సందర్భాల్లో వారు సక్రమంగా విధులు నిర్వర్తించడానికి ఈ రిట్ జారీ చేస్తారు. పబ్లిక్ సంస్థలు, క్వాజి పబ్లిక్ (Quasi-Public),జ్యుడీషియల్ సంస్థలు,క్వాజి జ్యుడీషియల్ సంస్థలకు వ్యతిరేకంగా ఈ రిట్ జారీ చేయవచ్చు.

మినహాయింపులు:

రాష్ట్రపతి, గవర్నర్లకు ఈ రిట్ వర్తించదు. వీరు తమ అధికారాలు, విధులను నిర్వర్తించనప్పుడు వాటిని నిర్వర్తించమని ఏ కోర్టు ఆదేశించలేదు.

ప్రైవేట్ వ్యక్తులు, ప్రైవేటు సంస్థలకు వ్యతిరేకంగా ఈ రిట్ జారీచేయడానికి వీల్లేదు. మాండమస్ రిట్‌ను అంతిమ ప్రత్యామ్నాయంగా మాత్రమే జారీ చేస్తారు.అంటే పరిపాలనాపరమైన ప్రత్యామ్నాయాల ద్వారా పౌరులు న్యాయాన్ని పొందలేనప్పుడు ఈ రిట్ ద్వారా ఉపశమనం పొందవచ్చు. ఈ రిట్ జారీ అనేది కోర్టు విచక్షణపై ఆధారపడి ఉంటుంది. అధికారులు తప్పనిసరిగా నిర్వర్తించాల్సిన విధులకే ఇది వర్తిస్తుంది. విచక్షణా(Discretion) పూర్వకమైన విధులకు వర్తించదు.

కాలుష్య ప్రభావానికి గురయ్యే మాధ్యమం?

వాయు కాలుష్యం

మానవ మనుగడకు గాలి, నీరు, నేల అత్యంత ప్రధానమైనవి. శాస్త్ర సాంకేతిక అభివృద్ధితో మనకు అనేక సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయి. కానీ మానవ కార్యకలాపాల వల్ల గాలి, నీరు, నేల వాటి సహజత్వాన్ని కోల్పోతున్నాయి. ఈ సహజ వనరులపై మనకెంత అధికారం ఉందో, వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత కూడా అంతే ఉంది.

గాలి - వాతావరణం

భూఉపరితలం నుంచి సుమారు 1000 కి.మీ. ఎత్తు వరకు వ్యాపించి ఉన్న వాయు మండలాన్ని వాతావరణం అంటారు. గాలి వివిధ వాయువుల మిశ్రమం. ఇందులో ప్రధాన అనుఘటకం నైట్రోజన్. తర్వాతి స్థానంలో ఆక్సిజన్, కార్బన్ డై ఆక్సైడ్, నీటిఆవిరి ఉన్నాయి. వీటితోపాటు ఆర్గాన్, హీలియం, నియాన్ అనే జడవాయువులు ఉన్నాయి.

గాలి సంఘటనం

గాలిలోని వాయువు	సంఘటనం
నైట్రోజన్	78%
ఆక్సిజన్	21%
ఆర్గాన్	0.9%
నీటిఆవిరి	0.04%
కార్బన్ డై ఆక్సైడ్	0.03%

గాలిలోని ఈ వాయువులు వాటి సహజ ధర్మాన్ని కోల్పోకుండా ఉంటాయి. అయితే ఈ సంఘటనం అన్ని వేళలా, అన్ని ప్రదేశాల్లో స్థిరంగా ఉండకపోవచ్చు. పారిశ్రామిక వాడల్లో శిలాజ ఇంధనాలైన బొగ్గు, పెట్రోలియం తదితర పదార్థాలను ఎక్కువగా మండిస్తారు. అందువల్ల కార్బన్ డై ఆక్సైడ్ పరిమాణం పెరుగుతుంది. శ్వాసక్రియలో భాగంగా మానవులు, ఇతర జంతుజాలం ఆక్సిజన్‌ను గ్రహించి కార్బన్ డై ఆక్సైడ్‌ను విడుదల చేస్తాయి. వెంటిలేషన్ సరిగా లేని తరగతి గదిలో శ్వాసించేందుకు సరిపడా ఆక్సిజన్ లభించదు. దీంతో ఆవలింతలు వస్తాయి. మొక్కలు కిరణజన్య సంయోగక్రియ ద్వారా పిండి పదార్థాలను తయారు చేసుకుంటాయి. ఈ ప్రక్రియలో భాగంగా వాతావరణంలోని కార్బన్ డై ఆక్సైడ్‌ను వినియోగించుకుని ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి. అందుకే వృక్ష సంపద అధికంగా ఉన్న ప్రాంతాల్లోని గాలిలో కార్బన్ డై ఆక్సైడ్ సమతుల్యంగా ఉంటుంది. 'లెగ్యుమినేసి' మొక్కలు ఉన్న ప్రాంతాల్లోని గాలిలో నైట్రోజన్ పరిమాణం సాధారణం కంటే తక్కువగా ఉంటుంది. ఈ మొక్కల వేర్ల బుడిపెల్లో బ్యాక్టీరియా ఉంటుంది. ఇది గాలిలోని నైట్రోజన్‌ను గ్రహించి మొక్కలకు ఉపయోగకరమైన నైట్రేట్ ఎరువుల రూపంలోకి మారుస్తుంది.

జంతు, వృక్ష సంబంధ పదార్థాలు బ్యాక్టీరియా వల్ల కుళ్లిపోయి, వాటి ప్రొటీన్ సంబంధిత సంయోగ పదార్థాలు వియోగం చెంది నైట్రోజన్ విడుదలవుతుంది. ఇలా విడుదలైన నైట్రోజన్ గాలిలోకి చేరుతుంది.

గాలిలోని నీటిఆవిరి కూడా అన్ని ప్రదేశాల్లో ఒకేలా ఉండదు. ఉష్ణోగ్రత పెరిగినప్పుడు, సముద్ర తీర ప్రాంతాల్లో గాలిలో నీటిఆవిరి ఎక్కువగా ఉంటుంది. పీఠభూమి ప్రాంతాల్లో తేమ(నీటిఆవిరి) తక్కువగా ఉంటుంది. శీతాకాలంలో ఉదయం, సాయంత్రం వేళల్లో నీటిఆవిరి అధికంగా ఉండటం వల్ల నీటిమంచు, పొగమంచు ఏర్పడతాయి.

మనం పీల్చే గాలి సహజ సంఘటనంలో ఉండటం లేదు. వాహనాలు, పరిశ్రమలు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు విష వాయువులను వెలువరిస్తున్నాయి. బొగ్గును మండించటం, వంటచెరకు కాల్చడం తదితర చర్యల వల్ల కూడా అనేక విష వాయువులు గాలిలో చేరుతున్నాయి. ఇలా వాతావరణంలో చేరే వాటిలో కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డై ఆక్సైడ్, సల్ఫర్ డై ఆక్సైడ్, నైట్రస్ ఆక్సైడ్, నైట్రిక్ ఆక్సైడ్, నైట్రోజన్ డై ఆక్సైడ్, ఫ్రియాన్, ఓజోన్, మీథేన్ లాంటి వాయువులు; ఫ్లైయాష్, మెర్క్యురీ, జింక్, క్రోమియం, కాడ్మియం తదితర లోహాలు ముఖ్యమైనవి.

వాతావరణ కాలుష్యం - పదాల వివరణ

కాలుష్యం: మానవ లేదా ప్రకృతి కార్యకలాపాల వల్ల విడుదలై, పరిసరాల మీద దుష్ప్రభావం చూపే పదార్థాన్ని కాలుష్యం అంటారు.

ఉదాహరణ: సల్ఫర్ డై ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డై ఆక్సైడ్ లాంటి వాయువులు. లెడ్, మెర్క్యురీ తదితర లోహాలు. పుప్పొడి రేణువులు, దుమ్ము, ధూళి, రేడియోధార్మిక పదార్థాలు, పురుగు మందులు మొదలైనవి.

మలినం: ప్రకృతిలో సహజంగా లభించని, మానవ లేదా ప్రకృతి కార్యకలాపాల ద్వారా పరిసరాల్లోకి విడుదలైన పదార్థాన్నే మలినం అంటారు.

ఉదాహరణ: భోపాల్ దుర్ఘటనకు కారణమైన మిథైల్ ఐసోసయనేట్. ఢిల్లీ దుర్ఘటనకు కారణమైన పైరో సల్ఫ్యూరిక్ ఆమ్లం. హరిత గృహ ప్రభావానికి, ఓజోన్ పొర క్షీణతకు కారణమైన క్లోరోఫ్లోరో కార్బన్లు (ఫ్రియాన్‌లు). ఈ వాయువులు ప్రకృతిలో సహజసిద్ధంగా లభించవు. మానవ కార్యకలాపాల ద్వారా గాలిలో చేరాయి.

గ్రాహకం: కాలుష్య ప్రభావానికి గురయ్యే మాధ్యమాన్ని గ్రాహకం అంటారు. **ఉదా:** ఆటో మొబైల్ గ్యారేజిలో, రోడ్లపై వాహనాల నుంచి వెలువడే పొగ ద్వారా మన కళ్లు ఎర్రబారి మండుతాయి. ఈ సందర్భంలో కళ్లను గ్రాహకాలు అనవచ్చు.

సింక్: కాలుష్యాలతో చర్య జరిపే మాధ్యమాన్ని సింక్ అంటారు. ఉదాహరణకు అడవులు, సముద్రాలు కార్బన్ డై ఆక్సైడ్‌ను పీల్చుకుని సింక్‌లుగా పనిచేస్తాయి.

వాతావరణ విభాగాలు

భూమిపై సుమారు 500 కి.మీ. వరకు వ్యాప్తి చెంది ఉన్న వాతావరణాన్ని నాలుగు భాగాలుగా విభజించవచ్చు. భూమి ఉపరితలం నుంచి పైకి పోయే కొద్దీ గాలి సాంద్రత, పీడనం, ఉష్ణోగ్రత తగ్గుతాయి. అందుకే ఎత్తయిన కొండ ప్రాంతాల్లో త్వరగా వంట చేయలేం. పర్వతారోహకులకు ఆక్సిజన్ సరిగా అందదు.

ట్రోపో ఆవరణం (0–11 కి.మీ), స్ట్రాటో ఆవరణం (11–50 కి.మీ.), మీసో ఆవరణం (50–85 కి.మీ.), థర్మో ఆవరణం (85–500 కి.మీ.) అనేవి వాతావరణంలోని పొరలు.

స్ట్రాటోస్ఫియర్‌లో ఓజోన్ పొర ఉంటుంది. ఇది సూర్యరశ్మిలోని చర్మ క్యాన్సర్‌ను కలిగించే అతినీలలోహిత కిరణాలను భూమికి చేరకుండా అడ్డుకుంటుంది. కానీ ఫ్రియాన్లు ఓజోన్ పొర క్షీణతకు కారణమవుతున్నాయి. స్ట్రాటో స్ఫియర్‌లోనే విమానాలు ప్రయాణిస్తాయి. అంతరిక్షం నుంచి భూమివైపు వేగంగా దూసుకొచ్చే ఉల్కలు మీసో ఆవరణంలో మండిపోతాయి. భూమి నుంచి ఉద్గారమైన రేడియో తరంగాలు థర్మోస్ఫియర్ ద్వారా తిరిగి భూమికి పరావర్తనం చెందుతాయి.

ప్రధాన వాయు కాలుష్యాలు

కార్బన్ మోనాక్సైడ్ (CO): ఇది విషపూరితమైంది. పెట్రోల్ లాంటి శిలాజ ఇంధనాలు తక్కువ గాలి(ఆక్సిజన్) సమక్షంలో అసంపూర్తిగా మండటం వల్ల ఇది వాతావరణంలోకి విడుదలవుతుంది. వాహనాలు, ఐరన్, స్టీల్ పరిశ్రమలు, ఘన వ్యర్థాల నుంచి కూడా ఇది విడుదలవుతుంది. కార్బన్ మోనాక్సైడ్‌ను పీల్చడం ప్రమాదకరం. ఇది హిమోగ్లోబిన్‌తో కార్బాక్సీ హిమోగ్లోబిన్‌ను ఏర్పర్చి రక్తంలో ఆక్సిజన్ సరఫరా కాకుండా చేస్తుంది. హిమోగ్లోబిన్‌తో ఆక్సిజన్ ఏర్పరిచే బంధం కంటే CO బలమైన బంధాన్ని ఏర్పరుస్తుంది. వాతావరణంలో ఆమోదింపదగిన CO స్థాయి 7 పీపీఎం. దీని పరిమాణం ఎక్కువైతే దృష్టి కోల్పోవడం (10 పీపీఎం), తలనొప్పి (100 పీపీఎం), స్పృహ కోల్పోవడం (250 పీపీఎం), కోమాలోకి వెళ్లడం (750 పీపీఎం), తక్షణ మరణం (1000 పీపీఎం) లాంటి దుష్ప్రభావాలు తలెత్తుతాయి. కార్బన్ మోనాక్సైడ్‌కు నేల ప్రధానమైన సింక్. నేలలోని కొన్ని రకాల సూక్ష్మజీవులు వాతావరణంలోని COను తొలగిస్తాయి.

కార్బన్ డై ఆక్సైడ్ (CO_2): ఇది విషపూరితం కాని కాలుష్యకారకం. శ్వాసక్రియ, శిలాజ ఇంధనాల దహనం, సిమెంట్ పరిశ్రమలు (సున్నపురాయిని కాల్చడం ద్వారా), మొక్కలు కుళ్లిపోవడం, అగ్నిపర్వతాల విస్ఫోటనం తదితర కారణాల వల్ల CO_2 వాతావరణంలో కలుస్తుంది. అడవులను ప్రధాన కార్బన్ డై ఆక్సైడ్ సింక్‌లుగా పేర్కొనవచ్చు. సముద్రాలు కూడా కార్బన్ డై ఆక్సైడ్‌ను కరిగించుకొని కార్బొనేట్లు, బైకార్బొనేట్లను ఏర్పరుస్తూ మరో ప్రధాన సింక్‌లుగా పనిచేస్తాయి. సూర్యరశ్మి సమక్షంలో క్లోరోఫిల్ ఉన్న మొక్కలు కార్బన్ డై ఆక్సైడ్‌ను గ్రహించి పిండిపదార్థాలను తయారుచేసుకుంటాయి. ఇవి CO_2 స్థాయిని తగ్గిస్తాయి. హరిత గృహ ప్రభావం (భూగోళ తాపం) కలిగించే వాయువుల్లో కార్బన్ డై ఆక్సైడ్ ప్రధానమైంది.

ఇతరవాయువులు: నీటి ఆవిరి, ఫ్రియాన్లు, ఓజోన్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్.

సల్ఫర్ డై ఆక్సైడ్: ఇది ఘాటైన వాసన ఉన్న, రంగు లేని వాయువు. నేలబొగ్గును మండించటం (ఉదా: థర్మల్ పవర్ ప్లాంట్లు), పెట్రోలియం రిఫైనరీలు, అగ్నిపర్వతాలు, పైరైటిస్ ఖనిజాల (ఐరన్, కాపర్, జింక్ సల్ఫైడ్‌లు) భర్జనం, కుళ్లిన పదార్థాల నుంచి విడుదలైన హైడ్రోజన్ సల్ఫైడ్ ఆక్సీకరణం తదితర కారణాల వల్ల ఇది వాతావరణంలోకి చేరుతుంది. ఇది నైట్రోజన్ ఆక్సైడ్‌తో కలిసి ఆమ్ల వర్షానికి కారణమవుతుంది. ఆమ్ల వర్షాల వల్ల నేల pH తగ్గుతుంది. ఫలితంగా నేల నిస్సారమవుతుంది. పాలరాయి లేదా చలువరాయి/సున్నపురాయితో నిర్మించిన కట్టడాలకు సల్ఫర్ డై ఆక్సైడ్ వల్ల నష్టం వాటిల్లుతుంది.

పాలరాతి కట్టడమైన తాజ్‌మహల్ పసుపు రంగులోకి మారడానికి మధురలోని చమురు శుద్ధి కర్మాగారం విడుదల చేసే సల్ఫర్ డై ఆక్సైడే కారణం. ఈ వాయువు ఊపిరితిత్తుల వ్యాధిని కలిగిస్తుంది. మొక్కల పెరుగుదలను క్షీణింపజేస్తుంది.

నైట్రోజన్ ఆక్సైడ్‌లు: నైట్రస్ ఆక్సైడ్, నైట్రిక్ ఆక్సైడ్, నైట్రోజన్ డై ఆక్సైడ్‌లు కాలుష్యాన్ని కలిగించే ప్రధాన నైట్రోజన్ ఆక్సైడ్‌లు. ఇవి గ్రీన్‌హౌస్ వాయువులు. నైట్రోజన్ ఆక్సైడ్ స్ట్రాటోస్ఫియర్‌లో కాంతి రసాయన చర్యల్లో పాల్గొని ఓజోన్ పొర క్షీణతకు కారణమవుతుంది. ఇది నేలలోని సూక్ష్మజీవుల వల్ల కూడా ఉత్పత్తి అవుతుంది. సాధారణంగా గాలిలోని నైట్రోజన్, ఆక్సిజన్ ఒకదానితో మరొకటి చర్య జరపవు. కానీ మెరుపులు ఏర్పడినప్పుడు అధిక ఉష్ణోగ్రతల (1483 K కంటే అధికం) వద్ద ఈ రెండు వాయువులు చర్య జరపుతాయి. ఫలితంగా నైట్రోజన్ ఆక్సైడ్‌లు వాతావరణంలోకి విడుదలవుతాయి. నైట్రోజన్ డై ఆక్సైడ్ సూర్యరశ్మి సమక్షంలో విఘటనం చెంది చర్యాశీలత ఉన్న ఆక్సిజన్ పరమాణువును ఏర్పరుస్తుంది. ఇది బాష్పశీల హైడ్రోకార్బన్లు, పెరాక్సీ ఎసిటైల్ నైట్రేట్ లాంటి సమ్మేళనాలతో కలిసి 'కాంతి రసాయన స్మాగ్'కు కారణమవుతుంది.

మాదిరి ప్రశ్నలు

1. వాతావరణంలోకి కార్బన్ డై ఆక్సైడ్‌ను విడుదల చేసే ప్రక్రియలేవి?
   ఎ. అగ్ని పర్వతాల విస్ఫోటనం
   బి. జంతు శ్వాసక్రియ
   సి. కిరణజన్య సంయోగక్రియ
   డి. మొక్కలు కుళ్లిపోవడం
   1) ఎ,బి మాత్రమే
   2) ఎ, సి, డి మాత్రమే
   3) ఎ, బి, డి మాత్రమే 4) పైవన్నీ
2. స్టీల్ పరిశ్రమ వాతావరణంలోకి విడుదల చేసే కాలుష్య కారక వాయువులేవి?
   1) సల్ఫర్ డై ఆక్సైడ్
   2) కార్బన్ డై ఆక్సైడ్
   3) కార్బన్ మోనాక్సైడ్ 4) పైవన్నీ
3. మెరుపులు ఏర్పడినప్పుడు విడుదలయ్యే వాయువు ఏది?
   1) నైట్రస్ ఆక్సైడ్ 2) కార్బన్ డై ఆక్సైడ్
   3) సల్ఫర్ డై ఆక్సైడ్
   4) నైట్రోజన్ డై ఆక్సైడ్
4. కాంతి రసాయన పొగమంచుకు కారణమైన పదార్థాలేవి?
   1) నైట్రస్ ఆక్సైడ్ 2) పొగ
   3) పెరాక్సీ ఎసిటైల్ నైట్రేట్
   4) పైవన్నీ
5. వాతావరణంలో అనుమతించదగ్గ కార్బన్ మోనాక్సైడ్ స్థాయి?
   1) 10 పీపీఎం 2) 7 పీపీఎం
   3) 50 పీపీఎం 4) 100 పీపీఎం
6. కింద ఇచ్చిన వాటిలో గాలిని కలుషితం చేయనిది?
   1) ఫ్లై యాష్ 2) ఫ్రియాన్
   3) హైడ్రోజన్ సల్ఫైడ్ 4) ఫ్లోరైడ్
7. అంటార్కిటికాలో ఓజోన్ క్షీణతకు కారణమైన పదార్థం?
   1) ఎక్రోలిన్ 2) PAN
   3) CO, CO_2 4) క్లోరిన్ నైట్రేట్
8. కార్బన్ మోనాక్సైడ్ (CO) విడుదలకు ప్రధాన కారణం?
   1) పరిశ్రమలు 2) వాహనాలు
   3) అడవులు 4) అగ్నిపర్వతాలు
9. రేడియో తరంగాలను పరావర్తనం చేసే వాతావరణ పొర?
   1) స్ట్రాటో ఆవరణం
   2) మీసో ఆవరణం
   3) ట్రోపో ఆవరణం
   4) థర్మో ఆవరణం
10. వాతావరణం పై పొరల్లో ఓజోన్ పొర క్షీణతకు కారణమైన వాయువులేవి?
    1) ఫుల్లరీన్లు 2) ఫ్రియాన్లు
    3) పాలిహాలోజన్లు
    4) ఫెర్రోసీన్

సమాధానాలు

1) 3; 2) 4; 3) 1; 4) 4; 5) 2;
6) 4; 7) 4; 8) 2; 9) 4; 10) 2.

తప్పించుకునే విధానాల నుంచి తప్పనిసరైన తరుణం!

మలిదశ ఉద్యమ నిర్మాణంలో టీఆర్ఎస్ పార్టీకి ఎంత ప్రాముఖ్యం ఉందో.. రాష్ట్ర ఏర్పాటు విషయంలో పార్లమెంట్‌లో నిర్వహించిన పాత్ర దృష్ట్యా బీజేపీకి అంతే ప్రాధాన్యం ఉందని చెప్పవచ్చు. 2014 ఫిబ్రవరి 18న లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లుకు బీజేపీ సంపూర్ణ మద్దతు తెలిపింది. దీంతో బిల్లు సునాయాసంగా సభ ఆమోదం పొందింది. రాజ్యసభలో ఫిబ్రవరి 20న ప్రవేశపెట్టిన రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లుకు బీజేపీ పక్షనేత అరుణ్‌జైట్లీ మద్దతు ప్రకటించారు. దీంతో ఈ సభలోనూ బిల్లు ఆమోదం పొంది దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించడానికి మార్గం సుగమమైంది.

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ ఉద్యమం

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో వివిధ రాజకీయ పార్టీల పాత్ర

భారతీయ జనతా పార్టీ

చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు అనుకూలమని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 90వ దశకంలోనే ప్రకటించింది. పరిపాలనా సౌలభ్యం కోసం చిన్న రాష్ట్రాల ఏర్పాటును సమర్థించింది. వాజ్‌పేయి నేతృత్వంలో బీజేపీ 1996లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కానీ ఇది కేవలం 13 రోజులే కొనసాగింది. ఆ తర్వాత 1998లో పార్లమెంటు ఎన్నికలు వచ్చాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ.. ఉత్తర ప్రదేశ్‌లో ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్‌లో ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ, మహారాష్ట్రలో విదర్భ రాష్ట్రాల ఏర్పాటుకు సిద్ధమేనని ప్రకటించింది.

- 1998లో కాకినాడలో బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణకు అనుకూలంగా తీర్మానం చేశారు. 1998 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా బీజేపీ 'ఒక ఓటు – రెండు రాష్ట్రాలు' అనే అంశాన్ని ప్రచారం చేసింది.
- 1999 పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ విజయం సాధించింది. వాజ్‌పేయి ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ పోటీచేసిన 8 లోక్‌సభ సీట్లలో ఏడింటిని గెలుచుకుంది. ఎన్డీఏలో భాగస్వామ్య పార్టీ అయిన టీడీపీ (తెలుగు దేశం పార్టీ) 29 లోక్‌సభ స్థానాల్లో విజయం సాధించింది. అసెంబ్లీకి నిర్వహించిన ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను గెలుచుకొని టీడీపీ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.
- ఎన్డీఏ ప్రభుత్వం 2000లో ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఉత్తరాంచల్ రాష్ట్రాలను ఏర్పాటు చేసింది. నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలంగాణ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించారు.
- తెలంగాణ అంశాన్ని బీజేపీ పక్కన పెట్టడంతో ఆగ్రహించిన ఎంపీ ఆలె నరేంద్ర పార్టీ నుంచి బయటకు వచ్చి 'తెలంగాణ సాధన సమితి'ని స్థాపించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించారు. తర్వాత ఈ పార్టీని 2002 ఆగస్టు 11న టీఆర్ఎస్‌లో విలీనం చేశారు.
- 2004లో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ముందస్తు ఎన్నికలకు వెళ్లాయి. ఈ రెండింటికీ ఎదురుదెబ్బ తగిలింది.
- బీజేపీ నాయకురాలు సుష్మాస్వరాజ్ 2007 ఆగస్టు 5న పార్లమెంటులో 'కాలింగ్ అటెన్షన్ మోషన్ ద్వారా' తెలంగాణ అంశాన్ని చర్చకు తీసుకువచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన బిల్లు ప్రవేశపెడితే తమ పార్టీ తక్షణమే సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని చెప్పి కేంద్ర హోంమంత్రిని ఇరకాటంలో పడేశారు.
- బీజేపీ 2008 నవంబర్ 13న సికింద్రాబాద్‌లో 'సంకల్ప యాత్ర' పేరుతో బహిరంగ సభ నిర్వహించింది. ఇందులో బీజేపీ అగ్రనేత ఎల్.కె.అద్వానీ తమ పార్టీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో తెలంగాణ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రోశయ్య 2009 డిసెంబర్ 7న ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బహిరంగంగా మద్దతు ప్రకటించింది.
- టీ–జేఏసీలోనూ బీజేపీ కీలకంగా వ్యవహరించింది. జేఏసీ నేతృత్వంలో చేపట్టిన కార్యక్రమాల్లో పార్టీ నేతలు చురుగ్గా పాల్గొన్నారు.
- 2010 జనవరి 5న కేంద్రం నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి బీజేపీ తరఫున తెలంగాణ ప్రాంతం నుంచి దత్తాత్రేయ, ఆంధ్రా ప్రాంతం నుంచి హరిబాబు హాజరయ్యారు. ఈ సమావేశంలో బీజేపీ తెలంగాణ ఏర్పాటుకు మద్దతు ప్రకటించింది.
- 2010 జనవరి 23న నిజాం కాలేజీలో నిర్వహించిన రణభేరి సభకు బీజేపీ నాయకురాలు సుష్మాస్వరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ యువకులు బలిదానం చేసుకోవద్దని పిలుపునిచ్చారు.
- తెలంగాణ ఏర్పాటుపై జాప్యాన్ని నిరసిస్తూ 10 మంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో పాటు బీజేపీకి చెందిన యెండల లక్ష్మీనారాయణ పదవులకు రాజీనామా చేశారు. 2010 జూలై 31న ప్రకటించిన ఉప ఎన్నికల ఫలితాల్లో వీరందరూ ఘన విజయం సాధించారు.
- 2011 మే 31న కరీంనగర్‌లో బీజేపీ పోరుసభ నిర్వహించింది. ఈ సభలో సుష్మాస్వరాజ్ 'తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఇవ్వకపోతే మా పార్టీ ఇస్తుంది' అని ప్రకటించారు.
- నాగం జనార్దన్ రెడ్డి 'తెలంగాణ నగారా సమితిని' 2013 జూన్ 3న బీజేపీ అగ్రనేత రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలో బీజేపీలో విలీనం చేశారు.
- 2014 ఫిబ్రవరిలో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించడం ద్వారా తెలంగాణ.. దేశంలో 29వ రాష్ట్రంగా అవతరించడంలో బీజేపీ కీలక పాత్ర పోషించింది.

తెలుగుదేశం పార్టీ (టీడీపీ)

1983లో నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) హయాంలో కోస్తాంధ్ర నుంచి హైదరాబాద్‌కు వలసల పర్వం ఊపందుకుంది. 1975లో వచ్చిన రాష్ట్రపతి ఉత్తర్వులను సక్రమంగా అమలు చేయాలని తెలంగాణ ఎన్జీవో సంఘం ఎన్టీఆర్‌ను కోరింది. దీంతో ఆయన 'జయభారత్ రెడ్డి' నేతృత్వంలో ఈ అంశంపై ఒక కమిటీ వేశారు. ఈ కమిటీ 1975–1980 వరకు జరిగిన నియామకాల్లో అక్రమాలు జరిగాయని నివేదిక ఇచ్చింది. దీన్ని పరిశీలించడానికి సుందరేశన్ ఆధ్వర్యంలో మరో కమిటీ వేశారు. ఇది కూడా జయభారత్ రెడ్డి కమిటీ మాదిరిగానే సిఫారసు చేసింది. దీంతో 1985 డిసెంబర్ 30న 610 జీవోను విడుదల చేశారు. 1986 మార్చి 31 నాటికి ఈ జీవో అమల్లోకి రావాలని ప్రభుత్వం ఆదేశించింది. కానీ అమల్లోకి రాలేదు. రామారావు హయాంలో అన్ని రంగాల్లో కోస్తాంధ్రుల ఆధిపత్యం ప్రారంభమైంది. సచివాలయం ముఖ్య శాఖాధిపతుల కార్యాలయాల్లో ఆంధ్రా ప్రాంతంవారి సంఖ్య బాగా పెరిగింది. స్థానికులకు తీవ్ర అన్యాయం జరిగింది.

- 1995లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. ఎన్డీఏ హయాంలోని కేంద్ర ప్రభుత్వం 2000లో మూడు రాష్ట్రాలను ఏర్పాటు చేసింది. ఇదే సమయంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును చంద్రబాబే అడ్డుకున్నారనే విషయం ప్రజల్లోకి బలంగా వెళ్లింది.

- చంద్రబాబు ప్రభుత్వంలో డిప్యూటీ స్పీకర్‌గా పనిచేస్తున్న కె.చంద్రశేఖర్‌రావు తన పదవికి రాజీనామా చేసి 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పార్టీని స్థాపించారు. ఇదే సమయంలో 610 జీవో అమలు ఆలస్యం కావడంతో ఉద్యోగుల్లో అసంతృప్తి రగిలింది.
- 2008లో సాధారణ ఎన్నికలకు ముందు టీడీపీ సీనియర్ నేత దేవేందర్ గౌడ్ ఆ పార్టీ నుంచి బయటకు వచ్చి 'నవ తెలంగాణ పార్టీ' స్థాపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రక్రియను వేగవంతం చేయాలంటూ ఆందోళనకు చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, వాహనాలకు తెలంగాణ స్టిక్కర్లు అంటించడం లాంటి కార్యక్రమాలు చేపట్టారు.
- తెలుగుదేశం పార్టీ అధ్యక్ష హోదాలో చంద్రబాబు నాయుడు 2008 అక్టోబర్ 10న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా ప్రణబ్ ముఖర్జీ కమిటీకి లేఖ ఇచ్చారు.
- హైదరాబాద్‌లో 2009 డిసెంబర్ 7న తెలంగాణ అంశానికి సంబంధించి నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో 'తెలంగాణపై మీరు బిల్లు పెట్టండి, మేం మద్దతు ఇస్తాం' అని టీడీపీ ప్రకటించింది.
- 2009 డిసెంబర్ 8న రాష్ట్ర అసెంబ్లీలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు 'తెలంగాణకు అనుకూలంగా మీరు అసెంబ్లీలో తీర్మానం చేస్తే మద్దతిస్తాం' అంటూ ప్రభుత్వానికి సవాలు విసిరారు.
- 2009 మార్చిలో దేవేందర్ గౌడ్ తన పార్టీని ప్రజారాజ్యం పార్టీలో విలీనం చేశారు. 2009 ఆగస్టు 6న ప్రజారాజ్యం నుంచి బయటకు వచ్చి మళ్లీ టీడీపీలో చేరారు.
- 2009 డిసెంబర్ 24 ఉస్మానియా వర్సిటీ విద్యార్థుల దీక్షకు మద్దతు తెలపడానికి వెళ్లిన టీడీపీ నేత నాగం జనార్దన్‌రెడ్డిపై దాడి చేశారు.
- 2010 జనవరి 5న ఢిల్లీలో కేంద్రం నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి టీడీపీ తరఫున తెలంగాణ నుంచి రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఆంధ్రా ప్రాంతం నుంచి యనమల రామకృష్ణుడు హాజరయ్యారు. తెలంగాణపై కాంగ్రెస్ తన అభిప్రాయం చెప్పకుండా టీడీపీని ఇరకాటంలో పెట్టడానికే ఈ ఎత్తుగడ వేసిందని రేవూరి అఖిల పక్షంలో ఆరోపణలు గుప్పించారు.
- నాగం జనార్దన్ రెడ్డి టీడీపీకి రాజీనామా చేసి 2011 సెప్టెంబర్ 10న 'తెలంగాణ నగారా సమితి' ఏర్పాటు చేశారు.
- తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమం ఊపందుకోవడంతో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుపై చంద్రబాబు రెండు కళ్ల వ్యూహాన్ని అమలు చేశారు.
- 2008 అక్టోబర్‌లో రాసిన లేఖను ప్రస్తావిస్తూ 2012 సెప్టెంబర్ 26న ప్రధాని మన్మోహన్ సింగ్‌కు చంద్రబాబు మరోసారి ఉత్తరం రాశారు.
- '2008లో ఇచ్చిన లేఖకు కట్టుబడి ఉన్నాం. మీరు నిర్ణయం తీసుకొని అస్థిరతను దూరం చేయండి' అంటూ 2012 డిసెంబర్ 27న నాటి హోంమంత్రి సుశీల్ కుమార్ షిండేకు చంద్రబాబు నాయుడు లేఖ రాశారు.
- 2014 జనవరి 25న చంద్రబాబు అసెంబ్లీలో మాట్లాడుతూ విభజన బిల్లు తప్పుల తడక అని, దాన్ని తిప్పి పంపాలని కోరారు. డ్రాఫ్ట్ బిల్లు కాకుండా ఒరిజినల్ బిల్లు పంపాలని కోరారు.
- కేంద్రం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసే విధానం సరిగా లేదంటూ 2014లో ఢిల్లీలో చంద్రబాబు నాయుడు దీక్ష చేశారు.

వామపక్షాలు

సీపీఐ

తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించిన నేపథ్యం ఉండటం వల్ల భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)కి ఇక్కడి పరిస్థితులపై పూర్తి అవగాహన ఉంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సీపీఐ బహిరంగంగా మద్దతు ప్రకటించింది.

- 2007 ఆగస్టు 5న సీపీఐ అగ్రనేత గురుదాస్ గుప్తా లోక్‌సభలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పూర్తి మద్దతు ప్రకటించారు.
- 2010 జనవరి 5న ఢిల్లీలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో సీపీఐ తరఫున తెలంగాణ ప్రాంతం నుంచి గుండా మల్లేష్, ఆంధ్రా ప్రాంతం నుంచి నారాయణ హాజరయ్యారు. వీరిద్దరూ తెలంగాణ ఏర్పాటుకు తమ పార్టీ అనుకూలమేనని స్పష్టం చేశారు.
- టీ–జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన సకల జనుల సమ్మె, సడక్ బంద్, మిలియన్ మార్చ్ తదితర కార్యక్రమాల్లో సీపీఐ చురుగ్గా పాల్గొంది. ఈ పార్టీ విద్యార్థి సంఘాలు,కార్మిక అనుబంధ సంఘాలు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నాయి.

సీపీఎం

ఈ పార్టీ తాము చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు వ్యతిరేకమని ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ విభజన తమకు సమ్మతం కాదని పేర్కొంది.

- ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడి ఉన్న, అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలైన తెలంగాణ, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటించాలని, 610 జీవోను కచ్చితంగా అమలు చేయాలని సీపీఎం ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కారత్ ప్రణబ్ ముఖర్జీ కమిటీకి లేఖ రాశారు.

- 2010 జనవరి 5న ఢిల్లీలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి సీపీఎం తరఫున తెలంగాణ నుంచి జూలకంటి రంగారెడ్డి, ఆంధ్రా ప్రాంతం నుంచి రాఘవులు వెళ్లారు. వీరు తెలంగాణకు తాము వ్యతిరేకమని, ఇది పార్టీ నిర్ణయమని చెప్పారు.

What is core inflation?

BANK EXAMS

BANKING AWARENESS

Model Questions

1. Insurance Repository is formed and registered under:
a) Companies Act 1956
b) IRDA Act 1999
c) Partnership Act 1932
d) Shops and Establishments Act of respective States
e) None of these

2. Which type of banking that shuns the very idea of interest rates and is founded on the principles of profit sharing:
a) Islamic Banking
b) Land Development Banking
c) Consumer Banking
d) Exchange Banking
e) Personal Banking

3. Which of the following banks has issued Multi Currency World Travel Card?
a) Karur Vysya Bank
b) Union Bank of India
c) Kotak Mahindra Bank
d) Bank of Baroda
e) State Bank of India

4. The Gold Monetisation Scheme, 2015 will replace the existing ________. However, the deposits outstanding under the Gold Deposit Scheme will be allowed to run till maturity unless the depositors prematurely withdraw them.
a) Gold Deposit Scheme, 1995
b) Gold Deposit Scheme, 1999
c) Sovereign Gold Bond Scheme.
d) Gold Deposit Scheme, 1991
e) None of the above

5. Which of the following is not correct regarding the Rajiv Gandhi Equity Savings Scheme.
a) Those investors whose annual taxable income is below Rs. 10 lacs are eligible under the scheme.
b) The maximum investment permissible under the scheme is Rs.50,000.
c) It is a tax savings scheme which gives tax benefit for new investors.
d) The scheme aims to promote debt culture in India.
e) None of the above

6. Which of the following banking system is generally referred to involvement of financial intermediaries in aiding credit creation without regulatory oversight.
a) Tiered Banking
b) Shadow Banking
c) Multiple Banking
d) Universal Banking
e) Night Banking

7. Which one of the following entity is not authorised to open insurance accounts?
a) Central Insurance Repository Limited
b) SHCIL Projects Limited
c) NSDL Database Management Limited
d) Kotak Insurance Repository Limited e) None of the above

8. The scheme "Aapka paisa aapke haath", refers to the
a) Direct Transfer Scheme
b) Direct Benefit Transfer Scheme
c) Direct Bank Transfer Scheme
d) Direct Bank Transfer Mode
e) Direct handing over of cash benefit by hand through postal services

9. Interest rate payable on saving bank account is:
a) Regulated by RBI
b) Regulated by State Govt
c)Regulated by Finance Ministry
d) Deregulated e) None

10. Which of the following are eligible to make deposits under Gold Monetisation Scheme?
a) Resident Indians & HUF
b) Trusts including Mutual Funds / Exchange Traded Funds
c) Registered under SEBI (Mutual Fund) Regulations
d) Companies
e) All of these

11. The Union Finance Minister has launched the IRDA's Insurance Repository System (IRS). Which of the following is not correct about IRS service record of all insurance policies?
a) Insurance Repository is authorised only to maintain the policies in physical form
b) Insurance Repository provide a Insurance
c) The Repository acts as a single stop for several policy service requirements.
d) The Repository will issue a unique code number to all policy holders
e) None of the above

12. The drawee of a cheque can be:
a) One person b) Two person
c) Any legal or juristic person
d) A Bank e) None of these

13. Which of the following organization was established as a subsidiary of the Reserve Bank of India with the purpose of providing long term industrial finance and later took over business of Refinance Corporation of India in September, 1964?
a) ICICI Ltd b) IDBI Ltd
c) IFCI Ltd
d) Development Credit Bank of India(DCB)
e) None of these

14. Which of the following is/are called Bretton Woods institution?
a) International Monetary Fund
b) World Trade Organization
c) United Nations
d) Asian Development Bank
e) Multilateral Development Bank

15. The minimum deposit at any one time shall be raw gold (bars, coins, jewellery excluding stones and other metals) equivalent to ____ grams of gold of 995 fineness.
a) 10 gm b) 20 gm
c) 30 gm d) 40 gm e) 50 gm

16. The new RTGS System operationalised is based on which standard messaging formats?
a) ISO 2002 b) ISO 20022
c) ISO 2022 d) ISO 22200
e) ISO 22220

17. The forensic audit of which bank ordered by the Reserve Bank of India is a first in the country's banking history?
a) United Bank of India
b) Allahabad Bank
c) State Bank of India
d) Union Bank of India
e) Dena Bank

18. RBI has mandated that the banks intending to enter insurance broking:
a) NPAs should not exceed 3% of their loans.
b) Should have a minimum net worth of Rs. 500 crore
c) Should have capital adequacy ratio of 10%
d) Only a & b e) All a, b, and c

19. Which State Govt. in India will introduce a cash compensation policy for housewives with less than Rs. 3 laks annual income:
a) Karnataka b) Goa
c) Maharashtra d) Delhi
e) Andhra Pradesh

20. The maximum limit for deposit under the Gold Monetisation Scheme is ______:
a) Rs. 1 lak b) Rs. 5 lak
c) Rs. 10 lak d) Rs 20 lak
e) No limit

21. No margin is required to bought in by the borrower for the education loans to special courses up to ____:
a) Rs. 2 lak b) Rs. 4 lak
c) Rs. 3 lak d) Rs. 5 lak
e) None of the above

22. What is core inflation?
a) It is the inflation rate of a particular basket of commodities
b) It is the sudden increase in prices of certain amount of food grains
c) It is caused by supply shocks in certain essential commodities.
d) It is the sudden decrease in supply of all goods and services.
e) Only a & b

23. Which of the following regulatory authority has been introduced by the Central Govt. with wide powers to recommend, enforce and monitor the compliance of accounting and auditing standards?
a) Financial Reporting Authority of India
b) National Financial Reporting Authority
c) National Financial Stabilization Authority
d) Audit Departments of Respective States
e) None of the above

24. Japan will promote ________, a theory which asserts that the advancement of women in the society is directly correlated with its growth rate.
a) womenomics
b) womenpowerment
c) women Empowerment
d) women Employment
e) None of the above.

25. The Reserve Bank is issuing Banknotes in Mahatma Gandhi Series 2005 with a new numbering pattern and special features for the visually impaired in ____, ____ and ____ denominations.
a) Rs.10, Rs. 50, Rs.100
b) Rs.100, Rs.500 and Rs.1000
c) Rs.50, Rs.100 and Rs.500
d) Rs.10, Rs.500 and Rs.1000
e) Rs.5, Rs.10, and Rs.20

26. To provide better security for debit card holders, payment services provider, National Payment Corporation of India has introduced a chip based card that provide protection to banks and their customers against card skimming and counterfeiting frauds. Such cards falls under which brand?
a) Rupay Brand
b) Rupaiya Brand
c) Rupee Brand
d) Rupiah Brand
e) Rupai Branch

27. As per Govt. guidelines, banks having total business of Rs. 300000 cr are to have how many EDs?
a) Minimum 2 b) 2
c) 3 d) Maximum 3
e) Only one irrespective of total business

28. According to Pension Fund Regulatory and Development Authority which Bank has been appointed as the new National Pension System Trustee Bank ?
a) State Bank of India
b) Axis Bank c) ICICI Bank
d) Punjab National Bank
e) Bank of India

29. Which of the following banks is the first Indian bank to introduce Display Debit cards?
a) HDFC Bank b) Axis Bank
c) ICICI Bank
d) State Bank of India
e) HSBC Bank

30. The Reserve Bank has reviewed and enhanced the limit or cash withdrawal at Point of Sale (POS - for debit cards and open system prepaid cards issued by banks in India) from Rs.1000 to ________ per day in Tier III to VI centres.
a) Rs. 1500 b) Rs. 2000
c) Rs. 2,500 d) Rs.3000
e) Rs. 3,500

KEY

1) a	2) a	3) c	4) b	5) d
6) b	7) d	8) b	9) d	10) e
11) a	12) d	13) b	14) a	15) c
16) b	17) a	18) e	19) b	20) e
21) b	22) a	23) b	24) a	25) b
26) a	27) c	28) b	29) b	30) b